వాల్యూం VI·
నంబరు 2

బుధవారము, 17 ఆగష్టు, 1988
(శక సం. 1910 శ్రావణం 26)

# ఆంధ్ర ప్రదేశ శాసన సభ కార్యకలాపములు

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

విషయ సూచిక

| | | పేజీలు |
|---|---|---|
| 1. | ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు | 141 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న—వాగ్రూప సమాధానములు | 161 |
| 3. | సభా కార్యక్రమము | 170 |
| 4. | సమాచారం నిమిత్తం కోరిన అంశం. శ్రీ ఎం. వి. కృష్ణారావు, ఇతరుల అరెస్టు గురించి. | 170 |
| 5. | సభా కార్యక్రమం | 174 |
| 6. | రూలు—304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయములు: | |
| | (1) అదిలాబాదు జిల్లా, మద్దిమాడ గ్రామంలో గిరిజనులపై కాల్పులను గూర్చి. | 175 |
| | (2) "బాన్సువాడ సమీపాన గల తాడ్కోల్ వాస్తవ్యులు పి. గంగారెడ్డి ఇంటిపై దాడిని గూర్చి". | 185 |

... BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT THE GOVERNMENT REGIONAL PRESS, KURNOOL
1989

# ఆంధ్రప్రదేశ శాసన సభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బషిరుద్దీన్ బాబుఖాన్ |
| | | శ్రీ ఎ మహిపాల్ రెడ్డి |
| | | శ్రీ కె. వివేకానంద |
| | | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ శివరావు షేట్కార్ |
| | | శ్రీ డి. చిన్నమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఇ సదాశివ రెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ వి జి. కృష్ణమూర్తి |
| | | శ్రీ సి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ పి వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవ శర్మ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధర రావు |
| | | శ్రీ వి.వి. భాస్కర రావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| | | శ్రీ ఓ. కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఎ. ఈశ్వర శాస్త్రి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం. వి. ఎన్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

పేజీలు

7. 1988—89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) 1988—89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. | V | రెవిన్యూ, జిల్లా పరిపాలన | 189 |
| అభ్యర్థన నెం. | VI | స్టాంపులు, రిజిస్ట్రేషను | 190 |
| అభ్యర్థన నెం. | XXVIII | సహాయం, పునరావాసం | |
| అభ్యర్థన నెం. | XXIX | ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం | |
| అభ్యర్థన నెం. | XLVI | సర్వే, గణాంకములు | |
| అభ్యర్థన నెం. | VII | ఆబ్కారీ శాఖ నిర్వహణ | |
| అభ్యర్థన నెం. | XLIX | స్థానిక సంస్థలకు, పంచాయితీ రాజ్ సంస్థలకు నష్టపరిహారాలు | |
| అభ్యర్థన నెం. | VIII | వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ | |
| అభ్యర్థన నెం. | XXX | మత సంబంధ దేవాలయముల నిర్వహణ (ప్రతిపాదింపబడినవి) | |

8. 1988—89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) 1988—89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థనపై చర్చ 202

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం | X | ట్రెజరీలు, ఎకౌంట్లు | |
| అభ్యర్థన నెం. | XVII | పింఛనులు ... ... | |
| అభ్యర్థన నెం. | L | ప్రభుత్వోద్యోగులకు ఋణాలు, యితర వివిధ ఋణాలు. | |
| అభ్యర్థన నెం. | XII | పోలీసు శాఖ నిర్వహణ | |
| అభ్యర్థన నెం. | XIII | జైళ్ల నిర్వహణ | |
| అభ్యర్థన నెం. | XVI | అగ్నిమాపక సేవలు | |
| అభ్యర్థన నెం. | XIV | స్టేషనరీ, ముద్రణ శాఖ | |
| అభ్యర్థన నెం. | III | న్యాయ పరిపాలన | |

9. సమాచారం నిమిత్తం కోరిన అంశం:

శ్రీ ఎం. వి. కృష్ణారావు, యితరుల అరెస్టు గురించి 229

# విషయ సూచిక—మూడవ భాగము


పేజీలు

10. 1988–89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) 1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థనపై చర్చ. 231

అభ్యర్థన నెం. X ట్రెజరీలు, అకౌంట్లు.

అభ్యర్థన నెం. XVII పింఛనులు

అభ్యర్థన నెం. L ప్రభుత్వోద్యోగులకు ఋణాలు, ఇతర వివిధ ఋణాలు.

అభ్యర్థన నెం. XII పోలీసు శాఖ నిర్వహణ

అభ్యర్థన నెం. XVII జైళ్ల నిర్వహణ

అభ్యర్థన నెం. XVI అగ్నిమాపక సేవలు

అభ్యర్థన నెం. XIV స్టేషనరీ, ముద్రణ శాఖ

అభ్యర్థన నెం. III న్యాయ పరిపాలన

(కొనసాగుతున్నది)

11. ప్రకటన :

శ్రీ జి. నరసయ్య, ఎం ఎల్ ఎ, అరెస్టు, బెయిలుపై విడుదలగురించి. 27

(పదకొండవ సమావేశము: పదిహేడవ రోజు)
బుధవారము, 17 ఆగష్టు, 1988
(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు– వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 161 (* 9393) సభ్యుని కోరికపై వాయిదా వేయడమైనది.

### పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం సడలింపు

162–

* 7846 సర్వశ్రీ పి. రామయ్య (నిడుమోలు) పి. వెంకటపతి (సత్తెనపల్లి) ఎ. లక్ష్మినారాయణ (మిర్యాలగూడ) ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం), వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) :—ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గరిష్ట పరిమితికి సంబంధించి పట్టణ భూగరిష్ట పరిమితి చట్టపు నిబంధనలను సడలించుటకు ప్రభుత్వం నిర్ణయించిందా:

(ఆ) అయినచో, అందుకు సంబందించిన వివరాలేవి ?

ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ పి. మహేంద్రనాద్) :—

సమాధానం

(అ) లేదండి,

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి:— అధ్యక్షా, ఏమీ లేదంటూ మంత్రిగారు సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రిగారు రెండున్నర ఎకరాలకు అంటె 10,000 గజాలకు భూపరిమితి చట్టం నుండి మినహాయింపు ఇచ్చినట్లు జూన్ 4 వ తేదిన ప్రకటించారు. అది లేదా అటువంటి ఉద్దేశమే లేదా ? ఏమిటండి లేనిది ?

శ్రీ పి. మహేంద్రనాద్:— ఈ శాసనం యొక్క నిబంధనల సడలింపుకు ఏదైనా ప్రతిపాదన ఉందా అంటే లేదన్నాను.

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— జూన్ 4 నాడు రెండున్నర ఎకరాలకు మినహాయింపు ఇచ్చామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. పత్రికలలో వచ్చింది. అది లేదు అంటున్నారా ?

శ్రీ పి. మహేంద్రనాద్ .— ఇంకా శాసనపరమైన చర్యలు ఏమి తీసుకోలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — ల్యాండ్ సీలింగ్ వచ్చినపుడు, అర్బన్ సీలింగ్ లేదు. అన్నారు. ఇది వస్తే అది లేదంటున్నారు.

శ్రీ పి. మహేంద్రనాద్ — కేంద్ర శాసనం పెంచడానికి, తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అదికారం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పింది మినహాయింపుకు సంబంధించి కాని సీలింగ్ పరిమితికి సంబంధించినది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి) :— సీలింగ్ పైన అధికారం లేదన్నారు. మీా దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. అర్బన్ సీలింగ్ యాక్ట్ సెంట్రల్ గవర్నమెంటుకి సంబంధించినది కనుక వేవ్‌చేసే అవకాశం లేదన్నారు. తమిళనాడులో ఆల్‌రెడి స్వంతంగా ఒక చట్టం పెట్టుకున్నారు. సెంట్రల్ యాక్ట్ చాలా లోపభూయిష్టంగా ఉంది కనుక చర్య తీసుకోలేమని, కనీసం ఆలోచన కూడా చేయలేమని ఆ రకంగా స్వంతచట్టం చేసుకున్నారు. మన రాష్ట్రంలో కూడా ఆ రకంగా చేసుకోవచ్చు. ఎన్నో జి ఓ లు ఇచ్చారు పరస్పరం కాంట్రడిక్టరిగా ఉన్నాయి. దాంతో లక్షల మందికి ఇళ్ళు కట్టుకోలేని విధంగా ఉంది. హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన జి. ఓ. లను కొట్టేశారు. సుప్రీంకోర్టుకు వెడితే, నాలుగు సంవత్సరాల నుంచి పెండింగులో ఉంది. దానిపై ఎటువంటి చర్యలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా లేదు. హైదరాబాదు, విశాఖపట్టణం, వరంగల్, విజయవాడ లలో సిటీ డెవలప్‌మెంట్ తగ్గింది. కనుక క్రొత్త చట్టాన్ని రూపొందించండి. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ విత్‌డ్రా చేయండి. ఇష్టం వచ్చినట్లుగా ఎన్నో జి. ఓ. లు ఇస్తున్నారు. స్టేట్ ఎమెండ్‌మెంట్ కూడా చేయవచ్చును.

మిస్టర్ స్పీకర్.— తమిళనాడులో సెంట్రల్ యాక్ట్ లేదా ?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :— లేదు. తీసేసి స్టేట్ యాక్ట్ పెట్టు కున్నారు. సెంట్రల్ యాక్ట్ ఉండడానికి వీలులేదు. ఉపయోగం లేదు. రాష్ట్రంలో పరిస్థితులకు అనుగుణంగా లేదు అని అర్బన్ సీలింగ్ అధారిటీ కూడా చెబుతున్నారు. ఈ విషయం ప్రత్యేకంగా ఆలోచించండి.

శ్రీ పి. మహేంద్రనాద్.— కేంద్ర చట్టాన్ని ఉపసంహరించే ఆలోచన విషయంలో ప్రభుత్వానికి ప్రతిపాదన లేదు

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి:— మేము చెప్పేది విని అన్నా వారిని చెప్పమనండి.

శ్రీ పి మహేంద్రనాద్ — తమిళనాడు విషయం చెప్పారు. ఆ రకంగా ఉపసంహరించే ప్రతిపాదన లేదు. 24 6 1988 నాడు కేంద్ర ప్రభుత్వం వారు ఈ శాసనాన్ని అమలుపరచడంలో వచ్చే యిబ్బందులను సమీక్షించి అవసరమైన మార్పులను

కావాలంటే రాష్ట్రప్రభుత్వాలు సజెస్ట్ చేయాలని ఆదేశం పంపారు. అది కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉంది ఈ విషయంలో ఎదురయ్యే కష్టాలు ఏమిటో చెబితే ఆ మార్పులను సూచించే వీలు వుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :— చట్టాన్ని అమలు చేయడంలో సమస్యలు ఉంటె అన్నారు. సమస్యలు చెప్పే అవసరం లేదు ఇది వరకే రాష్ట్రప్రభుత్వం ఘోరమైన సమస్యలను ఎదుర్కొన్నది హైకోర్టులో కొట్టేశారు సుప్రీంకోర్టులో స్టే ఆర్డర్ రాలేదు. ఇంకా ఏమి చెప్పాలి ? తమిళనాడులో లాగా చట్టం చేసే ప్రతిపాదన లేదన్నారు ఎందుకు లేదు ? మన రాష్ట్రంలో పరిస్థితులకు అనుగుణంగా భూమి విలువకు అనుగుణంగా, చట్టాన్ని తెచ్చి ప్రజలకు సహాయం చేసే కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టరాదు.

శ్రీ పి. రామయ్య :—అర్బన్ సీలింగ్ యాక్ట్ ప్రకారంగా మిగులు భూమి ఎంత ? ఆ ప్రకారం స్వాధీనం చేసుకున్నారా ? స్వాధీనం చేసుకున్న దానిలో ఏదైన పంపిణీ చేసారా ?

శ్రీ పి. మహేంద్రనాద్ :—విద్యాసాగరరావుగారి ప్రశ్నకు సమాధానం హైకోర్టులో కొట్టేశారు సుప్రీంకోర్టులో జరుగుతున్నది, ఎగ్జెంప్షన్‌కు సంబంధించినది. తమిళనాడు వారు కేంద్ర చట్టాన్ని విక్రడా చేసారంటే, మన రాష్ట్రానికి ఆ అవసరం లేదు ఎగ్జెంప్షన్ వ్యవహారం రాష్ట్రప్రభుత్వ పరిధిలో లేదు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది

మిస్టర్ స్పీకర్ :— శ్రీ రామయ్య గారు అడిగిన ప్రశ్నకు జవాబు రాలేదు. ఉ. 8-40

శ్రీ పి. మహేంద్రనాద్ :— వారు అడిగింది వినపడలేదు, మరల చెప్పమనండి.

శ్రీ పి. రామయ్య :— మంత్రిగారు చెప్పిన ప్రకారంగా ఈ చట్టం అమలులోనే ఉంది వారు మార్పులు తీసుకొని రావడానికి సిద్ధంగా లేరు. ఇది అమలులో ఉన్నప్పుడు ఈ చట్ట ప్రకారంగా అర్బన్‌లాండు సీలింగు క్రింద ఎంత భూమి మిగులు తుందని అంచనా వేసారు? మిగిలిన దానిలో ఎంత స్వాధీనం చేసుకున్నారు? స్వాధీనం చేసుకుంటే ఆ భూమిని ఏమి చేసారు? ఆ భూమిని పంపిణీ చేసారా, లేదా?

Sri P Mahendranath —The extent of land covered by the Notification published under Section 10 (1) is 3,30,84,400 Sq Meters The extent of land covered by the Notification published onder Section 10 (3) of the Act is 2,07,18,?00 Sq Meters The extent of land in respect of this physical possession is 65,41,200 Sq. Meters.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఏమైనా పంపకం చేసారా?

శ్రీ పి. మహేంద్రనాద్ :— పంపకం చేసారు. 48, 75, 119 చదరపు మీటర్లను పంపిణీ చేసారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, ఇప్పుడు సుప్రీంకోర్టులో పెండింగు ఉందని మంత్రిగారు చెప్పారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ

మొదలైన పట్టణాల డెవలప్‌మెంటుకు తోడ్పడే ఇస్యూ ఇది సుప్రీంకోర్టులో ఇంకా ఎన్ని సంవత్సరాలు నడుస్తుందో తెలియదు అది ప్రభుత్వం చేతులలో లేదు, మా తులలో లేదు, ఎవరి చేతులలోనూ లేదు. ఇది ఆలస్యం కాకుండా ఇంకొక యాక్టు. చేవిగారు ఇంట్రడ్యూస్ చేస్తారా? చీరాన్ ప్యాలెస్ 218 ఎకరాల భూమి కలిగినటువంటిది అది నగరం నడిబొడ్డున ఉంది. దాని చుట్టూ డెవలప్ అయింది అది సీలింగు యాక్టు క్రింద మీరు తీసుకొని ఇళ్లు లేనటువంటి వారికి, బీదవారికి డిస్ట్రిబ్యూట్ చేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాద్ :— ఈ శాసనం ఉద్దేశ్యమే అది మిగులు భూములు తీసుకొని లేని వారికి ఇబ్బంది లేకుండా చేయడమే దాని ఉద్దేశ్యం. సుప్రీం కోర్టు తీర్పు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— మీరు క్రొత్త యాక్టు తీసుకొని రావచ్చు దానికి బిల్లు తీసుకొనిరావచ్చు. అపోజిషను వారం అంతా బలపరుస్తాము, మీకు ఇబ్బంది ఏమీ ఉండదు. ఆ 218 ఎకరాలు హైదరాబాద్‌లో నగరం నడిబొడ్డున ఉంది. అది తీసుకొని ప్రభుత్వోద్యోగులకు కాని హరిజనులకు కాని గిరిజనులకు కాని వెనుకబడిన తరగతుల వారికి కాని—అందరికి ఇవ్వవచ్చు కదా.

శ్రీ పి. మహేంద్రనాద్ :— గౌరవ ప్రతిపక్ష నాయకులు చేసిన ప్రతిపాదన కొంత శాసనపరమైన విషయం. అది పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం క్రింద చిరాన్ ప్యాలెస్‌కు సంబంధించిన 218 ఎకరాల భూమికి మినహాయింపు ఇచ్చిన విషయం వాస్తవమా? ముఖ్యమంత్రిగారి కుటుంబ సభ్యుల పేర్లతో లక్షా 75 వేల చదరపు గజాలకు పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం క్రింద మినహాయింపు ఇచ్చిన విషయం వాస్తవమా?

శ్రీ పి. మహేంద్రనాద్ — అధ్యక్షా, ఇది పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం సడలింపుకు సంబంధించిన ప్రశ్న. దూరపు సమస్యల గురించి అడిగితే ప్రస్తుతం సమాచారం నా దగ్గర లేదు.

(ఇంటరప్షన్స్)

Dr Y. S Rajasekhara Reddy — Sir, you must come to our rescue.

Mr. Speaker —I have already admitted your question Why do you press for it now?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అది ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్ :— రేపో, ఎల్లుండో, అవతల ఎల్లుండో వస్తుంది. దానికి టైము రావాలి. నేను దానిని ఎడ్మిట్ చేసాను. దానికి పుణ్య ఘడియ రావాలి

డాక్టర్ వై ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు దూరపు సమస్యలు అనడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— ఎవరెవరికి ఎంత ఇచ్చారో ప్రస్తుతానికి ఆ వివరాలు లేవని అంటున్నారు ఇది వరకు ఎవరెవరికి ఎగ్జంప్షను ఇచ్చారో ఆ లిస్టు మొత్తం వచ్చింది. టేబులు మీాద పెట్టడం జరిగింది ఇది వరకు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— రిలాక్సేషను ఎవరికీ ఇవ్వలేదని అంటారేమిటి? హవున్‌ను యింత మిస్‌లీడ్ చేస్తే ఎట్లాగా? ఇచ్చి యివ్వలేదని అంటారేమిటి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు .— శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు రెవిన్యూ మినిస్టరుగా ఉన్నప్పుడు వారు ఒప్పుకొని ఈ సభలో లిస్టు పెట్టించారు.

డాక్టర్ ఎమ్ వి మైసూరారెడ్డి :— ఇది సెంట్రల్ యాక్టు, అయినా ఇందులో కొన్ని లోపాలు ఉండడం వల్ల సహకార సంఘాలకు అయితేనేమి, ఇతర వాటికి అయితేనేమి—హార్టికల్చర్‌కు అయితేనేమి ఏదో ఒక మిషమీాద ఎన్నో మీాటర్ల భూమి మినహాయింపు ఇచ్చిన మాట వాస్తవమా? అందులో విజయవాడకు చెందిన ముఖ్యమంత్రి గారి తమ్ముడు అయిన త్రివిక్రమరావు గారికి 2,800 మీాటర్లు మినహాయింపు ఇచ్చిన మాట వాస్తవమా? నాచారంలో హార్టికల్చర్ క్రింద డెవలప్ చేసుకుంటామని అంటే సినిమా షూటింగులు జరుపుకొనడానికి అని మినహాయింపు ఇచ్చిన మాట వాస్తవమా? అయితే అక్కడ హార్టికల్చర్ లేదు, షూటింగులు అసలే జరగడం లేదు కనుక చట్టానికి ఏమైనా సవరణ తీసుకొని వచ్చి ఆ భూమి తీసుకొని పేదలకు పంచుతారా?

(ఇంటరప్షను)

శ్రీ పి మహేంద్రనాద్ :— ఆ సమాచారం నా దగ్గర లేదు

Minister for Law (Sri H B Narse Gowd) —A writ was filed in the High Court and High Court considered it regular The point has been completely clarified. ఉ. 8-50

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు — రాఘవరెడ్డి గారు ఆశించిన జవాబు రాలేదు. Sir, the question is "Whether the Government have decided to relax the provisions of the Urban Land Ceiling Act with regard to the ceiling limit." Here, exemptions are quite different from relaxation of provisions దీని గురించి స్పష్టమైన జవాబు మంత్రిగారు యివ్వకుండా కాంట్రడిక్టరిగా జవాబు యివ్వడం జరుగుతున్నది

Mr Speaker —Answer for second question has come There is no further discussion What you suggested about Madras will be considered

Sri Ch Vidyasagar Rao —After relaxation certain concessions were given

మంత్రిగారు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు

కౌలుపై ఇచ్చిన ప్రభుత్వ భూములు

163 —

*7964—యు—సర్వశ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతనగర్) సి. విటల్‌రెడ్డి (నర్సాపూర్) యం ఓంకార్ (నరసం పేట), శ్రీ జి. వెంకటేశ్వరరావు (వినుకొండ) సిహెచ్. విద్యాసాగరరావు, సి నర్సిరెడ్డి (మక్తల్) జి మల్లేష్ (ఆసిఫా

బాద్) వి శ్రీరాములు, (వర్ధన్న పేట) కె చంద్రశేఖరరావు (సిద్దిపేట) ఆర్. శ్రీనివాస రెడ్డి (రామాయంపేట) ఎ. మాధవరెడ్డి (భోంగీర్) : రెవిన్యూ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా .

(అ) హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలో నామమాత్రపు కౌలుకు ప్రభుత్వ భూములను పొంది ఆ పిమ్మట వాటిపై శాశ్వత నివాస, తదితర నిర్మాణాలు గావించిన పలుకుబడి గల వ్యక్తుల వివరాలను సభా సమక్షమందుంచెదరా

(ఆ) ఆ భూముల కౌలును రద్దు చేయుటకు మరియు ప్రభుత్వము కోట్లాది రూపాయలను నష్టపోతున్న దృష్ట్యా కౌలు మొత్తాన్ని పెంచడానికి ఇంతవరకు తీసుకొన్న చర్య ఏమి?

శ్రీ పి. మహేంద్రనాద్ :—

(అ) అటువంటి జాబితా ప్రభుత్వం దగ్గర లేదు.

(ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ సిహెచ్ విటల్‌రెడ్డి — మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రులు ప్రభుత్వ భూములను నామ మాత్రపు కౌలుకు తీసుకుని, దరిమిలా అందులో శాశ్వత నివాస భవనాలు కట్టారు వారి జాబితా టేబుల్ మీాద పెట్టమంటే అటువంటి జాబితా ప్రభుత్వం దగ్గర లేదని మంత్రి గారు సమాధానం చెప్పారు వారి దగ్గర లేదు కనుక ఆ వివరాలు సేకరించడానికి హౌస్ కమిటీని చేయండి హవుస్ కమిటీని వేసినట్లయితే అన్ని వివరాలు సేకరించడానికి వీలు అవుతుంది

శ్రీ పి. మహేంద్రనాద్ .— నేను అనలేదండి.

శ్రీ సిహెచ్ విటల్‌రెడ్డి — ఉంటే సభాసమక్షములో పెట్టవచ్చు కదా. మీా సమాధానంలో లేదు అని చెప్పారు ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు

శ్రీ పి. మహేంద్రనాద్ -- పలుకుబడి గల వ్యక్తుల వివరాలను అంటే లేదు అని అన్నాను ప్రభుత్వ భూములను కౌలుకు తీసుకున్న వారి లిస్టు మా దగ్గర ఉంది. పలుకుబడి గల వారి జాబితా అంటే మా దగ్గర ,లేదు' అని అన్నాను.

శ్రీ సిహెచ్ విటల్‌రెడ్డి :— ఎవరైతే మాజీ శాసనసభ్యులున్నారో, ఎవరైతే మాజీ మంత్రులున్నారో వారికి గవర్నమెంటు భూములు నామమాత్రపు కౌలుకు యిచ్చారు. దానిలో విలువైన భవనాలు కట్టించారు ఆ వివరాలు మంత్రి గారి దగ్గర లేదు అని అంటున్నాను. కాబట్టి యింకా బాగా విశ్లేషించడానికి హవుస్ కమిటీని వేయడానికి మంత్రి గారు దయ చేసి అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాద్ :— పలుకుబడి గల వ్యక్తుల జాబితా అంటే ఆ జాబితా లేదు అని అన్నాను వాస్తవంగా కౌలుకు ప్రభుత్వ భూములు తీసుకున్న వారి లిస్టు మా దగ్గర ఉన్నది స్పీకరు గారు ఆదేశిస్తే బల్లపైన పెడతాను

శ్రీ సిహెచ్ విటల్ రెడ్డి :— ఆ లిస్టు బల్లపైన పెట్టించండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ — ఆ లిస్టు పెట్టండి.

శ్రీ యం. ఓంకార్ :— ఏదైనా ప్రశ్నలో సాంకేతికపరమైన యిబ్బందులు ఉంటే దానిని సరి చేసి మంత్రిగారు సరియైన సమాధానం యివ్వాలి. పలుకుబడి వ్యక్తులు అని విచక్షణ ఉంది కదా అని ఆ లిస్టు లేదని మంత్రిగారు సమాధానం యిచ్చారు అనుకుంటాము. కౌలుకు యిచ్చిన వారి పేర్లు ఉన్నాయని అంటున్నారు మంత్రిగారు పలుకుబడి గల వ్యక్తులు అని వారు ఎక్కువగా పరిశీలించకుండా ఉన్నటు వంటి లిస్టు టేబుల్ మీద పెడతామన్నారు. చాలా సంతోషం. ఈ సమస్య కాంగ్రెసు ప్రభుత్వ హయాములో అప్పుడు జరిగింది చర్చకు వచ్చిన మాట నిజమేనా? అదే సమాధానం యిప్పుడు యిస్తున్న మాట నిజమేనా? (బి) ఉపప్రశ్నకు సమాధానంగా ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది అన్నారు ఎన్ని సంవత్సరాల నుంచి పరిశీలనలో ఉంది. ఎన్ని సంవత్సరాలకు అంతమవుతుంది?

శ్రీ పి. మహేంద్రనాద్ — ఈ విషయం చాలా తీవ్రంగా పరిశీలిస్తున్నాము. యిక యిందు నవీకరణ కోసము ల్యాండు కమీషనరును ఆదేశించడం జరిగింది. అంతే కాకుండా పెషన్సు 19–20 సవరించబడుతున్నాయి యిక యిందు 30 ఏండ్లు ఆపు చేయవలసిందిగా కోరబడింది యిక యిందు వాస్తవంగా ఈ భూములు కౌలు విషయంలో నామమాత్రము పెట్టకుండా వేలమువేసో, మార్కెట్ వేల్యూకో యివ్వ వలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. దీని మీద కేబినెట్‌లో చర్చించి ఉపసంఘాన్ని చేయుడం జరిగింది

శ్రీ యం ఓంకార్ .— ఎప్పుడు ఉప సంఘాన్ని వేశారు? ఏ టైము లోపల రిపోర్టు తెప్పించుతారు?

శ్రీ పి. మహేంద్రనాద్ · — 2–9–1987 వ తేదీన ఉప సంఘాన్ని నియమించడం జరిగింది న్యాయశాఖా మాత్యులు, వాణిజ్య శాఖామాత్యులు, మునిసిపల్ శాఖామాత్యులు, పర్యాటక శాఖా మాత్యులు యిందులో సభ్యులుగా ఉన్నారు.

శ్రీ యం. ఓంకార్ :— టైము లిమిట్ పెట్టారా? 1988 ఆఖరు వరకు పెట్టారా? 1989 సంవత్సరము ఆఖరు వరకు పెట్టారా?

శ్రీ పి. మహేంద్రనాద్ :— వచ్చే మంత్రివర్గ సమావేశము జరిగే నాటికి యీ నివేదిక అందచేయాలని ఆదేశించడం జరిగింది

శ్రీ సిహెచ్. విటల్ రెడ్డి :—అక్కడ శాశ్వతంగా భవనాలు కట్టారు. వారు భవనాలు కట్టిన తరువాత ఎట్లాగు వారిని అక్కడ నుంచి తొలగించగలుగుతారు? అటు వంటప్పుడు ప్రభుత్వము వారి దగ్గర నుంచి ఈ భూమిని ఎట్లు తీసుకోగలుగుతుంది? అందువల్లనే నేను సభా కమిటీని ఏర్పాటు చేయమంటున్నాను. సభా సంఘాన్ని నియమిస్తే అన్ని విషయాలు పరిశీలన చేయవచ్చును. కాబట్టి సభాసంఘాన్ని నియమించడానికి మంత్రిగారు అంగీకరిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాద్ :— ఉప సంఘాన్ని వేశారు వచ్చే మంత్రి వర్గ సమావేశానికి ఆ ఉప సంఘం తమ నివేదికను అందచేస్తుంది.

మిస్టర్ స్పీకర్ :— మంత్రిగారు యిచ్చిన సమాధానంతో విటల్‌రెడ్డి గారు తృప్తి పడినట్లు లేదు. అది వారి ముఖములో కనపడుతున్నది. లా ఉంది యిండ్లు కడితే యిండ్లతో సహా తీసుకునే దానికి ఉంది గవర్నమెంటు స్వాధీనం చేసుకుంటుంది. దానికి యిబ్బంది కాదు.. .

శ్రీ పి. నర్సిరెడ్డి — గౌరవనీయులైన మంత్రిగారు అటువంటి జాబితా లేదని చెబుతున్నారు. ఆ తరువాత జాబితా ఒకటి ఉందని మంత్రిగారు చెప్పారు. ఆ జాబితా ఉంటే దాని గురించి వివరంగా చెప్పాలి.

శ్రీ పి. మహేంద్రనాద్ .— వాస్తవంగా ప్రభుత్వ భూములు కౌలుకు తీసుకుని వారి ఆధీనము కలిగి ఉన్న వారి లిస్టు ఉంది. అది సభా సమక్షములో పెడతానని నేను అంగీకరించడం జరిగింది.

శ్రీ పి నర్సిరెడ్డి :— ఎప్పటి నుంచి ఈవిషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది? ఎంత కాలము అయినది? దశాబ్దాలు గడిచినవి కదా, యిది తీవ్రమైన సమస్య కదా, సమస్య పరిష్కారం కావలసి ఉంది కదా, ఎప్పటి నుంచి పని ప్రారంభిస్తారు? ప్రభుత్వ భూములను ఎప్పటికి స్వాధీనము చేసుకుంటారు?

శ్రీ పి మహేంద్రనాద్ :— రెండు మూడు సంవత్సరాల నుంచి పరిశీలనలో ఉంది. అన్ని విషయాలు మంత్రివర్గ స్థాయిలో చర్చించి దీని విషయం పరిశీలించి యిందు గురించి ఉప సంఘాన్ని వేయడం సముచితమని నిర్ణయానికి వచ్చి ఆ విధంగా ఉప సంఘాన్ని వేయడం జరిగింది. ఆ ఉప సంఘాన్ని వచ్చే మంత్రి వర్గ సమావేశానికి తమ నివేదికను అందచేయవలసిందిగా కోరడము జరిగింది.

ఉ. 9–00 శ్రీ సిహెచ్. విటల్‌రెడ్డి :— లిస్టు పెట్టిన తరువాత ప్రశ్న వేయడానికి అవకాశం యిస్తారా?

మిస్టర్ స్పీకర్ :— లిస్టు యిచ్చిన తరువాత డవుట్స్ ఉంటే మరల అడగండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— దాదాపు అటువంటి జాబితా లేదని అన్నారు తరువాత ఎన్నో జవాబులు చెప్పారు గత సంవత్సరములో ఇదే శాసనసభలో హైదరాబాదులో వున్న బంజారా హోటల్ వాళ్ళు ఇల్లీగల్‌గా దాని పాసేజ్ నిర్మాణం చేసుకొన్నారు. దాని ప్రక్కనే వున్న లేక్‌నంతా నామినల్ కౌలు పేరిట అది కూడా ఫోర్జరీతో వాళ్ళయొక్క పొజిషన్‌లో వుందని చెప్పడం జరిగింది. అప్పుడు మంత్రిగా వున్న శ్రీనివాసులు రెడ్డిగారు పొరపాటు జరిగిందని, వెంటనే చర్యలు తీసుకొంటామని అన్నారు. ఇంత వరకు ఏమి చర్యలు తీసుకోలేదు. దాన్ని బట్టి. కోటీశ్వరులకు మన రెవిన్యూ శాఖ బానిసలా ప్రవర్తిస్తున్నది. అక్కడున్న లేక్‌లో దాదాపు పది మంది చనిపోయారు. పేపరులో కూడా వచ్చింది. ఇప్పటి వరకు దాన్ని స్వాధీనం చేసుకోలేదు. ఆ హోటల్‌ను మూసి వేయడానికి గానీ, కనీసం నోటీసు యిచ్చి, ఆ వ్యక్తుల నుండి తగిన పారితోషికాన్ని

వసూలుచేసే దమ్ము కూడా ప్రభుత్వము దగ్గర లేదు. అలాంటప్పుడు ఇక హైదరాబాదులో ఎవరినీ కూడా అరికట్టలేము. వెంటనే చర్య తీసుకొంటారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఇపుడే నా దృష్టికి వచ్చింది. అవసరమయితే చర్యలు తీసుకొంటాను

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ప్రభుత్వ దృష్టికి గత సంవత్సరమే వచ్చింది. ప్రభుత్వము మీరు వేరంటే ఎట్లా?

శ్రీ పి. మహేంద్రనాథ్:— కనుక్కొంటాను. వెంటనే చర్యలు తీసుకొంటాను

శ్రీ ఎ. నరేంద్ర:— సమాధానము సభా సమక్షములో ఉంచమని అన్నారు బాగానే ఉంది. హైదరాబాదులో, సికిందరాబాదులో వున్న భూములను ఎంత మేరకు కౌలు దార్లకు యిచ్చారు ? కనీసం సంఖ్యనైనా మంత్రిగారు సభలో చెబుతారా?

మిస్టర్ స్పీకర్:— ఎంటయిర్ లిస్టును ప్లేస్ చేస్తారు.

శ్రీ ఎ నరేంద్ర:— పేర్లతో సహా పెడుతున్నారా? ఎన్ని ఎకరాల భూమిని కౌలుకు ప్రభుత్వము నామినల్‌గా యిచ్చింది? ఎవరెవరికి యిచ్చారు? ఆ లిస్టు పెడతారనుకోండి ప్రశ్న వేసిన తరువాత సమాధానము రాకపోతే ఎట్లా?

శ్రీ పి. మహేంద్రనాథ్:— జిల్లా కలెక్టరు గారి పర్యవేక్షణలో వున్నది 1068 లక్షల ఎకరాలు. ఎ పి. హౌసింగ్ బోర్డు పర్యవేక్షణలో వున్నది 2241 ఎకరాలు. మొత్తం 3,309 ఎకరాలు వుంది.

శ్రీ ఎ. నరేంద్ర:— మూడు వేల చిల్లర ఎకరాల భూమి ఈ రోజు కౌలుదార్ల పేర్ల మీద ఒక్కొక్క డిపార్టుమెంటుగా — ప్రభుత్వము ఒకటి, హౌసింగ్ బోర్డు ఒకటిగా హైదరాబాదు, సికిందరాబాదులో......

శ్రీ పి మహేంద్రనాథ్:— ఇటీవల నిర్ణయం తీసుకొన్నారు. హౌసింగ్ బోర్డు స్వాధీనం చేసుకొని, అవసరమైన చర్యలు తీసుకొమ్మని ఆదేశాలిచ్చాము.

శ్రీ ఎ. నరేంద్ర:— కౌలుకిచ్చిన భూమి 3,700 ఎకరాలు అంటే అందులో హైదరాబాదులో, సికిందరాబాదులో ఎంత భూమి వుంది?

శ్రీ పి. మహేంద్రనాథ్:— పొరపాటు నంబర్ ఆఫ్ కే సెన్ను చెప్పాను. 1068, 2241.

శ్రీ ఎ. నరేంద్ర:— విద్యాసాగరరావుగారు స్పష్టంగా అడిగారు. ఇదే సభలో అడిగారు. నా దృష్టికి రాలేదంటే ఎట్లా? ఆ రోజు సభలో వారు కూడా వున్నారు. మేమారోజు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. వెంటనే చర్య తీసుకొంటామని అన్నారు. నా దృష్టికి ఇప్పుడే వచ్చిందని అంటున్నారు. ఎట్లనండి ఇట్లయితే?

(సమాధానము లేదు)

చేనేత కార్మికులకు యన్ ఆర్ ఇ పి నుండి నిధుల కేటాయింపు

164 —

*9296— శ్రీ ఎస్ చంద్రమౌళి (చీరాల):— పంచాయతీ రాజ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు ఎన్ ఆర్ ఇ పి. ఆర్ ఎల్. ఇ జి పి ల కోసం కేటాయించిన మొత్తములెంత:

(ఆ) ఆ మొత్తములో కొంతభాగాన్ని ప్రత్యేకించి చేనేత కార్మికులకు కేటాయించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ( శ్రీ కరణం రామచంద్రరావు) —

(అ) ఎన్ ఆర్. ఇ పి, ఆర్ ఎల్ ఇ జి. పి కార్యక్రమాలకు ప్రస్తుత 1988–89 సంవత్సరానికి కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ క్రింది మొత్తాలను ఆహార ధాన్యాలను కేటాయించింది.

ఎన్. ఆర్. ఇ. పి: నగదు నిధులు రూ. 3845–00 లక్షలు

ఆహార ధాన్యాలు 51, 380 మెట్రిక్ టన్నులు.

ఆర్. ఎల్. ఇ. జి. పి నగదు నిధులు· రూ 5825–00 లక్షలు

ఆహార ధాన్యాలు: 42, 230 మెట్రిక్ టన్నులు.

(ఆ) లేదండీ.

డాక్టర్ ఎం వి మైసూరారెడ్డి.— మాకు సెంట్రల్ ఎసిస్టెన్స్ గురించి ఎన్ ఆర్. ఇ. పి. ఆర్. ఎల్. ఇ. జి పి: గురించి కొన్ని వివరాలు వచ్చాయి. మంత్రిగారు యిచ్చిన భారత ప్రభుత్వము షేర్స్, ఇక్కడ మాకు వచ్చినవి చూస్తే వేరువేరుగా కనిపిస్తున్నాయి మరల చదివితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్.— సప్లిమెంటరీస్‌లో అడగండి.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి,— మన రాష్ట్రములో 30 లక్షలకు పైగా చేనేత కార్మికులున్నారు. వ్యవసాయం తరువాత ప్రధానమైన వృత్తి చేనేత వృత్తి. ప్రతి నియోజకవర్గములో చేనేత కార్మికులున్నమాట వాస్తవం చేనేత కార్మికుణ్ణి రూరల్ లేబరుగా పరిగణించవలసిన అవసరం ఎంతయినా వుంది. 1983–84లో వయబిలిటీ ప్రోగ్రాము వచ్చిన తరువాత, చాలా సొసైటీలు మూతపడ్డాయి. అందువల్ల అక్కడ పనిలేక, వేరే గత్యంతరం లేక అనేక చోట్లకు వ్యవసాయ వృత్తివిూదనో రిక్షాకార్మికుని గానో పనులు చేసుకొనుటకు అనేకచోట్లకు వలస పోతున్నారు. అయినప్పటికీ, కోపరేటివ్ సొసైటీలలో 30 శాతం మాత్రమే చేనేత కార్మికులు వున్నారు ప్రస్తుతం చేనేత కార్మికుణ్ణి రూరల్ లేబరుగా పరిగనించవలసిన అవసరం వుంది. లేకపోతే వారు స్టార్వేషన్‌కు గురయి, చచ్చే పరిస్థితి వస్తుంది. ఎన్ ఆర్. ఇ. పి లో ఆర్. ఎల్. ఇ. జి. పి లో వ్యవసాయ కార్మికులకు మాత్రమే అని వుందా? లేక రూరల్ లేబరని వుందా స్పష్టంగా చెప్పాలి. రూరల్ లేబరన్నప్పుడు, చేనేత కార్మికుడిని ఆ ఐటం క్రిందకు తీసుకొని వచ్చి, వాళ్లకు సహాయం చేయవలసిన అవసరముంది. ఆ విధంగా చేస్తారా?

మిస్టర్ స్పీకర్ — ఆ స్కీమును సక్రమంగా ఇంప్లిమెంట్ చేస్తున్నారా, లేదా అని లంటే ఎరిపోయేది స్ట్రెయిట్‌గా క్వశ్చన్ వేయండి.

శ్రీ కరణం రామచంద్రరావు:— ఎన్. ఆర్ ఇ. పి: ఆర్ ఎల్. ఇ జి పి. స్కీము నిధులలో ప్రత్యేకంగా చేనేత కార్మికులని కార్యక్రమం ఏమీ లేదు. భూరహిత కూలీలకు అందరికి ఈ కార్యక్రమం కల్పిస్తున్నాము. ఇది ఐదు భాగాల క్రింద కేంద్రం యొక్క సూచనల మేరకు కార్యక్రమం చేయడం జరుగుచున్నది Social forestry—construction of primary school buildings, construction of rural linn roads, digging of community irrigation wells, houses for S Cs and S Ts and construction of rural sanitary latrines మున్నగు వివిధ కార్యక్రమాలపైన వ్యవసాయం, భూరహిత కూలీలందరకు ఈ స్కీమును కల్పించడం జరుగుచున్నది. ప్రత్యేకంగా చేనేత కార్మికులకు కల్పించడం లేదు.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి:— చేనేత కార్మికులకు ప్రత్యేకంగా లేకపోతె సరే. 30 ల లక్షల మందిలో 20 లక్షల వరకూ వారుంటారు వారికి ఏ విధంగానూ సహాయం చేయ లేని పరిస్థితిగా ఉంది కనుక వారికి సహాయం చేస్తారా?

(జవాబు లేదు)

శ్రీ కె నాగేశ్వరరావు (కొత్తగూడెం):— కొన్ని జిల్లాలలో కొన్ని మండలాలను బ్లాక్ బోర్డు స్కీము క్రింద తీసుకొన్నారు. ఎన్. ఆర్. ఇ. పి., ఆర్. ఎల్ ఇ జి. పి. ఇచ్చి కొన్ని ఫండ్స్‌ను దానికి డైవర్ట్ చేసిన మాట వాస్తవమా?

శ్రీ కరణం రామచంద్రరావు:— ఎస్. ఆర్. ఇ పి. ఆర్. ఎల్. ఇ. జి. పి. నిధులలో ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రాథమిక పాటశాలల భవన నిర్మాణం కోసం ప్రాధాన్యత యివ్వడం జరిగింది బ్లాక్ బోర్డు ఆపరేషను క్రింద వర్గీకరణ చేసి ఎక్కడ యితే అసలు పాటశాల భవనాలులు లేవో, అక్కడ ప్రాధాన్యతా క్రమం క్రింద చేపట్టడం జరిగింది. ఎన్ ఆర్ ఇ పి. ఆర్ ఎల్. ఇ. జి పి నిధులు ప్రత్యేకంగా స్కూలు భవనాల నిర్మాణానికి ఇవ్వవలసింది ఇస్తున్నాము

శ్రీమతి ఇ సీతారామమ్మ (కూచినపూడి):— ఈ గ్రాంట్స్‌లో అనేక రకాల బిల్డింగ్స్ గురించి చెప్పారు కాని మహిళామండలి భవనాల గురించి చెప్పలేదు చెప్పాలి. ఎక్కడా ఏ పంచాయితీ క్రింద మహిళామండలి భవనాలు లేవు. పంచాయితీలలో ఫండ్స్ తక్కువగా ఉన్నాయి చిన్న చిన్న పంచాయితీలలో మహిళా బిల్డింగ్స్ లేవు కనుక ఎన్. ఆర్ ఇ. పి, ఆర్ ఎల్ ఇ జి పి ఫండ్స్‌లో నుంచి ఈ భవనాల నిర్మాణం చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు:— గత సంవత్సరం గ్రాంట్స్‌లో 16 శాతం అదర్ బిల్డింగ్స్‌కు ప్రావిజన్ కల్పించాము దానిలో మహిళా మండలి బిల్డింగ్స్ విషయం కూడా ఉంది

*శ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర):— ఎన్ ఆర్. ఇ పి ఆర్ ఎల్ ఇ జి పి. నిధుల వినియోగ పద్ధతి చెప్పారు. ఈ ఆర్. ఎల్. ఇ జి పి. నిధులు గ్రామీణ ఉపాధి కల్పనా పథకాల క్రింద చెప్పాలంటే చేనేత కార్మికులు ఎస్. సి లు ఉన్నారు ఇతరులు

ఆ వృత్తిని ఆధారంగా చేసుకున్న సాలీలు వగైరా ఉన్నారు. ఈ చేనేత వృత్తి అత్యంత దయనీయమైన పరిస్థితులలో పడింది. వారికి అవకాశం కల్పించాలి. నూటికి 30 మంది ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్నారు. ఆ విషయంలో ఇక్కడ చర్చించడం జరిగింది. ఆలోచిస్తామన్నారు. గ్రామీణ ఉపాధి పథకం క్రింద చేనేత కార్మికులు రారా? ఆ నిధులను గ్రామీణ ఉపాధి పథకం క్రిందే ఖర్చు చేయాలంటే, కొంత శాతం మొత్తం వీరికి కేటాయించి వీరిని కాపాడే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:— భూమి లేని నిరుపేదలకు ఉపాధి కల్పించడానికి ఈ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. దాని క్రింద ఉపాధి కల్పనకు సంబంధించి వివిధ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరుగుతున్నది. దానిలో ప్రతి ఒక్కరు భాగస్వాములే. ప్రతి ఒక్కరు జీవన భృతిని సంపాదించుకోవచ్చు. ప్రత్యేకంగా చేనేత కార్మికులు అంటూ కేటాయించలేదు. వారు కూడా భూమిలేని నిరుపేదల క్రిందకు వస్తారు కనుక దాని క్రింద కేటాయించడానికి ఎట్టి అభ్యంతరమూ లేదు.

శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి):— ఈ ఎన్. ఆర్. ఇ. పి. ఆర్. ఎల్. ఇ. జి. పి. కార్యక్రమాలలో కులాలు, వృత్తులు అంటూ లేవు. వాస్తవమే గ్రామీణ పేదలందరికి ఉపయోగించే కార్యక్రమం. గ్రామీణులలో 30 శాతం వరకు చేనేత కార్మికులున్నారు కనుక ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కూడా వారి దయనీయ పరిస్థితిని గురించి ఆలోచిస్తున్నాయి. ఆటువంటి వారి అభివృద్ధి కోసం నూలు మిల్లులు, నూతన భవనాల నిర్మాణం, వృత్తి తక్షణ కార్యక్రమాలు ఎన్. ఆర్. ఇ. పి., ఆర్. ఎల్. ఇ. జి. పి. కార్యక్రమాలలో ఇమిడ్చి అదనంగా డబ్బు కేంద్రప్రభుత్వాన్ని అడిగి, వారికి ఉపాధిని కల్పించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ కరణం రామచంద్రరావు:— వారి సూచనను తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని).— గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన షేర్స్ విషయంలో ఎన్. ఆర్. ఇ. పి., ఆర్. ఎల్. ఇ. జి. పి గురించి చెప్పారు. దానిలో ఫుడ్ గ్రెయిన్స్‌గా, కాష్‌గా ఇచ్చిన దానిలో చెప్పిన దానికి, వారు ఇచ్చిన దానికి వేరియేషన్ ఉంది. అంటే కాష్ ఇచ్చింది రు. 6,282 లక్షలు. ఫుడ్ గ్రెయిన్స్ 10,596 మెట్రిక్ టన్నులు ఇచ్చారు. దానిలో ఎడిషనల్ ఫుడ్ గ్రెయిన్స్ ఎంత ఇచ్చారు? ఫుడ్ గ్రెయిన్స్ మాత్రమే ఇస్తున్నారా? కాష్ చేసి ఇస్తున్నారా? రూరల్ డెవలప్‌మెంటులో కానీ ఎన్ ఆర్. ఇ. పి. లో కానీ.

శ్రీ కరణం రామచంద్రరావు:— 1988–89లో ఇచ్చిన మొత్తం వివరించాను. ఎన్. ఆర్. ఇ. పి. నగదు రు 2845–00 లక్షలు. ఆహార ధాన్యాలు 51,380 మెట్రిక్ టన్నులు ఆర్. ఎల్ ఇ జి. పి. క్రింద రు. 5,825లక్షల నగదు, ఆహార ధాన్యాలు 42 వేల 230 మెట్రిక్ టన్నులు. ఇట్లా సంవత్సరాల వారీగా వివరాలు నా వద్ద ఉన్నాయి. తమరు అనుమతిస్తే, సభాసమక్షంలో పెడతాను. ఎన్. ఆర్ ఇ. పి. 1980–81లో ప్రారంభమయింది. ఆర్. ఎల్. ఇ. జి. పి 1983 నుంచి ప్రారంభమయింది. వివరాలు సంవత్సరాల వారీగా ఉన్నాయి. సాధించిన ప్రగతి వివరాలు కూడా ఉన్నాయి. సభలో పెడతాను.

మిస్టర్ స్పీకర్:— సరే.

డాక్టర్ ఎం. వి మైసూరా రెడ్డి:— అధ్యక్షా, 1986—87 వ సంవత్సరములో ఎన్ ఆర్ ఇ పి. క్రింద రు 47 కోట్లలో రు. 46 కోట్లలో కేంద్రప్రభుత్వం షేర్ ఇస్తే, రు 22 కోట్ల 70 లక్షలు మాత్రం రాష్ట్రం షేర్‌గా ఇచ్చింది మాకు తెలిసిన సమాచారం ప్రకారం, 1987—88లో సెంట్రల్ షేర్ రు 58 కోట్ల 59 లక్షలు కాగా రు. 15 కోట్ల 24 లక్షలు మన రాష్ట్రానిది ఉంది ఆర్ ఎల్. ఇ జి పి. కి సెంటరే పూర్తిగా నూరు శాతం ఇస్తుంది. ఎన్ ఆర్. ఇ పి క్రింద చెబుతూ బ్లాక్ బోర్డు ఆపరేషన్ క్రింద స్కూలు బిల్డింగ్స్ తీసుకుంటామని అన్నారు. నిజానికి ఆ అవసరం ఉంది మండలాలలో ఏ ప్రోగ్రాంలు చేపట్టకుండా, ఆపరేషన్ బ్లాక్ బోర్డు అని ఆర్ ఎల్ ఇ. జి పి ఎన్ ఆర్ ఇ. పి. నిధులను ప్రభుత్వం తమ చేతిలో పెట్టుకోవడం వల్ల స్కూలు బిల్డింగ్స్ లేని చోట కూడా వేయలేని దుర్గతి పట్టింది నిధులను మళ్లించడం కాదా? కేంద్రం ఇచ్చిన నిధులను ఈ ఆపరేషన్ బ్లాక్ బోర్డు పేరుతో వేరేగా మళ్లించడం కాకుండా, సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన ప్రోగ్రాంలో ఏ విధంగా ఇచ్చిందో ఆ విధంగానే చేస్తే బాగుంటుంది. ప్లానింగ్ బోర్డులలో వారి మండలాధ్యక్షులే ఉన్నారు కనుక కావలసిన మండలాలలో మాత్రమే బ్లాక్ బోర్డు ఆపరేషన్ క్రింద కార్యక్రమం తీసుకొని అంటే కేవలం నిధుల మార్పిడే కదా? ఎన్ ఆర్. ఇ పి. సెంట్రల్ గవర్నమెంట్ 50 శాతం రాష్ట్రానిది 50 శాతం షేర్ ఉంది అది కూడా పూర్తిగా ఇవ్వలేదు. ఆర్. ఎల్. ఇ. జి. పి. నిధులు పూర్తిగా కేంద్రానివే. ఎందుకు ఆపరేషన్ బ్లాక్ బోర్డు పేరు పెట్టారు?

శ్రీ కరణం రామచంద్రరావు:— రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా కేంద్రప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా నిర్దేశించిన సూత్రాల ప్రకారం కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. ఎన్. ఆర్. ఇ పి. నిధులలో రాష్ట్ర వాటా 50 శాతం, ఖచ్చితంగా ఇచ్చి తీరుతున్నాము ఈ సంవత్సరం బ్లాక్ బోర్డు ఆపరేషన్ క్రింద తీసుకోవలసిన స్కూలు భవనాల నిర్మాణం విషయంలో కూడా కేంద్రం యొక్క ఆదేశాల మేరకే చేస్తున్నాము. దానిలో మా స్వంత అభిప్రాయాలకు, స్వంత కవిత్వానికి తావు ఏ మాత్రం లేదు కేంద్రప్రభుత్వ నిర్దేశక సూత్రాలకు అనుగుణంగానే సెలెక్ట్ చేశాం. ప్రాధాన్యతా క్రమం క్రింద ఎక్కడయితే ప్రాథమిక పాఠశాలలకు భవనాలు లేవో, అక్కడే చేపట్టడం జరుగుతుంది దానికి అనుగుణంగా సెలెక్ట్ చేసిన లిస్టు జిల్లాప్రజాపరిషత్‌లో ఆమోదించేందుకు ఉంచాలి వారి ఆమోదంతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇది కాక, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ దాదాపు రు. 10 కోట్లు ఈ సంవత్సరం స్కూలు భవనాల నిర్మాణం కోసం అదనంగా ఇవ్వడం జరుగుతున్నది దీని కోసం కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్‌కి అవసరమయ్యే సామాగ్రి, ఉపాధ్యాయుల పదవుల కోసం గ్రాంట్స్ ఇస్తామని చెప్పడం జరిగింది దానికనుగుణంగా కార్యక్రమాలు రూపకల్పన చేసి, దానిని ఆయా జిల్లా ప్రజాపరిషత్‌ల ఆమోదంతో యాక్షన్ ప్లాన్‌లో పెట్టుకుని, కార్యక్రమంగా తీసుకోవడం జరుగుతుంది. అంతే కాని, దీనిలో వేరే విధానం అంటూ ఏమీ లేదు.

డాక్టర్ ఎం. వి మైసూరారెడ్డి:— కడప జిల్లా ప్రజాపరిషత్‌లో ఆమోదం లేకుండా ..

శ్రీ కరణం రామచంద్రరావు :— ఈ ఆర్.ఎల్ ఇ జి పి కి, ఎస్ ఆర్ ఇ పి. కి
9–20 సంబంధించిన మార్గదర్శక సూత్రాలు, బ్లాక్ బోర్డు ఆపరేషన్‌లో సెలెక్టు అయిన గ్రామాల జాబితా అందజేయడానికి మాకేమీ అభ్యంతరం లేదు వాటిని అందజేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు—1) .— మంత్రిగారి సమాధానంలో 1988–89వ సంవత్సరానికి గాను ఎస్ ఆర్.ఇ పి. క్రింద 51380 మెట్రిక్ టన్నులు, ఆర్.ఎల్ జి పి క్రింద 42,230 మెట్రిక్ టన్నులు ఫుడ్ గ్రెయిన్స్ ఎలాటు అయినాయని అన్నారు ఈ ఆర్ ఎల్ ఇ జి పి క్రింద గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పని లేనివారికి పనికల్పించే స్కీము కనీసం గ్రామాలలో 100 రోజులు అయినా ఈ స్కీము క్రింద పని కల్పించాలని కూలీ యిచ్చేదానిలో సగం కూలీ, సగం ఫుడ్ గ్రెయిన్స్ క్రింద యివ్వాలని సెంట్రల్ గవర్నమెంటు ఉద్దేశ్యం. ఇది ఎక్కడా పాటించడం లేదు కాని ఈ సంవత్సరం ఈ స్కీము క్రింద ఎలాటు చేసిన ఫుడ్ గ్రెయిన్స్ ఏ జిల్లాలో యివ్వడం లేదు గత సంవత్సరం కూడా యివ్వలేదు.

శ్రీ కరణం రామచంద్ర రావు .—గౌరవనీయులైన సభ్యులు చెబుతున్న విషయం సరైనది కాదు. ప్రతి సంవత్సరం కూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సగం కూలి, సగం ధాన్యం కూపన్స్ యిచ్చి ఫెయిర్ ప్రెయిస్ షాపుల ద్వారా యివ్వడం జరుగుతోంది. గోధుమలు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు వస్తురూపంలో యిస్తున్నాము. అందువల్ల యివ్వడంలేదనేది సరైనది కాదు

శ్రీ మహమ్మద్ జానీ :-- అధ్యక్షా, ఇది సత్యదూరం. మినిష్టరుగారు హవున్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు

మిష్టర్ స్పీకర్ — హవున్‌ను మిస్‌లీడ్ చేస్తే ప్రొసీజరు ప్రకారం ఏమి చేయాలో అది చేయండి. అంతేకాని హవున్ బిజినెస్‌ను ఆపడానికి లేదు

శ్రీ ఎం బాగారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు జీ. ఓ కోట్‌చేసి ఈ ఫుడ్ గ్రెయిన్స్ డైవర్షన్ జరుగుతోందని అంటున్నారు కాని మంత్రి గారు లేదని చెబుతున్నారు అందువల్ల ధర్మారావుగారు జి ఓ నెంబరును చెబుతారు అది రికార్డులలోనికి రానివ్వండి.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) .— సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు వారు ఆ స్కీము క్రింద బియ్యాన్ని తీసుకొని గుంటూరు జిల్లా పరిషత్తు వారికి జమ చేసారు. 1987వ సంవత్సరం జూలై నెలలో 1200 టన్నులు ఆర్.ఎల్.ఇ జి పి. క్రింద యిచ్చిన బియ్యాన్ని గవర్నమెంటు జి ఓ యిస్యూచేసి దానిద్వారా సివిల్ సప్లయిస్‌కు డైవర్టు చేసినది. దాని కిమ్మత్తు 21 లక్షల రూపాయలు సివిల్ సప్లయిస్ వారికి జిల్లా పరిషత్తు వారి చేత పే చేయించారు. ఈ విధంగా కేంద్రాన్ని మోసం చేస్తున్నారు. పేదవారి పొట్ట కొడుతున్నారు

శ్రీ కరణం రామచంద్రరావు :— ఈ ఫుడ్ గ్రెయిన్స్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం చెప్పాను మనకు ఎస్.ఆర్ ఇ.పి ద్వారా వచ్చిన కోటాను సివిల్ సప్లయిస్ వారు లిఫ్టు చేసి ఫెయిర్ ప్రయిస్ షాపుల ద్వారా డిస్ట్రిబ్యూషన్ జరుగుతూ ఉంది పని

చేయించుకునేవారు మస్టర్ రోల్స్ లయా డీంట్సుకు పంపిస్తే పనిచేసినవారు ఫుడ్ గ్రెయిన్స్ పొ... ...క వెడుతున్నారు. అందువల్ల డైవర్టు చే...డం అనేది లేదు అది డిస్ట్రిబ్యూషన్ విధానం గోదుమలకు సంబంధిం...నంత వరకూ డైరెక్టుగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ద్వారా మన ఇంజనీర్లు ఫుడ్ గ్రెయిన్స్ ఇచ్చి డిస్ట్రిబ్యూట్ చేయిస్తున్నారు

శ్రీ మహమ్మద్ జానీ :— అట్లా డిస్ట్రిబ్యూషన్ జరు...తోందని మంత్రిగారిని రుజువు చేయమనండి గవర్నమెంటు జి ఓ తమకు ఇస్తాను అది ప్రూఫ్ కాకపోతే నేను రిజైన్ చేస్తాను.

Mr Speaker —If the Minister is misleading there are provisions to deal with He will not get away

(Interruption)

I am reiterating that if the Minister is trying to mislead or if you find the statement to be not correct, there are ways and means to take action

శ్రీ మహమ్మద్ జానీ '— నేను అడిగిన దానికి మంత్రి గారి వద్ద నుంచి సరైన సమాధానం రాలేదు ఈ స్కీమ్సు ఫుడ్ గ్రెయిన్స్ డైవర్టు చేస్తూ ప్రభుత్వం జి.ఓ. ఇస్యూ చేసారు. దానిమీద ఎంక్వయిరీ చేయమనండి నా ఎలిగేషన్ తప్పయితే నేను శాసన సభ సభ్యత్వానికి రిజైన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను

Mr Speaker —You send that G O and the Minister will examine it.

(Interruption)

No challenges, please

సోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో నిధుల దుర్వినియోగం

165—

*8341 — సర్వశ్రీ వై ఎస్ రాజశేఖరరెడ్డి, ఎం వి. మైసూరారెడ్డి ఎం. నాగిరెడ్డి (రాయచోటి) ఆర్. చెంగారెడ్డి (నగరి).—సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) బ్రహ్మంగారిమఠం మండలంలోని, సోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో 20 లక్షల రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా?

(ఆ) ఈ విషయంలో జిల్లా కలెక్టరు విచారణ చేసిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో, అందుకు బాధ్యులైన వారిపై తీసికొన్న చర్య ఏమి?

సహకారశాఖమంత్రి (శ్రీ ఎన్ యతిరాజారావు) —

(అ) 1982-83 నుండి 1984-85 కాలంలో రూ 2,65,737/-లు మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడయింది.

(ఆ) కలెక్టరు 52 వ విభాగం క్రింద తనిఖీ ఉత్తరువులను జారీ చేశారు

(ఇ) శాసనపరమైన విచారణ పూర్తిచేయడం, దానిపై తీసుకో ాసిన తదుపరి చర్య పెండింగులో వుండగా మాజీ అధ్యక్షుడు, శ్రీ ఆర్. నరసింహా రెడ్డి గారితో సహా బాధ్యులైన వ్యక్తుల ఆస్తులను జప్తు చేయడం జరిగింది.

అధ్యక్షా, ప్రతిరోజూ ఈ దుర్వినియోగాలకు సంబంధించి ప్రశ్నలు రావడం నేను సమాధానం చెబుతున్నప్పుడు యిబ్బందిగానే ఉంటున్నది. కాబట్టి మేము తీసుకొన్న చర్యలుయీ సందర్భంలో మనవిచేస్తాము. సహకార సంఘాలలో యీ డబ్బు దుర్వినియోగం అరికట్టాలనే ఉద్దేశ్యంతో జాయింటు రిజిస్ట్రారుతో విజిలెన్సు సెల్‌ను ఏర్పాటు చేసి ఆయన క్రింద కొంత స్టాఫును ఏర్పాటు చేసాము. అది కూడా సరిపోవడం లేదని ఇంకొక జాయింటు రిజిస్ట్రారును వేసాము. ఆ విధంగా తెలంగాణా, రాయలసీమలకు ఒక జాయింటు రిజిస్ట్రారు, ఆంధ్రకు సంబంధించి ఒక జాయింటు రిజిస్ట్రారు కొంత స్టాఫు ఇచ్చి విచారణ చేయించేక చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏమైనా ఆరోపణలు వస్తే వాటిని ఎంక్వయిరి చేయిస్తున్నాము. ఇవే కాకుండా కొన్ని కేసులు పెండింగులో ఉన్నాయి. వాటిపైన త్వరలోనే ప్రభుత్వం ఒక పాలసీ డెసిషను తీసుకొని మూడు నెలల్లో, 6 నెలల్లో యిట్లాగ ఒక టైము-బౌండ్ ప్రోగ్రాము పెట్టి కేసులను డిస్‌పాచ్ చేయాలని చూస్తున్నాము. ఇపుడు డిటెక్షన్ అయినవే చేయగలుగుతున్నాము. డిటెక్షన్ కానివి మా దృష్టికి రాకుండా పోతున్నాయి. అందువల్ల ఏఏ గ్రామాలలో ఎంతెంత లోన్సు యిచ్చారు అనేది బహిరంగ ప్రకటన చేయించి దానిమీద అభ్యంతరాలను కోరుతూ చర్యలు తీసుకుంటున్నాము ఇపుడు యీ సోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. 80 శాతం విచారణ పూర్తి అయినది. ఇది 1947 సంవత్సరంలోనే డిటెక్షన్ అయింది కాబట్టి మిగతా విచారణ కూడా త్వరలోనే పూర్తి చేయిస్తాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి — మంత్రిగారు స్పందించి తిక్ స్కిన్డ్ కాకుండా సమాధానం యిచ్చినందుకు సంతోషం ఇపుడు మంత్రిగారి సమాధానములో ఆర్. నరసింహా రెడ్డి గారి ఆస్తులు జప్తు చేసామన్నారు. అయితే రికవరీ అయిన డబ్బు ఎంత? రెండు లక్షల ఇరవైఏడువేలకంటే ఆయన ఆస్థి తక్కువ ఉందా?

పోతే మొత్తం రాష్ట్రంలో ఇద్దరు జాయింట్ రిజిస్ట్రార్ల అధ్వర్యంలో రెండు

ఉ. 9–30 విజిలెన్సు సెల్స్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. నేను మనవిచేసేది కేవలం కడప జిల్లాలోని ఒక్క బద్వేల్ నియోజకవర్గంలోనే విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసి జాయింటు రిజిస్ట్రారును నియమించవలసిన అవసరం ఉంది. కేవలం బద్వేల్ నియోజకవర్గంలో 10, 12 సొసైటీలు ఒక్కొక్క సొసైటి ఒకటి, రెండు కోట్ల రూపాయల చొప్పున కూడా తీసుకొని మిగతా సొసైటీలకు, న్యాయంగా రావలసిన వాళ్లకు ఇవ్వడంలేదు.

సెంట్రల్ బ్యాంక్ అంతా కేవలం ఈ 10, 12 కోఆపరేటివ్ సొసైటీల ఆధ్వర్యం లోనే నడుస్తోంది. అక్కడ కొత్తవాళ్లకు లోన్స్ ఇస్తారు. ఇదివరకు లోన్స్ తీసుకొని సక్రమంగా చెల్లించి తిరిగి లోన్స్ ఇవ్వమని అడిగితే వారిని పట్టించుకోవడం లేదు. అందువల్ల బద్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న ఈ మిస్అప్రొప్రియేషన్‌పై ప్రత్యేకమైన ఎంక్వయిరీ జరిపిస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— ఇదివరకు ఒక జాయింట్ రిజిస్ట్రారు ఉన్నారు. ఒక్కరు సరిపోవడంలేదు కాబట్టి ఇంకో జాయింట్ రిజిస్ట్రారును నియమిస్తున్నాము. మనవిచేశాను. ఇక కడప జిల్లాలోని బద్వేల్‌కు సంబంధించినంతవరకు ఒక స్పెషల్ స్క్వాడ్‌ను పంపించి తనిఖీ చేయిస్తాము. ఇక డబ్బు రికవరీ విషయానికివస్తే వారి ఆస్తులను జప్తుచేయడం జరిగింది. 16 ఎకరాల భూమి, 3 లక్షల రూపాయల విలువైన భవనం జప్తుచేయడం జరిగింది. అవి ఇంకా అమ్మలేదు, ఎంక్వయిరీ పూర్తి అయినాక తగిన చర్య తీసుకొంటాము.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి:— కొందరు బినామి పేర్లతో డబ్బు తీసుకొన్నారు, అలాంటి వారి లోన్స్ రికవరీ కాకుండా వుంటుంది. కాబట్టి వాటిని రద్దుచేస్తారా? మంత్రిగారు ఈ సహకార సంఘాల మీద స్పెషల్ సెల్‌ను పెడతామంటున్నారు. మంచిదే, కాని అసలు మంచి సొసైటీ అనేది ఎక్కడైనా ఉందా అంటే దీపం పెట్టి వెతికినా కనిపించదు. ఇది స్వాహాకారంగానే ఉంది తప్ప సహకారంగా లేదు పేద రైతులకు ఏ మాత్రం ఉపయోగపడడంలేదు. అందువల్ల అన్ని సొసైటీలలో బినామీ పేర్లపై తీసుకొన్న డబ్బు విషయమై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తారా? ఒక జాయింటు రిజిస్ట్రార్‌ను ఏర్పాటు చేసినంత మాత్రాన ఉపయోగంలేదు.

శ్రీ యన్. యతిరాజారావు:— అధ్యక్షా, బహుశా నేను చెప్పిన సమాధానం మైసూరారెడ్డిగారు విని ఉండరు. ప్రతిదానికి సమాధానం చెప్పాలంటే నాకుకూడా ఇబ్బందిగా వుందని మొదటే చెప్పాను. ఈనాడు పనిచేసే మంచి సంఘాలు కూడా ఉన్నాయి. చెడ్డ సంఘాలపై తగిన చర్య తీసుకొనడానికి విజిలెన్స్ సెల్‌ను ఇంకా పటిష్టం చేయడం జరిగింది. 10 లక్షల రూపాయలకుపైన ఎక్కడైనా మిస్అప్రొప్రియేషన్ జరిగితే దానిపై విచారణ జరపడానికి ఐ. ఏ. ఎస్ ఆఫీసర్ అధ్యక్షతన ఎంక్వయిరి కమీషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. దానికి ఐ. ఏ. ఎస్: ఆఫీసర్ ఆనందరావుగారు అధ్యక్షులుగా వున్నారు. వారికి అసిస్టెన్స్‌గా ఒక చీఫ్ ఆడిటర్‌ను, ఒక ప్రైవేటు ఆడిటర్‌ను—ఇలా మొత్తం ముగ్గురిని నియమించడం జరిగింది. వారుదాదాపు 2 1/2,3 కోట్ల రూపాయలమేరకు మిస్అప్రొప్రియేషన్‌కు సంబంధించి రిపోర్టు ఇవ్వడం జరిగింది. వాటిపై కూడా చర్య తీసుకొంటాము. ఏనాటినుంచో సాగుతున్న వ్యవస్థలో పేరుకుపోయినదానిని బయటకుతీయడానికి కొంత సమయం పడుతుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ఆలీ:— సహకార సంఘాలలో గతంలో కోట్లాది రూపాయలమేరకు మిస్అప్రొప్రియేషన్ జరిగింది. మంత్రిగారు కమిటీని వేసి డబ్బు రాబడతామన్నారు. మంచిదే. అనేక జిల్లాలలో కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది. ఇది ప్రభుత్వం కన్‌ఫర్మ్‌చేసింది. అందువల్ల వాటి విషయంలోకూడా విజిలెన్స్ సెల్‌చే పనిచేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. యతిరాజారావు — అందుకు వెనుకాడే సమస్యలేదు. మా దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్య తీసుకొంటాము.

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ — మీ దృష్టికి రాకపోవడం ఏమిటి ? ప్రభుత్వం ఇంతకుముందే కన్‌ఫర్మ్ కూడా చేసింది.

శ్రీ ఎస్. యతిరాజారావు — ఇంతకుముందు మనవిచేశాను దీనికి చట్టపరంగా కొన్ని చిక్కులు ఉన్నాయి. ఎక్కడైనా చర్యతీసుకోదలిస్తే వారు హైకోర్టుకు వెళ్లడం స్టే తీసుకురావడం ఇవన్నీ జరుగుతున్నాయి. కాబట్టి ఇంకా త్వరగా ఇలాంటి విషయాలలో చర్య తీసుకొనడానికి ఏమిచేయాలో త్వరలోనే ఒక పాలసి డిసిషన్‌తీసుకొని, వీటిపై చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

తీవ్రవాదుల నుండి అటవీ ఉద్యోగులకు రక్షణ

165—

*9040— శ్రీ కె. నాగేశ్వరరావు — అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అటవీ ఉద్యోగులకు తీవ్రవాదుల హింస నుండి రక్షణ కల్పించుటకై రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన చర్యలనన్నింటిని తీసుకొనదలచిన విషయం వాస్తవమేనా.

(ఆ) అయినచో, ఈ విషయంలో ఎటువంటి చర్యలు, తీసుకొనదలచినారు ?

అటవీశాఖా మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :—

(అ) అవునండీ.

(ఆ) సాధ్యమైనంత వరకు కావలసినపుడల్లా సాయుధ పోలీసుల సహాయాన్ని కల్పించడం జరిగింది. ఆయుధాలు, వాహనాలు, వైర్‌లెస్ సెట్లు వంటి ఇతర పరికరాలతో సంచార బృందాలను, తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడమయింది. చంపబడిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడంతోపాటు మృతుని కుటుంబములోని ఒక సభ్యునికి ఉద్యోగం కల్పించడం జరుగుతుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు — సంచార బృందాలు ఏర్పాటు చేశామన్నారు ఎన్ని బృందాలను ఏర్పాటుచేశారు? ఏ ఏ జిల్లాలలో ఏర్పాటుచేశారు ? ఇక ఖమ్మం జిల్లాలో పెద్దఎత్తున కలప స్మగ్లింగ్ జరుగుతున్న విషయం వాస్తవమేనా? ఈమధ్యన ఖమ్మం జిల్లాలో తీవ్రవాదులు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ముగ్గురు ఉద్యోగులనుచంపిన విషయం వాస్తవమేనా ? ఆ ముగ్గురు ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ఇచ్చి వారి కుటుంబంలోని వారికి ఉద్యోగాలు ఇచ్చారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇప్పటిదాకా తీవ్రవాదులు ముగ్గురిని చంపారు. వారిపేర్లు నర్సారెడ్డి, నిర్మల్, మహమ్మద్ అక్బర్ అలీఖాన్. ఫారెస్టర్, కామారెడ్డి, పట్నాయిరావు, ఫారెస్ట్‌గార్డ్, కరీంనగర్. వాళ్ల ఉద్యోగాలలో వున్నంతవరకు

ఎంత జీతంవస్తుందో అంత జీతం వారి కుటుంబాలకు పే చేయడం జరుగుతుంది. అంతేకాకుండా లంప్సమ్ ఎక్స్‌గ్రేషియా కూడా పేచేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇక నాగేశ్వరరావు గారు స్మగ్లరిని చంపారని చెప్పారు. ఖమ్మంలో స్మగ్లర్ ఒక ఫారెస్ట్‌గార్డ్‌ను చంపడం జరిగింది. అతని కుటుంబం వారికి డబ్బు ఇవ్వడం జరిగింది. ఇక ఇద్దరు హెల్పర్స్‌ను చంపారు. వారు పర్మినెంటు ఉద్యోగులు కాదు కాబట్టి వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో 11 మొబైల్ పార్టీస్ ఉన్నాయి, 16 చెకింగ్ పార్టీస్ ఉన్నాయి. 35 ఫారెస్ట్ ప్రొటెక్షన్ ఫోర్సెస్‌కూడా ఏర్పాటుచేశాము. వరంగల్, ఆదిలాబాదు, తిరుపతి మొదలైన చోట్ల వైర్‌లెస్ సెట్స్ కూడా పెట్టడం జరిగింది.

### అగ్నిమాపక దళ అధికారుల నియామకం

167

*7302- శ్రీ బషిరుద్దీన్ బాబూ ఖాన్ (బోధన్):- అంతరంగికశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1983-84 సంవత్సరములో సబ్-ఇన్‌స్పెక్టర్ల (సివిల్) పదవులకు గాను ఎ. పి. పి. యస్. సి. గ్రూపు 2-ఎ, పరీక్షలు నిర్వహించిన విషయము వాస్తవమేనా ;

(ఆ) సదరు ఎంపికలో అభ్యర్థులను మొదటి లేదా రెండవ ప్రధాన్యతగా అగ్నిమాపక దళ అధికారుల పదవులను కూడా ఎంపిక చేసుకోవలసినదిగా కోరిన విషయము కూడా వాస్తవమేనా ,

(ఇ) 27-11-1984 నుండి ఇంత వరకు అగ్నిమాపక దళ అధికారుల పదవులకు నియామకాలు చేయని విషయము కూడా వాస్తవమేనా;

(ఈ) 1983-84 ఎంపికల ఆధారంగా అభ్యర్థులు తెలిపిన అభిమతముల ప్రకారం అగ్నిమాపక దళ అధికారులను నియమించెదరా, లేనిచో, దానికి గల కారణాలేమి?

హోం మంత్రి (డాక్టర్ కె. శివప్రసాదరావు) .

(అ) అవునండి.

(ఆ) పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు (సివిలు) పోస్టులకు ఇంటర్వ్యూలో అర్హులయిన అభ్యర్థులను ఇంటర్వ్యూ సమయంలో అగ్నిమాపక అధికారుల పోస్టులకు అభిమతాన్ని అడగడం జరిగింది.

(ఇ) అవునండి.

(ఈ) అగ్నిమాపక అధికారుల పోస్టులు సర్వీసు కమీషను పరిధిలో లేనందున 1983-84 జాబితాలలో ఇచ్చిన అభిమతాలను బట్టి ఎంపికలు జరగాలన్న ప్రశ్నకు తావులేదు.

Sri Basheeruddin Babu Khan (Bodhan) —Sir, At the time of interview for selection of Civil Police Officers, the Andhra Pradesh Public Service Commis-

sion had asked the candidates whether they would opt for the posts of Fire Officers This created a confidence in the candidates, that if they so opted they would be appointed to the posts of Fire Officers

The Minister now stated that the Public Service Commission has no jurisdiction to select candidates for the posts of Fire Officers If this is the correct position, then why did the Commission ask for the option at all?

Will the Minister tell the number of candidates who opted for Fire Officers Posts, and got disillusioned, and how many of them are awaiting appointments?

The test was held in November, 1984 Now, when the Government is going to select and appoint the Fire Officers, and how many such posts are vacant now?

ఉ. 9-40 డాక్టర్ కె. శివప్రసాదరావు : అధ్యక్షా, 1983 వ సంవత్సరంలో గ్రూప్-2 (ఎ) ఎగ్జామినేషన్స్‌లో యస్. ఐ. యింటర్వ్యూలకు అభ్యర్థులను పిలిచిన తరువాత 1983 చివరలో ప్రిలిమినరీ తరువాత, మెయిన్ ఎగ్జామినేషన్ జరిగిన తరువాత, డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ వారి నివేదికను బట్టి ఆశాఖలో ఖాళీలు వుండడం వల్ల వాటిని భర్తీ చేదయం కోసం, గ్రూప్-2(ఎ) సబ్ ఇన్‌స్పెక్టర్ క్యాండిడేట్లను ఆప్షన్ అడగడం జరిగింది. వారు ఆప్షన్ యిచ్చిన తరువాత, రిక్రూట్‌మెంట్ గడువును సంవత్సరం పెంచినందువల్ల పర్సన్ సర్వీకాదని ఈ యొక్క భర్తీ నుండి ప్రభుత్వం తప్పించిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు)

168— పోలీసు వాహనాలలో పెట్రోలు చౌర్యము

*9531—సర్వశ్రీ కె. సత్యనారాయణ (ఇబ్రహీం పట్నం) ఎస్. వేణుగోపాలా చారి(నిర్మల్), కె. ఎర్రన్నాయుడు(హరిశ్చంద్రాపురం) జి. ఎన్ ,ఎస్. శివాజీ(సోంపేట) సి. సుబ్బయ్య (పలమనేరు) — అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) క్రింది శ్రేణి పోలీసు వారు తమ శాఖలోని వివిధ వాహనాల నుండి సంవత్సరానికి రూ. 10 లక్షల విలువగల పెట్రోలియం ఉత్పాదనలను అపహరిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని నివారించ డానికి తీసుకొన్న చర్య లెవ్వి?

డాక్టర్ కె. శివప్రసాదరావు.—

(అ) క్రింది స్థాయి పోలీసులు సంవత్సరానికి రూ 10 లక్షలు విలువచేసే పెట్రోలియం ఉత్పత్తులను దొంగిలిస్తున్న విషయం నిజంకాదు. అయితే, 1983 నుండి 1988 వరకు శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా, ఖమ్మం జిల్లాలలోను కాకినాడలోని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు 3వ బెటాలియన్‌లోను 1 నుండి 50 లీటర్ల పెట్రోలును దొంగిలిస్తున్నట్లుగా చెదురు మదురు సంఘటనలు తెలియవచ్చాయి.

(ఆ) ఈ దొంగతనాలకు బాధ్యులైనవారిపై శాఖా పరమైన చర్య తీసుకోవడం కఠిన శిక్షలు విధించడం ద్వారా తీవ్రమైన చర్య తీసుకోవడం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్ .—ప్రశ్న నెం. 169) (*8677), మరియు ప్రశ్ననెం.170 (*9318) ని విద్యాశాఖ మంత్రిగారి ఆరోగ్యం బాగా లేనందున వాయిదా వేస్తున్నాను.

## స్వల్ప వ్యవధిప్రశ్న — వాగ్రూప సమాధానములు

### హిందూపురం చక్కెర కర్మాగారం లాకౌట్

70—ఎ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10073-డబ్ల్యు

సర్వశ్రీ జె. సి. దివాకరరెడ్డి — (తాడిపత్రి) ఎం. వి. మైసూరారెడ్డి. వి. రాంభూపాల్ చౌదరి, (కర్నూలు) జి. ప్రతాపరెడ్డి, (ఆళ్లగడ్డ)

గౌరవనీయులైన చక్కెర, వక్ఫ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

(అ) హిందూపూరులోని చక్కెర ఫ్యాక్టరీలో లాకౌటును ప్రకటించిన విషయం నిజమేనా ?

(ఆ) కోట్ల రూపాయల విలువచేసే యంత్రాలను తరలించడం జరుగుతున్నట్లు వేలాది కార్మికులు నిరుద్యోగులైన మాట కూడా నిజమేనా ?

(ఇ) చెరకు రైతులకు సహాయపడుటకు, ఫ్యాక్టరీని తెరవటానికి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటి ?

చక్కెర, వక్ఫ్‌శాఖ మంత్రి (శ్రీ యస్. ఫరూక్) :—

(అ) లేదండి.

(ఆ) లేదండీ.

(ఇ) ఆ ప్రాంతంలో సమృద్ధిగా చెరకును సాగుచేసేనిమిత్తం సాగునీటి సదుపాయాలు పొందడానికి వీలుగా లోతైన బోరు బావులు నిర్మించేందుకుగాను నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు నా బార్డు బ్యాంకుసు ఆర్థికసహాయం కోరడమయింది.

శ్రీ జె సి. దివాకరరెడ్డి '— అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 'లేదండీ' అన్నారు అంటే ఫ్యాక్టరీ నడుస్తున్నదని అర్థమా? మాకు అర్థం కావడం లేదు గత సంవత్సర కాలం నుండి యిది మూతపడి వుంది. దానికి సమాధానంగా వారు 'లేదండి' అంటున్నారు. ఇది సత్య దూరమైన విషయం అదే విధంగా అక్కడి యంత్రాలను తరలించలేదని అంటున్నారు. గత నెలలో యంత్ర సామాగ్రిని తరలించడానికి ప్రయత్నం చేస్తే, అక్కడ వున్న కార్మికులు స్థానిక ప్రజలు అందరూ అడ్డుపడడం, పోలీసులు అక్కడకు పోవడం, కొంత ఘర్షణ జరగడం జరిగింది

ఈ విషయం మంత్రి గారి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా వచ్చింది. ఘర్షణ జరిగిన తరువాత కూడా కొంత సామాగ్రి తరలించబడింది. వెయింగ్ బ్రిడ్జెస్, ఎలక్ట్రికల్ కారియర్స్, వీటిని కూడా తరలించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని డిస్ మ్యాంటిల్ చేసి తరలించే అభిప్రాయం ప్రభుత్వానికి వుందా? అని అడుగుతున్నాను. అదే విధంగా ఈనాడు 50, 60 వేల ఎకరాల చెరకు పంట వుంది. ఆ రైతులను ఏమి చేస్తారు? కర్నాటక నుండి చెఱకును తీసుకురావడానికి కర్నాటక ప్రజలు సిద్ధంగా వున్నారు. వారికి ఏమి సదుపాయాలను కల్పిస్తారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. ఫరూక్ .— అధ్యక్షా, హిందూపూర్ చక్కెర ఫ్యాక్టరీకి లాకౌట్ లేదండి. 'లే ఆఫ్' ను ప్రకటించడం జరిగింది

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మిర్యాలగూడెం ఫ్యాక్టరీకి కూడా 'లే ఆఫ్'లు ప్రకటించిన మాట వాస్తవమా? లే ఆఫ్‌ను ఎప్పుడు ఎత్తి వేస్తారు? హిందూపూర్ మిర్యాలగూడాలలోని చక్కెర ఫ్యాక్టరీలలో ఏ కారణాల వల్ల లే ఆఫ్‌ను ప్రకటించారు? దీనికి ముందుగా ప్లాన్ ఎందుకు చేయలేదు?

శ్రీ యన్ ఫరూక్ :— అధ్యక్షా, మిర్యాలగూడా ఫ్యాక్టరీ కూడా లే ఆఫ్‌లో వుంది. 1989-90 లో ఫ్యాక్టరీ లో చెరకు ఆడడం జరుగుతుంది.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి, — అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

చైర్మన్ — దేనికి సమాధానం రాలేదు?

శ్రీ జె. సి దివాకరరెడ్డి — అధ్యక్షా, యంత్ర సామాగ్రిని తరలించలేదని వారు అంటున్నారు. నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను వెయింగ్ మెషిన్స్‌తో బాటు చిన్న చిన్న ఎలక్ట్రికల్ కారియర్స్ కూడా తీసుకు పోయారు. దాన్ని క్లోజ్ చేసే వుద్దేశం వుందా? లేదా దానిని ఎప్పుడు తెరిపిస్తారు?

శ్రీ యన్. ఫరూక్ :— అధ్యక్షా, ఈ సంవత్సరానికి గాను చెరకు లేనందున ఫ్యాక్టరీ లేఆఫ్ చేయడం జరిగింది రెండు సంవత్సరాల క్రితం చిన్న చిన్న వస్తువులను బోధన్ ఫ్యాక్టరీకి అవసరం వున్నందున తరలించడం జరిగింది ఇప్పుడు ఏమి తరలించడం జరుగలేదు జరుగదు కూడా

శ్రీ జె సి. దివాకర రెడ్డి — అధ్యక్షా, ఆ ఫ్యాక్టరీని ఎప్పుడు ఓపన్ చేసి చెఱకు గానుగ ఆడిస్తారు?

శ్రీ యన్. ఫరూక్ .— అధ్యక్షా, రాబోవు సీజన్‌లో ఫ్యాక్టరీ తప్పక నడుస్తుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి . — అధ్యక్షా, గత సమావేశంలో నేను ఇదే యిష్యూను 304 క్రింద రెయిజ్ చేయగా, అది హవులో రానందున వ్రాతపూర్వకంగా సమాచారం పంపించడం జరిగింది. అందులో, అక్కడ వున్నటువంటి సామాగ్రిని తరలిస్తున్నారా అంటే, క్లియర్‌గా తరలిస్తున్నాము అని మంత్రి గారి అనుమతితో రిటెన్ ఆన్సర్ నాకు వచ్చింది. వారే ఈ నాడు లేదు అంటున్నారు.

చైర్మన్ — చిన్న చిన్న సామాగ్రి తరలించినట్లు చెబుతున్నారు కదా.

శ్రీ వి రాంభూపాల్ చౌదరి :—అధ్యక్షా, లేదు అని ఎందుకు ఆన్సర్ యివ్వాలి?

చైర్మన్ :— ఏదైనా వయొలేట్ చేసినట్లయితే, ప్రివిలేజు మోషన్ మూవ్ చేయండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి — నాబార్డ్ లోన్‌కు కూడా అప్లయి చేశామని వారు అన్నారు. అవన్నీ ఆలోచించకుండా, రాష్ట్ర బడ్జెటులోనే కేటాయించి, షుగర్ ఫ్యాక్టరీ నడిపే ఆలోచన వుందా? షుగర్ ఫ్యాక్టరీలను యిమీడియేట్‌గా ఓపెన్ చేసి రన్ అయ్యే విధంగా చేస్తారా?

శ్రీ యన్. ఫరూక్ :— అధ్యక్షా, నాబార్డ్ వారు అనుమతి యివ్వడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో 400 గొట్టపు బావులను త్రవ్వే స్కీమును ఏర్పాటు చేశాము. అనంతపురం, హిందూపురం ప్రాంతాలలో నడుపబడే చక్కెర కర్మాగారాలను అభివృద్ధిలోనికి తీసుకురావడానికి ప్రభుత్వం ఆసక్తితో వుంది. 1989–90 సీజన్‌లో గానుగ ఆడడానికి ప్రభుత్వం తప్పక ప్రయత్నిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె సి. దివాకరరెడ్డి :— అధ్యక్షా, 1988–89లో కాకుండా 1989–90 లో మీరు గానుగ ఆడిస్తారా? ఈ సంవత్సరం ఆడిస్తామని అన్నారు కదా

శ్రీ యన్ ఫరూక్ :— అధ్యక్షా, ప్రస్తుత సంవత్సరానికి గాను లే ఆఫ్ చేయడం జరిగింది. రాబోయే సీజన్‌లో గానుగ ఆడించడం జరుగుతుంది అని స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది 1989–90 సంవత్సరంలో మిర్యాలగూడా, హిందూపూర్ ఫ్యాక్టరీలలో తప్పక క్రషింగ్ చేయడం జరుగుతుంది

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, రాబోయే సీజన్‌లో కూడా లేదని అంటున్నారు ఎందుకని?

(ఇంటరప్షన్)

శ్రీ యన్. ఫరూక్ :— అధ్యక్షా, ప్రస్తుత సీజన్ అంటే ఈ సంవత్సరం అక్టోబర్ లేదా నవంబర్ నుండి మొదలవుతుంది. రాబోవు సంవత్సరం నవంబర్ నుండి మొదలు అవుతుంది.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, మంత్రి గారి నియోజక వర్గంలోని నంద్యాల లోని ఫ్యాక్టరీ కూడా క్లోజు అయింది.

శ్రీ యన్. ఫరూక్ :— అధ్యక్షా, నంద్యాల ఫ్యాక్టరీ క్లోజు కాలేదు.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, నా నియోజక వర్గంలో బ్రహ్మాండంగా నడుస్తోంది. కడప, మిర్యాలగూడా ఈరెండు చోట్లా లే ఆఫ్ ప్రకటించడం జరిగింది. అందువల్ల ప్రభుత్వానికి ఈ రోజు రూ. 570 కోట్ల ఎక్సయిజు యిన్‌కం వస్తోంది. అంటే కేవలం షుగర్ గానుగ ఆడించడం వల్లా వస్తున్నది. 100 టన్నుల చెరకును మనం గానుగ ఆడకపోతే, ప్రభుత్వానికి రూ. మూడు లక్షల నష్టం వస్తుంది. ప్రభుత్వం

తన కాళ్లను తానే గొడ్డలితో నరుక్కునే పరిస్థితికి వస్తూ వుంటే, మరొకవైపు కుంకుమ మీద కాటుక మీద ట్యాక్స్ వేసి, లోటును భర్తీ చేసుకునే విధానం సరి అయినది కాదు. మన ప్రక్క రాష్ట్రాలయిన మహారాష్ట్ర, కర్నాటకలలో చెరకు ఫ్యాక్టరీలు ఎంతో బాగా పని చేస్తున్నాయి. రైతుకు గిట్టుబాటు ధర యివ్వక ఫుల్‌గా క్రషింగ్ చేయక, రికవరీ పర్సెంటేజి పడిపోయి ఈ కారణాలన్నింటి వల్ల నష్టం వస్తూ వుంటే, దానికి శిక్ష రైతులకు వేయడం భావ్యం కాదు. మీరు ధరలు పెంచి, మహారాష్ట్ర, కర్ణాటకలు అవలంభించిన విధానంలో చేయండి. ఆ రాష్ట్రాలలో ట్రాన్స్‌పోర్టు, హార్వెస్టు వారు తీసుకొని చేయడం జరుగుతోంది స్పీకర్ గారు పెట్టిన సెమినార్‌లో కానివ్వండి. యం. నారాయణ రెడ్డి గారు యిచ్చిన రిపోర్టులో కానివ్వండి చెప్పిన వాటిలో ఒక్కటి కూడా అమలు చేయకుండా కేవలం ఈ సంవత్సరమే 4 ఫ్యాక్టరీలను మూత వేయడం అనేది, కాళిదాసు తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున పద్ధతిలో ఉంటుంది.
ఉ. 9-50 ఇది చాలా విచారకరం. ఈ పరిస్థితి, ఈ దవుర్భాగ్యకరమైన పరిస్థితి ప్రభుత్వానికి రావడం విచారకరమైన విషయం.

డాక్టర్ ఎస్. వి. మైసూరారెడ్డి :— వారు సమాధానం చెపుతారా?

చైర్మన్ :— వారు సజెషన్ చేశారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— రాష్ట్రానికి నష్టం వస్తుందని ఈ ఫ్యాక్టరీలను క్లోజు చేయడం కాదు, మనము షుగర్ ఇండస్ట్రీని వేరేగా తీసుకొని, సర్ సిల్కును వేరే తీసుకొని, ఇంకోటి తీసుకొని చేస్తే కాదు. ఆన్ ది హోల్ ప్రభుత్వానికి లాభాలు ఎట్లా వస్తాయి, వందల కోట్లు ఎట్లా వస్తాయి అన్నప్పుడు, నిన్న ఎక్సయిజు డిమాండులో చెప్పారు. 16 వేల టన్నుల మొలాసిస్ తక్కువ పడుతుందని, మనము వేరే రాష్ట్రాల నుంచి కొనవలసి వస్తుందని చెప్పారు.

చైర్మన్ :— మీకు ఆన్సర్ ఏమి కావాలో అడగండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— లాభాల విషయం చూసుకోకుండా నడిపించి రాష్ట్ర ఆదాయం పెంచేవిధంగా చేయమంటున్నాను. ఆపద్ధతిలో చేసే దానికి ఎమ్. నారాయణ రెడ్డి గారి కమీషన్ రిపోర్టు. అలాగే స్పీకర్ గారు సెమినార్ పెట్టి రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టులో ఉన్నవి అమలు జరిపి ఈ నాలుగు ఫ్యాక్టరీలను నడిపించి రాష్ట్ర ఆదాయం పెంచమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఫరూక్ :— బాగారెడ్డి గారు తెలియజేసినట్లుగా ప్రస్తుత సీజన్‌కి మిర్యాలగూడ. హిందూపూర్, కడప షుగర్‌కేన్ జోన్ ఏరియాస్‌లో షుగర్‌కేన్ పెద్దగా లేదు. కేవలం 400, 500 ఎకరాల కన్నా ఎక్కువగా లేదు. ఈ సీజన్‌లో ఈ ఫ్యాక్టరీలను నడిపితే రైతుల మీద అధికభారం పడుతుంది. కోట్ల రూపాయలు నష్టం వస్తుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాము. కాబట్టి లే ఆఫ్ చేయడం జరిగిందని కూడా గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— మహారాష్ట్ర కర్నాటక ధరలు ఇవ్వండి. రైతులకు నష్టం వస్తుంది అంటే ఒక టన్నుకు ఒక క్వింటాల్. 25 కేజీల బెల్లం అవుతుంది.

ప్రభుత్వం నష్టపడినా ప్రజానీకానికి లాభం చేయాలని చెరకు పండిస్తే మహారాష్ట్ర, కర్నాటక ఇచ్చే రు 300 ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్, ఫ్రీ హార్వెస్టేషన్ ఇచ్చి చేయండి. మనం రు 230 ఇస్తున్నాము భారతదేశములో అందరికంటే మేము ఎక్కువ ఇస్తున్నామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో ఇస్తున్నట్లు ఇచ్చి ఫ్రీ హార్వెస్టేషన్ ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్ ఇచ్చి చేయండి ఆలా ఈ నాలుగు ఫ్యాక్టరీలను నడిపించండి నడిపిస్తే నష్టాలు ఎట్లా వస్తాయి. తప్పకుండా లాభాలు వస్తాయి

డాక్టర్ ఎమ్. వి మైసూరారెడ్డి :— హిందూపూర్ షుగర్ ఫ్యాక్టరీ ముఖ్య మంత్రి గారి నియోజక వర్గంలో ఉంది అలాగే కడపలో ఒక షుగర్ ఫ్యాక్టరీ ఉంది మంత్రిగారు కడప షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పలేదు. అది కూడా లే ఆఫ్ లోనే ఉందని అనుకుంటున్నాము. మిగతా రెండు ఫ్యాక్టరీలు లే ఆఫ్ చేసిన దానికి చెరకు లేదంటున్నారు. చెరకు లేని దానికి కారణం వారికి నీరు సక్రమంగా ఇవ్వకపోవడం ఒక కారణం ఇది ఎట్లా ఉంది అంటే పిచ్చి కుదిరితే కాని పెళ్ళి కుదరదు, పెళ్ళి కుదిరితే కాని పిచ్చి కుదరదు అన్నట్లుగా ఉంది మాకు జరిగిన అన్యాయాల గురించి మేము చెపుతూ నీరు ఇవ్వండని అంటున్నాము. నీరు లేకపోతే చెరకు రాదు చెరకు లేకపోతే ఫ్యాక్టరీ పని చేయదు దీని కంటే రాయలసీమలో వారందరికి రిహాబిలిటేషన్ కలిగించేది మేలు అక్కడ చెరకు లేకపోతే ప్రక్కన ఉన్న నెల్లూరు నుంచి చెరకు కొనవచ్చు పావుగడ నుంచి బెంగళూరుకు చెరకు పోతూ ఉంటుంది కాబట్టి ఆ చెరకును హిందూపూర్‌కు కొనవచ్చు ఈ ఫ్యాక్టరీలను ఇలా చేసి నడపవచ్చు అంతే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి రావలసిన షుగర్ సెస్‌ను రాబట్టి వీటిని నడిపించండి లే ఆఫ్ చేస్తామని చెప్పడం బాగా లేదు లే ఆఫ్ చేయకుండా ప్రక్కన ఉన్న ప్రాంతాల నుంచి చెరకును తీసుకొని నడిపించక పోతే అక్కడ ఉండే వారి పొట్టలు కొట్టినట్లు అవుతుంది. అందుకని ఈ సంవత్సరమే ఆడిస్తారా లేదా? ఊరికే పని చేయడం లేదని అక్కడి యంత్ర సామగ్రిని తరలించడం బాగా లేదు చాలా గొప్పనైన అన్యాయం చేసిన వారు అవుతారు కాబట్టి లే ఆఫ్‌లేకుండా ఈ సంవత్సరమే ఆడిస్తారా, లేదా?

శ్రీ ఎన్ ఫరూక్ :— హిందూపూర్ షుగర్ ఫ్యాక్టరీ గురించి గౌరవ సభ్యులు దివాకరరెడ్డి గారు ప్రశ్న వేసిన తరువాత ఆ ఏరియాలో, కర్నాటక బోర్డర్ ఏరియాలో చెరకు గురించి కలక్టర్ గారిని ఒక రిపోర్ట్ ఇవ్వమని చెప్పడం జరిగింది వారి యొక్క రిపోర్టులో 400, 500 ఎకరాలలో తప్ప అక్కడ చెరకు లేదని వారు ఖచ్చితమైన రిపోర్టు ఇవ్వడం జరిగింది. అక్కడి నుంచి చెరకు ట్రాన్స్‌పోర్టు చేసుకుంటే కొన్ని లక్షల రూపాయలు అధిక భారమవుతుంది ఈ భారం అంతా నిజాం షుగర్ ఫ్యాక్టరీ మీద పడుతుంది. ఈ పరిస్థితులలో మహారాష్ట్ర నుంచి, కర్నాటక నుంచి తీసుకుంటే ఆ భారం ఇతర ఫ్యాక్టరీల మీద పడుతుంది. రాబోయే సీజన్‌లో తప్పకుండా ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తప్పకుండా గానుగ ఆడడానికి ప్రయత్నం చేస్తాము. కడప ఫ్యాక్టరీ క్రింద ఇంతవరకు ప్రభుత్వ పరంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— మంత్రిగారు అక్కడ కేన్ లేదంటున్నారు. కేన్

ఉంది యాభై లేక అరవై వేల టన్నుల కేన్ ఉంది అవసరం అయితే పొరుగున నుంచి వచ్చే దానికి ఉంది ఈవేళ సందర్భాలు లారీలు ఈ ఫ్యాక్టరీ ఆంపనుండి ప్రక్క నుంచి మైసూర్ స్టేట్‌కు, మిగతా ప్రాంతాలకు పోతోంది, షుగర్ కేన్ ఉన్నప్పుడు ఎందుక మీరు ఆడించరు?

శ్రీ ఎన్ ఫరూక్ :— అక్కడ యాభై అరవై వేల టన్నుల చెరకు ఉంది వారు చెప్పారు వారు అక్కడ కూర్చొని యాభై అరవై వేల టన్నులు ఆ ఫ్యాక్టరీ సప్లయి చేస్తే తప్పకుండా ఆఫ్యాక్టరీ ఆడుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను

శ్రీ జె సి దినాకరరెడ్డి :- మీరు కాంపిటేటివ్ రేటు ఇస్తే యాభై అరవై వేల టన్నులే కాదు లక్ష టన్నులు వచ్చే దానికి అవకాశం ఉంది ఇది దత్తపుత్రులు వారి కానుక మాకు, మిమ్మల్ని ఎన్నుకొన్న దానికి మా కిచ్చుపు కొడుతున్నారా అని అడుగుతున్నాను

శ్రీ ఎన్ ఫరూక్ :— యాభై వేల టన్నులు, అరవై వేల టన్నులు చెరక సప్లయి చేస్తామని, ఆ ఫ్యాక్టరీకి ఇస్తామని అగ్రిమెంట్ ఇస్తే తప్పకుండా ఫ్యాక్టరీ ఆడుతుందని మనవి చేస్తున్నాను

డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి — సభ్యుల ఆవేదన ఇంకా ఇప్పటికి మంత్రిగారికి పూర్తిగా అర్థమయినట్లు లేదు ఆయన రాయలసీమ వాడు అయినప్పటికి కూడా చక్కెర శాఖా మంత్రిగా ఉన్నప్పటికి కూడా రాయలసీమకు సంబంధించిన చక్కెర ఫ్యాక్టరీస్ మిషనరీ అంతా ఎత్తుకొని పోతూ ఉంటే ఏమీ చేతకాని వాడి మాదిరిగ చూస్తున్నారు అంటే ఇంత కంటె సిగ్గు మాలిన పని ఇంకోటి ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్ ఫరూక్ .— క్షమించాలి అధ్యక్షా గౌరవ సభ్యులు చేతకాని వాడ అంటున్నారు. ఎటువంటి తరలించడం జరగలేదు ప్రస్తుతానికి అని మీ ద్వారా తెలియజేస్తున్నాను

డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి :— బెల్టింగ్స్ పగలకొట్టి పెద్ద అంటే పెద్ద పెద్ద మోటారులకు, పెద్ద పెద్ద మెషినరీకి ఉండే కాంక్రీట్ బెడ్స్ పగలగొట్టి లారీలక ఎత్తిన విషయం అవాస్తవమా, చెప్పమనండి పోయిన సారి రాంభూపాల్ చౌదరి గారు అడిగిన దానికి రిటెన్ రిప్లయిలో ఆ విధంగా తరలించడం వాస్తవమే అన్నారు వారు కేవలం సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు కనీసం ఇప్పటికైనా వాస్తవమైన పరిస్థితి గురించి ఆలోచించాలి బాగారెడ్డిగారు చెప్పారు ప్రతి 100 టన్నుల షుగర్ కేన్ బయటికి పోతే రాష్ట్రానికి రు 3 లక్షల ఆదాయం స్టేట్ ఎక్సయిజ ద్వారా వచ్చేది నష్టపడడం జరుగుతుంది అని చెప్పారు కర్నాటక కన్నా ఎక్కువ ఇస్తే మనకు షుగర్ కేన్ వస్తుంది చాలా సింపుల్, కర్నాటకలో ఇచ్చే దాని కంటె ఒక్క రు. 10 ఎక్కువ రేట్ ఇవ్వగలమని ఖచ్చితంగా చెప్పండి 50 వేల టన్నుల షుగర్ కేన్ తెచ్చే బాధ్యత మేము తీసుకుంటామని చాలెంజి చేసి చెపుతున్నాము. అంతకన్నా రు. 100 షుగర్ కేన్‌కు తక్కువ రేట్ ఇస్తున్నాము. ఇక ఏ విధంగా అక్కడ గ్ర

చేస్తారు అక్కడి నుండి షుగర్ కేన్ బయటకు పోతోంది, ఖచ్చితముగా కనీసం రు 10 ఎక్కువ ఇస్తున్నారు. వాటి విషయం కాకుండా కడప షుగర్ ఫ్యాక్టరీకి ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ అసలు ఇవ్వడం లేదు ప్రతి చోటా ఇస్తున్నారు. కనీసం కొట్టించడానికి కూడా వారే ఇస్తున్నారు మహారాష్ట్రలో ఇస్తున్నారు ఆఖరుకు మన స్టేట్‌లో కొన్ని ఫ్యాక్టరీలలో చేస్తున్నారు నెల్లూరులో చేస్తున్నారు మాకు ఇక్కడ ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఇప్పించి అవసరమైతే ప్రక్కనున్న నెల్లూరు నుంచి తీసు కోవచ్చు. అక్కడ సర్‌ప్లస్ ఉంది నెల్లూరు నుంచి కడప చాలా దగ్గర ఈ విధంగా బయట నుంచి తీసుకువచ్చి అక్కడ ఉన్న కార్మికుల పరిస్థితి బాగుపరుస్తారా లేదా అని రాయలసీమ మంత్రిగా జవాబు చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఫరూక్ — నెల్లూరు నుండి కడపకు ఫ్యాక్టరీని తరలించిన విషయం ఉ. 10-00
గౌరవ సభ్యులకు తెలుసునో, లేదో గత సంవత్సరం నెల్లూరు నుంచి కడపకు ట్రాన్స్ పోర్ట్ సబ్సిడీ ఇవ్వడం వల్ల దాదాపు 25 లక్షల రూపాయలు ప్రభుత్వం మీద భారం పడింది.

డాక్టర్ వై. ఎస్. రాజ శేఖరరెడ్డి — రేట్లు ఎక్కువగా వున్నాయి అవి పెంచితే అన్నీ సరిపోతాయి కె సి కెనాల్‌కు నీరు సక్రమంగా యివ్వాలి నీరు యివ్వకుంటే చెరకు ఎలా పండుతుంది?

శ్రీ ఎన్ ఫరూక్ — భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని రేట్లు మన ఆంధ్ర రాష్ట్రంలో ఇవ్వడం జరుగుతున్నది కేవలం ఒక్క 230 రూపాయలు వాన్ రికవరీ బేసిస్ మీద మన రాష్ట్రంలో ఇవ్వడం జరుగుతున్నది

శ్రీ ఎం. బాగారెడ్డి — నేను ఆర్గ్యుమెంట్ చేయడం లేదు సొల్యూషన్ మాత్రమే చెబుతున్నాను మంత్రిగారు నెల్లూరు నుంచి కడపకు షుగర్‌కేన్ ఫ్యాక్టరీ తెచ్చినామని చెబుతున్నారు ఇది అవ్యవహారిక ఎలా అంటే అంత దూరం నుంచి తేవలసిన అవసరం ఎందుకు వచ్చింది. కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కర్నూలులో కాని, కడపలో కాని, హిందూపూర్‌లో కాని, మిర్యాలగూడలో కాని ఫ్యాక్టరీ మనం కట్టించాము 250 టన్నుల చెరకు క్రష్ వేసే రూ 2 1/2 కోట్లు, 3 కోట్ల రూపాయల విలువ చేసే ఫ్యాక్టరీ ఈ రోజు 10, 11, 12 కోట్ల రూపాయల వరకు వున్నది. ఇది మన ఎసెట్స్ వున్నాయి. దీనిని ఏ విధంగా సిస్టమేటిక్‌గా నడిపి మన రాష్ట్రానికి లాభం కలిగించాలంటే ఎడ్యుకేటెడ్ ప్రైవేట్, లేబర్ సప్లయి రెండూ అవసరం మన తాతలు, తండ్రులు. పాత కాలంలో జొన్న వేస్తే జొన్న, సజ్జవేస్తే సజ్జనే ఏ పంట వేస్తే ఆ పంటనే వేసుకునేవారు కాని ఈ రోజు కంపారిటివ్ స్టడీ చేస్తున్నారు వేరుశనగ వేస్తే ఎంత లాభం, కాటన్ వేస్తే ఎంత లాభం వేరుశెనగ వేస్తే ఎంత లాభం, హిందూపూర్‌లో మల్బరీ వేస్తే ఎంత లాభం వస్తుందని ఈ విధంగా కంపారిటివ్ స్టడీ చేస్తున్నారు మల్బరీ కంటే ఎక్కువ ఆదాయం రాగల పరిస్థితి వుంటే తప్పకుండా వేస్తారు మహారాష్ట్రలో 104 చక్కెర ఫ్యాక్టరీలు, కర్నాటకలోని చక్కెర ఫ్యాక్టరీలు నష్టాలు లేకుండా నడుస్తున్నాయి.

అంటే మన ప్రభుత్వం మొదట రెమ్యూనరేటివ్ ప్రైజెస్ యివ్వాలి రెండవది మిర్యాల గూడాలో కానీ, మెట్‌పల్లిలో కానీ, కడపలో కానీ, ఎక్కడయితే నీటి సమస్య వున్నదో అక్కడ దానిని పరిష్కారం చేసేందుకు తక్షణమే చర్య తీసుకోవాలి రికవరీ ఈజ మెయిన్ పాయింట్ ఫర్ సక్సెస్ ఆఫ్ ది షుగర్ ఫ్యాక్టరీ. ఆ రికవరీని పెంచేందుకు హార్వెస్ట్ అండ్ క్రషింగ్ మధ్య గ్యాప్‌ను తగ్గించాలి. ఉయ్యూరు ప్రయివేట్ ఫ్యాక్టరీ కానీ, ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీ కానీ, 11 శాతం రికవరీ తెస్తే ఏరియా డెవలప్‌మెంట్ కొరకు ప్రతి సంవత్సరం గ్రాంట్‌గా వారు రెండు కోట్ల రూపాయలు, అంత బహుశ యిూరియా ఫ్రీగా ఇస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ కానీ, కో అపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కానీ, చెరకు వుత్పత్తి దారులకు 50 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి ఇచ్చింది. అది ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు? ఎంత త్వరగా ఖర్చు పెడుతున్నారు? నీటివసరులు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇస్తున్నది చేస్తున్నాము అది చేస్తున్నామని వ్రాసి ఇక్కడ నుంచి అక్కడి నుంచి రెడ్ టేపిజం నుంచి ఆరునెలలు అయిపోయింది. ఒక్క పైసా కూడా ఖర్చు కాలేదు రు. 50 కోట్లు అలాగే మూలుగుతున్నాయి. మరి ఒక్కొక్క ఫ్యాక్టరీకి 2 కోట్లు, 3 కోట్లు, 4 కోట్ల రూపాయలు ఈ విధంగా ఇచ్చిన దానిని వాటర్ ప్రాబ్లమ్‌కు కానీ, రికవరీ ప్రాబ్లమ్‌కు కానీ హార్వెస్ట్ ప్రాబ్లమ్‌కు కాని వినియోగించడానికి మంత్రిగారు ఆఫీసర్స్‌ను కూర్చో బెట్టుకొని చర్చించాలి హిందూపూర్ కానీ, మిర్యాలగూడాలో కానీ, కడపలో కానీ ఈ ఫ్యాక్టరీలను ఈ సంవత్సరమే ప్రారంభించాలి లేకపోతే వందల కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. దానికి బాధ్యులు వారేనని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మిర్యాల గూడెం ఫ్యాక్టరీకి ప్రక్కనే వున్న కృష్ణా జిల్లా నుంచి షుగర్‌కేన్ తేవడానికి అవకాశం వున్నది అది తెచ్చి ఫ్యాక్టరీని నడిపించ వచ్చు. మిషనరీ పాడైపోకుండా వుంటుంది. దీని వలన కార్మికులకు కూడా ఉపాధి అవకాశం దొరుకుతుంది. మరి ఆ ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. ఫరూక్ :— కృష్ణా జిల్లాలో వుండే ఫ్యాక్టరీలకే కేన్ ఎక్కువ పడుతున్నది. ఉయ్యూర్ ఫ్యాక్టరీ దాదాపు 10 లక్షల టన్నుల కెపాసిటీ కలిగి వున్నది అలాంటిది కేవలం 7 లక్షల టన్నుల చెరకునే ఆడుతున్నది. అలాంటిది ఏమయినా వుంటే తప్పకుండా తీసుకువచ్చి ఫ్యాక్టరీని ఆడించేదానికి అభ్యంతరం లేదు. తప్పకుండా చేస్తాము.

శ్రీ జె. సి దివాకర్‌రెడ్డి .— పోయిన సంవత్సరం లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు నష్టం వచ్చినందు వలన ఫ్యాక్టరీని క్లోజు చేశామంటున్నారు అది న్యాయమైనది కాదు అది ఇప్పటికే దుర్భిక్షంతో, కరువు కాటకాలతో వున్న ప్రాంతం వేలాది, వందలాది రైతుల కోసం, కార్మికుల కోసం అవసరం అయితే ప్రభుత్వం 2 లక్షలు, 3 లక్షల రూపాయిల నష్టం భరించేదానికి కూడా సిద్ధంగా వుండాలి మా అసెస్‌మెంట్ ప్రకారం అక్కడ 50 వేల, 60 వేల టన్నుల షుగర్‌కేన్ వుంది. ఒక వేళ ఇంకా తక్కువ వస్తుందని అనుకొన్నట్లయితే గోరీ బిదిలీ నుంచి, పావుగడ నుంచి కూడా షుగర్‌కేన్ రావడానికి అవకాశం వుంది. దూరం ఎక్కువ లేదు మరి ఇది ఏమయినా ప్రభుత్వం వుద్దేశ పూర్వకంగా దీనిని లే ఆఫ్ చేసి, లాకౌట్ చేసి, ఇంకొ

చేసి ఏమైనా దత్తపుత్రులు వారికి ధరలకు అమ్మే ప్రతిపాదన వుందా? ఒకనాడు మా లోకల్ మంత్రిగారు ప్రైవేట్ వాళ్లకు ఇప్పించాలనే ప్రయత్నాలు సాగుతున్నవని చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్ ఫరూక్ :— గౌరవ సభ్యులు మా మంత్రిగారు ప్రయివేట్ వాళ్లకు అమ్మాలని నిర్ణయం తీసుకొన్నారని నిందలు వేశారు. అది సత్యదూరము, దయచేసి రికార్డు నుంచి తొలగించాలి.

(ఇంటరప్షన్)

చైర్మన్ :— దివాకర్‌రెడ్డి గారు 60 వేల టన్నులు గనుక అగ్రిమెంట్ చేయించే పద్ధతిలో ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదని వారు చెప్పారు

శ్రీ జె సి దివాకర్‌రెడ్డి :—ఎవరికీ ఫ్యాక్టరీని అమ్మక, దీనిని ఈ సంవత్సరం ప్రయివేట్ వాళ్లకు అమ్మమని చెప్పమనండి

శ్రీ ఎన్ ఫరూక్ — దీనిని ప్రయివేట్ వాళ్లకు అమ్మే ప్రస్తావన లేదు.

శ్రీ జి. ప్రతాపరెడ్డి :— 'సుపుత్రా కొంప పీకరా, కాని ఒక సామెత వుంది. వారు దత్తపుత్రుడనని తనకు తాను స్వంతంగా చెప్పుకున్నారు. మరి హిందూపూర్‌లో ముఖ్యమంత్రి గారిని ఎన్నుకొంటే అక్కడున్న ఒక ఫ్యాక్టరీని కాపాడలేని పరిస్థితి వచ్చింది. ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన ప్రాంతాల్లో ఇరిగేషన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేసి షుగర్‌కేన్ ఎక్కువగా పండించి ఆ ఫ్యాక్టరీని నడిపించి అవకాశం ఎంతయినా వుంది. ముఖ్యమంత్రిగారికి ఇది ఏమీ పెద్ద విశేషమైనది కాదు. అదే విధంగా సాక్ష్యాత్తు చక్కెర శాఖామాత్యులు వున్న నంద్యాల టవున్‌లో షుగర్ ఫ్యాక్టరీ గతి ఇదే విధంగా వున్నది కాబట్టి రైతులకు ఇరిగేషన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేసి షుగర్‌కేన్ పండించడంలో ఎక్కువ శ్రద్ధ కనబరిచే దానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకొంటున్నదా?

శ్రీ ఎన్. ఫరూక్ :— గౌరవ సభ్యులు తెలియజేస్తున్నట్లుగా అసలు షుగర్‌కేన్ ఉ. 10-10
లేదు. 400 ఎకరాలు అక్కడ లేవు.

శ్రీ జి. ప్రతాపరెడ్డి :— పండించేదానికి ఏ చర్యలు తీసుకొంటారు? లేనప్పుడు షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు కట్టడం జరిగింది. ప్లాన్ లేకుండా ఎందుకు చేసారు?

శ్రీ ఎన్ ఫరూక్ — ఆ షుగర్ ఫ్యాక్టరీ గురించి నాకన్నా వారికే బాగా తెలుసు. ఆ విషయాలలోకి నేను పోదలచుకోలేదు

చైర్మన్ .— ఇప్పుడు మీరు కనుక సంబంధిత ... చేసి ఉంటారు ఆ ఫ్యాక్టరీని మూసేస్తారా? లేక ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఏమైనా చేస్తారా? హిందూపూర్ గాని కడప గాని మరొకటి గాని

శ్రీ ఎన్ ఫరూక్ .- నంద్యాలలో దాదాపు 400 బోరుబావులు బావులు వేయడం జరిగింది అమలులో ఉంది. కడప షుగర్ ఫ్యాక్టరీ గురించి సమగ్రమయిన రిపోర్టు ఇవ్వలేదని, కేంద్రం నుంచి వచ్చే నిధులు రాలేదు కడప ఫ్యాక్టరీకి కావలసిన నిధు

గురించి అవసరం అయితే నేను డిల్లీ వెళ్లడం జరుగుతుంది హిందూపూర్ ఫ్యాక్టరీ ఎందుకు మూసారని అడుగుతున్నారు. 1972–74 లో అక్కడ ఫ్యాక్టరీ స్టార్ట్ చేసారు. అప్పుడున్న ప్రభుత్వమే మూసేసింది.

శ్రీ జి ప్రతాప రెడ్డి .— అక్కడ షుగర్ కేన్ లేదని అంటున్నారు. అది వాస్తవం కాదు షుగర్ కేన్ ఉంది కాబట్టి ఫ్యాక్టరీ కట్టడం జరిగింది కేటగారికల్ గా సమాధానం చెప్పండి. షుగర్ కేన్ రావడానికి ఫెసిలిటీస్ క్రియేట్ చేసి పంటలను పెంచడానికి ప్రయత్నం చేస్తామని చెప్పమనండి కడప, హిందూపూర్, నంద్యాలలో షుగర్ కేన్ ఇతర ప్రాంతాలకు తరలించబోమని హామీ ఇవ్వాలి.

చైర్మన్ :— ఈ ఫ్యాక్టరీస్ నుండి ఎక్కడికి తరలించబోమని హామీ ఇవ్వండి.

శ్రీ ఎన్. ఫరూక్ .— తరలించబోము.

చైర్మన్ .— స్వల్ప వ్యవధి ప్రశ్న—వాగ్రూప సమాధానములు ముగిసినవి.

## సభా కార్యక్రమము

డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి .— అధ్యక్షా, ఆర్చిస్ ఫ్లయింగ్ ఐ హాస్పిటల్ ఎక్కడెక్కడో చికిత్సలు చేసుకొంటూ ఇక్కడకు వచ్చింది బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి గారు ప్రారంభోత్సవం చేసారు. ముఖ్యమంత్రిగారు ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు హెలికాప్టర్ లో కాకినాడ బయలు దేరి వెళ్లారు కర్నాటకకు చెందిన ఈ చేతక్ హెలికాప్టరులో ముఖ్యమంత్రితో పాటు ఆయన ప్రత్యేక కార్యదర్శి శ్రీ పి ఎల్ సంజీవరెడ్డి ప్రధాన భద్రతాధికారి శ్రీ నర్సయ్య మాత్రమే కాకినాడ వెళ్లారు తన సోదరుడు శ్రీ త్రివిక్రమరావు కుమారుడు శ్రీ కళ్యాణ చక్రవర్తి వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరు కావడానికి శ్రీ రామారావు కాకినాడ వెళ్లారు అదే సమయంలో ప్రత్తిపాడు నియోజక వర్గానికి జరుగనున్న ఉప ఎన్నిక విషయమై తూర్పు గోదావరి జిల్లా నాయకులతో ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారని తెలిసింది.

(అంతరాయం)

నేను ఎందుకు ఇది మీ దృష్టికి తీసుకు వస్తున్నానంటే ... ... ... . .

(అంతరాయం)

## సమాచారం నిమిత్తం కోరిన అంశం .

శ్రీ ఎం వి కృష్ణారావు యితరుల అరెస్టు గురించి.

శ్రీ ఎం. బాగారెడ్డి .— అధ్యక్షా, ఒక సీరియస్ విషయం స్పీకర్ గారితో మేము మాట్లాడడం జరిగింది వారి చాంబర్ లో.

(అంతరాయం)

స్పీకర్ గారు నాకు అనుమతి ఇవ్వడం జరిగింది శ్రీ ఎం. వి కృష్ణారావుగారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి—ఆయన షష్టి పూర్తి జరుపుకొని 10 సంవత్సరాలు అయింది ఆయన టెర్రరిస్టు కాదు అహింసావాది. ఆయన ఎక్కడికైనా పోయి అల్లర్లు చేస్తాడంటే ఎవరూ నమ్మరు. అటువంటి వ్యక్తిని నల్గొండలో అరెస్టు చేసి జైలుకు పంపడం చాలా విచారకరమయిన విషయం. దాని విషయంలో మినిష్టరు గారు సమాధానం చెప్పవలసి ఉంది. పేపర్లో కూడా వచ్చింది. చాలా తీవ్రమయిన విషయం. మా పార్టీలో చాలా సంచలనం కలిగిస్తోంది. హోం మినిష్టరు గారు ఏమి చేస్తారు? ఇమీడియట్‌గా ఆయనను రిలీజ్ చేయాలి. ఈ రాష్ట్రంలో ఎంతోమంది నేరాలు చేసి ఇల్‌లీగల్‌గా ఉంటే ఏమీ జరగడం లేదు. మండలి వెంకట కృష్ణారావు గారిని ఎందుకు అరెస్టు చేయవలసి వచ్చింది? ఆయన టెర్రరిస్టు కాదు, లా అండ్ ఆర్డర్‌కు ప్రమాదకరమయిన వ్యక్తి కాదు అహింసా వాదిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడం అన్యాయం, అక్రమం అని నేను భావిస్తున్నాను

శ్రీ డి. కె సమరసింహారెడ్డి (గద్వాల్) – మండలి వెంకటకృష్ణారావు గారినే కాకుండా వారితో బాటు కౌన్సిల్ డెప్యూటీ చైర్మన్‌గా ఉన్నటువంటి చక్రపాణి గారు మల్లికార్జున శర్మగారు ఇంకా కాంగ్రెసు పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నల్గొండలో జరుగుతున్న దమనకాండలు, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దుర్మార్గాలు ఏమిటని తెలుసుకోవడానికి వెళితే అటువంటి వ్యక్తులను అరెస్టు చేయడం ఏమిటి?

Have they run amuck. They do not know what is happening in the State. I request the Minister to make a statement

శ్రీ ఎం బాగారెడ్డి . – మంత్రిగారితో సమాధానం చెప్పించండి. లెట్ ది మినిస్టర్ రిప్లయ్ ... . . ...

(అంతరాయం)

డా. కె. శివప్రసాద్ రావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన వివరాలు కొన్ని నా దగ్గర ఉన్నాయి. పూర్తిగా వివరాలు సేకరించిన తరువాత చెబుతాను. లేదు ఇప్పుడే ప్రిలిమినరీగా నావద్ద ఉన్నదే చెప్పమంటే చెబుతాను.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి:—గౌరవనీయులైన సమరసింహారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెసు కార్యకర్తల మీద దౌర్జన్యాలు జరుగుతుంటే వెళ్ళారు అన్నారు. ఒకరిని దారుణంగా చంపారు ఇంకొకరి ఇంటిలో దూరి దౌర్జన్యం చేసారు. ఇదంతా కాంగ్రెసు వారే చేసారు. చక్కిలం వెంకటేశ్వర రావుని చంపారు. ఈ ఫ్యాక్ట్సు చూడడానికి 300 మంది కాంగ్రెసు వారు పోయారు. మొగుడ్ని కొట్టి మొగసాలకు ఎక్కినట్లు ఉంది. ముందుగానే ఒకరిని చంపి వేయడం జరిగింది. వారే అన్నీ చేస్తున్నారు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— ఆ జిల్లాలో ఎవరు ఏమి చేస్తున్నారో అందరికి తెలుసు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — మా జిల్లా గురించి ... గారి చేతనైనా ఎంక్వయిరీ చేయించినా దానికి మేము సిద్ధంగా ఉన్నాము. హైకోర్టు జడ్జిగారితో ఎంక్వయిరీ చేయించండి. ఎవరు దుర్మార్గాలు చేస్తున్నారో తెలుస్తుంది.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— చక్రపాణి, మల్లిఖార్జున శర్మ చంపడానికి పోయారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— అక్కడ ఏమి జరుగుతున్నదో చూడడానికి వెళితే .

(అంతరాయం)

అక్కడ జరిగే విషయాలు చూడడానికి వెళ్లిన వారిని ఇలా చేస్తే ఎలా?

డా. కె. శివప్రసాద రావు — మండలి వెంకట కృష్ణారావు గారితో బాటు మరొక 9 మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. వారిని వెంటనే విడుదల చేయడం కూడా జరిగింది. ఆ సంఘటనలో సంక్షిప్తమయిన వివరాలను గౌరవసభ్యులకు
ఉ. 10-20 మనవి చేస్తాను. 10-7-1988వ తేదీ సాయంత్రం 5 గంటల 30 నిమిషములకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు కటికం గోపయ్య మరియు 18 మంది వారి అనుయాయులు ఒక గుంపుగా చేరి మారణాయుధాల తోటి పానుగోడు గ్రామంలో వున్న సి. పి. ఎం. పార్టీకి సంబంధించిన కార్యకర్తల మీద దాడి చేయడం జరిగింది. దాని మీద కటికం గోపయ్య మరియు కటికం లక్ష్మినారాయణ Accused Ganapathi fired on CPI supporters with a Tapanchal As a result of this one Ramachandran, local leader, recieved injuries all over body He was first admitted in Nalgonda Hospital and later sent to Osmania Hospita. He is stated to be out of danger

This incident occured due to village political rivalry Meanwhile, the S I. Gardepalli Police Station (Sri Venkateswarlu) tried to avert the ugly situation. But the accused pelted stones at the Sub-Inspector As a result, the S I. received head injuries Thereupon, the S I fired two rounds with his service revolver and the mob dispersed On the complaint of the S I, a case was registered Gardapalli Police Station and accused were arrested. నేను మనవి చేసేదేమంటే మండలి కృష్ణారావు అందరికి తెలుసు. సంఘటనలకు సంబంధించిన వ్యక్తులను, ఆ సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సాక్ష్యాలను ఆధారంగా తీసుకొని అరెస్టు చేయడం జరిగింది. దీనిని ఎవరు కూడా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. జరిగిన విచారణలో నిర్దోషులయితే అందరిని వదలిపెట్టడం జరుగుతుంది. దోషులయితే శిక్షించడం కూడా జరుగుతుంది.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి (రాపూర్) :— ఈ విషయం ఎలా వున్నదంటే 'మొగుడ్ని కొట్టి మొత్తుకున్నట్లు' వున్నది. పానుగోడు గ్రామంలో కాంగ్రెస్*** సి. పి.ఎం. కార్యకర్తలని దారుణంగా హత్య చేసి మరల ఆ గ్రామంలోనే షష్టిపూర్తి

***Expunged as ordered by the chair.

చేసుకొందా... ఈ మండలి వెంకట కృష్ణారావు గారు కాంగ్రెస్ కార్యకర్తలతోటి దౌర్జన్యం చేయడానికి ఆ గ్రామం ఎందుకు పోవలసి వచ్చింది? అక్కడ చంపింది కూడా కాంగ్రెస్ వాళ్లే అక్కడ చంపి కూడా మరల ఆ గ్రామం మీదికివెళ్లి అక్కడ సి. పి.ఎం. కార్యకర్తల మీద దవుర్జన్యం చేయడానికి వెళ్లిన సందర్భాలు **కూడా వున్నాయి.**

శ్రీ ఎం. బాగారెడ్డి:— మంత్రిగారు స్టేట్‌మెంట్‌ను సరిగా అర్థం చేసుకోలేదు. ఇప్పుడు వాళ్లను ఇమీడియట్‌గా రిలీజు చేసినారా?

డాక్టర్ కె. శివప్రసాదరావు:— లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి:— మండలి వెంకట కృష్ణారావు ఎక్స్ మినిష్టర్ ఈ రోజు మనం రాజకీయంలో వున్నాము. ఈ మంత్రి పదవులు శాశ్వతం కావు ఆయనను అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి).— **రూల్స్** సస్పెండ్‌చేసి డిస్కషన్ అలౌవ్ చేశారా? దయచేసి తెలియని పరిస్థితిలో వున్నాము. అలౌవ్ చేశారా, లేదా క్లారిఫై చేయండి.

శ్రీ ఎం. బాగారెడ్డి:— స్పీకర్‌గారు నాకు పర్మిషన్ ఇచ్చారు. మీ పర్మిషన్‌తోటే మాట్లాడుతున్నాను. మనం ఈ శాసన సభలో శాసన సభ్యులుగా వున్నాము. కొందరు మంత్రులుగా వున్నాము. మేము మంత్రులుగా కూడా వున్నాము.

చైర్మెన్:—మీరు రెయిజు చేశారు. స్పీకర్‌గారు ఒప్పుకున్నారు కాబట్టి మినిష్టర్ ఆన్సర్ చేశారు. ఫర్‌దర్‌గా డిస్కషన్ కావాలంటే where is the time available

శ్రీ ఎం. బాగారెడ్డి:— డిస్కషన్ చేయడం లేదు. సజెషన్ ఏమంటే మేము మంత్రులుగా వున్నాము. వారు మంత్రులుగా వున్నారు మండలి కృష్ణారావుగారు కూడా మంత్రిగా వున్నారు. ఎం. ఎల్. ఏ. లు కానీ, మంత్రులు కానీ, ముఖ్యమంత్రులు కానీ. ఇవి శాశ్వతమైన పదవులు కావు. కానప్పుడు అది అర్థం చేసుకొంటే మంచిది రేపు మనకు కూడ ఏమి జరగబోతున్నదో చెప్పలేము. ఏదయినా మర్డర్ చేస్తే క్రిమిన కేసు ఇన్‌వాల్వ్ అయితే అరెస్టు చేయడం లా టేక్ యిట్స్ ఓన్ కోర్స్. మండలి వెంక కృష్ణారావు, ఎక్స్ మినిష్టర్‌ను అన్యాయంగా అరెస్టు చేయడం విషయంలో ప్రభుత్వాని ఖండిస్తున్నాను. Sir, some of the expressions here are in bad taste. Words like goondas etc, I hope will not be used

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి.— తెలుగుదేశం **మార్క్సిస్టు **చేసిన దావి చూస్తూ వూరక వుండాలనా?

చైర్మెన్:— యిప్పటి వరకూ మాట్లాడిన గుండా పదాలు ఎక్స్‌పంజి చే

***Expunged as ordered by the chair.

## సభా కార్యక్రమం

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) — అధ్యక్షా, నిన్నటి రోజు పెం.ం పేట నా శ్రయంలో ఫ్లయింగ్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భమున పత్రికా విలేకరులు, ఫోటోగ్రాఫర్లు వెళ్లితే అక్కడున్న డి సి పి. గారు, శర్మగారు వాళ్లపైన దవుర్జన్యం, చేయడం, దురుసుగా ప్రవర్తించడం జరిగింది. మరి ఆ జరిగిన సంఘటన గురించి కమీషనర్ దగ్గరకు వచ్చి చెబితే కమీషనర్‌గారు కూడా వాళ్లను తీవ్ర పదజాలంతో తిట్టి పంపడం జరిగింది ఈ పోలీసు అధికారులు పత్రికా విలేకరులపైన కానీ, ఎం ఎల్ ఎ ల పైన కానీ ఈ పద్ధతిలో దురుసుగా ప్రవర్తించడం, ఇష్టం వచ్చినట్లు దూషించడం జరుగుతోంది. ఇలాంటివి జరగకూడదని మొన్న స్పీకర్‌గారు స్వయంగా చెప్పారు అయి నప్పటికీ కూడా జరుగుతూనే వున్నవి. ఈ జరిగిన సంఘటన మీద హోమ్ మంత్రిగారు వివరణ యివ్వాలి.

శ్రీ సి.హెచ్. విటల్ రెడ్డి:— నిజామాబాద్‌లో మార్కెటింగ్ సహకార సంఘాలకు సంబంధించిన వాళ్లు ఒక కోటి రూపాయలు కాజేశారు ఇది 304 నిబంధన క్రింద యిచ్చాము.

చైర్మెన్:—ఇస్తే అడ్మిట్ అయిన తరువాత మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విటల్ రెడ్డి:—అడ్మిట్ చేయమని కోరుతున్నాను.

చైర్మెన్:— ఇంతకు ముందు స్పీకర్‌గారు ఫోటోగ్రాఫర్స్ మీద, ప్రెస్ వాళ్ల మీద దాడులు జరగకుండా చూడమని చెప్పారు. దయచేసి దీనిని కన్సిడర్ చేయండి.

డాక్టర్ కె. శివప్రసాదరావు:— ఆ జరిగిన సంఘటన గురించి పరిశీలన చేస్తాను

శ్రీ సి. నర్సిరెడ్డి:— మన హౌజులో గుమ్మడి నరసయ్య, ఎం ఎల్ ఎ గారిని అరెస్టు చేసినట్లుగా మూడు రోజుల ముందు పత్రికలలో వచ్చింది ఎందుకు అరెస్టు చేసినారో కారణము తెలియదు. సరైన ఇన్‌ఫర్మేషన్ రావాలి

శ్రీ ఎం. బాగారెడ్డి:— జనరల్‌గా శాసన సభ్యులను ఎవరినయినా అరెస్టు చేస్తే అనవున్స్ చేసి అరెస్టు చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:— శాసన సభకు హోమ్ మినిష్టర్ వచ్చినట్లు లేదు. దయచేసి ఇప్పుడో, రేపో, ఎప్పుడయినా కానీ విషయం తెలుసుకొని చెబుతారా?

డాక్టర్ కె. శివప్రసాదరావు:— అరెస్టు చేసి విడుదల చేయడం జరిగింది. వివరాలు తరువాత చెబుతాను.

## రూలు 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయములు: ఉ. 10-3

ఆదిలాబాదు జిల్లా, మద్దిమాడ గ్రామంలో గిరిజనులపై కాల్పులను గూర్చి.

శ్రీ జి మల్లేష్:— అధ్యక్షా, ఆదిలాబాద్ తాలూకా, బాన్‌పేట మండలం, మద్దిమాడ గ్రామంలో అమాయకులైన గిరిజనులపై 24-4-1988 నాడు పోలీసులు తుపాకీ కాల్పులు జరిపినందుకు చేనేని భీము అనే గిరిజన యువకుడు మరణించడం జరిగింది. అక్కడ అసలు ఫయిరింగ్ జరిగే పరిస్థితే లేదు. ఐ. టి. డి.ఎ. వారు గిరిజనుల కోసం సెమి పర్మినెంట్ గృహాల నిర్మాణం కోసం డబ్బు ఇవ్వకుండా అడవి నుండి కర్ర తెచ్చుకొని ఇండ్లు కట్టుకోండి అని వారికి ఇచ్చిన ఆదేశాల ప్రకారం వారు కలప తెచ్చుకుని ఇండ్లు కట్టుకున్నారు. ఇది జరిగిన ఆరు మాసాల తరువాత ఫారెస్టు డిపార్టుమెంటు వారు ఆ మద్దిమాడ గ్రామానికి వెళ్లి ఒక్కొక్క ఇంటి నుండి 3 వేల రూపాయలు మామూలు ఇవ్వాలని అడగడం జరిగింది. మేము పేదవారం, మాకు తినడానికి తిండి, కట్టుకోడానికి గుడ్డ లేదు, మేము మూడు వేల రూపాయలు ఇవ్వలేము అని అక్కడి గిరిజనులు ఫారెస్టు అధికారులకు చెప్పడం జరిగింది. ఇది జరిగిన అయిదారు మాసాల తరువాత ఫారెస్టు అధికారులు పోలీసులను తీసుకువెళ్లి అక్కడ గిరిజనులు ఉపయోగించుకున్న కర్రను లారీలపై తీసుకువెళ్లటానికి ప్రయత్నించారు. ఆ సమయంలో అక్కడ పురుషులు లేరు. స్త్రీలే అలా కలపను తీసుకువెళ్లవద్దని ఆ అధికారులను ప్రతిమిలాడుకున్నారు, అయినా వారు వినకపోయే సరికి ఆడవారు లారీలకు అడ్డంగా నిలబడితే వారిని అవమానించి అసభ్యంగా ప్రవర్తించారు. మీ స్త్రీలకు కూడా ఇట్లాగే జరిగితే మీరు వూరుకుంటారా అని కొందరు పురుషులు అడిగితే వారిని చితక బాదారు. అక్కడితో ఘర్షణ ప్రారంభమైంది. ఆ సమయంలో పోలీసు ఉన్నతాధికారి అక్కడ లేకపోయినా, రెవిన్యూ అధికారులు లేకపోయినా ఒక హెడ్ కానిస్టేబుల్ ఫయిరింగ్‌కు ఆర్డర్ ఇస్తే పోలీసులు కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో ఏడుగురు గిరిజనులకు దెబ్బలు తగలడం, ఒకరు చనిపోవడం జరిగింది. అనేక మందికి లాటీ దెబ్బలు తగిలాయి. వాస్తవాలను విచారించకుండా అక్కడ తీవ్రవాదులు వున్నారు, బాంబులు వున్నాయని అసత్య ప్రచారం చేయడం జరిగింది. నేను స్వయంగా ఆ గ్రామానికి వెళ్లాను. అక్కడ నక్సలైట్స్ లేరు, బాంబులు తయారు కావడం లేదు. అమాయకులైన గిరిజనులు వున్నారు. చనిపోయిన గిరిజనుని కుటుంబానికి సహాయం కూడా చేయలేదు. ఇంద్రవెల్లి సంఘటన తరువాత ఇంత పెద్ద సంఘటన మరెక్కడా జరగలేదు. ఈ సంఘటనపై విచారణ జరపటానికి ఒక హౌస్ కమిటీ వేయాలని, తుపాకీ కాల్పులకు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ దీనిపై హోంశాఖా మంత్రిగారు సమగ్రమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

డా. కె. శివప్రసాదరావు:— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆదిలాబాద్ జిల్లా మద్దిమాడ గ్రామంలో ఫయిరింగ్ జరిగిన మాట వాస్తవమే. ఆదిలాబాద్ జిల్లాకు మంత్రి పర్యటనకు వెళ్లినపుడు ఆ జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించి, దానిని ఆదర్శవంతమైన జిల్లాగా తీసుకుని అక్కడి గిరిజనులకు కావలసిన తక్షణ కార్యక్రమాలు,

అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొని ఎంత డబ్బు అయినా ఖర్చు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది, అక్కడ పదివేల సెమి పెర్మనెంట్ గృహాలు నిర్మించాలని నిర్ణయం తీసుకొని 9 వేల గృహాలను నిర్మించడం జరిగింది. వెయ్యి గృహాలను మద్దిమాడ గ్రామంలోని గిరిజనులకు మంజూరు చేయడం జరిగింది. ఒక్కొక్క గృహానికి 500 రూపాయల విలువ చేసే కలపను యివ్వాలని ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ వీరు వారి అనుమతి లేకుండా అడవి నుండి కలపను తెచ్చుకోవడంతో పాటు టేకు కూడా తెచ్చుకొన్నారు, ఆ విధంగా అనుమతి లేకుండా తెచ్చుకున్న కలపను గిరిజనుల వద్ద నుండి తిరిగి స్వాధీన పరచుకోవడానికి గాను డివిజనల్ అటవీ అధికారి 25 మంది అటవీ అధికారులను, 20 మంది సాయుధ పోలీసులను వెంట తీసుకుని 24-4-1988 న మద్దిమాడ గ్రామానికి వెళ్లారు. వారు కలపను స్వాధీన పర్చుకొని లారీల్లోకి ఎత్తించుకొని వాపసు వెళ్లిపోతున్న సమయంలో గిరిజనులు ఆ లారీని ఆపి తిరిగి ఆ కలపను తీసుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు పోలీసులు గిరిజనులపై లాటీచార్జి జరిపారు. గిరిజనులు రాళ్ళు రువ్వసాగారు, అక్కడ చేరిన సుమారు 300 మందిని అదుపు చేయడం సాధ్యపడక పోవడంతో పోలీసులు కాల్పులు జరపవలసివచ్చింది, తత్ఫలితంగా 2 మంది గిరిజనులు గాయపడ్డారు, గిరిజనులు రాళ్లు రువ్వినందున 8 మంది పోలీసు కానిస్టేబుళ్లు, 6 మంది అటవీ శాఖాధికారులు కూడా గాయపడ్డారు. కాల్పులలో తీవ్రంగా గాయపడిన చేనేని భీమయ్య అనే వ్యక్తిని మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్చారు అయితే ఆయన అక్కడ చికిత్స పొందుతూ ఆరోజే మరణించాడు తీవ్రంగా గాయపడిన నలుగురు గిరిజనులు, ఇద్దరు పోలీసులు వరంగల్లులోని ఎమ్. జి. ఎమ్. ఆస్పత్రిలో చికిత్స పొందారు. మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు, తీవ్రంగా గాయపడిన నలుగురికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది ఈ సందర్భంగా జన్నారు పోలీసుస్టేషన్‌లోని మంచిర్యాల డివిజనల్ అటవీశాఖాధికారి చేసిన ఫిర్యాదు ననుసరించి నేరం నెం. 7/88 గా ఒక కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయంలో నిందితులనెవరినీ అరెస్టు చేయకపోవడమే గాక నమోదు అయిన కేసును కూడ ఉపసంహరించారు. ఈ విషయం గురించి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరు, నిర్మల్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌ను మెజిస్టీరియల్ విచారణ జరపవలసిందిగా ఉత్తర్వు చేశారు. విచారణ నివేదిక ఇంకా అందవలసి వుంది. నివేదిక రాగానే సంబంధిత అధికారులపై అవసరమయితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గిరిజనుల కోసం ఏదైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. అక్కడకు వెళ్లిన అధికారులకు ముప్పు వచ్చే ప్రమాదం కన్పించింది కనుక చర్య తీసుకోవడం తప్పనిసరి అయింది. అమాయకులు, వెనుకబడినవారు అనే ప్రత్యేకమైన కన్సిడరేషన్‌తో వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- మంత్రిగారు చెప్పింది స్వయం విఘాతంగా వుంది గిరిజనులు అనుమతి లేకుండా తెచ్చుకున్న కలపతోపాటు టేకును కూడా తెచ్చుకున్నారు. దానిని తీసుకువెళ్లటానికి పోలీసులతో అటవీశాఖ అధికారులు

లారీలతో వచ్చి సరుకు తీసుకువెడుతుంటే అప్పుడు పురుషులు లేరు కనుక గిరిజన స్త్రీలే అడ్డు నిలచి అలజడి చేస్తే అధికారులు, పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారు. వారి భర్తలు వచ్చిన తరువాత పెద్ద గొడవ జరిగింది. ఫయిరింగ్ జరిగింది, ఒకరు చని పోవడం జరిగింది. అటవీ శాఖ అధికారులు పోలీసుల సహాయం తీసుకొని గిరిజనుల యిండ్ల ఉ 10–40
పైన దాడి చేసి కర్ర అంతా తీసుకున్నారంటే దవుర్జన్యం చేసే వుద్దేశముతో పోయి నట్లుగా స్పష్టముగా కనబడుతున్నది. బహుశ: మంత్రిగారికి తెలుసు, విచారణ తరువాత కేసులు ఉపసంహరించుకుంటామన్నారు. అది ఎందుకు జరిగింది? నాలుగు వేల రూపాయల యింటికి కేవలం గూన మాత్రం ఇచ్చారు ఇంకా ఏదో యిచ్చారు, అంతకంటే నయా పైస యివ్వ లేదు కర్ర అడిగితే పోయి తెచ్చుకోమన్నారట. తెచ్చుకొని కట్టుకున్నారు. వారు క్షేమంగా వున్నారు. 6 మాసాల తరువాత యిండ్లు కట్టుకున్న తరువాత ఆ యిండ్లలో వున్న కర్రను గూనపెంకులు బయట తీసివేసి ఎత్తుకుపోవలసిన పరిస్థితి ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది? గిరిజనులు ఒకవేళ మీ అనుమతికి వ్యతిరేకంగా టేకు కర్ర తెచ్చుకుంటే పంచనామా చేసి దాని మీద సివిల్ కార్యక్రమాలు చేయకూడదా? వారి యిండ్లను కూలగొట్టి కర్రలను లాక్కొని లారీలలో నింపుకొని తీసుకొనిపోయేప్పుడు బయట వున్నవారు తిరుగుబాటుచేస్తే తప్పా? ఆడవారు ఎదిరిస్తే తప్పా? వారి మీద లాటీ చార్జి, ఫైరింగ్ చేస్తారా? ఇది మంత్రిగారికి చెప్పి చేశారని కాదు. మంత్రిగారికి తెలియకుండా సహజంగా యీ రాష్ట్రములో సాగుతున్న పోలీసు రాజ్యం యిది. గిరిజనులకు వ్యతిరేకంగా, హరిజనులకు, బలహీనవర్గాల వారికి వ్యతిరేకంగా రాజ్యం సాగుతున్నది. ఇప్పుడు దానిని సమర్ధిస్తే ఎట్లా? ఖచ్చితంగా ఖండించండి. వారికి నష్టపరిహారం యివ్వండి. చనిపోయినవారికి లక్ష రూపాయలు యివ్వండి గాయపడిన వారికి 25 వేల చొప్పున యివ్వండి, యిక ముందు ప్రభుత్వం యిలాంటి పొరపాటు చేయదని బహిరంగంగా ప్రకటించండి. అవసరమయితే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. అంతేగాని పోలీసు వారు యిచ్చే కథనాన్ని శాసనసభలో చదివి సమర్థించకండి. అవసరమైతే కేసులు ఉప సంహరించుకుంటామని గిరిజనుల పట్ల చాలా అభిమానంతో వున్నట్లు చెప్పడం కాదు. కఠినమైనటువంటి చర్య తీసుకోండి. గిరిజనుల పట్ల మీ విధానం ఏమిటో సూటిగా చెప్పండి.

డాక్టర్ కె. శివప్రసాదరావు :- గౌరవ సభ్యులు మాట్లాడుతూ సెల్ఫ్ కాంట్రడిక్టింగ్ అన్నారు. ఇందులో సెల్ఫ్ కాంట్రడిక్టింగ్ ఏమీ లేదు. I was very clear and now also I am saying the sams thing ఆ యిండ్లు కట్టుకోడానికి ఒక్కొక్క యింటికి 500 రూపాయిల కలప కావలసి వస్తుంది. దానిని అటవీ శాఖ ప్రభుత్వం రియింబర్స్ చేస్తుంది. సరిపోను కలప తెచ్చుకోడానికి అనుమతి కోరడం జరిగింది. లేబరు అన్న తగ్గుతుందని గిరిజనులకు అనుమతి యివ్వడం జరిగింది. అయితే వెళ్లినవారు తీసుకురావలసిన దానికంటె—టేకు కలపను కూడా తీసుకువచ్చారనే విషయం తెలిసిన అధికారులు ఆ టేకు కలపను స్వాధీనము చేసుకోడానికి వెళ్లడం జరిగింది. బీదవారు, ఆర్థికంగా వెనుకబడినవారు, మారుమూల గ్రామాల్లో వున్నవారికి సహాయం చేయాలంటే,

వారు చేసే ప్రతి పనిని సమర్ధించడము కాదు. అక్కడికి వారు వెళ్లిన తరువాత ఏ యిండ్లను కూలగొట్టడం జరుగలేదు. పెంకులు తీసివేయడం జరుగలేదు. అక్కడ వున్న టేకు మొద్దులను లారీలో లోడ్ చేసుకోవడం జరిగింది. ఇలాంటి సంఘటన ఎలాగూ ఎదురవుతుందని మగవారు అక్కడి నుండి తప్పుకోవడం జరిగింది—మిగతా వారిని ఉసి కొలిపి—లోడ్ చేసి లారి తీసుకు వచ్చే సందర్భములో శృతి మించుతున్నది లాభం,

లేదని, టేకు మొద్దులు తీసుకుపోతున్నారని, కొంత మంది గుమికూడి ఎదురు తిరగడం జరిగింది. దానితో లాటీ చార్జీ చేయడం జరిగింది దాని మీద రాళ్లు వేయడం, అవి రేకుల మీద పడడం, బాంబులు పడ్డాయని భావించడం, పరిస్థితి తీవ్రరూపం దాల్చడం, ఫైరింగ్ జరగకపోతే పోలీసు అధికారుల ప్రాణాలకే ముప్పు వస్తుందని తప్పనిసరిగా యీ చర్య తీసుకోవలసి వచ్చింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా యిందులో పోలీసు రాజ్యం ఏమీ లేదు. శాంతి భద్రతలు కాపాడవలసిన పరిస్థితులలో, ఎవరైనా సరే, ప్రభుత్వం ఖచ్చితంగా వ్యవహరిస్తుంది.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :— పోలీసు రాజ్యం కాదన్నారు, పోలీసు రాజ్యం లేకుండా చేయండి అసలు ఏ విధమైనటువంటి సివిలు యాక్షను తీసుకున్నారు? ఆ టేకు కలప తెచ్చారని పంచనామా చేశారా? ఏమైనా అభియోగం పెట్టారా? ఏమీ లేకుండా అటవీ శాఖ అధికారులు పోలీసు సహాయంతో వ్యానులో కర్రను ఎక్కించు కొని పోతుంటే, రెచ్చిపోయిన వారితో మాట్లాడి ఐక్యం చేసుకొనడం పోయి డైరక్టుగా ఎందుకు పోలీసులు యాక్షను తీసుకున్నారు?

చైర్మన్ :-- రాజేశ్వరరావు గారు, దొంగ కట్టె వున్నట్లు తెలిసినప్పుడు పోలీసులు వెళ్లారు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— గిరిజనులు యిండ్లు కట్టుకోవడానికి 500 రూపాయల విలువ గల కర్రను వారినే తెచ్చుకోమన్నారు

చైర్మన్ :— అడవిలోకివెళ్లి 500 రూపాయల విలువ గల కర్రను గిరిజనులు తెచ్చుకోవచ్చనే రూలు ఎక్కడా లేదు

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు — అటవీ శాఖ మాజీ మంత్రిగారు, తనుకు తెలుసు. కాని ప్రాక్టికల్‌గా గిరిజనులను 500 రూపాయల విలువ గల వేరే కర్రను తమ యిండ్ల కొరకు తెచ్చుకోమని చెప్పారు. వారు తెచ్చుకున్నారు. అది తెచ్చుకునే ప్పుడు యీ కర్ర రావచ్చు. దాని మీద సివిల్ యాక్షను ఏమి తీసుకున్నారు?

డాక్టరు కె. శివప్రసాదరావు :— కలప దొంగతనం జరిగినప్పుడే కాదు బీడ ఆకుల విషయంలో అయినా పోలీసుల సహాయం అడిగితే పోలీసులు వెడుతున్నారు. ఒక్క ఫారెస్టు డిపార్టుమెంటు విషయంలోనే కాదు, ఎక్సయిజు డిపార్టుమెంటువారు అడిగినా

పోలీసులు వెడుతున్నారు వారి కార్యక్రమాలు సక్రమంగా అవలు జరపడానికి పోలీసు వారు సహాయం చేస్తున్నారు. ఇక్కడ గిరిజనులు టేకు కలపను అనుకుపోయి నందున పోలీసుల సహాయం కోరడం, వారు వెళ్లడం జరిగింది.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు — గిరిజనులు టేకు కర్ర తెచ్చుకున్నారంటే, మొదట ఎంక్వయిరీ చేసి చర్య తీసుకోవచ్చుగదా. ఒక్కసారి వెళ్లి వారి మీాద పడడమేనా? అంతకుముందు మీారు తీసుకున్న ప్రాథమిక చర్య ఏమిటి? సివిల్ యాక్షను ఏమీాలేదా? అది జప్తు చేశారు, వారికి నోటీసు యిచ్చారా? వీరు అడవి దొంగల క్రింద రారు. ఇండ్లు కట్టుకోడానికి తెచ్చుకోమంటే, ఆ గిరిజనులు వెళ్లి కర్రను తెచ్చుకున్నారు, కొంత పొర పాటు చేయవచ్చు, దానిని పరిశీలించవచ్చు గదా.

డాక్టరు కె. శివప్రసాద రావు :— గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ముందుగా సంప్రదింపులు జరిగితే బాగుండేది నేను ఒప్పుకుంటాను. అందుకనే ఎంక్వయిరీ చేయి స్తాను. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీకి ఆర్డరు వేయడం జరిగింది రిపోర్టు రాగానే చర్య తీసుకుంటాము

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు — తొందరపాటుతో పోలీసు బలగాన్ని అనవసరంగా, అప్రస్తుతంగా వాడుకోవడం వల్ల యిలాంటి సమస్యలు వస్తున్నాయి. ఫైరింగు జరిగి పోయింది. ఒక యువకుడు చనిపోయాడు. అనేక మంది గాయపడ్డారు అమాంతంగా పోలీసు చర్య తీసుకోవడం వల్ల వచ్చింది ఇంకా యిబ్బంది. ఒక మనిషి చనిపోయినప్పుడు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడం అనవాయితీ. అందుకని జ్యుడిషియల్ ఎంక్వయిరీని వేస్తారా?

డాక్టరు కె. శివప్రసాద రావు— అక్కడ జరిగినటువంటి వాస్తవం. టేకు కలపను, కొట్టుకపోయిన విషయం వాస్తవం. I do not think Judicial Enquiry is not necessary.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : ఎవరైన టేకు కలప కొట్టుకొని పోతే, ఫైరింగ్ యడమేనా? ఫైరింగ్ జరగవలసిందేనా? అందుకని జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి.— ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫిషియల్స్ కొంత వర్ యాక్టు చేసారు. ఎందుకంటే, ఐ టి డి ఎ. గిరిజనుల అవసరాలను చూసే పరి స్థితిలో, వారు నక్సలైట్స్‌లో కలువకుండా, మెయిన్ స్ట్రీమ్‌లోకి వారిని తెచ్చి మంచి మార్గములో పెట్టే పరిస్థితులలో, ఫారెస్టు డిపార్టుమెంటువారు పోలీసులను తీసుకొని వెళ్లి వారి మీద దాడి చేయవలసిన అవసరం లేదు. ఇక్కడ జంట నగరాలలో ఎంతో మంది ఐ పి ఎస్, ఐ ఎ ఎస్. అధికారులు టేకు కలపను తెచ్చుకొని వుంటే ఫారెస్టు అధికారులు ఏమి చేశారు? అక్కడ మాత్రం ఓవర్ యాక్టు చేశారు. అక్కడ చనిపోయిన భీము అనే వ్యక్తికి ప్రభుత్వం కనీసం ఒక లక్ష రూపాయలు యిచ్చి రాజేశ్వర రావుగారు కోరినట్లుగా

నిజనిజాలు తెలుసుకోడానికి జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్ (దేవరకొండ) :— ఐ టి డి ఎ. ఏరియాలో సెమి పర్మ నెంటు హవుసెస్ కొరకు ప్రభుత్వం ఒక్కొక్క యింటికి నాలుగు వేల రూపాయిల చొప్పున యిచ్చి అందులో నుండి కర్ర గురించి 500 రూపాయలు ఫారెస్టు డిపార్టు మెంట్సుకు ఎలాట్ చేశారు. అయితే అక్కడ వారు బేస్‌మెంటు వేసుకున్న తరువాత కర్ర తీసుకొని రాని పక్షములో, మీరే తెచ్చుకోండి అని గిరిజనులకు చెప్పినప్పుడు, వారు తెచ్చు కున్నారు. అలాంటప్పుడు, నైజాం రక్కసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడినటువంటి భీము లనే ఆతనిని పోలీసులు పొట్టన పెట్టుకున్నారు. అలాంటి పోలీసులను తక్షణమే సస్పెండు చేసి యీ భీము కుటుంబానికి లక్ష రూపాయలు నష్టపరిహారం యివ్వాలని, తీవ్రముగా గాయపడినటువంటి వారికి—వారు వరంగల్ యం జి ఎం హాస్పిటల్‌లో వున్నారు—నలుగురికి 50 వేల రూపాయల చొప్పున యివ్వాలని, కాస్త గాయాలు తగిలి మంచిర్యాల హాస్పిటల్‌లో వున్న వారికి ఒక్కొక్కరికి 20 వేల చొప్పున ఇవ్వాలని ఆ సంఘటన పైన జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేయాలని తద్వారా యిది పోలీసు రాజ్యం కాదని నిరూపించుకోవాలని కోరుతున్నాను

ఉ. 10–50 డాక్టరు కె. శివప్రసాద రావు — అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ చౌహాన్‌గారు శ్రీ రాజేశ్వర రావుగారు చెప్పారు. అక్కడ పరిస్థితిని ప్రశాంతంగా సంప్రదింపులతో చక్క దిద్దితే బాగుంటుందని అన్నారు దానితో నేను కూడా అంగీకరిస్తున్నాను. దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అక్కడికి పోలీసువారు వెళ్లినప్పుడు వారు ఎదుర్కోవడం జరిగింది, వారు దాడి చేయడం జరిగింది. ఆత్మరక్షణ కోసం ఫైరింగు చేసారని రిపోర్టు ఉంది. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ ఆర్డరు చేసారు కనుక రిపోర్టును రానీయండి. రిపోర్టు వచ్చిన తరువాత ఎవరిది అయినా లోపం ఉంటే, ఎవరిది అయినా అలసత్వం ఉంటే తప్పు కుండా యాక్షను తీసుకుంటాము.

(ఇంట్రప్షను)

శ్రీ ఎమ్. బి. చౌహాన్:— ఈ ప్రభుత్వం ఎక్కడ చూసినా—రాష్ట్రం అంతటా ఏజన్సీ ఏరియాలో గిరిజనులను కాల్చివేస్తున్నారు. వారిని వెంటనే సస్పెండు చేస్తామని మంత్రిగారు చెప్పాలి. దీనిమీద ఒక హౌసు కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ పిహెచ్. రాజేశ్వర రావు:— క్షమించండి, హవుసు కమిటీ కాదు. జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి. మనిషి చనిపోతే జుడిషియల్ ఎంక్వయిరీ వేయడం న్యాయమని ఇది వరకు ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది మంచి సాంప్రదాయం. అందులో ఇప్పుడు చనిపోయిన అతను గిరిజనుడు. వీరు చెప్పినట్లు పరిస్థితులు అంతగా వారంటు కాలేదు. ఇది ప్రశాంతంగా పరిష్కరించగలిగేది. వయలెన్సును అవాయిడ్ చేసే అవకాశాలు ఉన్నాయి. కనుక ఇది ఒక సీరియస్ సబ్జక్టుగా తీసుకొని జుడిషియల్ ఎంక్వయిరీ సిట్టింగు జడ్జితో వేయించండి, తప్పకుండా బైటకు వస్తుంది.

డాక్టరు కె. శివప్రసాద రావు :— ఇప్పటికే మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ ఆర్డరు అయి ఉన్నది. అది జరుగుతూ ఉన్నది. దానిని ఇన్‌సల్టు చేయడం మంచిది కాదు అది అయిన తరువాత చూద్దాము.

(ఇంట్రప్షను)

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి :— అధ్యక్షా, ఈ మద్దివాడ గ్రామంలోని గిరిజనుల గురించి మంత్రిగారు రిపోర్టు వచ్చిన తరువాత వివరాలు చెబుతామని అన్నారు. ఈ ఇన్సిడెంటు జరిగిన తరువాత అక్కడ జిల్లా కలెక్టరుగారు ఇన్‌స్ట్రక్షన్సు ఇష్యూ చేసారు కలెక్టరుగారి అనుమతి లేకుండా ఫారెస్టు డిపార్టుమెంటువారు కాని ఇంకెవరు అయినా కాని గిరిజన గ్రామాలకు వెళ్లవద్దని అన్నారు. ఉట్నూరు ప్రాంతంలో కాని ఖానాపూర్ ప్రాంతంలో కాని గిరిజనుల పేరుతో కొంతమంది పెద్దపెద్ద కాంట్రాక్టర్లు ఎంతో టీక్ నాశనం చేస్తున్నారు. అక్కడ 200 ఎకరాలలో టీక్ ప్లాన్‌టేషను ఉంది. దానిని గురించి ఫారెస్టు డిపార్టుమెంటు వారికి ఇన్ఫర్మేషను వచ్చి పోలీసు ప్రొటెక్షను ఇమ్మని పోలీసు డిపార్టుమెంటును అడిగితే ఇంతవరకు ఇవ్వడం లేదనేది వాస్తవమేనా

డాక్టరు కె. శివప్రసాద రావు :— అడవిలో కలప స్మగ్లింగు చేసే సందర్భాలలో వాటిని అరికట్టడానికి ఫారెస్టు ఆఫీషియల్సు పోలీసు సహాయం అడిగితే తప్పకుండా ఇస్తున్నాము.

డాక్టరు ఎస్. వేనుగోపాలాచారి :— జిల్లాలలో ఇవ్వడం లేదు. కలెక్టరుగారి ఇన్‌స్ట్రక్షన్సు ఉన్నాయి.

డాక్టరు కె. శివప్రసాద రావు :— ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ:— అధ్యక్షా, అక్కడ ఒక మనిషి పోలీసు ఫైరింగులో చనిపోయాడు. ఇళ్లు కట్టుకునేటటువంటి సందర్భంలో ఇళ్లకోసం కావలసిన కలప సమ కూర్చుకొనడానికి వచ్చిన వివాదంగా మనం చూస్తున్నాము. మంత్రిగారు ఇచ్చిన స్టేట్ మెంటు మీద శ్రీ రాజేశ్వరరావు గారు చెప్పారు. అది కాంట్రడిక్టుగా ఉందని చెప్పారు. లేదని మంత్రిగారు అంటున్నారు.

చైర్మన్ :— మీరు డీవియేట్ అవుతున్నారు. దీనికి సంబంధించి చెప్పండి.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :— నేను డీవియేట్ కాను. లేకపోతే ఈ కాగితాలను చించి పారవేసి పోతాను తవతలికి. ఉగ్రవాదం అగ్రపీటంగా ఉన్న జిల్లా అది. ఆ జిల్లా క్లయిమాక్సుకు పోయింది.

చైర్మన్ :— దయచేసి ఈ పర్టిక్యులర్ ఇన్సిడెంటు గురించి మాట్లాడితే బాగుంటుంది. మీరు అంత ఆవేశంగా మాట్లాడవలసిన అవసరం ఏమి వచ్చింది? చించి పారవేస్తాను అనే ఆవేశం దేనికి? ఇది మంచి ప్రాక్టీసు కాదు. సభ్యులందరి ఆందోళన, ఫీలింగు చూసిన తరువాత సభ్యులందరికి అవకాశం ఇచ్చాను. ఇచ్చినప్పటికి ఆ పేపరు చింపి వేస్తాను అనే ఆవేశం ఎందుకు. ఇది రూల్సుకు విరుద్ధం.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— నేను ఏమైనా తప్పు మాట అన్నానా?

చైర్మన్ :— మీరు అట్లాగ మాట్లాడడం మంచిది కాదు, ఇది రూల్సుకు విరుద్ధం చెయిర్‌లో ఉన్నవారి మీద ఆ విధంగా ఎక్స్‌ప్రెస్ చేయడం భావ్యం కాదు దయచేసి మీరు కంట్రోలు చేసుకోండి

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ — నేను ఏమి మాట్లాడకముందే మీరు అడ్డుపడితే ఎట్లాగ?

శ్రీ పి.హెచ్. రాజేశ్వర రావు — అధ్యక్షా, దాదాపు 70 సంవత్సరాల వయసుగల శ్రీ రజాబ్ ఆలీ గారితో మీరు కూడా ఆవేశంలో పోటీ పడుతూ ఉంటే ఎట్లాగ? శ్రీ రజాబ్ ఆలీ గారిలాగ ప్రశాంతంగా వాదన చేసేవారు ఇక్కడ ఎవరూ లేరు. వారికి ఒక నిముషం టైము ఇవ్వండి, అయిపోతుంది కదా, అంతకన్నా మించి ఏమీ లేదు.

చైర్మన్ :— వారు అంత రెయిజ్ కావలసినటువంటి అవసరం లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ — ఏమి చేయాలి? వారు చెప్పింది, వీరు చెప్పింది మీరు, మేము విన్నాము. అక్కడ చాలా ఎక్స్‌ట్రీమిస్ట్ ఆలోచనలతో కూడినటు వంటి యాక్టివిటీస్ జరుగుతున్నాయి. పోలీసుకు ఫుల్ పవర్సు ఇచ్చిన మాట దేశానికి తెలుసు, ప్రపంచానికి తెలుసు. మీరు విచక్షణారహితంగా పోట్లాట పెట్టుకున్నారు. అది ఏమైనా దొంగతనంకోసం పోయినటువంటి వాడి మీదకాదు, ఫారెస్టు ప్రాపర్టీస్‌ను కొట్టుకొని పోయెవారిమీద చేసిన పోరాటం కాదు. వారి సంక్షేమం కోసం మీరు అనుమతించారు. అందులో మొట్టమొదట డబ్బులు కట్టుకొనడానికి ప్రయత్నం చేసారు. ఒక దూలం, వాసం ఎక్కువ తెచ్చుకొనడం వల్ల ఈ దౌర్జన్యం జరపడం శోచనీయం. ఆ జిల్లాను దృష్టిలో ఉంచుకోకుండా, ఆ రాజకీయ భౌతిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా ఒక మొండివాడు అనుసరించునట్లుగా మన డిపార్టుమెంట్లు వైఖరిఉంది. పోలీసు డిపార్టుమెంటు వైఖరి విచ్చలవిడిగా కాల్పులను ప్రోత్సహించేదిగా ఉంది. విచ్చలవిడిగా చంపినవాడు శిక్షాస్మృతికి లోబడి ఉండాలి. అక్కడ ఎవరో పొరపాటు చేసి ఉండవచ్చు. ఎవరు చేసినా మొత్తం మీద దీనికి గవర్నమెంటు బాధ్యత వహించాలి. హోం శాఖామాత్యులు శ్రీ శివప్రసాద రావుగారు బాధ్యత వహించాలి. మీరు దీనిలో అసమర్ధతను ప్రదర్శించవద్దు. మీరు జుడీషియల్ ఎంక్వయిరీ చేయించండి. మృతుని కుటుంబానికి సఫిషియంటుగా డబ్బు ఇచ్చి మీరు వారితో సర్దుబాటు చేసుకోవలసిన అవసరం ఉంది. మీరు ఆ కుటుంబాన్ని కాపాడవలసిన అవసరం ఉంది. చంపించడానికి కాదు కదా మనకు అధికారం ఉన్నది. చంపడానికి కాదు కదా, విచక్షణారహితంగా చంపడం కాదు కదా. ఈ విషయం ఇక్కడ తేల్చవలసిన అవసరం ఉంది. క్రిందవారు చేసారు. వారు చెప్పింది చిలకమ్మ కథలుగా చెబుతామని అంటే ఎలాగ? పోలీసువారు వ్రాసిన కథనాన్ని, పోలీసువారు వ్రాసిన ప్రాసిక్యూషను కథనాన్ని ఇక్కడ చెబుతామని అంటే ప్రేక్షకుడిగా ఉండాలా. ఈ కాగితాలు చింపి పారవేయాలా చెప్పండి. అక్కడ మనిషి చనిపోయాడు పిట్టలను కాల్చినట్లు కాల్చివేస్తారన్న మాట. మేము ఏమీ చెప్పవద్దు. అదిలాబాద్ అంటే దేశం అంతా మునిగి

పోతున్నది అంటున్నారు. ఆదిలాబాద్‌లో మీరు *** అది అందరికి తెలుసు. ఎవరిని పడితే వారిని కాల్చివేస్తామని అంటున్నారు. దీనిమీద మంత్రిగారు ఏమి చెబుతారో చెప్పమనండి.

శ్రీ కె. వివేకానంద:— మీరు మాట్లాడడానికి వారికి అవకాశం యిచ్చారు. ఉ. 11-00 అంత ఆవేశము ఉండదు అన్నారు ఆయనకు. అటువంటిది ఆయనకు అవకాశం యిచ్చిన తరువాత *** అనడం ఏమిటి? ఆ మాటను expunge చేయండి.

Chairman —That I expunge రజబలీ గారూ తమరు కూర్చోవాలి.

శ్రీ మహ్మద్ రజబలీ:— కూర్చునేది లేదు.

Chairman —Please Sit down.

శ్రీ యం. బి. చౌహాన్:— నోటీసులో పేరు లేని వారికి మాట్లాడడానికి ఎట్లాగు అవకాశం యిస్తున్నారు?

చైర్మన్:— యివ్వవచ్చు .....

డా. కె. శివప్రసాదరావు:— యింతకు ముందే మనవి చేశాము. అక్కడ జరిగినటువంటి సంఘటనలో పోలీసు డిపార్టుమెంటు వారిని ఫారెస్టు డిపార్టుమెంటు కోరితే వారు రక్షణకు వీరితో వెళ్లారు. యిది మీరు దొంగతనంగా తెచ్చినటువంటి కలప స్మగల్డ్ అని చెప్పి ఫారెస్టు డిపార్టుమెంటు వారు సీజ్ చేశారు. ముందు ప్రశాంతంగా నెగోషియేట్ చేసేందుకు ప్రయత్నం చేస్తే మంచిదే అని నేను ముందే మనవి చేశాను. అది తప్పు లేదు. అంతమాత్రాన వారు చేసినది సమర్థించడం మంచిదికాదని మనవి చేస్తున్నాను వారు అక్కడ వెళ్లితే దాడికి గురి అయ్యారు. వీరు అక్కడ గాయపడ్డారని మనవి చేస్తున్నాను. పోలీసు అధికారులు, ఫారెస్టు డిపార్టుమెంటు వారు గాయపడిన తరువాత పరిస్థితి అదుపు తప్పిందని తెలుసుకున్న తరువాతనే కటినమైన చర్యలు తీసుకోవడం జరిగింది తప్పితే ముందుగా దౌర్జన్యానికి దిగలేదని మనవి చేస్తున్నాను. ఇట్లాంటి సిద్ధాంతాలతో పోరాడే వారిని అక్రమ చర్యలకు పాల్పడే వారిని ఎవ్వరిని కూడా సమర్థించకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— దయచేసి దీని మీద మరల పునరాలోచన చేయండి. మీరు చెప్పినట్లుగా సంప్రతింపులు చేసి అక్కడున్నటువంటి పరిస్థితిని అర్థము చేసుకోనడానికి అధికారులు అక్కడకు వెళ్లినప్పుడు గిరిజనులను పిలిచి మాట్లాడి పరిస్థితిని వాస్తవంగా అర్థము చేసుకుని ఈ కర్రను సీజ్ చేస్తున్నామని చెబితే ఏమిజరిగేదో ఫైరింగు ఎవాయిడ్ చేయకలిగే వారేమో. మీ శక్తిసామర్థ్యాలను ఉపయోగించితే యింత దూరము వచ్చి ఉండేది కాదు అది దొంగ కర్ర అయినప్పటికీ, వారు యిండ్ల

*** Expunged as ordered by the chair

*** Expunged as ordered by the Chair.

కోసము దొంగిలించినప్పటికి ఫారెస్ట్ ఆఫీసర్సు జాగ్రత్తగా వ్యవహరించి ఉంటే బాగుండేది. పోలీసు డిపార్టుమెంటు వారు రావడంతో అక్కడ గల్లంతు జరగడం ఫైరింగు జరగడం యివన్నీ జరిగిపోయాయి. అట్లాగ ఉపయోగించలేదనే విషయాన్ని మీరు కూడా అంగీకరిస్తున్నారు. మెజిస్ట్రీరియల్ ఎంక్వైరీ అని కాకుండా జుడిషియరీ ఎంక్వైరీ జరిపితే దీని అనర్థం ఏమిటి? ఎట్లాగు ఎవాయిడ్ చేయగలిగేవాళ్లము, దీనికి ఎవరు బాధ్యులు అనే విషయాలు తెలిసేవి. మన రాష్ట్రానికి మన ప్రభుత్వానికి వెలుగురు వెలుగుబాటగా ఉండేది. మెజిస్ట్రీరియల్ ఎంక్వైరీ రద్దు చేసి జుడిషియల్ ఎంక్వైరీ వేయించండి. వేస్తే అన్ని విషయాలు బయటపడతాయి. యిటువంటి దారుణమైన ఘటనలను నివారించడానికి ప్రయత్నాలు చేశారా, లేదా అనే సత్యము బయటకు వస్తుంది యిదివరకు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏదైనా మనిషి చనిపోయినప్పుడు జుడిషియల్ ఎంక్వైరీ వేయవలసిన అవసరం ఉందని వేసి తీరుతానని కూడా ఆయన ప్రకటించారు.

చైర్మన్:— ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పండి. ట్రైబల్ ఫామిలీ గురించి చెప్పండి.

డా. కె. శివప్రసాదరావు:— అధ్యక్షా, తమరు చేసిన సూచన, గౌరవసభ్యులు మాట్లాడిన విషయాలు విన్నాను. ముందు మెజిస్ట్రీరియల్ ఎంక్వైరీ కానివ్వండి. ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తరువాత ఫైరింగు జరుపవచ్చునా, అమాయకుడిని చంపారా అనే విషయాలు వస్తే అప్పుడు దాని మీద చర్యలు తీసుకుందాము.

చైర్మను:— మెజిస్ట్రీరియల్ ఎంక్వైరి వలన శాటిస్‌ఫాక్షను కాకపోతే జుడిషియరీ ఎంక్వైరీ వేస్తాను అని చెబుతున్నారు.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు:— శాటిస్ ఫాక్షను కాదు అంటే అది ఆటోమాటిక్‌గా శాటిస్ ఫాక్షను అయిపోతుంది. అది ఒక రకమైన ఎంక్వైరీ. ఎవరికి శాటిస్ ఫాక్షను కాకపోయినా మాకు అయింది అంటారు ప్రభుత్వము వారు. యిది రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమైనటువంటి విషయంగా ఉంది కాబట్టి జుడిషియల్ ఎంక్వైరీ వేయించి ఫైనల్ రిపోర్టు తెప్పించండి. దీనికి అడ్డు పడడానికి వీలు లేదు. దీని గురించి పునరాలోచన చేయండి. యిది ప్రజలకు ప్రభుత్వానికి హుందాగా ఉంటుంది.

డా. కె. శివప్రసాదరావు:— చనిపోయిన వ్యక్తికి 10,000 రూపాయలు ఎక్స్‌గ్రేషియా తరువాత అతనే కుటుంబానికి సంపాదించేవాడు కనుక అతని తల్లికి ఉద్యోగం యివ్వడం జరిగింది. వచ్చిన రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :— జుడిషియల్ ఎంక్వైరీ గురించి చెప్పండి. We insist on Judicial Enquiry Let the Minister reiterate.

హోం మినిష్టరు గారు చాలా సౌమ్యుడు ఆందోళన పడేవాడు కారు. ఆవేదన పడరు ఇది మీా పార్టీ మాపార్టీకి సంబంధించినది కాదు భౌతిక పరిస్థితి లేదు. ఒక గిరిజనున్ని కాల్చి చంపారు. అసలు జరిగిన పరిస్థితులు ఏమిటి, వాతావరణం ఏమిటి, యిది అనవసరంగా జరిగిందా, అవసరంగా జరిగిందా మొదలైన విషయాలు జుడిషియల్ ఎంక్వైరీ వలన తెలుస్తాయి. యిది రాష్ట్ర వ్యాప్తమైన ప్రధానమైన సమస్య కాబట్టి దయచేసి జుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి. వేరే మార్గములేదు. యిది సముచితమైన మార్గము.

చైర్మను.— వారు ఒకే మార్గము గురించి చెబుతున్నారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— జుడిషియల్ ఎంక్వైరీ చేయడానికి ఎందుకు నిరసిస్తున్నారు, ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? వేస్తే ఏమి జరుగుతుందో అనే భయపడే పద్ధతి చాలా హానికరం. మీారు మెజిస్టీరియల్ ఎంక్వైరీకే ప్రాధాన్యము యిస్తున్నారు మీారు జుడిషియల్ ఎంక్వైరీ వేయడానికి అదురు, బెదురుపడుతున్నారు కాబట్టి మీా విధానానికి వ్యతిరేకిస్తూ నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి. పి. ఐ సభ్యులు వాకౌట్ చేశారు.)

(2) <u>భాన్సువాడ సమీపానగల తాడ్‌కోల్ వాస్తవ్యులు పి. గంగారెడ్డి ఇంటిపై దాడిని గూర్చి.</u>

శ్రీ యస్ వి. యల్ నరసింహరావు (భాన్సువాడ):— అధ్యక్షా, ఆవేశముతో కాదు. ఆవేదనతో ఈ నోటీసు ద్వారా ఈ విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకుని రావడం జరుగుతున్నది. ఈ సంఘటన కూడా ఒక పోలీసు అధికారి దుశ్చర్యేనని మనవి చేస్తున్నాను ఈవిధమైనటువంటి పోలీసులు ఉండడము మూలముగా ప్రభుత్వము పరువు సమాజం పరువు, పోయే పరిస్థితులు ఏర్పడుతున్నవని మనవి చేస్తున్నాను పి గంగారెడ్డి అనే ఆయన సామాన్యమైన రైతు. ఆయన యింటికి ఏడుగురు పోలీసులతో జీప్ నెంబరు ఎ.పి.జడ్—5686 లో హెడ్‌కానిస్టేబుల్ యస్ ఐ తో సహా ఎక్కి అర్ధరాత్రి వెళ్లి తలుపు తట్టి ఆయనను బలవంతంగా బయటకు లాగి జీప్‌లో ఎక్కించుకుని తీసుకొని వెళ్లిన తీరు ఆశ్చర్యచకితుల్ని చేసింది బండబూతులు తిట్టుకుంటూ కొడుతూ పోలీసు స్టేషనుకు తీసుకుని రావడం అక్కడున్నటువంటి నా నియోజకవర్గ ప్రజలను ఆశ్చర్యచకితులన్ని చేసింది. పోలీసు స్టేషనుకు తీసుకుని వచ్చిన తరువాత. భాన్సువాడలో వున్న ఒక వకీలు అక్కడకు వెళ్లి ఏమిటీ దారుణం అని ఉ. 11–10
అంటే, నీవు వకీలు వయితేనేమి నిన్ను కూడా అరెస్టుచేసే అధికారం వుందని బెదిరించడం, మండల్ అధ్యక్షుడు అక్కడకు చేరడం, ఆయన్ను కూడా భయపెట్టడం, ఈ రకమైన బీభత్సాన్ని సృష్టించడంలో ఎందుకీ అధికారి ఉన్మాదుడైవాడో ఆశ్చర్యకరంగా వుంది. దీనికి సమాధానము ఏమి? పోలీసు ఆఫీసర్లు ఈ పద్ధతిన నడుచుకున్నట్లయితే,

పోలీసు శాఖ మొత్తానికి అవమానకరం, చాలా విచారకరమని నా ఉద్దేశాన్ని వెలిబుస్తున్నాను ఎలాంటి అధికారినైనా, ఎప్పటికప్పుడు అదుపులో పెట్టకపోతే, ప్రమాద భరింతంగా, అవమానకరంగా పోలీసు శాఖ పరిగణిస్తుందని ఈ సభకు తెలియజేస్తున్నాను. విషాద కరమైన సంఘటనలో ఎవరిని కేర్ చేయకుండా, ఈ విధంగా ప్రవర్తించడంలో నేను అధికంగా, ఆవేశంగా మాట్లాడ దలచుకోలేదు. హోం మినిష్టరు గారు ఏమి చర్యలు తీసుకుంటారో మీద్వారా నా ఆవేదనను తెలుపుకోవడం తప్ప, ఫలాని చర్య తీసుకొమ్మని చెప్పదలచుకోలేదు ఈ మహానుభావుడు క్రిష్ణమూర్తి నియోజక వర్గములో ఒక లాకప్ డెత్‌లో సస్పెండ్ అయ్యాడు. సస్పెండ్ అయి, స్టే తెచ్చుకొని తిరిగి నాలుగు నెలల క్రిందటనే బాన్సువాడలో వేయడం జరిగింది. ఈయన ఇంకా కొనసాగితే 5-6 లాకప్ డెత్స్ చేస్తారనే అనుమానం కూడా వుంది సస్పెండు అయితే, కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొన్నారు. మాకు తగిలించారు అతన్ని. హోం మినిష్టరు గారు నిజామాబాదు నుండి బాన్సువాడకు వచ్చినప్పుడు వారికి ప్రజలందరు చెప్పారు. ఎందుకు వీరిని ఇక్కడ వేశారు? స్టే తీసుకొని వచ్చి వీడెవరు, వాడెవరు అనిచెప్పి, ప్రజల మీద దౌర్జన్యం చేస్తున్నారని ప్రజలు చెప్పారు. వారు చెప్పి ఇప్పటికి 3 నెలలయింది. ఈ ఎస్. ఐ. మీద చర్య తీసుకొంటారని ఆశిస్తున్న తరుణంలో ఈ రకంగా జరిగింది. ఇంకా అనేక గ్రామాలలో వున్న అనేకులు ఆయన మీద రిపోర్ట్సు యిచ్చారు. అవి సభ దృష్టికి తెస్తున్నాను, హోం మినిష్టరు గారు ఏమి చర్యలు తీసుకొంటారో వారి విజ్ఞతకే వదలి వేస్తున్నాను.

శ్రీ బి. పండరి (జుక్కల్) — అధ్యక్షా, బాన్సువాడ నియోజక వర్గం మాకు ప్రక్కగానే వుంటుంది తాడిపాల్లు గ్రామం—నేను అక్కడ వుండను. 15వ తేది ఆగస్టు నాడు నేను వెళ్లి పర్సనల్‌గా చూచాను ఎస్. ఐ గారు చేసిన అక్రమాలు, అన్యాయాలు ఇంకా ఎన్నో వున్నాయి ఆయన వచ్చి 5 నెలలయింది. ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను బోనం గ్రామంలో పశువుల దొంగతనం జరిగింది. ఆ వూరిలో వారు దొంగను పట్టిస్తే, ఎస్. ఐ. గారు ఏమిచేశారంటే, దొంగనుండి రు 2 వేల డబ్బు తీసుకొని అతన్ని వదలి వేయడంజరిగింది. ఉదాహరణకు యింకొక విషయం ఏమిటంటే యింకొక ఆయన లాకప్ డెత్ జరిగితే సస్పెండ్ అయితే హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. ఎన్నో అక్రమాలకు పాల్పడి పేద ప్రజలను సతాయిస్తున్నాడు. వెంటనే సస్పెండ్ చేస్తే బాగుంటుంది. ఇదివరకు ఆయనను సస్పెండ్ చేస్తే, స్టే తెచ్చుకొని తిరిగి వచ్చాడు. ఇపుడాయనను డిస్మిస్ చేస్తారా ఏదోఒకటి చేయాలని కోరుతున్నాను.

డా. కె. శివప్రసాదరావు:— , గౌరవ సభ్యులు తెలియజేసిన వివరాలు పరిశీలనకు తీసుకునే ముందు, ఒక వాస్తవాన్ని మనవి చేస్తున్నాను. బాన్సువాడలో అరెస్టు చేసిన గంగారెడ్డిని సాంకేతిక పరమైన పొరపాటువల్ల, యింకొకరిని అరెస్టు చేయడం జరిగింది.

(2) బాన్సువాడ సమీపాన గల తాడ్కోల్ వాస్తవ్యులు పి గంగారెడ్డి ఇంటిపై దాడిని గురించి

కానిస్టేబుల్స్‌ను పంపితే వారు ఒకరికి బదులుగా మరొకరిని అరెస్టు చేసి తీసుకొని వచ్చారు కొన్ని వివరాలు మనవి చేస్తున్నాను. 1987 జనవరిలో బాన్సువాడలో కొందరు వ్యక్తులు రిజిస్టరు లేకుండా, వాసవి ఎంటర్‌ప్రయిసెస్ అను పేరుతో ఒక చిట్‌ఫండు కంపెనీని ప్రారంభించారు. ముఖాముఖిగా 2,200 మంది సభ్యులను అందులో చేర్చుకోవడం, బ్యాంకు హామీ లేకుండా నగదుకు రశీదు ఇవ్వడం జరిగింది. వాసవి ఎంటర్‌ప్రయిసెస్ కార్యాలయంలో 1-8-1988న నిర్వాహకులు డ్రా ఏర్పాటు చేశారు. డ్రాలో వచ్చిన విజేతకు మారుతీ కారు యివ్వాలని నిర్ణయం చేసుకొన్నారు. స్థానిక వకీలయిన సయ్యద్ నబీ, హనుమంతరావు గార్లు అక్కడున్నారు. జరిగేటటువంటి డ్రాలో కొన్ని అవకతవకలు ఉండడంవల్ల కొంత గలాటా జరిగింది. జరిగిన గలాటా మీద అడ్వకేటు సయ్యద్, మొహమ్మద్ సంయాద్ ఫిర్యాదుపై దత్తారాములు మరి కొంతమంది పై బాన్సువాడ పోలీసు స్టేషన్‌లో సెక్షన్ 429, 294 క్రింద కేసును రిజిస్టరు చేశారు. ఈ కేసు రాత్రి 10.30 గంటలకు పోలీసు స్టేషన్‌కు తీసుకొని వచ్చారు ముద్దాయయిన వై. గంగారెడ్డి, తాడిపొల్లు నివాసిని అరెస్టు చేయడం కోసం 7-8-1988 న రాత్రి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ తాడిపొల్లు గ్రామానికి వెళ్ళినారు. ముద్దాయి గంగారెడ్డి గారి ఇంటిని గుర్తించడం కోసము వారు గ్రామ సేవకుని సహాయం కోరడం జరిగింది. నేరస్తుని ఇంటి ప్రక్కనే పి. గంగారెడ్డి గారి ఇల్లు ఉండడంతో ఆయనను వై గంగారెడ్డి అనుకొని పి. గంగారెడ్డి గారిని రాత్రి 10.30 గంటలకు జీపులో పోలీసు స్టేషన్‌కు తీసుకొని రావడం జరిగింది. విచారణ చేసిన తరువాత, ఈ గంగారెడ్డి వై. గంగారెడ్డి కాదని నిర్ణయం తీసుకొన్న తరువాత, వారిని వెంటనే వదలి వేయడం జరిగింది. 7-8-1988న రాత్రి బాన్సువాడ పోలీసు స్టేషన్ వారు పొరపాటున పి. గంగారెడ్డిని స్టేషన్‌కు తీసుకుని పోయిన మాట వాస్తవమే అయినా, పి గంగారెడ్డి, వై. గంగారెడ్డి గార్ల ఇండ్లు ఒకదాని ప్రక్కన యింకొకటి వుండడంవల్ల, ఈ పొరపాటు జరిగిందని వారికి తెలియజేయడం జరిగింది. ఎస్. ఐ. మాత్రం ఆ సీన్ అఫెన్స్‌లో గాని, ఈ అరెస్టు చేయడంలో గాని బాధ్యుడు కాదని విచారణలో తేలింది. గతములో ఒక లాకప్ డెత్‌లో ఇతనిని బాధ్యుడుగా గుర్తించడంవల్ల, అతనిని సస్పెండు చేస్తే, కోర్టుకు వెళ్ళి, ఆర్డరు తెచ్చి, బాన్సువాడలో బాధ్యతలను నిర్వర్తించడంలో అతని మీద కొన్ని ఎలిగేషన్స్ నేను గతములో ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు చెప్పారు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకొని డి. ఐ. జి. ని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేయడం, ఆయన రిపోర్టురాగానే సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను

శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహరావు:— పొరపాటున ఆయన ఇంటికి వెళ్ళి అని చెప్పడం ఏమిటి అధ్యక్షా, ఒక పెద్ద మనిషిని బూతులు తిట్టి, తన్నుకొంటూ, జీపులో వేసుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకొనిపోయి, కొట్టి, అక్కడ స్థానిక అడ్వకేట్ నాగేశ్వరరావు ఏమిటీ ధారుణం, ఈ అన్యాయం ఏమిటి అని అంటే మీ మీద కూడా

కేసు పెడతాము అని అన్న ఆ ఎస్. ఐ. దీనికి సంబంధము లేదని మంత్రి గారు చెప్పడం ఆశ్చర్యకరంగా వుంది. ఎస్. ఐ. ప్రత్యేకంగా కానిస్టేబుల్స్ గంగారెడ్డి ఇంటికి వెళ్లి, అతన్ని లాక్కుని రమ్మని చెప్పడంవల్ల, అతని ఆర్డర్సు తీసుకొన్న తరువాత, వాళ్లు అక్కడకు వెళ్లారు. ఎస్. ఐ. గారు జీపులో వెళ్లారు. ఎస్. ఐ. వెళ్లలేదని మంత్రి గారు అన్నారు ఎస్. ఐ. వెళ్లకుండా ఇంటి దగ్గరే వుంటే, స్థానిక న్యాయవాది ఏమిటీ ధారుణం అని అంటే, నీ మీద కూడా కేసు పెడతాను అని ఎస్. ఐ. అనడం జరిగింది. ఇది స్పష్టంగా ఎస్. ఐ. పోలీసు సహాయంతో చేశారు. చేయడమే కాదు, ఆయన వాచీని కూడా దొంగిలించారు. అంతేకాదు, రు. 20 వేలు యివ్వకపోతే, నీమీద కూడా ఏదో రకంగా కేసు పెట్టి, జైలుకు పంపుతామని బెదరించారు. స్వయంగా బాధితుడు మినిష్టరు గారికి రెప్రజెంటేషన్ యివ్వడం, నేను కూడా లెటరు వ్రాయడం జరిగింది. మంత్రి గారు వచ్చినప్పుడు కూడా, ఎంతో ధారుణంగా పరిస్థితి వుందని అక్కడి ప్రజలు వారితో చెప్పారు. తమరు కూడా మినిష్టరు గారి నుండి తెలుసుకోవచ్చు. అంతే కాకుండా, మయిలారం, నడుల్లాబాదు అక్కడ ఇద్దరు సర్పంచులను తీసుకొని వచ్చి, ఇద్దరికి ఒక్కొక్క చెప్పు యిచ్చి, ఇద్దరిని ఒకరినొకరిని కొట్టుకోమని ఆర్డరు యిచ్చారు. ఇది చాలా ధారుణం. ఇద్దరు టపటపా కొట్టుకోకపోతే లాటీతో కొడతానని అన్నారు. ఇది ఎంక్వయిరీ చేయండి. నా నియోజక వర్గంలో ఇంతవరకు ఏ అధికారులైనా బాగా వున్నారు. తప్పులు చేస్తే చేయవచ్చు. చర్యలు తీసుకోవచ్చు. కాని ఇట్లాంటి ఎస్. ఐ. ని ఎవరు రిక్రూట్ చేశారు? ఎవరు ప్రమోషన్ ఇచ్చారు? ఎందుకున్నారు అక్కడ? అనిచెప్పి, కొంచెము ఆవేశంగా అడగవలసి వచ్చింది.

ఉ. 10–20 చైర్మన్:— మంత్రిగారు గౌరవ సభ్యుల ఫీలింగ్సుని మీరు అర్థము చేసుకోండి. మీకు మీ క్రింది ఆఫీసర్లు ఇచ్చిన సమాధానాన్ని చెబుతూ ఉన్నారు ఇక్కడ శాసన సభ్యులు ఇంకో సమాచారం చెబుతున్నారు. అక్కడ ఆయనని తీసుకు పోవడమే గాక ఇల్ ట్రీట్ చేశారని చెబుతున్నారు. దయచేసి మళ్లీ మీరు ఎంక్వయిరీ చేయించండి.

డా. కె. శివప్రసాదరావు:— నేను పూర్తిగా మీతో ఏకీభవిస్తున్నాను. ఈ సభలో చెప్పిన విషయాన్ని ఎవరు చెప్పినా కూడా తేలికగా తీసుకోవడం జరగదు. వారు చేసింది అంతా రైటు అని చెప్పలేదు నేను. వై. గంగా రెడ్డి అనుకుని వీరిని తీసుకు వెళ్లారు. అది తెలిసి చేశారో, తెలియక చేశారో గాని తరువాత తెలిసిన మీదట వదలి పెట్టడం జరిగిందని సమాచారం ఉంది. అక్కడకు సి. బి. సి. ఐ. డి. డిపార్టుమెంటు నుంచి ఒక ప్రత్యేక అధికారిని పంపించడం జరుగుతుంది. ఏ ఆఫీసరు అయినా సరే తప్పు చేశారని కన్‌ఫరమ్ అయితే తప్పక చర్య తీసుకుంటాము. తప్పు చేసిన వారిని డిఫెండు చేయడం జరగదు. ఎంక్వయిరీలో ఎవరు తప్పు చేసినట్లు తేలితే వారి మీద చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు(డిచ్‌పల్లి):— కాన్‌స్టేబుల్ ఏదో తప్పు చేసి ఆయనను స్టేషనుకి తీసుకువెడితే స్టేషనుకి తెచ్చిన తరువాత ఒక బాధ్యత గలిగిన సబ్ ఇన్స్‌పెక్టరు ఆ తప్పును రెక్టిఫై చేసుకోవచ్చు కదా. ఈ సబ్‌ఇన్స్‌పెక్టరు ఇది వరకు ఒక వ్యక్తిని కొడితే అతను మూర్ఛపోయాడు. చచ్చిపోయాడనుకుని పోలీసు స్టేషనుకి ప్రజలు వెళ్ళి గొడవచేస్తే వాళ్ళమీద ఓపెన్‌గా ఫైరింగు చేశారు. పోలీసు స్టేషన్‌లో లాకప్‌లో ఒకడు మరణిస్తే దానిమీద సస్పెండు చేస్తేనే కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నాడు. ఇటువంటి వ్యక్తులను ప్రజలతో సంబంధం లేనటువంటి వేరే ఎక్కడైనా ఉంచితే బాగుంటుంది గాని ఇటువంటి ముఖ్యమైన స్టేషన్లలో పెట్టి ప్రజల ప్రాణాలను తీయడానికి కాకుండా చేయాలి. సి. బి. సి. ఐ. డి ఎంక్వయిరీని ఓపెన్ ఎంక్వయిరీ చేయించండి. ఎంతమంది ప్రజలు అతనికి వ్యతిరేకంగా సాక్ష్యాలు చెబుతారో తెలుస్తుంది.

డా. కె. శివప్రసాదరావు:— సి. బి. సి. ఐ. డి. అధికారులు ఎంక్వయిరీకి వెడితే రహస్యముగా చేయరు. పబ్లిక్ అందరు వారితో కలిసి గ్రీవెన్స్ చెప్పవచ్చు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:— పబ్లిక్‌కి ఇన్‌ఫర్మేషన్ తెలియదు.

డా. కె. శివప్రసాదరావు:— ఇన్‌ఫర్మేషన్ ఇస్తారు.

శ్రీ జి. మధుసూదనరెడ్డి(బాలకొండ):— అటువంటి అధికారిని ఏ కంట్రోలు రూములోనో డ్యూటీలో ఉంచాలి, ఎక్కడో బాధ్యత లేని చోట ఉంచాలి. అటువంటి చోట పోస్టు చేయండి.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు:— ఎంక్వయిరీ జరిగేప్పుడు వారు అక్కడ ఉండడానికి వీలు లేదు.

డా. కె. శివప్రసాదరావు:— సాధారణంగా సస్పెండు అయిన వారిని స్టేటులో ఉన్న ఫోకల్ పాయింట్సులో వేయరు. కాని సస్పెండు అయిన వారందరిని నాన్ ఫోకల్ పాయింట్సులో పెట్టడానికి కొంత ఇబ్బంది అవుతూ ఉంటుంది.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు:— ఎంక్వయిరీకి ముందు సస్పెన్షన్‌లో పెట్టండి. అతను అక్కడ ఉండగా ఎంక్వయిరీ జరిపించడం అయితే ఎట్లా ఎంక్వయిరీ జరుపుతారు. వారిని అక్కడ లేకుండా చేసి ఎంక్వయిరీ చేయించండి.

డా. కె. శివప్రసాదరావు:— ఇక్కడ ఫ్లోరులో డిస్కషన్ చేసిన దానిమీదనే సస్పెండు చేయడం అనవాయితీగా కాకూడదు. అతను దోషిగా నిర్ధారణ అయితే తప్పక చర్య తీసుకుంటాము.

## 1988–89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

## 1988–89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. V రెవెన్యూ జిల్లా పరిపాలన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. | VI | స్టాంపులు, రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం. | XXVIII | సహాయం, పునరావాసం |
| అభ్యర్థన నెం. | XXIX | ప్రకృతి పైపరీత్యాలకారణంగా సహాయం |
| అభ్యర్థన నెం. | XLVI | సర్వే, గణాంకములు |
| అభ్యర్థన నెం. | VII | ఆబ్కారీ శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XLIX | స్థానిక సంస్థలకు, పంచాయితీరాజ్ సంస్థలకు నష్ట పరిహారాలు. |
| అభ్యర్థన నెం. | VIII | వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XXX | మత సంబంధ దేవాలయముల నిర్వహణ |

Sri P Mahendranath.—Sir, On behalf of the Chief Minister, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs 77,24,14,000 under Demand No V — Revenue and District Administration"

"That the Government be granted a sum not exceeding Rs 8,27,01,000 under Demand No VI — Stamps and Registration"

"That the Government be granted a sum not exceeding Rs 5,52,08,000 under Demand No XXVIII — Relief and Rehabilitation"

"That the Government be granted a sum not exceeding Rs 10,87,92,000 under Demand No. XXIX — Relief on Account of Natural Calamities."

"That the Government be granted a sum not exceeding Rs. 5,58,88,000 under Demand No XLVI — Survey and Statistics"

(The Minister for Excise) Sri P Asoka Gajapathi Raju —Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 59,88,41,000 under Demand No. VII — Excise Administration"

Sri H. B Narse Gowd —Sir, on behalf of the Minister for Municipal Administration, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 6 48,19,500 under Demand No XLIX — Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions"

Sri P Asoka Gajapathi Raju —Sir, On wehalf of the Minister for Commercial Taxes, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs 67,66,11,000 under Demand No VIII — Commercial Taxes Administration"

Sri H. B. Narse Gowd —Sir, On behalf of the Minister for Endowments, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs 2,29,27,000 under Demand No XXX — Administration of Religious Endowments"

Chairman —The demands are moved. Members may move cut motions

304 Sri N Raghava Reddy —Sir, I beg to move.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

భూసంస్కరణల క్రింద బినామీగా దాచుకున్న భూములను వెలికితీయుటకు కలెక్టర్లకు అధికారమిచ్చే చట్టాన్ని సవరించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

మండలాల నేర్పర్చి అందుకు తగిన స్టాపువిచ్చి, సర్వే చేయించి, వాస్తవికస్వాధీన అనుభవం ఆధారంగా రికార్డులు వ్రాయించి పాస్‌బుక్‌లు ఇవ్వని దానికి నిరసనగా.

306 Sri C Vittal Reddy —Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

జిల్లాలో అనగా (రాష్ట్రములో) భూసంస్కరణల చట్టము క్రిందట భూస్వాములు సరండర్ చేసిన భూములు వాటా మరియు పేదవారలకు పంపిణిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

మెదకుజిల్లాలో కౌడిపల్లి మండల పరిధిలో రాయింపూడిలో సర్వే నెంబర్ను 316, 317, 318 మరియు 322 గల భూములపైన అనాదిగా వున్న పేదవారలకు అరాచకశక్తుల బేదకల్లు చేయుటానకుపూనుకుటను వారలకు ఆధీనములోవున్న భూముల నుండి బేదకలు కాకుండా రక్షణ కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

మెదకు జిల్లాలో శివంపేట చండి మొదలగు గ్రామాదులలో అనాదిగా పేదవారల ఆధీనములో భూములు తెలంగాణా ఇనాం రద్దు చట్టము క్రిందట సకాలములో రైతు వారి పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

మెదకుజిల్లా చెట్లపోతారములో భూస్వాములు వద్ద రావలసిన భూములు రాబట్టుటానికి విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

మెదకుజిల్లా గూడ్లమాచనూరు, రెడ్డిఖాన్పూరు, గుమ్మడిదల గ్రామాదులలో భూస్వాములు తమభూముల భూసంస్కరణచట్టము క్రిందట సరండరు చేసిన భూములు పంపిణి చేయనందుకు నిరసనగా.

311. Sri A. Dharma Rao:—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-

That the Government failed to arrest ejection of Weaker Sections from Banjar and Poramboke lands

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

Failure of the Government to implement the Land Reforms

313 Sri N Indrasena Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

సరూర్ నగర్‌లోని డి/టిన్ సర్వేనంబర్‌లో ఎన్. టి. ఆర్ నగర్ పేరుమీద 100 ఎకరాలు ఆక్రమించుకున్న ప్రభుత్వము చర్యతీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-

ఉప్పల్ రెవిన్యూమండలము కొత్తపేట మోహన్ నగర్ గ్రామాల సుమారు 135 ఎకరాలు అధికారులతో కుమ్మక్కై ఆక్రమించుకున్నందుకు నిరసనగా

315 Sri R. S. Vasu Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-

హల్దీప్రాజెక్టు నిర్మాణము దాదాపు పూర్తి అయి కాలువల పని జరుగుచున్నది. ప్రాజెక్టు క్రింద ప్రభుత్వభూమి పంపిణీ నిషేదము ఎత్తివేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-

రామాయంపేట మండలములోని నార్లాపూర్ గ్రామములో భూమిలేని వారికి పట్టాసర్టిఫికేట్లు ఇచ్చి ప్రభుత్వపు భూమిని వారికి చూయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

ఎం. భూపతిపూర్ గ్రామము మెదక్‌మండలములో హరిజనులకై ఇండ్లస్థలాల కొరకు ప్రభుత్వము సేకరించిన భూమిలో కొన్ని సర్టిఫికేట్లు ఇచ్చి మిగతా ఇండ్లస్థలాలు ఇంతవరకు లాబోక్తులను గుర్తించి సర్టిఫికేటు ఇచ్చుటలో విఫలమైనందుకు నిరసనగా

318 Sri Nayani Narasimha Reddy.—Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

ముషీరాబాద్ నియోజక వర్గంలోని నాగమయ్యకుంట బస్తీలోని గుడిసెలు వేయుటకు పట్టాలు యిచ్చే నిమిత్తం జాప్యం జరుగుతున్నందున

319 Sri Y S Rajasekhara Reddy:—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

Failure of the Government to maintain complete and correct Land Records.

320 Sri M V Mysoora Reddy —Sir, I beg to move.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

For failure of the Government in absorbing all the eligible erstwhile village officers

321 Sri N Indrasena Reddy —Sir, I beg to move·

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

16-10-86 ముఖ్యమంత్రిగారు రంగారెడ్డి జిల్లాధికారికి ఇచ్చిన ఆదేశాలను (గడ్డిఅన్నారం, ప్రభాతనగర్ కో ఆ. సొసైటీ రోడ్డు గురించి) అమలుపరచనందుకు నిరసనగా

322 Sri V Jayapal —Sir, I beg to move·

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

In protest against the shifting of R. D. O. Office to Mulugu from Parkal in Warangal District.

323 Sri A Narendra —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

పొదుపుచర్యలని దుబారా ఖర్చులు చేస్తున్నందుకు ప్లాను ఎక్స్‌పెండిచరును నాన్ ప్లాను క్రింద ఖర్చుచేస్తున్నందులకు.

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

చారిత్రాత్మకమైన గోల్కొండ పరిసరాలలోని భూమిని భూఆక్రమణదారులు ఆక్రమించుకుంటున్న పరిరక్షించుటలో విఫలమైనందులకు

325 Sri N Indra Sena Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

నీటితీరువా పెంచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

"సరూర్ నగర్‌లోని 9/1 సర్వేనెంబర్‌లో ఉన్న పురాతన కట్టడాలను త్రవ్వి రాళ్లను మట్టిని తీసుకువెళ్లే వారిని నిరోధించనందుకు నిరసనగా"

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs. 100/-.

"సరూర్ నగర్ మండలంలోని కర్మన్‌ఘాట్, చంపాపేటలో మిధాని వారు చేసిన భూసేకరణ చేసిన భూమిలో అక్రమముగా త్రవ్వకపోవుచున్న మట్టిని నిరోధించనందుకు నిరసనగా",

328 Sri D China Mallayya —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

పాస్‌బుక్ సిస్టమ్ పెట్టినారుకాని వాటిపై రైతులకు అప్పులు దొరకడం లేనందుకు అదేవిధంగా పట్టా అధికారం రానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

జిల్లా అధికారులు ఎం. ఎల్. ఏ. లు వ్రాయబడే ప్రజాసమస్యలపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

జిల్లా కలెక్టర్ అనేక సంస్థలకు చెర్మెన్‌గా ఉన్నందున సమావేశాలు చేయడముకే సరిపడి ప్రాక్టికల్ చర్యలకుపయోగపడుటలేదు. కాబట్టి ఆ హోదాకల మరొక అధికారిని జిల్లాలో నియమించి, లేదా ఉన్నవాండ్లలో పని విభజన చేసి పరిపాలన విధానాన్ని ప్రజల కందించుటలో విఫలత చెందుతున్నందుకు నిరసనగా

331 Sri P Venkatapathi —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

గుంటూరుజిల్లా పెద్దకూరపాడు మండలంలోని హుశ్శేన్ నగరం గ్రామంలో బలహీనవర్గాలకు కేటాయించిన స్థలాలలో, ఆస్థులుండి అనర్హులని బుజువైనా 55 మందిని తొలగించి అర్హులకు ఆస్థలాలిస్తామని చెప్పి గత రెండేండ్లుగా అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14 000/- for Revenue and District Administration by Rs 100/-

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం శ్రీకాకుళం గ్రామనివాసి తిరుమల శెట్టి శేషయ్యగారి కుమారుడు నాగేశ్వరరావు అను మాజీసైనికునికి భూమి కేటాయించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

గుంటూరు జిల్లా కోసూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన బోడేపూడి వెంకటసుబ్బయ్యగారి కుమారుడు రవికుమార్ అను సైనికునికి భూమి కేటాయించ నందుకు నిరసనగా.

334 Sri B Venkateswara Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

గ్రీన్‌కార్డులు వుండి సెంటుపొలంకూడాలేని ఎస్. సి. విద్యార్థులకు ఇన్‌కం సర్టిఫికేట్ కొరకు వెళ్లిన సందర్భంలో బోనకల్ ఎం ఆర్. ఓ రోజూ ఆఫీసుచుట్టూతిప్పుకొనడం, వారికి రూ. 8, 000/–, 9, 000/– ఆదాయాన్ని చూపిస్తూ, సర్టిఫికేట్లు యిస్తున్న వైఖరికి నిరసనగా.

335 Sri B Balreddy —Sir, I beg to move.

To reduce the allotment of Rs. 77,24,14,000/- for Revenue and District Administration by Rs 100/-.

కార్వాన్ నియోజక వర్గంలోని కుల్లుబ్‌కుత్‌బ్‌షా టూమ్స్ ఎదురుగా ప్రభుత్వ భూమిని భూఆక్రమణ దారులు ఆక్రమించుకుని అక్రమఇండ్లు నిర్మించుచున్న వీటిని చుంతవరకు నిలుపనందులకు కట్టిన వాటిని కూల్లకొట్టనందులకు నిరసనగా తెల్పుయున్నాము.

336 Sri A Dharma Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 8,27,01,000/- for Stamps and Registration by Rs 100/-.

For enhancing the Stamps Duty and Registration fee exhorbitantly.

337 Sri C Vittal Reddy —Sir, I beg to move.

To reduce the allotment of Rs 8,27,01,000/- for Stamps and Registration by Rs 100/-.

రాష్ట్రములో స్టాంపు మరియు రిజిస్ట్రేషన్ రేట్లు విపరీతంగా పెంచినందుకు నిరసనగా.

338 Sri N. Indra Sena Reddy.—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8,27,01,000/- for Stamps and Registration by Rs. 100/-.

ముఖ్యమైనటువంటి నగరాలలో భూముల అమ్మకము కొనుగోలును బేన్ చేయటము ద్వారా కొన్ని కోట్లరూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు కోల్పోయినందుకు నిరసనగా.

339. Sri D China Mallayya —Sir, I beg to move.

To reduce the allotment of Rs 8,27,01,000/- for Stamps and Registration by Rs. 100/-.

రిజిస్ట్రేషన్ ఫీజు రుసుం పేదలపై ఎస్. సి. , ఎస్. టి. లపై కూడ పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 8,27,01,000/- for Stamps and Registration by Rs. 100/-

చిన్నకారు సన్నకారు హరిజన గిరిజన వెనుకబడిన రైతులకు రుసుం స్టాంపు డ్యూటి లేకుండా రిజిస్ట్రీ చేయడం మొటేన్ చేయడం లేనందుకు నిరసనగా.

341 Sri N Raghava Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-.

టి. సి ఎస్. టి. ఎఫ్. టి. లకు ఐదుసంవత్సరాలున్న లైసెన్సును క్రమంగా ఒక సంవత్సరముగా మార్చిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

చెట్లనుండి పడి మరణించిన-వికలాంగులైన గీతకార్మికులకు పారితోషికం 20 వేలుగా పెంచని దానికి నిరసనగా మరియు 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

గీత కార్మికులు అవినీతి అధికారుల పాల్పడకుండా శాశ్వత లైసెన్సు నేర్పరచని దానికి నిరసనగా.

344 Sri A Dharma Rao —Sir, I beg to move:

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

To disapprove of the latest change in the mode of the sale of Arrack by the Government and the mode of sale prescribed for the dealers

345 Sri R. S Vasu Reddy:—Sir, I beg to move

To reduce the allotment of Rs. 59,88,41,000/- for Excise Administration by Rs 100/-.

సీసాలలో సారా సరఫరా పథకంలో ప్రభుత్వ అనవసర దుబారా వ్యయానికి నిరసనగా.

346 Sri Y S Rajasekhara Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs. 59,88,41,000/- for Excise Administration by Rs. 100/-

To disapprove the policy of the bottling system resorted to by the Government

To reduce the allotment of Rs. 59,88,41,000/- for Excise Administration by Rs. 100/-.

For failure of the Government to control fraud by the managements of the Private Distilleries

348 Sri C Vittal Reddy —Sir, I beg to move.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-.

మెదకు జిల్లా నర్సాపురం రెవిన్యూమండల పరిధిలో నారాయణపురము, రుస్తుం పేట, రంగాపురం, మహమ్మదాబాదు, అనంతపురం, సీతారాంపురం, అచ్చంపేట, గ్రామాదులు తగిన గీత పారిశ్రామికులు లేకున్న బోగస్ గీతపారిశ్రామిక సంఘము నిర్మాణము చేసినందుకు నిరసనగా.

349 Sri C Vittal Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

మెదకుజిల్లా ఇబ్రాహింబాదు గీత పారిశ్రామికులు కావలసిన సంఖ్య లేకున్న బోగస్ సొసైటీ నిర్మాణము చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

మెదకుజిల్లా చీకుమద్దూరు, కొన్యాల గోవిందు రాజుపల్లి మొదలగు గ్రామాదులలో గీత వృత్తి కాని వారలకు విపరీతంగా డబ్బులు (లంచాలు పుచ్చుకొని) టి. ఎఫ్.టి. లు నిర్మాణము చేసినందుకు నిరసనగా.

351 Sri D China Mallayya —Sir, I beg to move

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-.

కల్లును మధ్యనిషేధ లిస్టునుండి తొలగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs. 100/-

తాటి, ఈత, కొబ్బరి, చెట్ల పు డిసరుకులతో కుటీర పరిశ్రమలను నెలకొల్పుటకై పూనుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 59,88,41 000/- for Excise Administration by Rs 100/

ఎక్సైజు ఆదాయము నుండి కనీసం 100 రూ. లకు 10% గీతకార్మికుల సంక్షేమముకై ఖర్చు చేయు ఆలోచన ప్రభుత్వానికి లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/

ప్రత్యేక కల్లు గీత కార్మిక కార్పొరేషన్ ఏర్పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

ఎక్సైజు కల్లు గురించిన వృత్తి రక్షణ, కార్మికుని రక్షణ, సంక్షేమాభివృద్ధితో కూడిన సమగ్ర చట్టాన్ని తేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

ఎక్స్‌గ్రేషియో కనీసం 25 వేలు పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

గీతకార్మికులకు ఆడ, మగలకు 55 సం. తర్వాత పెన్షన్ ఇచ్చే చట్టం తేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

చెట్లమొదల్లు పన్ను చెల్లింపు ప్రభుత్వము చెల్లించే పద్ధతి లేక భూస్వాములు కార్మికులకు ఎక్కువ డబ్బులు, కాజేస్తున్నారు. అదనపు డబ్బులు మివ్వమన్నా, ప్రజాస్వామ్యపద్దతులలో గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటిచేసినందున లేదా ఇతర కారణాల వలన రిజర్వేషన్లు పెడుతున్నారు కాబట్టి రిజర్వేషన్ పద్ధతిని రద్దుచేయనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

తాటి, ఈత వనాలున్న భూములను ప్రభుత్వము ఖరీదు చేసి సొసైటీలకు అప్పగించనందుకు అదే విధంగా మిగులు భూములు ప్రభుత్వపు భూములలో చెట్లు పెంచేకేటాయింపులు చేయనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-.

కల్లు గీత సహకార సంఘాలకు శాశ్వత లైసెన్సు పద్ధతికాక ప్రతిసంవత్సరం రెనివలేషన్ పెట్టినందుకు నిరసనగా.

361. Sri Indra Sena Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 59,88,41,000/- for Excise Administration by Rs 100/-

బాటిలింగ్ పద్ధతి ప్రవేశ పెట్టి కొన్నికోట్ల రూపాయలు నష్టపరిహారం ఇవ్వనందుకు నిరసనగా,

362. Sri G Prathapa Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 67,66,11,000/- for Commercial Taxes Administration by Rs 100/-

To disapprove the introduction of Entry Tax and enhancement of the same

363 Sri R Chenga Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 67,66,11,000/- for Commercial Taxes Administration by Rs 100/-

For failure of the Government to collect arrears of tax from the higher-ups and rich traders

364 Sri N Indra Sena Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 67,66,11,000/- for Commercial Taxes Administration by Rs 100/-

వాణిజ్యపన్నుల శాఖలో పూర్తిస్థాయిలో కంప్యూటరును ప్రవేశపెట్టకుండా కొన్ని వందల కోట్లరూపాయలు లీకేజీ అవుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs 67,66,11,000/- for Commercial Taxes Administration by Rs 100/-

గడ్డిఅన్నారం గ్రామానికి రావలసిన ఎన్‌టర్‌టేన్‌మెంటు టాక్స్ తొమ్మిది లక్షల రూపాయలు మూడు సంవత్సరాల నుండి గ్రామపంచాయితీకి జమచేయనందుకు నిరసనగా.

366 Sri D China Mallayya —Sir I beg to move

To reduce the allotment of Rs 67,66,11,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్‌లో కమర్షియల్ టాక్సెస్ పెంచినందుకు నిరసనగా.

367 Sri M V Mysoora Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 5,52,08,000/- for Relief and Rehabilitation by Rs 100/-

For failure to rehabilitate the affected people of Irrigation Projects like Singur Srisailam etc.

368. Sri N. Raghava Reddy.—Sir, I beg to move

To reduce the allotment of Rs 10,87,92,000/- for Relief on Account of Natural Calamities by Rs 100/-

గత సంవత్సరం కరువు పరిస్థితులు ప్రకటించిన జిల్లాలలో వడ్డీమాఫి ఇవ్వని దానికి నిరసనగా.

369 Sri A Dharma Rao·—Sir, I beg to move.

To reduce the allotment of Rs 10,87,92,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

For failure to execute the drought relief works.

370. Sri N. Raghava Reddy.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

దేవాలయ భూముల నుండి పేదసాగుదార్లను తొలగించకుండా స్పష్టమైన ఆదేశాలివ్వని దానికి నిరసనగా.

371. Sri N Indra Sena Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs 100/-

తిరుమల దేవాలయ సముదాయంలోని కలుషిత బావుల నీరును శుద్ధిచేయలేనందుకు నిరసనగా.

372. Sri A. Dharma Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs 100/-

Presenting the partisan attitude of the Government in appointing Trustees to the institutions and in the administration of the same

373 Sri R. S Vasu Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/

కొల్హాపురం మండలములో కిష్టాపురము గ్రామములోని అతి పురాతమైన సీతారామ స్వామివారి దేవాలయము శిధిలావస్థలో ఉన్నది, దేవాలయము క్రిందున్న భూములను స్వాధీనము చేసుకుని దేవాలయ పునరుద్ధరణ చేయుటలో దేవాదాయశాఖ విఫలమైనందుకు నిరసనగా.

374 Sri A. Narendra —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs 100/-

కులసంఘ భవనాల ట్రస్టులు గాని, యితరత్ర ట్రస్టులను గాని అమాంతంగా మార్చి టి. డి. పి. సభ్యులను మాత్రమే నామినేట్ చేసే విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs 100/-

తిరుపతి తిరుమల దేవస్థానము నుండి డబ్బును ప్రభుత్వ ఖజానాకు తరలించడం పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs 100/-

వాక్ఫ్ ఆస్తులను కాపాడుటలో విఫలమైనందులకు నిరసనగా.

377. Sri N Indra Sena Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,29,27,000, for Administration of Religious Endowments by Rs. 100

శిల్పకళా శాస్త్రంలో సరియైన ప్రోత్సాహం కలిపించనందులకు నిరసనగా.

378. Dr R Ravindra Nath Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs. 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs 100,

అలంపూర్ నియోజక వర్గములో శ్రీశైలం పునరావాస గ్రామాలలో దేవాలయాల నిర్మాణము మరియు కళ్యాణ మంటపము చేయనందుకు నిరసనగా.

379. Sri B Balreddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/

ట్రస్టీలుగావున్న పాతవారిని తొలగించి కొత్తవారిని ప్రభుత్వమే స్వయంగా నియమించే పద్ధతిని జి. ఓ. ద్వారా ప్రకటన తెల్పినందుకు నిరసనగా మేము తెలియ చేయుచున్నాము.

380. Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/

బొమ్మనపల్లి ఊరగుట్టపై కల దేవాలయమును రిపేరు చేయుటకై ఆ గ్రామ ప్రజలు కోరినా; చేయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/

వరంగల్ జిల్లాలో కల సమ్మక్క, సారలక్ష జాతరకు వెళ్లిన జనానికి సహాయాలు లేనందువల్ల అతిసార వ్యాధిసోకి అనేక మంది మరణించినందుకు అనేక మంది, ఆ వ్యాధికి గురిఅయినందుకు బాధ్యత ప్రభుత్వానిదేకాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,29,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

దేవునిపేరుతో అనేక దేవాళయాలలో దోపిడి మోసము జరుగుచున్న దానిని అరికట్టలేనందుకు నిరసనగా.

383. Sri M. V. Mysura Reddy·—Sir. I beg to move

To reduce the allotment of Rs. 5.58,88,000 for Survey and Statistics by Rs. 100/-.

For failure of the Government to keep up correct and up-to-date statistics.

384. Sri R. S. Vasu Reddy.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5,58,88,000 for Survey and Statistics by Rs. 100/-.

రాష్ట్రమంతట రీసర్వే జరిపి హద్దులు, మ్యాపులు క్రొత్తగ తయారు చేయుటలో ప్రభుత్వము విఫలమైనందుకు నిరసనగా.

385 Dr Y S Rajasekhar Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 6,48,19,500/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs 100/-

For failure to allow to collect Panchayat Taxes of Bestawaripeta Village of Prakasam District

386 Sri A Dharma Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 6,48,19,500/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs 100/-

For failure of the Government to regularly release the funds due to the local bodies

387 Sri R S Vasu Reddy —Sir, I beg to move

To reduce the allotment of Rs 6,48,19,500/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs 100/-

గ్రామపంచాయతీల నిధులు స్తంభింప చేసిన ఉత్తర్వుల వల్ల గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిలిచి పోయినందుకు నిరసనగా.

Chairman —Cut Motions moved

(The House is adjourned for Ten Minutes for Tea).

(The House then adjourned at 11-28 a m)

సభ ఉదయం 11–45 గంటలకు తిరిగి సమావేశమైనది.

(శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి అధ్యక్ష స్థానములో వున్నారు.)

1988–89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

1988–89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై చర్చ.

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. | X | ట్రెజరీలు, ఎకౌంట్లు. |
| అభ్యర్థన నెం. | XVII | పింఛనులు. |
| అభ్యర్థన నెం. | L | ప్రభుత్వోద్యోగులకు ఋణాలు. |
| | | యితర వివిధ ఋణాలు. |
| అభ్యర్థన నెం. | XII | పోలీసు శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XIII | జైళ్ల నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XVI | అగ్నిమాపక సేవలు. |
| అభ్యర్థన నెం. | XIV | స్టేషనరీ, ముద్రణ శాఖ |
| అభ్యర్థన నెం. | III | న్యాయ పరిపాలన. |

చైర్మన్ :— పోలీసు ఇతర శాఖల డిమాండ్ల మీద చర్చ ప్రారంభం అవుతుంది. ఉ. 11-40

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) —ఇంతకు ముందు డిమాండ్సు మూవ్ చేసినపుడు వేరే మంత్రులు మూవ్ చేశారు. అది ఏ విధంగా సాంప్రదాయం అవుతుంది. మరల ఇప్పుడు డిమాండ్సు మీద మాట్లాడుతున్నపుడు ప్రధానమయిన పోలీసు శాఖకు సంబంధించిన మంత్రిగారు సభలో లేరు. ఇక్కడ శాసన సభ సమావేశాలు జరుగుతుండగా మంత్రులు సభలో ఉండాలని రూలింగు ఇవ్వవలసిందిగా చైర్మెన్ గారిని కోరుతున్నాను

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ — డిమాండ్సు మీద మాట్లాడినపుడు నోట్ చేసుకోవడం జరుగుతున్నది. హోంశాఖా మంత్రిగారు చైర్మెన్ పర్మిషన్ తీసుకొని వెళ్లినారు. త్వరలోనే వారు వస్తారు.

చైర్మన్ — అనివార్య కారణాల వల్ల మంత్రులు పర్మిషన్ తీసుకొని వెడలారు. హోంమంత్రిగారు నాతో చెప్పి వెళ్లినారు. త్వరలోనే వస్తారు.

శ్రీ ఎ. నరేంద్ర — ప్రతి మంత్రి ఈ శాసనసభ అంటే ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు? ఈ రోజున హోంమినిస్టరు గారి డిమాండ్సు ఉన్నాయి. ఆయన సభలో లేరు.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :— సభ్యులు మాట్లాడేది విని నోట్ చేసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ రోజు మాట్లాడవలసినవి డిమాండ్సు 10 ఉన్నాయి. ప్రత్యేకంగా పోలీసు శాఖ ప్రధానమైనది. కాబట్టి దానికి సంబంధించిన హోంమంత్రి గారు సభలో ఉండాలి కదా.

చైర్మన్ :— పోలీసు శాఖామంత్రిగారు వస్తారని చెపుతున్నారు. వారు వస్తారు. ఉ. 11-50
అంతవరకు సభను వాయిదా వేసే సమస్య లేదు.

శ్రీ మహమ్మద్ జానీ —మీ పర్మిషన్ తీసుకోవాలా లేక చీఫ్ విప్ గారి పర్మిషన్ తీసుకోవాలా?

— చైర్మన్ :— నా పర్మిషన్ తీసుకొని వెళ్లారు [illegible] పర్మిషన్ తీసుకొని వెళ్లారు

శ్రీ ఎ. నరేంద్ర — మమ్ము కూడా సస్పెండ్ చేస్తే ఎట్లా?

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) — మేము చెప్పింది వేరే మంత్రిగారు వ్రాసుకొని మేము అడిగిన వాటికి హోంమినిస్టరు గారిచే సమాధానం ఇప్పిస్తామన్నారు బాగానే ఉంది. అయితే ఇంకా సులభమైన పద్ధతిలో మేము ఇక్కడ మాట్లాడవలసినది మొదటే టేప్ చేసి ఇక్కడ పెట్టి మా పనులు చూసుకోవడానికి వెళ్లిపోతాము. అందుకు [illegible] ఒప్పుకుంటారా?

చైర్మన్ :— అది నా అనుమతిపై ఆధారపడి వుంటుంది, అప్లికేషన్ పెట్టి చూడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— దానిని కూడా కన్సిడర్ చేస్తామని చెప్పండి.

చైర్మన్ :— ఫర్దర్ డిస్కషన్ వద్దు. కొందరు మంత్రులు లెటర్ వ్రాసి నా పర్మిషన్‌తో వెళ్లారని నేను క్లియర్‌గా చెప్పాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— చైర్‌లో వున్నవారు మీరు గానీ లేక స్పీకరు గారు గానీ ఎవరైనా సరే ఈ రకంగా డిమాండ్స్‌పై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత మంత్రులకు ఇలా పర్మిషన్ ఇవ్వడం సరైంది కాదు. ఈ సాంప్రదాయాన్ని మాపార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాను.

చైర్మన్ :— హోం మినిస్టరు గారు సమాధానం చెప్తుతారు. ఆ అవకాశం ఉంది.

శ్రీ మహమ్మద్ జానీ :— అది సాంప్రదాయం అంటే మేము కూర్చుంటాము.

చైర్మన్ — అది సాంప్రదాయం అవునో కాదో నాకు తెలియదు హోం మినిస్టరు గారు 10 నిముషాలు ఆలస్యంగా వస్తానని నా పర్మిషన్ తీసుకొని వెళ్లారు. ధర్మారావు గారూ, ట్రెజరీ అండ్ ఎకౌంట్స్ వంటి తదితర డిమాండ్స్ కూడా వున్నాయి. కాబట్టి వాటిపై మొదట మాట్లాడి, హోం డిమాండ్‌పై కాస్త ఆలస్యంగా మాట్లాడండి.

*శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, మంత్రిగారు బయటికి వెళ్లటానికి తమరు అనుమతించారు. కాబట్టి హోం మినిస్టరు గారు లేకపోయినా మాట్లాడుతున్నాను. మన ముందు డిమాండ్స్ ఉన్నాయి వాటిలో అతి ప్రధానమైనవి జుడిషియరీ, మరియు హోం అని అందరికి తెలుసు. ముందు ఈ పద్దులపై మాట్లాడి తరువాత సమయం ఇస్తే మిగతా వాటిని కూడా కవర్ చేయడానికి ప్రయత్నిస్తాను. హోంమినిస్టరు గారులేరు కాబట్టి జుడిషియరీ సబ్జక్ట్ ముందు ప్రస్తావిస్తున్నాను

Sir, it is well known that Judiciary is one of the four pillars of Parliamentary democracy Our Constitution has provided a nice system of checks and balances of the powers that have to be exercised between Judiciary and Legislature For a healthy democracy, the executive must hold both the judiciary as well as Legislature in high esteem The position of the judiciary is rather delicate unlike the other three wings of democracy It cannot agitate against unjust allegations and baseless entricisus made against it Therefore, it is our duty to respect the judiciary with utmost sincerety It is the right and duty of the judiciary to see that the laws made by the Legislature are justly implemented by the Government ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులు చూస్తే ఈ ప్రభుత్వం అడుగడుగునా నిబంధనలు అదిగమిస్తోంది తప్ప వాటిని అనుసరించి నడుస్తున్న దృష్టాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. కొన్ని ఉదాహరణలు చెప్తుతాను. రెండు సంవత్సరాల క్రితం ఒక మర్డర్ కేసులో జీవిత ఖైదు పడిన వ్యక్తికి రిక

విధించిన 6 మాసాలలోపలే ప్రభుత్వం పెరోల్ గ్రాంట్ చేసింది. ఆ చనిపోయిన వ్యక్తి భార్య హైకోర్టులో తన మొర వినిపించడానికి ప్రయత్నం చేస్తే హైకోర్టు వారు తీర్పు ఇస్తూ ఇలా చేయడం నిజాం ప్రభుత్వంలో జారీ చేసే ఫర్మానాలాగా వుంది తప్ప ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం తీసుకొనే చర్యగా లేదు అని చెప్పడం జరిగింది ఇట్లా పెరోల్ మీద విడుదల చేస్తే జుడిషియరీకి విలువ వుండదు, లా అండ్ ఆర్డర్ నిలువదని హైకోర్టు అబ్జర్వ్ చేసిన విషయం మన అందరికీ తెలిసిందే. అట్లాగే హైకోర్టులో మరొక కేసు జరిగింది.

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— ఆ కేసు నెంబరు తదితర వివరాలు కూడా చెబితే బాగుంటుంది.

**Sri A. Dharma Rao** —Judgement Justice T L N. Reddy in a parole case relating to a case of Prakasam District. కేసు నెంబరు నా దగ్గర లేదు, ప్రభుత్వం దగ్గర వుండి వుండాలి. లేకపోతే నేను తరువాత ఇస్తాను ఇక మైనింగ్‌కు సంబంధించిన మరో కేసులో ఏ. సి. బి, ఎంక్వయిరీ చేసి మైనింగ్ కార్పొరేషన్‌లో ఫ్రాడ్ జరిగిందని, అందులో ముగ్గురి మీద రిపోర్టు చేస్తే ఏ. సి బి. రిపోర్టు ప్రకారం ఆ ముగ్గురిలో హెచ్చు తప్పు చేసిన ఆఫీసరును వదలివేసి తక్కువ తప్పు చేసిన ఆఫీసరును సస్పెండ్ చేయడం జరిగింది. ఆ సందర్భంలో హైకోర్టుకు వెళ్లడం తరువాత డివిజన్ బెంచికి వెళ్ళడం అక్కడినుంచి సుప్రీం కోర్టుకు వెళ్ళడం కూడా జరిగింది. అక్కడ కూడా ప్రభుత్వం డిస్క్రిమినేషన్ చూపింది, న్యాయ దృష్టితో వ్యవహరించలేదని హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసిన విషయం కూడా తమకు తెలుసు. అట్లాగే ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గించడం, ఆ తరువాత మళ్లీ పెంచడం, అలా పెంచినపుడు అంతకుముందు రిటైర్ చేసిన వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలన్నప్పుడు తీసుకోకుండా సుప్రీంకోర్టు తీర్పును ఖాతరు చేయకపోవడం జరిగి నప్పుడు సుప్రీంకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసిన విషయం కూడా మనకు తెలుసు.

**Sri H. B Narse Goud** —Here also I want the Case number because have to answer certain allegations. I need the case number.

**Sri A. Dharma Rao** —If the Government is not aware .... . ...

**Chairman** —(Looking to the Minister) If you want anything from the Member, you might ask after his speech is over.

శ్రీ ఏ. ధర్మారావు :— ఇక విలేజి ఆఫీసర్స్‌ను తీసివేసిన తరువాత తిరిగి వారిని అబ్జార్బ్ చేయకపోవడం మూలంగా విలేజి ఆఫీసర్స్ కనీసం డజను సార్లు హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరగవలసి వచ్చింది. ఆ సందర్భంలో కూడా హైకోర్టు, డివిజన్ బెంచ్ ప్రభుత్వం మీద స్ట్రిక్చర్స్ పాస్ చేసింది. అట్లాగే శ్రీరామా డిస్టిలరీస్ కేసులో ప్రభుత్వం వారిని విక్టిమైజ్ చేయాలనే ఉద్దేశంతో పక్షపాత బుద్ధితో వ్యవహరించి లైసెన్స్ ఇవ్వకపోతే వారు సుప్రీంకోర్టుకు వెడితే అక్కడ ప్రభుత్వంపై స్ట్రిక్చర్స్ పాస్ చేయడమే కాకుండా ప్రభుత్వంపై 1 రూపాయి ఫైన్ కూడా వేసి

లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించిన విషయం మనకు తెలిసిందే. అంతేకాదు, హైకోర్టు ఫుల్‌బెంచ్ ఎన్. టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా పక్షపాత బుద్ధితో బంధుప్రీతితో వ్యవహరించినట్టు, అవినీతికి పాల్పడినట్టు 5 కేసులలో ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయనీ అట్లాగే వ్యక్తిగతంగా ఆయనపై గల రెండు కేసులలో ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయని అంటే మొత్తం ఏడుకేసులలో ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయని చెప్పడం జరిగింది.

మ. 12-00 ముఖ్యమంత్రిగా 5 చార్జెస్, వ్యక్తిగతంగా యన్ టి ఆర్ గా రెండు చార్జెస్, మొత్తం ఏడు చార్జెస్‌లో ప్రాథమిక ఆధారాలు వున్నాయని హైకోర్టు ఫుల్‌బెంచ్ హోల్డ్ చేసిన విషయం మనందరికీ తెలుసు. ఇలాగే గతంలో ఏ ప్రభుత్వం మీద లేనటువంటి, ఏ రాష్ట్రంలోను లేనటువంటి, ఏ ప్రజాస్వామ్య దేశంలోను లేనటువంటి, ఎన్నో కేసులు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు రావడమే కాకుండా వాటిలో స్ట్రిక్చర్స్‌ను కూడా ఈ ప్రభుత్వం మీద ఎన్నో కేసులలో పాస్ చేయడం జరిగింది చేసినప్పుడు ప్రజాస్వామ్యయుతంగా పనిచేసే ప్రభుత్వం కోర్టులో తీర్పులు అనుకూలంగా ఉన్నా, వ్యతిరేకంగా వున్నా, తల వొగ్గాలి. అమలు జరపాలి. అంతే గాని ఆ తీర్పును ఎంత మాత్రం గౌరవించక పోగా, ఈ ప్రభుత్వం యొక్క దోరణి చూస్తే, ప్రతి కేసులోను ఒక కంటాంకరస్ లిటిగెంట్‌గా, ఆ రకంగా ప్రభుత్వం తయారై, సింగిల్ బెంచ్ నుండి డివిజన్‌బెంచ్, డివిజన్ బెంచ్‌లో కొట్టి వేస్తే అక్కడి నుండి సుప్రీంకోర్టు, సుప్రీంకోర్టులో కొట్టి వేస్తే అక్కడి నుండి ఫుల్లర్‌బెంచ్, అక్కడా కొట్టి వేస్తే ఫుల్లెస్ట్‌బెంచ్, అక్కడ కొట్టివేస్తే సుప్రీంకోర్టులో రెవ్యూ పిటిషన్ ప్రావిజన్స్ లాలో లేకపోయినా, వీలులేకపోయిన, లిటిగేషన్స్ సృష్టించి, పెంచాలనే దృష్టితో ఒక కంటాంకరస్ లిటిగెంట్ అని బిరుదు సంపాదించిన ప్రభుత్వం ఈ తెలుగు దేశం ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను

Dr K. Veeraiah (Vemuru).—On a point of order, Sir. The word relating to a case of Prakasam District.

Sri A Dharma Rao.—It is quite parliamentary.

Chairman —I will examine it after going through the records.

Dr. K. Veeraiah —I know much better than you. It is a Psychology word.

శ్రీ ఎ. ధర్మారావు :— ప్రభుత్వానికి పట్టుదల వుంది కాబట్టి ఏదో ఒక రకంగా ఒ జడ్జ్‌మెంటును అమలు జరుపకూడదు. ఒక అడ్వకేట్ కాకపోతే యింకొకరిని, ఇక్కడ వున్న వారిని కాకపోతే, మరొక రాష్ట్రం నుండి తీసుకువచ్చి సుప్రీం కోర్టులోనో హైకోర్టులోనో ఎడతెరిపి లేకుండాపెట్టి అదే పద్ధతిలో వాదిస్తూనే వున్నారు. తీర్పులు తమకు వ్యతిరేకంగా వచ్చినప్పుడు జ్యూడిషియరీని తమ యిష్టం. విమర్శించడము, జడ్జిమెంటును విమర్శించడము, ఆ జడ్జికి మోటివ్స్ ఎట్రిబ్యూట్‌చేస్తూ విమర్శించడము, జ్యూడిషియరీ మొత్తాన్ని ఎటాక్ చేస్తూ విమర్శించడం, ఎక్కడా మనం ఇంతవరకు చూడలేదు. అది ప్రజాస్వామ్య సాంప్రదాయానికి, రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమని తమకు

పూర్తిగా తెలిసిన విషయమే. అటువంటిది మనం ఈ రాష్ట్రంలో చూసినట్లయితే సుప్రీంకోర్టు, ఎంప్లాయీస్ వయస్సు విషయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు యిచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో జ్యుడిషియరీ సంబంధించిన సమావేశంలో మాట్లాడుతూ అన్యాయంగా తీర్పు వచ్చిందని, తప్పు సుప్రీం కోర్టు చేసి తమకు శిక్ష వేసిందనీ, ఆ అన్యాయపు తీర్పు వలన రాష్ట్రం అదోగతి పాలవుతుందని, సుప్రీం కోర్టు మీద నెపం మోపడానికి, జడ్జిమెంట్ యిన్‌కరెక్టు అని క్రిటిసైజు చేయడమే కాకుండా జడ్జెస్‌మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేసేదాకా జ్యుడిషియరీ అనేది దానియొక్క గౌరవం కోల్పోయే పద్దతిలో, దాని గౌరవాన్ని ఏ మాత్రం కాపాడకుండా, యదేచ్ఛగా, స్వేచ్ఛగా యిష్టం వచ్చినట్లుగా జ్యుడిషియరీ మీద మాట్లాడడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి గారి మీద 7 చార్జెస్ హైకోర్టు ప్రిలిమినరీగా ప్రూవ్ అయినాయని హోల్డ్ చేసినప్పుడు దానికి తలవొగ్గి... .....

Sri H B Narse Goud·—Here Mr. Dharmarao is referring to some cases which are pending in different courts. If the Chair allows . . ..

Sri A. Dharma Rao.—That is why I am not going into the merits

Sri H B. Narse Goud·—As per the procedure it is better not to proceed since the case is in the court.

Mr. Chairman —I will not allow him to speak about the cases which are pending in the court.

* Sri A Dharmarao.—I know it very well. I am not going into the merits I am only referring about the events and incidents. It is high time for this Government to mend itself rather than trying to end the autonomy of the judiciary. ఏడుగురు జడ్జెస్ ముఖ్యమంత్రి గారి మీద యిచ్చిన తీర్పుకు తలవొగ్గి రాజీనామా చేయవచ్చు. లేదా నేను ఏదో అప్పీల్ చేసుకుంటాను, నాకు నైతిక విలువలు లేవు అని వారు అంటే అది వేరే సంగతి. అది కూడా కాకుండా, క్యాబినెట్ తీర్మానాలు చేయడం, పార్టీ తీర్మానాలు చేయడం, అది తప్పు జడ్జిమెంట్ అని చెప్పి, దుర్బుద్ధితో జడ్జెస్ ఆ తీర్పును యిచ్చారని చెప్పి, జ్యుడిషియరీ అసలు పనికి రాదు ఈ రాష్ట్రంలో వున్న జ్యుడిషియరీ అనడం, జడ్జెస్‌ను నియమించే అధికారం కేంద్రానికి వుండకూడదు. రాష్ట్రానికి యివ్వాలి అని చెప్పి ఇంత దాకా పోయి విమర్శించడం అంటే, అది జ్యుడిషియరీని తృణీకరించడం అవుతుంది. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ స్థితికి దిగజారి జ్యుడిషియరీని ఎటాక్ చేస్తూ వుంటే, యిక సమాజం ఎలా గౌరవిస్తుంది జ్యుడిషియరీని? జ్యుడిషియరీకి గౌరవం పోయిన తర్వాత పార్లమెంటరీ డెమోక్రసీ ఎలా నడుస్తుందనేది ఒక సారి ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మరొక వింత వాదన కూడా చేస్తున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి తప్పు చేశాడు అని అనడానికి జ్యుడిషియరీకి అధికారం ఏమిటి అని. ప్రజల చేత ఎన్నుకోబడడం అనేది కరెక్టే. ఎందుకు ఎన్నుకున్నారు ఏమిచేయాలని ఎన్నుకున్నారు? చట్ట విహితంగా పరిపాలన చేయడని ఎన్నుకున్నారు. చట్టాలను కాలరాసి, చట్ట విరేకంగా స్వార్థంతో పరిపాలన చేయండని ఎన్నుకోలేదు. అదే వాదన కనుక స్థానం

అన్ని చోట్లా యాక్సెప్ట్ చేస్తే, పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు సామ్ము కాజేస్తే, ఏమీ చేయలేము. అతన్ని ప్రజలు ఎన్నుకున్నారు కదా. అలాగే మండలాధ్యక్షుడు, జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుల విషయంలో కూడా ఏమీ చేయలేము. ఇదే వితండ వాదం అందులో కూడా వర్తిస్తుంది కదా. ప్రజలు ఎన్నుకున్నప్పటికీ, సక్రమంగా పనిచేయకపోతే, అన్యాయంగా చేస్తూ వుంటే, చట్టాలను కాలరాస్తే కోర్టుకు వెళ్లి చెప్పుకునే అధికారం వుంది. తీర్పు చెప్పే అధికారం కోర్టుకు వుంది. మహానాడుకు నాలుగు లక్షల జనం వచ్చారు. ఆ నాలుగు లక్షల జనం వాది తప్పు లేదని, కోర్టుదే తప్పు అన్నారని అందువల్ల కోర్టుదే తప్పు అని ముఖ్యమంత్రి వాదించుచున్నారంటే, ఇంతకంటే జ్యుడిషియరీని చిన్నబుచ్చడం మరొకటి లేదని మనవి చేస్తున్నాను. ఇంతకంటే వితండవాదం మరొకటి లేదు. ఇంతకంటే రాజ్యాంగ విరుద్ధమైన వాదన యింకొకటి లేదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం జ్యుడిషియరీని అట్టర్ కాంటెంప్ట్‌తో చూస్తున్నది. అనడానికి అనేక నిదర్శనాలు నేను యిప్పుడు మనవి చేశాను అధ్యక్షా, జ్యుడిషియరీనే కాకుండా, లెజిస్లేచర్‌ను చూసి నప్పటికి, ఈ శాసన సభకు అందకుండా ఏదో ఆర్డినెన్స్ చేద్దామని, జ్యుడిషియరీలో వున్న వాటిని తీర్పు వచ్చే దాకా ఆగకుండా, త్వరగా చేద్దామని, లెజిస్లేచర్‌ను కూడా బైపాస్ చేసే మనస్తత్వంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. అటువంటివి మంచి చర్యలు కావని, ప్రజాస్వామ్యానికి అవి ముప్పు అని మనవి చేస్తున్నాను. జడ్జెస్‌ను తామే అపాయింట్ చేసుకోవాలని అనుకోవడంలో మోటివ్ ఏమిటో? జ్యుడిషియరీని తమకు సబార్డినేట్స్ గానో చెప్పుచేతల్లో అట్టిపెట్టుకోవడానికి, లేదా తమ పార్టీకి అపెండేజ్‌గా జ్యుడిషియరీని చేసుకోవాలనే వుద్దేశం, మనస్తత్వం, డిక్టటోరియల్ యాటిట్యూడ్ ఈ స్పీచెస్‌తో కనబడుతున్నది. ఈ ధోరణి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగదని చెప్పి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ ధోరణిని మార్చుకొని రాజ్యాంగ విహితంగా జ్యుడిషియరీ యొక్క అటానమీని కాపాడుతూ, లెజిస్లేచర్‌ను గౌరవిస్తూ వ్యవహరించవలసింది పోయి వాటిని ఏదో మార్చివేయాలని, జ్యుడిషియరీ యొక్క అటానమీని తీసి వేయాలని, లెజిస్లేచర్‌ను కూడా బైపాస్ చేయాలని, అటువంటి ధోరణిలో పోవడం సమంజసం కాదు.

ఇకపోతే ఈ అనర్థాలు అన్నీ ఎందుకు వచ్చాయంటే మతి చట్టాలను, న్యాయ
మ. 12-10 దృష్టితో, సమదృష్టితో సక్రమంగా అమలు జరిపితే ఈ అనర్థాలు రావు. ఎప్పుడైతే పక్షపాత దృష్టితో అమలు జరుపుతారో, పక్షపాత చర్యలు తీసుకుంటారో, చట్ట వ్యతిరేకమైన చర్యలు తీసుకుంటారో అప్పుడు కోర్టుల జోక్యం చేసుకోవలసిన అవసరం వస్తుంది. న్యాయం కోసం ప్రతి విషయంలోను కోర్టుకు వెళ్లడం చాలా కష్టం. ఏదో ఒకటి రెండు విషయాలకు కాదు. అసలు ప్రభుత్వం పని కట్టుకొని చట్టాలను ఖాతరు చేయకుండా చేస్తూ ఉంది. ప్రతి నిత్యం కోర్టుకు వెళ్లడం, ప్రతివారు వెళ్లటం చాలా కష్టం. గత ఆయిదు సంవత్సరాల నుంచి కోర్టులలో ఈ ప్రభుత్వం మీద ఉన్న లిటిగేషన్ ఎన్నడు ఏ రాష్ట్రంలోను, ఏ ప్రభుత్వం మీద లేదు. దీనిని బట్టి ప్రభుత్వం అసలు చట్టాలను ఖాతరు చేయకుండా నడుస్తోందని మనకు స్పష్టముగా

అర్థమవుతోంది. ఈ విధంగా ఇటు రూల్స్‌ను కాని చట్టాన్ని కాని, చివరకు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక సూత్రాలను కాని ఖాతరు చేయకుండా ప్రభుత్వం నడచినప్పుడు అటువంటి ప్రభుత్వం అధికారములో ఉండడానికి ఎంత వరకు హక్కు ఉన్నది, నైతికంగా అర్హత ఉన్నదా అని వారు ఒకసారి ఆలోచించుకోవాలని లా మినిస్టరుగారికి మనవి చేస్తున్నాను. నేను వారిని రాజీనామా చేయమని అనడం లేదు. కాని, ఇన్ని విధాల చట్టాలను అధిగమించి చట్టప్రకారంగా, చట్ట విరుద్ధంగా పరిపాలన చేసేటటువంటి ప్రభుత్వం రాజ్యాంగరీత్యా అధికారంలోకి వచ్చి రాజ్యాంగానికి, చట్టాలకు అనుకూలంగా నడవకుండా వాటికి వ్యతిరేకంగా వ్యవహారం చేస్తూ ఉంటే అధికారములో కొనసాగే హక్కు వారికి ఉందా అనేది వారిలో వారినే ఆలోచించుకు చూడమని నేను మనవి చేస్తున్నాను. మన బడ్జెట్‌కి వచ్చేసరికి ఇది ఎదుగుబొదుగు లేని స్టేటిక్ బడ్జెట్ జుడీషియరీకి సంబంధించినంతవరకు. గత సంవత్సరం రు.27 కోట్లు, ఈ సంవత్సరం రు. 28 కోట్లు పెట్టారు లా మినిస్టరుగారు. ఇన్‌ఫ్లేషన్ కనీసం 10 శాతమైన పెరుగుతూ ఉంది. ఎంప్లాయీస్ జీతాలు పెరుగుతున్నాయి, కోర్టులు పెరుగుతున్నాయి. కోర్టులను ఎక్స్‌పేండ్ చేస్తున్నాము. మండలాలలో కూడా కోర్టులను పెట్టి న్యాయం ఇళ్ల దగ్గరకే తీసుకువస్తున్నామంటున్నాము అంటే ఈ ఎక్స్‌పాండు అయ్యే జుడీషియరీకి ఈ డబ్బు ఎలా చాలుతుందో అర్థం కావడం లేదు. ఎలాట్‌మెంట్ మాత్రం చాలా తక్కువగా ఉందని చెప్పక తప్పదు. మరి ఎలాట్‌మెంటు తరుగు అయినప్పుడు ఖాళీలు చూస్తే 100 దాకా జుడీషియరీలో ఆఫీసర్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఇవి పూర్తి చేయలేదు. ఇప్పటికే పెండెన్సీ చాలా ఎక్కువగా ఉంది. హైకోర్టులోనే కాకుండా క్రింద ఉన్న అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులలో, మున్సిఫ్ కోర్టులలో పెండెన్సీ చాలా హెచ్చుగా సంవత్సరాల తరబడి ఉంది. తమకు తెలిసినదే—Justice delayed is justice deni-d. సంవత్సరాల తరబడి లిటిగేషన్ పెండింగ్ ఉంటే న్యాయం జరగదు. వాటిని త్వరగా క్లియర్ చేయాలంటే పోస్టులు ఖాళీగా ఉంచకూడదు. అవసరమైన అదనపు పోస్టులు కూడా సాంక్షన్ చేయాలి. ఫిలప్ చేయాలి. ఆ చర్య తీసుకోవడం లేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. మండలాలలో మున్సిఫ్ కోర్టులు పెట్టి వ్యక్తుల యొక్క డోర్ స్టెప్స్ దగ్గరకు న్యాయం తీసుకువస్తామని చెపుతున్నారు. న్యాయం వ్యక్తులందరికి అందుబాటులో ఉండాలి. డోర్ స్టెప్స్ దగ్గర ఉండాలి కాని ఈ మండలాలలో కోర్టులు పెట్టినందువల్ల, అలాగ కాకపోగా జుడిషియరీ విలువ పోతుందని చెప్పి మనవి చేస్తున్నాను. ఒక మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఉన్న చోట తగిన కోర్టు ఉండాలి. ఆయన ఉండడానికి ఒక బిల్డింగ్ ఉండాలి. ఆయనకు రక్షణకు ఒక పద్ధతి ఉండాలి. ఈనాడు మండలాలలోని పోలీస్ స్టేషన్లను, ఎమ్. ఆర్. ఓ. ఆఫీసులను నక్సలైట్స్ పట్టుకుపోతున్నారు. అదే మాదిరిగా మున్సిఫ్ మేజిస్ట్రేట్‌లను కూడా పట్టుకుపోయే స్థితి వస్తుంది. అందుచేత రాష్ట్రంలోని చిన్న చిన్న ప్రాంతాలలో వీటిని ఎక్కువగా పెట్టేకంటే దూరంగా పెట్టినా ఫరవాలేదు. జుడిషియరీకి డిగ్నిటీ, డెకోరమ్, ఇంటెగ్రిటీ, అనెస్టీ మెయింటెయిన్ చేయడానికి అనుకూలంగా ఉండేటట్లు చేయాలి కాని ఊరికే విచ్చలవిడిగా మునిసిపాలిటీలో ఏరియాలలో ఇటువంటివి పెట్టినందువల్ల ప్రయోజనం లేదు.

ఇకపోతే లా మినిష్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు ఇక్కడ సుప్రీంకోర్టు బెంచి ఒకటి పెట్టాలని అంటున్నారు, మంచిదే. మేము కూడా సౌత్‌కి సంబంధించి హైదరాబాదులో సుప్రీం కోర్టు బెంచి ఒకటి వస్తే బాగుంటుందని అనుకుంటున్నాము. దానిని డిమాండ్ చేసే ముందు మన చేతిలో ఉన్న వాటిని చేసుకుంటే మన డిమాండు సాధించడము సులభతరం అవుతుంది. ఒత్తిడి తేవడానికి నైతిక హక్కు ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు జిల్లా కోర్టులు కనుక చూసుకున్నట్లయితే కొన్ని కొన్ని జిల్లాలలో ఇద్దరు, ముగ్గురు, నలుగురు, ఐదుగురు జడ్జెస్ ఉన్న కోర్టులు ఉన్నాయి. మా గుంటూరు జిల్లాలో నలుగురు జడ్జెస్ ఉన్నారు. ఒక లేబరు కోర్టు కలిపితే ఐదుగురు ఉన్నారు. ఐదుగురు ఒక్క హెడ్‌క్వార్టర్స్‌లోనే పనిచేసేకంటె బాగా డెవలప్ అయిన నర్సారావుపేట, తెనాలి డివిజన్స్‌లలో ఒక్కొక్క జడ్జిని, అడిషనల్ జడ్జిని పంపించినట్లయితే అక్కడ లిటిగేషన్ డిస్పోజ్ చేయడానికి వీలుంటుంది. తగిన కోర్టు, బిల్డింగులు అక్కడ ఉన్నాయి. వర్క్ కూడా ఉంది. అవి డీసెంట్ టౌన్స్, సేఫ్టీ కూడా ఉంది. ఇలా చేస్తే అన్ని విధాల బాగుంటుందని చెప్పి మనవి చేస్తున్నాను. ఇది కొత్తగా ఈవేళ అడుగుతున్నది కాదు, ఇదివరకే ఆ సాంప్రదాయం ఉంది. మన రాష్ట్రములో రాజమండ్రిలో ఒక జిల్లాకోర్టు, కాకినాడలో ఇంకొక కోర్టు ఉన్నాయి. అలాగే విజయవాడలోను, మచిలీపట్నంలోను ఉన్నాయి. ఈ పద్ధతి పెద్ద పెద్ద జిల్లాలకు వర్తింపచేసి అడిషనల్ జిల్లా జడ్జీల కోర్టులు ఓపెన్ చేయించమని ఈసందర్భముగా మనవి చేస్తున్నాను. ఉన్న వారినే వీటిల్లో సర్దాలని చెప్పి కూడా మనవి చేస్తున్నాను. అలా ఏమైనా సాధ్యం కాకపోతే ఇంకో పద్ధతి కూడా మన రాష్ట్రములో ఆచరణలో ఉంది. అదిలాబాదులో జిల్లా జడ్జి ఉండి ఆయన ఆసిఫాబాదుకు సంబంధించిన ఆ ఏరియాకు సంబంధించిన కేసులు డిస్పోజ్ చేయడానికి ఆసిఫాబాదు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో ఆయన కేంప్ వేసి అక్కడే విచారణ చేసి తీర్పు చెపుతారు. అది ఇంకొక రకంగా ఉపయోగంగా ఉంటుంది. కనీసం ఆ పద్ధతి అయినా చేయాలని లా మినిష్టర్‌గారికి నేను మనవి చేస్తున్నాను.

మన హైకోర్టు బెంచి ఒకటి జిల్లాలో ఏర్పాటు చేసుకొనే దానికి అధికారం మన చేతిలో ఉంది. దానికి ఫార్మల్ అప్రూవల్ సుప్రీంకోర్టుది, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది కావాలి. దానికి కావలసిన నిర్ణయం మన ప్రభుత్వం తీసుకోవలసి ఉంది. మనకు చిత్త శుద్ధి ఉంటే హైకోర్టు బెంచి ఒక దానిని మనం ఏర్పాటు చేసుకోవచ్చు. హైకోర్టులో మనకు 24 మంది జడ్జెస్ వుంటారు. ఈ విధంగా ఒకే చోట కంటే ఒక చోట బెంచ్ ఉండడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మన దేశములో అనేక రాష్ట్రాలలో ఒక బెంచి, రెండు బెంచిలు, మూడు బెంచిలు కూడా ఉన్న రాష్ట్రాలు చాలా ఉన్నవి. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు గుంటూరులో ఒక హైకోర్టు బెంచి పెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడక ముందు జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌లో ఉంది. ఆనాడు ఢిల్లీ లోని నైజాం బిల్డింగ్‌లో—అదే ఇప్పటి నెం. 1 అశోకా రోడ్డు బిల్డింగ్‌లో సంజీవరెడ్డిగారు, గౌతు లచ్చన్నగారు, బూర్గుల రామకృష్ణారావుగారు—ముగ్గురు కలిసి జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌లో గుంటూరులో హైకోర్టు బెంచి ఒకటి ఏర్పాటు చేస్తామని

ఆనాడు అంగీకరించి సంతకాలు చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఇంతవరకు అది అమలు జరగలేదు. దాని అవసరం రోజురోజుకు ఎక్కువ అవుతోంది కాబట్టి తప్పనిసరిగా హైకోర్టు బెంచిని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ఏర్పాటు చేయాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. అప్పుడే మనకు సుప్రీంకోర్టు బెంచి గురించి అడుగడానికి నైతిక హక్కు వస్తుంది.

లీగల్ ఎయిడ్ టు పూర్ అని చెప్పి చాలా కాలం నుంచి మనము అనుకుంటున్నాము. నేను ఒకటి ఒప్పుకుంటున్నాను. గత ప్రభుత్వం కూడా దీనిలో చేసింది అంతగా లేదు. కాని సమాజములో రోజురోజుకు పెరుగుతున్న లిటిగేషన్‌ను బట్టి—సమ సమాజం అని చెప్పి మనమందరం అనుకుంటున్నాము కాబట్టి లీగల్ ఎయిడ్ టు ది పూర్ అనే దానిని సీరియస్‌గా, సిన్సియర్‌గా టేకప్ చేయాలి. కేవలం రు. 8 లక్షలు ఎలాట్ చేస్తే ఒక్క జిల్లాకు, ఒక్క తాలూకాకు కూడా చాలదు. తగిన మొత్తం ఎలాట్ చేస్తే కొంతమందికైనా న్యాయం చేయడానికి, కొందరైనా లాభం పొందడానికి వీలుంటుంది. అందుకని లీగలు ఎయిడ్ ఎలాట్‌మెంట్ ఎక్కువ చేసి దానిని సిన్సియర్‌గా ప్రభుత్వం అమలు చేయాలని మనవి చేస్తున్నాను. లా ఆఫీసర్స్‌ను చాలా ఎక్కువ మందిని అపాయింట్ చేస్తున్నారు. ఎందుచేతనంటే గవర్నమెంట్ మీద లిటిగేషన్ ఎక్కువ అయిపోయింది కాబట్టి. ఇప్పుడు 42 మంది లా ఆఫీసర్స్ ఉన్నారు. 12 మంది గవర్నమెంట్ ప్లీడర్స్, 28 మంది అసిస్టెంట్స్—వీరు గాక అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇవన్నీ కలుపుకుంటే హైకోర్టులోనే 50 మంది ఆఫీసర్స్ ఉన్నారు. ఇంతమంది లా ఆఫీసర్స్ పెరిగిపోయినప్పటికి కూడా ప్రభుత్వం ఓడిపోవడం తప్ప గెలిచింది తక్కువగా కనపడుతోంది. గతములో చూస్తే ప్రభుత్వం నూటికి ఒకటి రెండు ఓడిపోవడం జరిగేది. ఇప్పుడు చూస్తే ప్రభుత్వం నూటికి 60, 70 వ్యవహారాలలో ఓడిపోవడం తప్ప గెలవడం కనపడడం లేదు. మరి ఈ లా ఆఫీసర్స్‌ని ఇన్‌ఫ్లూయన్స్‌తో, స్వప్రయోజనాల కోసం వేస్తున్నారా లేక మెరిటోరియస్ పీపుల్‌ని వేస్తున్నారా? అయితే ప్రభుత్వం చేసేటటు వంటి ఆర్డర్స్, తీసుకునే నిర్ణయాలు, ఇచ్చే జి. వో. లు ఆఖరుకు ఎవరు డిఫెండ్ చేసి నెగ్గటానికి వీలులేనటు వంటివి ఇస్తున్నారా? అది లా మినిష్టర్ గారికే తెలియాలి. దాని గురించి మరి లా ఆఫీసర్స్‌ని ఇంత ఎక్కువగా పెట్టినందువల్ల బర్డెన్ ఎక్కువ పడుతోందని మనవి చేస్తున్నాను. పోతే లా ఆఫీసర్స్‌కి లంప్‌సమ్ పేమెంట్, సేలరీస్ పెట్టినట్లు ఉన్నారు. ప్రభుత్వానికి దీనివల్ల ఎక్కువ నష్టం తప్ప ఇది ఉపయోగం కాదని అనుకుంటున్నాను. గతములో ఉండే సిస్టమ్—వర్క్‌ను బట్టి ఇస్తేనే మంచిది. దీనివల్ల వారు సీరియస్‌గా, ఎఫీషియంట్‌గా, శ్రద్ధతో పనిచేయడానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను. లా ఆఫీసర్స్‌ను పర్మనెంట్‌గా, అపాయింట్ చేయడానికి ఒక నిర్ణయం తీసుకున్నామని చెప్పి లా మినిష్టర్‌గారు చెపుతున్నారు. దాని వల్ల ప్రయోజనం కంటే అనర్థాలు ఎక్కువ [illegible] గవర్నమెంట్ డిపార్టుమెంట్ అంటే అందులో [illegible]

ఉంటుంది కాబట్టి అట్లా కాకుండా ఇప్పుడు ఉన్న సిస్టమ్‌నే కంటిన్యూ చేస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఇకపోతే పోలీసు వారు మామూలు జనం మీద పడడమే కాకుండా ఈ లాయర్స్ మీద కూడా విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా మున్సిఫ్ కోర్టులలో, వారు చేసే అక్రమాలను అరికట్టడానికి లాయర్స్ ప్రయత్నం చేస్తూ ఉంటే, మేజిస్ట్రేట్స్ దృష్టికి తీసుకువస్తూ ఉంటే, లాయర్స్ వారి పరిధిలో వారు వ్యవహరిస్తున్నప్పటికి పోలీసు ఆఫీసర్స్ హై హాండెడ్‌గా లాయర్స్ పట్ల బిహేవ్ చేయడం, అవమానపర్చడం, విచక్షణ లేకుండా వారిని చిన్నబుచ్చటం, అవమానించటం జరుగుతూ ఉంది.

-20 దీని విషయంలో ప్రభుత్వం ప్రిస్టేజికి పోయి పోలీసు వారిని భుజాన వేసుకోకుండా లాయర్ల గౌరవాన్ని కాపాడడానికి చర్యలు తీసుకోవాలి. ఈ సందర్భంగా ఒక విషయం గుర్తు చేస్తున్నాను. స్వాతంత్ర్యం సంపాదించిన మహామహులలో మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్, రాజేంద్రప్రసాద్ వంటి లాయర్లు ఉన్నారు. లాయర్లకు గల గౌరవం ఈ దేశంలో స్వాతంత్ర్య సముపార్జనతో వచ్చింది. ఘనమైన పాత్ర చరిత్ర లాయర్స్‌కు ఉంది. అటువంటి వారిని చిన్నచూపు చూడటం జరుగుతోంది. ఈమధ్యకాలంలో ఇటీవల హోంమంత్రిగారు "నల్లకోట్ల సంగతి నాకు తెలియదా" అన్నారు. అది చాలా పొరపాటు తూష్ణీకరించినట్లుగా ఉంది. లాయర్లు లేకపోతే జ్యుడీషియరీ ఉండదు. జ్యుడీషియరీ లేకపోతే డెమాక్రసీ ఉండదు. దానిని గుర్తు చేసుకోవాలి.

లైబ్రరీల విషయం — మఫిసిల్ కోర్టులలో లా లైబ్రరీలకి చాలా తక్కువగా గ్రాంట్స్ ఉన్నాయి. బార్ అసోసియేషన్ నడుపుతున్న లైబ్రరీలకు గ్రాంట్స్ ఇస్తే, ఉపయోగంగా ఉంటుంది. బార్ అసోసియేషన్ తాలూకు లైబ్రరీలకు గత ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చే ఆనవాయితీ ఉంది. దానిని ఆపారు. వాటిని ఫుల్‌గా ఎక్స్‌టెన్‌డ్ చేయడానికి సహాయపడాలి. ఇక లాయర్స్ వెల్‌ఫేర్ ఫండ్ ప్రత్యేకంగా స్పీకర్‌గారి శ్రద్ధ తీసుకొని చట్టం పెట్టించారు. చాలా ఉబలాట పడ్డాము. కానీ ఆచరణకి రాలేదు. ప్రయోజనకరంగా లేదు. ఆచరణలోకి వచ్చేట్లు చేయాలి. దానిలో కూడా నామమాత్రంగా మీరు కాస్త కాస్త వసూలు చేసుకోండి. ప్రభుత్వం కొంత ఇస్తుంది అనే దానిలో లెక్కలేనిదిగా పరిగణించేట్లు ఉంది. ప్రయోజనకారిగా లేదు. దీనికి ఒక సూచన. కోర్టు ఫీజు వసూలు చేస్తున్నారు. అంటే జడ్జీలు చేసే వర్క్, లాయర్స్ చేసే వర్క్ బట్టి కేసులు డిస్పోజ్ అవుతాయి, కోర్టు ఫీజులో గవర్నమెంట్ సగం తీసుకుని, సగం లాయర్స్ వెల్ ఫేర్ ఫండ్‌కి ఇస్తే దీనికి సబ్‌స్టాన్షియల్ ఎమౌంట్ వస్తుంది. లాయర్లకి పెన్షన్ ఉండదు. ఏదైనా అవాంతరం వస్తే సహాయపడే తావు లేదు. సేఫ్టీ ప్రికాషన్స్ లేవు. కనుక కోర్టు ఫీజులో సగం వెల్‌ఫేర్ ఫండ్‌కు జమ చేయడం న్యాయం. ఇక ప్లీడర్ గుమాస్తాల వ్యవస్థ ఉంది. ఈ వ్యవస్థ పని చేయకపోతే కోర్టులో ప్లీడర్స్ పని చేయడం అసాధ్యం. గిట్టుబాటు లేక వీరు వృత్తి వదిలిపోతున్నారు. వారిని కూడా ఈ లాయర్ వెల్‌ఫేర్ ఫండ్ చట్టంలో చేర్చి, సదుపాయాలు కల్పించాలి.

కోర్టు బిల్డింగ్స్ :— జ్యుడిషియల్ ఆఫీసర్స్ బిల్డింగ్స్‌కి సంబంధించి కోర్టు డిగ్నిటీకి తగినట్లుగా బిల్డింగ్స్ ఉండాలి. వారికి ప్రభుత్వ భవనం ఇవ్వాలి లేకుంటే అద్దె యింటి కోసం వారితో, వీరితో మొహమాట పడడం మాటలు పడడం ఉండకూడదు. ఇండిపెండెంట్ గా సెపరేట్ క్వార్టర్ లేకపోతే ఇబ్బంది కలుగుతుంది. కోర్టు బిల్డింగ్స్, క్వార్టర్స్ ఎసెన్షియల్. 8వ ఫైనాన్స్ కమీషన్ వారు కొంత ప్రొవైడ్ చేశారు. దానిని పూర్తిగా ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు. కేంద్రం ఇచ్చే మొత్తానికి, రాష్ట్రం కూడా అంతా ఇస్తే అసలు ఈ 5 సంవత్సరాలలోనే ఈ సమస్య పరిష్కరించబడేది. అలా యివ్వకపోతే 8వ ఫైనాన్సు కమీషన్ నుంచి వచ్చింది కూడా పూర్తిగా వినియోగించ లేదని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం సగం కంట్రిబ్యూషన్ యాడ్ చేసి త్వరగా బిల్డింగ్స్ కొరత తీర్చాలని మనవి చేస్తున్నాను.

The Government issued orders for seven court buildings and 78 residential quarters and provided amenities in 20 places The estimated cost of Rs 188 41 lakhs was provided by the Government of India under the proposed upgradation schemes అని లా మినిష్టరుగారి నోట్‌లో వుంది. ఈ మొత్తం 8 వ ఫైనాన్స్ కమిషను ఇచ్చిందన్నారు దానికి రాష్ట్రప్రభుత్వ వాటాను యాడ్ చేయాలి.

హోంశాఖా మంత్రిగారు లేనట్లున్నారు. వారు లేకపోయినా ప్రారంభిస్తాను. బడ్జెటు స్టాటిక్‌గా ఉందని చెప్పక తప్పదు. గత సంవత్సరం రు 175 కోట్లు హోం డిమాండు ఉంటే, ఈ సంవత్సరం కొంచెం పెంచి రు. 188 కోట్లు చేశారు. ఇది పెరుగుతున్న ఇన్‌ఫ్లేషన్‌ని కూడా మీట్ అయ్యే స్థితిలో లేదు. అదనంగా ఎక్స్‌పాండ్ కావడానికి సరిపోతుందని అనుకోడానికి ఆస్కారం లేదు. ఎట్లా సరిపెడతారు? ఇప్పటికే ఆఫీసర్ల జీతాలు బకాయి పెడుతున్నారని అంటున్నారు. టి. ఎ. , డి. ఎ ఎగ్గొట్టే పరిస్థితి వస్తుందో ఏమో?

మండల పోలీసు స్టేషన్లు పెట్టారు. చాలా ప్రోగ్రెసివ్ స్టెప్ అంటున్నారు. మండల వైజ్ పోలీసు స్టేషన్లకు హంగు, అట్టహాసం ఉంటే మంచిది. ఇప్పుడు గల పోలీసు స్టాఫ్‌నే పంచారు.మూడు సంవత్సరాల నుంచీ తాడూ బొంగరం లేకుండాఉంది ఈ మండలాలలో అదే విధంగా పోలీసు సంబంధించి కూడ ఒకే చోట ఉన్న వారిని ఒక చోట ఉంచకుండా నాలుగు చోట్లకు పంచడం వల్ల పొత్తిగా పని కుంటు పడిపోయింది. ప్రయోజనం ఏ మాత్రం లేదు. మండల్‌వైజ్ చేశారు కనుక వాటిని ఫుల్‌గా ఎక్విప్ చేయాలి. పోలీస్ స్టేషన్‌కు బిల్డింగ్, ఒక ఎస్. ఐ. కావలసిన కానిస్టేబుల్స్ ఉండాలి. మెన్ లేకుండా ఎక్విప్‌మెంటు లేకుండా, అద్దె కొంపలో పెట్టడం వల్ల పోలీసు అంటే గౌరవం లేకుండా పోతుంది. పని చేసే అవకాశం లేకుండా పోతుంది. దీని వల్ల ఉపయోగం కంటే నష్టం ఎక్కువగా ఉంది. కనుక ఎక్విప్‌మెంటు సమకూర్చడం అవసరం. మాడర్నయిజేషన్ ఆఫ్ పోలీసు ఫోర్స్‌కు కేంద్రం కొంత మొత్తం ఇస్తామంటున్నారు. దాంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 50 తం ఇవ్వాలి. కాని 50 శాతం కంట్రిబ్యూట్ చేస్తున్నట్లు లేదు. దానివల్ల

మాడర్నయిజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ కూడా దెబ్బ తింటుంది. అధునాతనమైన వైర్‌లెస్ సెట్స్, వెహికల్స్, ఇన్‌స్ట్రుమెంట్సు, ఆయుధాలు ఉండాలి. అవి లేనప్పుడు పని చేయడం కష్టం అవుతుంది. 1982-83లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఈ మాడర్నయిజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ క్రింద రు. 63 లక్షల 76 వేలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రు. 60 లక్షల 74 వేలు ఇచ్చింది. 1983-84లో రు. 50 లక్షలు కేంద్రం ఇస్తే, రు. 31 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. 1985-86లో రు 63 లక్షలు కేంద్రం ఇస్తే రు, 1 లక్షా 60 వేలు మాత్రం రాష్ట్రం ఇచ్చింది, 1986-87లో రు 56 లక్షలు కేంద్రం ఇస్తే, రు. 1 లక్ష మాత్రం రాష్ట్రం ఇచ్చింది. 1987-88లో ఇచ్చింది లేదు. ఈ సంవత్సరం కూడా ఇస్తున్నట్లు లేదు రాష్ట్రం ఇవ్వవలసిన సగం గ్రాంటు ఇస్తే, మోడర్నయిజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ ఎపెక్టివ్‌గా చేసే అవకాశం ఉంటుంది అది లోపిస్తే పోలీస్ ఎఫిషియన్సీ దెబ్బ తింటుంది. అప్‌గ్రేడేషన్ ఆఫ్ స్టాండర్డ్స్ అనేదాని క్రింద పోలీసుకు కూడా క్వార్టర్స్, స్టేషన్ బిల్డింగ్స్, కేంద్ర ప్రభుత్వం 8వ పైనాన్స్ కమిషన్ క్రింద ఇస్తున్నారు. రు 12 కోట్లు హవుసింగ్‌కు ఇస్తున్నారు. రు 3 కోట్లు స్టేషన్స్ నిర్మాణం క్రింద ఇస్తున్నారు. కానీ హవుసింగ్ కార్పొరేషనుకు నాన్ అఫిషియల్‌ని చైర్మనుగా వేయడం అనర్ధదాయకం. పొలిటికల్ రీహాబిలిటేషను కోసం వేస్తే, స్కీము బాగా అమలు కాదు. గతంలో ఎన్నడు అలా వేయలేదు. ఆఫీసర్‌ని వేస్తేనే మంచిది. పోలీసు రిక్రూట్‌మెంటు విషయంలో 450 ఎస్. ఐ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి రిక్రూట్‌మెంటు చేస్తున్నట్లు చెప్పారు.

పోలీసు ఉద్యోగుల రెక్రూట్‌మెంట్ విషయంలో ప్రజలకు చాలా అనుమానాలు
మ. 12-30 ఉన్నాయి. గతప్రభుత్వం ఈ రిక్రూట్‌మెంటు తాము తీసుకోకుండా సర్వీస్ కమిషనుకు అప్పగించారు.మినిష్టరుగారి బంధువులుండవచ్చు. పార్టీ కార్యకర్తలు ఉండవచ్చు, స్నేహితులుంటారు,రాజకీయ మొహమాటాలుంటాయి. ఇంకా ఎన్నో వత్తిడులు వస్తుంటాయి. ఈ వత్తిడులకు లోనై మనం సమర్ధులయిన వారికి అవకాశం ఇవ్వలేము అందుచేత వీటన్నిటికి అతీతంగా ఉండాలనుకొని గత ప్రభుత్వం సబ్ ఇన్‌స్పెక్టర్లను ఎంపిక చేసే కార్యక్రమం సర్వీస్ కమిషనుకు అప్పగించింది. దాని నుంచి ఈ నియామకాలు మీరు తీసుకొని ఈ రిక్రూట్‌మెంటు మీరే చేయడం వల్ల అనుమానాలకు చాలా ఆస్కారం కలిగింది. రామచంద్రారెడ్డిగారు కమిషన వేసారు. ఆ రామచంద్రారెడ్డిగారు కూడా రిక్రూట్‌మెంటు పాలసీలో ప్రభుత్వం ఇంటర్‌ఫియరెన్సు ఉండకూడదని, వుంటే ఫెయిర్‌గా జరగదు కాబట్టి ప్రజలలో, అనుమానం పోలీసు డిపార్టుమెంటులో డీమోరలైజేషను వస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం వారే వేసిన కమిటీ అది. ఆ కమిటీ చెప్పిన విషయాలను కూడా ప్రక్కకు పెట్టి ఈ ప్రభుత్వమే ఆ అధికారము తీసుకోవడం మంచిది కాదు. అసమర్ధులను నియమించడానికి అవకాశం ఉంది.

లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి మంత్రిగారు ప్రశాంతంగానే ఉంది, రాష్ట్రం బాగానే ఉంది అన్నారు. గుంటూరులో ప్రజా పరిషత్తు బై ఎలక్షన్సు జరిగినప్పుడు ముగ్గురు మాత్రమే చనిపోయారు. దురదృష్టవశాత్తు ఆ ముగ్గురు కాంగ్రెసు పార్టీ

వాళ్లే. పంచాయితీ ఎలక్షన్సులో కేవలం 37 మంది చనిపోయారు అన్నారు. ఫర్ ది ఫస్టు టైం పంచాయితీ ఎలక్షన్సు డైరెక్టు పద్ధతిలో జరిగాయని అన్నారు ఫర్ ది ఫస్టు టైం కాదు గతంలో కూడా డైరెక్టు ఎలక్షన్సే. 37 మంది చనిపోవడమంటే అదంత తేలికయిన విషయం కాదు.

క్రైం విషయం. రాష్ట్రానికి సంబంధించినది. Total number of 68 748 cognizable offences were reported in the entire State during 1987 compared to 61 444 cases in 1986 and 60 20ı cases in 198ˢ, recording an increase of 7,304 cases (11 9%) over 1986 In 1986, there was an increase of 1,234 cases (2 1%) over 1985 The incidence of crime during 1987 recorded an increase under the heads of murder (+ 182 or 33 8%) house breakings (+ 513 or 8 4%), ordinary thefts (Plus 672 or 4 6%), riotings (+1212 or 44 6%) hurt cases (plus 2004 or 20 6%), rape cases (+ 52 or 13 1%), kidnapping and abduction (+ 37 or 10 1%), cheating (+ 269 or 25 7%), and counterfeit coins (+ 13 or 16 1%), and recorded a decrease in cattle thefts (—43 or 6 9%), and criminal breach of trust (—22 or 4 3%) over 1986 182 మర్డర్సు అదనంగా, 513 హౌస్ బ్రేకింగ్సు అదనంగా జరిగాయి ఆర్డినరీ థెఫ్ట్సు 672, రాయిటింగ్సు 1212, హర్టు కేసెస్ 2094, రేప్ కేసెస్ 52 అదనం, కిడ్నాపింగ్ అండ్ అబ్డక్షన్ 37 కేసులు అదనం, చీటింగ్ 269. కౌంటర్‌ఫీట్ కాయిన్స్ 13 కేసులు అదనంగా జరిగాయి. కాని ఒకటి మాత్రం తగ్గింది. కేటిల్ థెఫ్ట్ తతిమ్మావి గత సంవత్సరం కంటే ఎక్కువ నేరాలు జరిగాయి. కేటిల్ దొంగతనం యీ రోజులలో గిట్టుబాటు కావడం లేదు అందుచేత గిట్టుబాటు అయినవే చేసుకొంటున్నారు. అందుచేత ఆ తగ్గుదల అది ఈ ప్రభుత్వం ప్రతాపం కాదు.

గుంటూరు జిల్లా చూసినట్లయితే దానికి ఒక్క ప్రత్యేకత కనపడుతోంది రేట్ ఆఫ్ ఇంక్రీజు తక్కిన జిల్లాలకంటె అగ్రస్థానం సంపాదించింది. 1985 లో మర్డర్సు 105, 1986 లో 106, 1987 లో 125–మరి ఈ సంవత్సరం జూన్ నాటికే 92 అయిపోయాయి. డెకాయిటీస్ చూసినట్లయితే యీ సంవత్సరం జూన్ నాటికే 27 అయిపోయాయి 1985 లో 8, 1986 లో 19, 1987 లో 28 రాపిడ్ ఇంక్రీజు ఈ సంవత్సరం కనపడుతోంది. రాబరీస్ 1985 లో 30 1986 లో 61, 1987 లో 47; ఈ సంవత్సరం ఇప్పటికే 35 అయినాయి. రాయిటింగ్సు చూసినా, ఏది చూసినా, గుంటూరు జిల్లాలో ఎక్కువగానే ఉంది. 1985 లో 336, .986 లో మొత్తం కేసులు 4,209 ఉన్నాయి. 1987 వచ్చేసరికి దాదాపు 4865 అయినాయి. ఈ సంవత్సరం జూన్ నాటికే 2960 కేసులయినాయి రాపిడ్ ఇన్‌క్రీజు గుంటూరు జిల్లాలో కనపడుతోంది. నేరాల విషయంలో. కాబట్టి లా అండ్ ఆర్డర్ బాగుందని చెప్పడంలో పిచ్చి కుదిరింది రోకలి తలకు చుట్టమన్నాడట అలా ఉంది గ్రేవ్ క్రైమ్స్ విపరీతంగా పెరిగి పోతుంటే లా అండ్ ఆర్డర్ బాగుంది అంటున్నారు. లాకప్ డెత్స్

కూడా పెరిగిపోతున్నాయి. ఈ రాష్ట్రం మొత్తం అధోగతిలో ఉంది. ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేసారు. అమావాస్య అర్ధ రాత్రి 16 సంవత్సరాల ఆడపడుచు నిండు నగలతో నడి రోడ్డున నడిచి పోయేటట్లు అవకాశం కల్పిస్తాను నా రాజ్యంలో అని చెప్పారు. నిజమేనని ప్రజలు నమ్మారు. ఆశించారు. బలపరిచారు. అమావాస్య నాడు, ఆదివారం, అర్ధరాత్రి కాకపోయినా 16 సంవత్సరాల పడచు కాకపోయినా ఫర్వాలేదు. 70 సంవత్సరాల ముదసలి తన ఇంటిలో ఉంటే బ్రతకడానికి ఆస్కారం లేదు. ఇంటిలో ఉన్న వారిని చంపి నగలు ఎత్తుకు పోతున్నారు. ఇంటిలో ప్రమాదం అయితే లం.ంది. పోలీస్‌స్టేషన్స్‌లో కూడా రక్షణ లేదు. మాన భంగాలు ఎన్నో పోలీస్ స్టేషన్స్‌లో జరుగుతున్న సంగతి మనకు తెలుసు. అటువంటి దుస్థితి ఈ రాష్ట్రంలోనే ఉంది. ఇంకే రాష్ట్రంకూడా ఇంతకు దిగజారలేదు. మనది సివిలైజ్డ్ రాష్ట్రం బీహార్, ఉత్తర ప్రదేశ్‌తో పోల్చుకున్నా మన రాష్ట్రం అడ్వాన్స్‌డ్ సివిలైజ్డ్ పొజిషన్‌లో ఉన్నాము. ఆ రాష్ట్రాల కంటే కూడా యిప్పుడు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాము. ఆడ వారి సంగతి వదలి వేయండి మగవాళ్లకు కూడా రక్షణ లేదు. ఇళ్లల్లో పడుకున్నా, బజారులో నడిచి వెళుతున్నా వారిని కొట్టి ఆస్తులు పట్టుకు పోతున్నారు కేవలం రాబరీస్, డెకాయిట్స్ మోడరన్ అఫెన్సెస్‌గా డెవలప్ అయ్యాయి. సినిమాలలో మాదిరి అనుకరిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం కూడా ఒక్కటి ఆలోచించాలి. వారు చేసిన వాగ్దానాలు, రాష్ట్రంలో ప్రజ్వరిల్లుతున్న అరాజిక పరిస్థితులూ ఒక్కసారి గమనించినట్లయితే ఈ రాష్ట్రాన్ని ఎంత అధోగతి పాలు చేసినారో తెలుస్తుంది. అధికారంలో ఉంటారో, తప్పుకొంటారో వారికే తెలియాలి. నైతిక విలువలను గురించి హెచ్చు మాట్లాడేవారికే ఆ విషయము వదలి వేస్తున్నాము.

మైత్రీ పదవులని పెట్టారు. లా అండ్ ఆర్డర్ పొజిషన్ ఇంప్రూవ్ చేద్దామనే ఉద్దేశంతో వచ్చారు. అవి ఉపయోగపడకపోగా మరింత అధ్వాన్న పరిస్థితి తెచ్చి పెడుతున్నారు. చిత్త శుద్ధితో, న్యాయంగా ఉన్నవాళ్లకు ఫర్వాలేదు. రాజకీయం చొప్పించి కొందరిని ఇందులో నియమించే ప్రయత్నం జరుగుతోంది. దీని వల్ల ప్రయోజనం లేదు. ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. ముఖ్యమంత్రిగారు రక్షణ కోసం కర్రలు తీసుకోమన్నారు. వారి పార్టీ వారు కత్తులు, బాంబులు కూడా తీసుకొంటున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలమయిన పరిస్థితులున్నాయి. టి. డి. పి. కార్యకర్తలు ముఖ్యమంత్రిగారు శెలవిచ్చిన తరువాత ఎదురేమున్నది అవి అడ్డూ, అదుపూ లేకుండా కాంగ్రెసు వారి మీద బలహీన వర్గాలవారి మీద విపరీతంగా దాడులు చేస్తున్నారు. బాంబులు కడప, కర్నూలులో ఉండేవి, ఇదివరకు. ఇప్పుడు మా గుంటూరు జిల్లాలో కూడా బాంబులు ప్రవేశించాయి. ఇదంతా హోం మినిస్టరు
మ. 12-40 గారి చలవ. ముఖ్యమంత్రిగారు, హోమ్ మినిస్టరు గారు దీనికి తోడు పోలీసులు నిష్పక్షపాతంగా గనుక వ్యవహరిస్తే కొంత కంట్రోల్ చేయడానికి వీలుంటుంది. కాని నిష్పక్షపాతంగా వ్యవహరించిన పోలీసు యీ వాడు ఒక నేరం చేసినట్లు లెక్క ఈ రోజున యే పోలీసు ఆఫీసరైనా పక్షపాతంగా పార్టీ ఏజెంటుగా, బంటుగా వుండవలసిందే. పార్టీ

వాళ్ల ఆదేశాల ప్రకారం వ్యవహరించవలసిందే ఈ నాడు పోలీసు డిపార్ట్మెంట్లో డబుల్స్టాండర్స్ నడుస్తున్నాయి. అది తెలుగుదేశం ఆయన దెబ్బలుతింటే ఒక రకం సెక్షను, కాంగ్రెసు ఆయనకు దెబ్బలు తగిలితే మరొక రకమైన సెక్షను. కాంగ్రెస్ ఆయనకు గుండెలు అంతా తెగిపోయినా కూడా ఏదో 324, 325 సెక్షను పడుతుంది. తెలుగుదేశం ఆయన ఒంటి మీద దెబ్బ లేకపోయినా కూడా 307 సెక్షను. ఈనాడు 307 సెక్షను అంటే తెలుగుదేశం సెక్షన్ అని ఆంధ్ర ప్రదేశ్లో అందరికి, లా చదువు కోని వాళ్లకు కూడ తెలిసిపోయింది. తెలుగుదేశం వారు రిపోర్ట్ యిచ్చారంటే ఐ. పి. సి. 307 అటెమ్ప్ట్ టు మర్డర్ అని వేసేసెయ్యడమే. ఈ రకం హరాస్ చేసి జనాన్ని పక్షపాతంతో చూసి హింసిస్తున్నారని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పార్టీని ప్రభుత్వం తాలూకు కార్యకర్తలను ప్రివిలైజుడు క్లాస్గా చూడవలసిన బాధ్యత పోలీసు వాళ్లకు అప్పజెప్పారు అలాంటి ఇన్స్ట్రక్షన్స్ వాళ్లకు వున్నాయి. మరి ఏ పచ్చ చొక్కాలు చూసిన పోలీసు వాళ్లు బెదిరిపోతున్నారు పచ్చ చొక్కాలను కొంత మంది తెలుగుదేశం కార్యకర్తలు వేసుకొంటున్నారు. ఈ అవకాశం తీసుకొని చివరకు స్టూవర్ట్పురం దొంగలు కూడా పచ్చ చొక్కాలను వేసుకొంటున్నారు. పోలీసు వాళ్లు దొంగలను పట్టుకోబోతే ఏమి ఎవరనుకున్నావు, నేను తెలుగుదేశం కార్యకర్తనని అంటున్నారు. ఏమి ఎవరనుకొన్నావు నేను అన్నగారికి చెబుతాను, హోమ్ మినిష్టర్ శివప్రసాదరావుకు చెబుతాను అంటున్నారు. అలాంటి గజదొంగలను కూడా పట్టుకో డానికి పోలీసులు జంకి వెనుకకు వస్తున్నారు. ఈ విధంగా కొందరు దొంగలు పచ్చ చొక్కాలు వేసుకొని తెలుగుదేశం పార్టీని మోసము చేస్తున్నారు కాబట్టి హోమ్ మంత్రిగారు ఆ పచ్చచొక్కాలకు ప్రిఫరెన్స్ యివ్వవద్దని, అందరిని సమానంగా చూడాలని చెప్పినట్లయితే ఈ బెడద, మోసము నుంచి తప్పుకొంటారు. ఇకపోతే ఆఫీసర్లను ట్రాన్స్ఫర్ చేయడం, ప్రమోషన్స్ యివ్వడంలో కానీ, డిసిప్లినరీ యాక్షన్స్ తీసుకోవడంలో కానీ, నిష్పక్షపాతంగా న్యాయంగా కనుక జరిగేటట్లయితే పోలీసు ఫోర్స్ ఎఫిషియెన్సీగ వుంటుంది. పొలిటికల్ కన్సిడరేషన్స్తో, ఎక్స్ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీస్ పొలిటికల్ పార్టీస్ యిచ్చే రికార్డ్స్ మీద ఆఫీసర్సను ట్రాన్స్ఫర్ చేయడం కానీ, ప్రమోషన్ యివ్వడం కానీ, డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడం కాని జరుగుతున్నది తప్ప డిపార్ట్మెంటల్ ఇన్ఫర్మేషన్ మీద కాని, న్యాయం మీద కానీ, జేస్ కావడం లేదు. దానిలో మెరిట్ దెబ్బతింటున్నది అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్గాకుండా పొలిటికల్ కన్వీనియన్స్తో ఈ ట్రాన్స్ఫర్స్ అన్ని జరుగుతున్నాయో అవి కూడా వెరీ ఫ్రీక్వెంట్గా ఎఫిషియెంట్ ఆఫీసర్, అక్వైడ్ ఆఫీసర్, హానెస్ట్గా వుండే ఆఫీసర్ అయితే మూడు నెలలు కూడా ఒక చోట వుంచకుండా సంవత్సరానికి వున్నరు ఆఫీసర్లను ట్రాన్స్ఫర్ చేసే పద్ధతి తీసుకువచ్చారు. దీనితో పోలీసు డీ మోరలైజు అయిపోయింది. ఏ మాత్రంగా నిజాయితీగా బ్రతకాలనుకొన్న వాడు డిపార్ట్మెంట్లో సెలవు పెట్టి బైట వున్నారు తప్పు పని చేయడానికి సిద్ధ పడడం లేదని మనవిచేస్తున్నాను. వారి పార్టీ శ్రేయస్సుకోసం కేవలం ఈ రోజు పోలీస్ ద్వారా ఏదో అణచి అందరిని పట్టుకొందా మంటే అది సాధ్యం కాదు. పార్టీ మనుగడ కూడా ఆలోచించుకొని లాంగ్ రన్ మీద ఈ పద్ధతిని మార్చుకోవాలని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా పోలీస్ డిపార్ట్మెంట్

గాకుండా పోలీస్ స్టేషన్‌లో ఇచ్చే తప్పుడు రిపోర్ట్సుకు పక్షపాతంగా రిప్రజెంటేషన్స్ చేసి కేసులను దీనికి అనుగుణంగా అంటే అవతల మెడికో—లీగల్ కేసులు అయితే డాక్టర్లు కూడా వాళ అధికారంలో వున్న పార్టీ వారు ఫ్ర్యాండ్స్ వుండాయని వ్రాయమంటే ఫ్రాండ్స్ వుండాయని వ్రాయాలి, ఒకవేళ ఇంజరీస్ వున్నప్పటికి లేవని వ్రాయమంటే సపోర్ట్‌గా లేవని వ్రాయాలి. దెబ్బలు వున్న వాడికి వున్నట్లు, లేని వాడికి లేనట్లు సర్టిఫికేట్ రావడం అనేది కూడా లేకుండా పోయింది. దానిని అలా అంత దూరం డాక్టర్స్ మెడికల్ ఆఫీసర్స్ దగ్గరకు కూడా ఎక్స్‌టెండ్ చేశారు. అంతటితో ఆగకుండా ఫోరన్‌సిక్ ఎక్స్‌పర్ట్సును కూడా లాబరెటరీస్‌ను కూడ ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తూ అక్కడ కూడ శాంటిటీ లేకుండా తప్పుడు రిపోర్ట్‌లు ఇచ్చే స్థితికి పోయారు. కంచే చేను మేసే స్థితికి వచ్చిన తరువాత పోలీస్ డిపార్ట్‌మెంట్, లా అండ్ ఆర్డరును ఎలా మెయిన్‌టైన్ చేస్తుంది? సమాజంలో ప్రశాంతత ఎలా వుంటుంది. ఇకపోతే పోలీసులని కేవలం లా అండ్ ఆర్డర్‌కో లేకపోతే కాంగ్రెసు వాళ్లను అణచడానికో ఇంత వరకే గాకుండా ఇంకా దూరంగాకూడా పోయి రెంట్ కంట్రోల్ కేసులు, ల్యాండ్ టెనెన్సీ కేసులు ఇలా వాళ్లకు అవసరమైన చోట వాళ్ల మనుషులకు ఇల్లు కావాలంటే టెనెంటు ఇంట్లో వున్నారు, ఖాళీ చేయడం లేదు, ఖాళీ చేయించండి మన వాడికి కావాలి ఇల్లు అని చెప్పితే పోలీసులు దౌర్జన్యం చేసి ఖాళీ చేయిస్తున్నారు. ఈ విషయంలో రెంట్ కంట్రోల్ కోర్టుతో నిమిత్తం లేదు. అలాగా భూమిలో వున్న టెనెంట్ ఖాళీ చేయడం లేదంటే ఆయనను వెళ్లగొట్టి రమ్మని తెలుగుదేశం నాయకుడు పంపించితే పోలీసులు వెళ్లి వెళ్లగొట్టేరావలసిందే. ఆయనకు టెనెన్సీ హక్కులు వున్నా అవన్నీ వదులుకొని నెత్తిన గుడ్డ వేసుకొని పారిపోవలసిందే ఇలాంటి పరిస్థితిని ఇప్పుడు మనం చూస్తున్నాము ఈ రాష్ట్రంలో ఇప్పుడు అనార్కి ప్రివేయిల్ అవుతూ వున్నది. లా లెస్‌నెస్‌గా వుంది. మరి దీనికంతకూ కారణం కాన్‌స్టిట్యూషన్ పరిధిలో కానీ, చట్టాల పరిధిలో కానీ, ప్రభుత్వం వ్యవహరించకుండా, పని చేయకుండా వాటిని అధిగమించి వాటికి విరుద్ధంగా పని చేయడమే, పక్షపాతంగా పని చేయడమే అని మనవిచేస్తున్నాను. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు అలాంటి ప్రభుత్వం అధికారంలో వుండడానికి అధికారం వుందా? మరి వుండవచ్చునా అనేది నైతిక విలువలు బోధించే ప్రభుత్వం వారే ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను. ఇక ఎక్స్‌ట్రీమిస్ట్‌లు వ్యవహారం చూసినట్లయితే కేంద్రప్రభుత్వం అయిదు కంపెనీలను పంపించింది. మరి స్పెషల్ పోలీసులని, సోఫిస్టికేటెడ్ వెపన్స్ కూడా ఇచ్చిందని మంత్రిగారు చెప్పారు. కానీ ఏవి చేసినప్పటికి మనం కేవలం మన ప్రభుత్వ మనుగడ ఎలా సాగించాలనే డిఫెన్స్‌కే తంటాలు పడుతున్నాము తప్ప ఈ నక్సలైట్ మెనేస్ అణచి వేసి, ఎరాడికేట్ చేసి ప్రశాంతత నెలకొల్పగల స్థితిలో మనం లేము. ఎప్పటికప్పుడు వాళ్లను పోలీస్ స్టేషన్‌లు ముట్టడిస్తూ వుంటే మండల్ ఆఫీసర్సును పట్టుకుపోతూ వుంటే, బస్సులను తగిలేస్తూ వుంటే, రైళ్లను దోచేస్తూ వుంటే అలా జరగకుండా ఎలా పట్టుకోవాలని చెప్పి ఆ స్థితిలో మనం వుండడం, స్ట్రగుల్ అవుతున్నాము అణచడం అనేది మనకు చేత కానట్లుగా కనబడుతున్నది. ఆదేమంటే పంజాబ్‌కంటే మనం బెటర్ అంటున్నారు. ఇది రెండో పంజాబ్‌గా చేయడానికా ఈ ప్రభుత్వాన్ని మనం తీసుకువచ్చింది? పంజాబుకు,

ఆంధ్రప్రదేశ్‌కు అసలు సామీప్యమేమిటో చెప్పమని అడుగుతున్నాను. ఇది చాలా సివిలైజ్డ్ స్టేట్ పొలిటికల్ కాంప్లికేషన్స్‌వున్న స్టేట్ కాదు. పంజాబు సెపరేట్ దేశం కావాలని, అకాలీ దేశం కావాలని స్వాతంత్ర్యానికి పూర్వమే 1946వ సంవత్సరం లోనే మాష్టర్ తారాసింగ్ అమృతసర్‌లో స్వర్ణదేవాలయం దగ్గర ప్రాయోపవేశం చేశారు. ఆ నాటి నుంచి వున్న సమస్య ఈ నాడు విదేశ శక్తులు కూడా తోడయి పంజాబ్‌లో చిచ్చుపెడుతూ వుంటే అలాంటి పంజాబుతో పోల్చి మనం బెటర్‌గా వున్నామని చెప్పడం ఆత్మవంచన అని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఎ. సి. బి., విజిలెన్స్ వల్ల అవినీతి పరులను అణగగొట్టడానికి, తప్పుడు పనులు అరికట్టడానికి వీలు అవుతుందని ఆశిస్తాము. వాటిని కూడా ఒక పార్టీ అపండైజాగా చేశారు. ఏదయినా వినకుండా న్యాయంగా చేసిన పోలీసు ఆఫీసరు అయితే అతనిని అణగద్రొక్కడానికి ఎ. సి. బి. రైడ్ చేయించడం, తరువాత వారు లొంగు బాటుకు వస్తే వదిలి పెట్టివేయడం, మరి అవినీతి పరుడయినా వాడు మన వాడు అయితే అక్కడ రైడ్ చేయకుండా వుండడం ఈ రకంగా నాలుగేళ్ల నుంచి ఆటగా గమ్మత్తుగా సాగుతున్నది తప్ప సీరియస్‌గా, సిన్సియర్‌గా ఎ. సి. బి. డిపార్ట్‌మెంట్ పని చేసిన ఛాయలు కనబడవు. అందుచేత ఇలాంటి కేసులకు శిక్షలు పడడం వుండదు. ఎంత సేపు కక్ష తీర్చుకోడానికి ఏదో అతని మీద తప్పుడు రిపోర్ట్ ఇస్తారు. రైడ్ చేసి సస్పెన్స్‌లో పడవేస్తారు. నిజంగా తప్పులు చేసిన వాళ్ల మీద రైడ్ వుండదు. రైడ్ వున్నా కూడా రిపోర్ట్ వుండదు. రిపోర్ట్ వున్నా కేసు వుండదు అందుచేత ఎ సి. బి. అనేది పార్టీ అఫైండైజాగా, విజిలెన్స్ మరొక అఫెండైజాగా వుపయోగపడడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి. కంచే చేను మేసిన దోరణిలో రావడం జరుగుతున్నది. ఇకపోతే గుంటూరు జిల్లాలో రోజు, రోజుకు బాంబుల దాడుల అనేక గ్రామాలకు వ్యాపిస్తున్నాయి. ఇది వరకు దేచవరంలో సాగిన బాంబుల దాడి అనేక గ్రామాలకు వ్యాపించింది. ఈ విషయం గురించి ప్రభుత్వానికి చెప్పకొన్నాము. ఎస్. పి. ని కూడా అనేకసార్లు కలుసుకొన్నాము. అనధికారులతో కలిపి శాంతి సంఘం అని వేసారు. అలా వేసినప్పటికి కూడా ఇది రోజు, రోజుకు పెరిగిపోతున్నది. దీనిని బట్టి మాకు తెలిసినంతవరకు వీటిని అరికట్టడానికి వీలుకాదని అర్థం అవుతున్నది. దేచవరంలో ఘోర కృత్యం జరిగి జనం అల్లాడుచున్న స్థితిలో ఆ ఘోరకృత్యానికి ఫలానా వారు బాధ్యులు, వాళ్ల మీద చర్య తీసుకొని మాకు న్యాయం చేయమని ముఖ్యమంత్రిగారికి చెప్పకొంటే ముఖ్యమంత్రిగారు ఆ ఘోర కృత్యాలకు బాధ్యుడైన వ్యక్తికి హెూం మినిస్టరు పదవి ఇచ్చివేశారు. మరీ అనాగరికంగా నడుస్తున్నారయ్యా కాస్త నాగరికంగా నడవమంటే అసలు గోచి కాస్త విప్పి తలకు చుట్టి వేశారు ఇంక మనం ఏమి చేస్తాము. ముఖ్యమంత్రిగారు అలాంటి విధానాన్ని ప్రవేశ పెట్టారు. నేను హోమ్ మినిష్టర్ గారిని ఏమి అనడం లేదు. ఆయన దేచవరం పెర్‌ఫార్‌మెన్స్‌కు మెచ్చి హోమ్ మినిష్టర్ పదవి యిచ్చారు కాబట్టి ఆయన ఏ పర్‌పస్‌కు, ఏ ధ్యేయంకు హోం మంత్రిగా నియమింపబడ్డారు ఆ విధానంగా లా అండ్ ఆర్డర్‌ను ముఖ్యమంత్రిగారు ఆశించినట్లు మెయిన్‌టైన్ చేయమన్నారో ఆ విధంగానే మెయిన్‌టైన్ చేస్తున్నారు. ఆ వాతావర ణాన్నే నెలకొల్పుతున్నారు. ఆ దేచవరం పద్ధతులనే అమలుజరుపుతున్నారు. ఈ

విధంగా గనుక అయితే రాష్ట్రంలో శాంతిభద్రతలు నిలవడం అనేది అసాధ్యం. పూర్తి అరాచక పరిస్థితులు నెలకొంటాయి. ఇది ముఖ్యమంత్రిగారు తీవ్రంగా ఆలోచించుకో
మ. 12-50 వలసిన విషయమని మనవిచేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రితం బి. ఎస్‌సి. చదుతున్న ఒక యువకుడ్ని బొబ్బిలిలో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రించారు. ఉరి వేసుకున్నాడని ఫొటో తీశారు. వంటి మీద గాయాలు వున్నాయి. నెత్తురు వుంది. అయినా ఆత్మహత్యగా చిత్రించారు. మెడికల్ సర్టిఫికెట్‌లో డ్యూటు ఇంజరీస్ అని వున్నా ఆత్మహత్యేనన్నారు. అతను చేసిన పాపం మరొకరిని మర్డర్ చేస్తున్నప్పుడు ఇతను చూడటం. ఐ విట్‌నెస్‌గా వున్నాడు. ఇతన్ని చంపితే కేసు పోతుంది అని ఈ యువకుడ్ని చంపారు. దానిపై ఇంతవరకూ ఏలాటి చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా తిరిగి విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. రాయలసీమలో పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా వున్నాయో అందరికి తెలుసు. ఎమ్. ఎల్. ఎ దివాకరరెడ్డిగారికి గన్‌మ్యానును ఇవ్వవలసిందని అడిగితే అందుకు నిరాకరించారు ఇప్పటికి నాలుగు మర్డర్ కేసులలో ఎక్యూజ్డ్‌గా వున్న ఒక గుండాకు అనంతపురం జిల్లా చిత్రబేడు గ్రామంలో వుండే రఘురామిరెడ్డికి గన్‌మ్యాన్‌ను ఇచ్చారు. గన్‌కు లైసెన్స్ ఇచ్చారు. అతనికి గూండా అని తప్ప మరో స్టేటస్ లేదు. అతనికి గన్ లైసెన్స్ ఇచ్చింది కాంగ్రెసువారిని కాల్చమనా? దేనిని బేస్ చేసుకుని లైసెన్సుఇచ్చారని అడుగుతున్నాను.

ఇక, 1969 వ సంవత్సరంతో సబ్ ఇన్స్‌పెక్టర్లుగా తెలంగాణాకు సంబంధించి రిక్రూట్ అయిన వారందరూ డి ఎస్. పి. లుగా ప్రమోట్ అయివున్నారు కాని 1966లో సబ్ ఇన్స్‌పెక్టర్లుగా రాయలసీమలో, ఆంధ్రలో రిక్రూట్ అయిన వారు ఇంతవరకూ డి. ఎస్. పి లుగా ప్రమోట్ కాలేదు. ఇప్పట్లో వచ్చేట్లుగా కూడా లేదు ఇలాంటి వ్యత్యాసం వుంటే వారిలో అసంతృప్తి వస్తుంది కాబట్టి అలాంటి తేడాలు లేకుండా చూడాలని కోరుతున్నాను. ఆరమ్డ్ రిజర్వ్‌డ్ పోలీసు బయట నెల రోజులు డ్యూటి చేస్తున్నా వారికి 14 రోజులు మాత్రమే టి. ఎ., డి. ఎ. లు ఇస్తున్నారు, మిగిలిన రోజులు ఎట్లా తింటారని అనుకుంటున్నారు? వారికి నెల రోజులు టి. ఎ. డి. ఎ. లు ఇవ్వాలని కోరుతున్నాను. పోలీసు ఉద్యోగులలో చిన్నవారి నుండి పెద్దవారి వరకూ అందరి నుండి ఒక్కొక్కరి జీతం నుండి నెలకు 200 రూపాయలు మినహాయిస్తున్నారు. నక్సలైట్స్‌తో పోరాటంలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు సహాయం చేయడానికి మినహాయిస్తున్నామన్నారు. అలా చేయడం మంచిది కాదు. ఆ ఖర్చును ప్రభుత్వమే భరించాలి. ఒకవేళ వసూలు చేస్తే జీతాన్ని బట్టి ప్రపోర్షనేట్‌గా వుండాలి కాని అందరి నుండి సమానంగా అంటే చిన్న ఉద్యోగులకు కష్టం అవుతుంది. కనుక ప్రభుత్వమే కంట్రిబ్యూట్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, ఈనాడు మన ముందు చర్చకు ఏడెనిమిది డిమాండ్లు వున్నప్పటికి నేను మొదట పోలీసు డిమాండుపై మాట్లాడి తరువాత అవకాశాన్ని బట్టి ఇతర డిమాండ్లపై మాట్లాడతాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 41 సంవత్సరాలు దాటినా పోలీసు వ్యవస్థపై తీసుకురావలసిన మార్పుల గురించి ప్రభుత్వా

ఆలోచించినట్లు కన్పించడంలేదు. ఎప్పుడో తమకు అనుకూలమైన పద్ధతుల్లో బ్రిటిష్ వారు ఏర్పరచుకున్న వ్యవస్థనే అనుసరిస్తున్నట్లు కన్పిస్తున్నది. నేటి పరిస్థితులకు అనుగుణంగా సమాజంలోని కొందరకు జరుగుతున్న అన్యాయానికి కారణాలు ఏమిటి, బీదవారికి జరుగుతున్న అన్యాయాలను ఎలా అరికట్టి వారికి న్యాయం ఎలా కలుగచేయాలి, వారికి రక్షణ ఎలా కల్పించాలి అనేవాటి గురించి ఆలోచించకుండా శాంతిభద్రతల గూర్చి అధ్యయనం చేయడం నేల విడచి సాము చేసినట్లుగానే వుంటుందని మనవిచేస్తున్నాను. దేశంలో నాన్ కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత హితబోధ చేయడం, మైత్రీ సదస్సులు జరపడం వంటివి చేస్తున్నా అందుకు అనుగుణంగా చట్ట పరమైన చర్యలు తీసుకోవడంలో, సామాజిక, మానసిక వాతావరణాన్ని అందుకు తగినట్లుగా వాటిలో పరివర్తన తీసుకురావడంలో గత ప్రభుత్వాల మాదిరే ఈ ప్రభుత్వం కూడా విఫలం అయినదని, అందుకు తగిన విధంగా ఆలోచించడం కాని, శ్రద్ధ తీసుకోవడం గాని జరగడం లేదని మనవిచేస్తున్నాను. ఈ రోజు బీదవారికి, ధనవంతులకు మధ్య తగాదా వస్తే పోలీసులు ఎవరి తరఫున వుంటున్నారో తెలుసుకుంటే పోలీసు వ్యవస్థలో ఎటువంటి మార్పులు తీసుకురావాలో తెలుస్తుంది. ఉదాహరణకు ఒక విషయం మనవిచేస్తాను. మహబూబ్‌నగర్ జిల్లాలో మిగులు భూమి పంపకం విషయంలో పట్టాలు పొందిన పేదలు భూమిలోకి ప్రవేశించనీయకుండా చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్నవారు అడ్డుకున్నప్పుడు లా అండ్ ఆర్డర్ పేరుతో పేదవారిని భూమి వద్దకు రానీయకుండా పోలీసులు వారిని గెంటివేసిన సంఘటన సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నక్సలైట్ల సమస్యను శాస్త్రీయంగా పరిష్కరించటానికి ఒకవైపు వారి బలాన్ని అణచడం, మరోవైపు దానికి ఆస్కారమైన సమస్యలను పరిష్కరించటానికి కృషి చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ రెండు పనులు చేయటానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకున్నట్లు కన్పించడం లేదు. వీటిపై ప్రభుత్వానికి ఒక అవగాహన లేదని అనిపిస్తున్నది. నక్సలైట్ల సమస్యను కేవలం లా అండ్ ఆర్డర్ సమస్యగా చూడటం పొరబాటు, కేవలం ప్రజల సమస్యలను పరిష్కరించటానికే వారు దోపిడీలు, గృహదహనాలు జరుపుతున్నారని నేను సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. కాని ఆ అవకాశాన్ని వారు వినియోగించుకుంటున్నారు. అసలు సమస్యను పరిష్కరించకుండా వారిని అణచివేయడం సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. పీపుల్స్ వార్ గ్రూప్ వద్ద ఆధునిక ఆయుధాలు వున్నాయి. ఇటీవల రాజధానినగరంలో కూడా వారి చర్యలు ప్రారంభం కావడం మనం చూస్తున్నాము. అసలు సమస్య యొక్క లోతు పాతులను ప్రభుత్వం తెలుసుకున్నదా అని అడుగుతున్నాను. నాన్ కాంగ్రెసు పార్టీలు అధికారంలో వున్న ప్రభుత్వాలను కూలద్రోయడానికి కేంద్రంలో వున్న ప్రభుత్వం చేస్తున్న కుట్రలో ఇది ఒక భాగమేమో తెలుసుకున్నారా అని అడుగుతున్నాను. దేశ వ్యాప్తంగా వస్తున్న సంఘటనలు చూస్తే ఇటువంటి పరిశీలన జరపవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇటీవల కొన్ని సంఘటనలు మనం చూశాము. త్రిపురలో పది రోజులలో ఎన్నికలు జరుగుతాయనగా [illegible] అకస్మాత్తుగా 120 మందిని చంపడం, సైన్యం ప్రవేశించడం, దానిని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగకుండానే ఇవన్నీ జరపడం, కేవలం

పోలింగ్‌లో రిగ్గింగ్ జరపడం గాక కౌంటింగ్‌లో కూడా రిగ్గింగ్ జరిపి మూడు నాలుగు
సా. 1–00 నియోజకవర్గాల్లో ఫలితాలను తారుమారు చేయడం మనం చూశాము. టి. ఎన్. వి. ఉగ్రవాదులు ఆ విధంగా ఘోరకృత్యాలు చేస్తూ వుంటే అణచలేకపోతున్నదనే పేరుతో త్రిపురలో సైన్యాన్ని దింపిన తరువాత ఆ ఉగ్రవాదులే కేంద్రము సలహాతో యీ రోజు త్రిపురలో అక్రమంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వముతో కుమ్మక్కయి, సంఘీభావం అయిపోయి శాంతిభద్రతల సమస్య పరిష్కారము అయినట్లుగా యీ రోజు జాయింటు ప్రకటన విడుదల చేశారనేది గమనిస్తే వివిధ నాన్ కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చడానికి పన్నే కుట్రలలో యీ రకమైనటువంటి ప్రయత్నాలు చేసే దానిని ఏమైనా శాస్త్రీయంగా పరిశీలిస్తున్నారా ? అనుభవములో ఆలోచిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను. గూర్ఖా ల్యాండు పేరుతో పశ్చిమ బెంగాల్‌లో సాగించినటువంటిది–యీ పూట ఆ సమస్య పరిష్కారం కావచ్చు కాని ఒక దేశము కావాలనే పేరుతో నాలుగు లక్షలు జనాభా వున్న చిన్న ప్రాంతము 6 కోట్ల జనాభా వున్న స్టేటును సవాలు చేస్తూ వుంటే ఉగ్రవాదులతో ఏదో వచ్చిందని పై పైన అర్థం చేసుకునే సమస్య కాదు. వీటి అన్నింటి అనుభవాల నుండి, యీ రాష్ట్రములో నక్సలైటు శక్తులను అణచడానికి వీరు యింత పెద్ద ప్రయత్నం చేస్తున్నప్పటికీ, అత్యంత ఆధునికమైనటువంటి ఆయుధాలు నానాటికి వారికి సమకూరుతున్నాయంటే యిందులో ఏదైనా కుట్ర వుందేమోనని లోతుగా వెళ్లి అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేశారా ? ఆ రకమైనటువంటి పరిశోధన చేశారా అని ప్రశ్నిస్తున్నాను. ఏమైనప్పటికీ, పోలీసు వ్యవస్థ గురించి యీ ప్రభుత్వానికి ఒక పాలసీ వుందా? ఈ రాష్ట్రములో అన్యాయాలకు గురి అవుతున్న బడుగు వర్గాలకు, పేద ప్రజలకు సహాయం చేయడానికి, యీ పనులు చేయడానికి పోలీసు వుందనే అభిప్రాయం కల్పించడానికి యీ ప్రభుత్వం కృషి చేస్తున్నదా అని ప్రశ్నిస్తున్నాను. ఆ రకమైనటువంటి కృషి వున్నట్లుగా గత అనుభవం తెలియజేయడం లేదు. పోలీసు వ్యవస్థకు సంబంధించి రామచంద్రారెడ్డి కమీషను అనేక సిఫారసులను చేసింది. మిత్రులు కొన్ని ప్రస్తావన చేశారు. వాటిల్లో ఏ సిఫారసులు అమలు జరిపారో, ఏ సిఫారసులు అమలు జరుప లేదో యింతవరకు స్పష్టం చేయలేదు. ఆ సిఫారసులు ఏమి అయిపోయాయి ? వాటిల్లో వేటిని అమలు జరిపారు, వేటిని అమలు జరుప లేదనే విషయము బడ్జెటు సందర్భములో స్టేటుమెంటు యివ్వవలసిన అవసరం వుంది. ఈ సిఫారసులలో వున్న వాటికొరకు మనమందరము చాలా కాలముగా ఆందోళన చేస్తున్నప్పటికి, మరొక సారి జ్ఞాపకం చేయడానికి ఆ కమీషను అనేక సిఫారసులను చేసింది. అందులో ముఖ్యమైనటువంటిది–ఒక సిఫారసు–చట్టవిరుద్ధంగా ఆయుధాలు కలిగి వున్నవారి నుండి ఆ ఆయుధాలను వూడబెరకడం–ఏ వూరులో గొడవ జరిగితే ఆ వూరిలో వున్న బాంబులను వసూలు చేయడానికి తాత్కాలిక ప్రయత్నం చేయడం, వసూలు కాకపోతే ఎక్కడ నుండి అయినా తీసుకువచ్చి వసూలు చేశామని చెప్పడం తప్ప వాస్తవంగా చట్టవిరుద్ధమైనటువంటి ఆయుధాలను రాష్ట్ర వ్యాపితంగా వెలికి తీసే కాంపేయన్‌ను యింతవరకు పోలీసు చేయలేదు. ఆ సిఫారసును ఎందుకు అమలు చేయలేదు? ఇప్పుడు ఎక్కడి వరకు వచ్చిందంటే–యీ సభలో–అవసర

మైతే మా స్వంత ఆయుధాలతో మేమే డిఫెండు చేసుకుంటామని చెప్పేదాక—దొంగ ఆయుధాలకు మద్దత్తు వస్తున్నదని మనవి చేస్తున్నాను. అటువంటి సందర్భములో ఆ విషయాన్ని గురించి ప్రభుత్వం తీవ్రముగా ఆలోచిస్తున్నదా? రెండవది, ఫిర్యాదులు యిచ్చినప్పుడు, కంప్లేంట్సు రిజిస్టరు చేసుకునే సందర్భములో అనేక అవకతవకలు జరుగుతున్నాయి కంప్లేంటు రాగానే వున్నదివున్నట్లుగా రిజిస్టరు చేయకుండా తిరిగ్గా పోలీసు స్టేషనులో ఆలోచించి తమ ఆలోచనా విధానానికి అనుగుణంగా మార్చి రిజిస్టరు చేసే సందర్భాలు వున్నవి. అందుకని, ఎఫ్ ఐ ఆర్ ను తిరిగ్గా ఆలోచించి మార్చే పద్ధతి గాకుండా ఆ రోజుకారోజు తాను పోలీసు అధికారులకు ఏ రిపోర్టు అయితే పంపిస్తాడో దాని కాపీని కూడ కోర్టుకుపంపించడం ద్వారా యీ రకమైనటువంటి ఫిర్యాదులలో జరిగే అవకతవకలను నివారణ చేసుకోవలసిన అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నాను కస్టడీలో వుండగా చనిపోయినా, తీవ్రముగా గాయపడినా ఆటోమేటిక్‌గా న్యాయ విచారణవేయాలని ఆ కమిషను సిఫారసు చేసింది న్యాయ విచారణ గురించి ఆందోళన పడవలసిన అవసరం ఏముంది? కస్టడీలో చనిపోయినప్పుడు న్యాయ విచారణ చేయాలని యిక్కడ చర్చ జరిపి వాయిదా తీర్మానాలు యిచ్చి గొడవ చేయాలంటే, న్యాయం మీద పోలీసు వ్యవస్థ మీద నమ్మకం ఎట్లా వుంటుంది? ఈ సిఫారసును అమలు జరిపారా? అలాగే గ్రామాల్లో రెండు ముటాల మధ్యన ఘర్షణలు జరిగినప్పుడు పోలీసుల వైఖరి ఏమిటి? దాడి చేసిన వారిని డిఫెండు చేసుకున్న వారిని, యిద్దరిని కలిపి, వారి మీద కేసులు పెట్టడం, బలవంతంగా యిక మేము యీ వూరిలో వుండము లేకపోతే మా అంతట మేమే ఈ కేసును రద్దు చేసుకుంటాం అని చెప్పేదాకా వదలని సందర్భాలు వున్నాయి. డబ్బున్న వారు తప్పించుకుపోవడం, సామాన్యుడి నుండి వీలైనంత డబ్బు గుంజడం జరుగుతున్నది. ఇది చాలా అన్యాయంగా వుంది. ఎగ్రెసివ్ పార్టీని, డిఫెండు చేసుకున్న పార్టీని యిద్దరిని సమానంగా చూడడం సరికాదని ఆ కమీషన్ సిఫారసు చేసింది. ఎగ్రెసివ్ పార్టీకి తేడా చూపించాలని, పోలీసు తీసుకునే వైఖరిలో అది వుండాలని చేసినటువంటి ఆ సిఫారసును అమలు జరుపుతున్నారా? అరెస్టు చేసిన 24 గంటల్లో జ్యుడిషియల్ కస్టడీలోకి పంపించాలనేది చాలా పాత డిమాండు. అట్లా 24 గంటల్లో ఎవరిని పంపించడం లేదని నా నమ్మకం. 24 గంటల్లో పంపించాలంటే వారి నుండి సమాచారము రాబట్టడానికి అవకాశం దొరకదంటే ఈ ఆధునిక యుగములో 24 గంటల్లో సమాచారాన్ని రాబట్టడానికి నేర పరిశోధనలో నూతన పద్ధతులను వుపయోగించ వలసిన అవసరం వుంది ఎప్పుడో పురాతనకాలం నుండి వస్తున్న పద్ధతి బాగా తంతే వాడే చెబుతాడు లే అనే విధానం మారాలి ఈ విధానం మారాలి అని రామచంద్రా రెడ్డి కమీషను సిఫారసు చేసింది ఆ సిఫారస్‌ను ఏమి చేశారని అడుగుతున్నాను ఇక పోలీస్‌ను వినియోగించడములో, కేసులు రిజిస్టరు చేయడంలో, సెక్షన్స్ వ్రాయడంలో నేను ఎరిగినంతవరకు తెలుగు దేశమువారు, మీరు అనే భేదం లేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వుంటున్నట్లు నాకు అనిపిస్తున్నది బాదడమే వారి కర్తవ్యం, వారి మాట వినకపోతే అదనపు సెక్షన్స్ వ్రాయడమే వారి కర్తవ్యం ఉదాహరణకు యీ మధ్య కాలములో హోం మినిస్టరు గారికి నేను ఒక మెమొరాండమును యిచ్చాను తాడేపల్లి పోలీసు స్టేషనులో—వడ్డేశ్వరం గ్రామములో చిన్న వివాదం గురించి

ఫిర్యాదు చేయడానికి—వీరు వస్తే తప్పు ఘర్షణ జరుగుతుందని ఫిర్యాదు చేయడానికి —ఆ గ్రామ సర్పంచు, తనకు తోడు మరొకతనిని తీసుకుపోయి—ఫిర్యాదు చేస్తే, ఆ పోలీసులు వెళ్లేసరికే ఘర్షణ ప్రారంభం అయింది—తిరిగి వచ్చిన తరువాత ఆ యిద్దరి మీద 307 సెక్షను పెట్టి 1, 2 ముద్దాయిలుగా చేర్చారంటే— ఏమి అర్థం చేసుకోవాలి ? ఇటువంటి పనులుచేస్తే ఏదైనా ప్రమాదం వస్తుంది. డిసిప్లినరీ యాక్షను తీసుకుంటారు అనే భయంలేనప్పుడు, ఆ రకమైనటువంటి పనులు చేస్తారు. వారిలాగే వీరు చేస్తే ఎట్లాగా అని నా ప్రశ్న 1974వ సంవత్సరంలో శ్రీ జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు వారు గిన్నవరం కేసులో 302వ సెక్షను వేయించారు 307వ సెక్షను అయితే మర్డరు చేయడానికి ఎటెంప్ట్ చేయడం. 302వ సెక్షను అంటే మర్డరు అయిపోనటువంటిది అనుకుంటాను అప్పుడు ముఖ్యమంత్రిగారిని మార్క్సిస్టులు అంతా కలిపి కొట్టి చంపివేసారని బ్రతికి ఉండగా కేసు పెట్టించిన ఘనత ఉంది. మన రాష్ట్రంలో చాలా రికార్డులు ఉన్నాయి ఆ రికార్డులను బ్రేక్ చేయడానికి వీరు ప్రయత్నం చేస్తున్నారా ? 302 సెక్షను, అలాగే మరికొన్ని సెక్షన్లు వేయిస్తున్నారు ఆ విధంగా నేసేటటువంటి అలవాటు మాన్పించడానికి ప్రయత్నం చేయకపోతే మార్పు ఏమి ఉంటుంది, ప్రత్యేకత ఏమి ఉంటుంది ? ఈ నేరాల కేసుల సంఖ్య మనవిచేస్తాను 1981 లో 1342 హత్యలు జరిగాయి. 1982లో 1483, 1983లో 1401, 1984లో 1507 1985లో 1572, 1986లో 1560, 1987లో 1771 1981 అర్థ సంవత్సరంలో 1073 హత్యలు ఈ రాష్ట్రంలో జరిగాయి 1982 వరకు పెరిగి 1983లో టోటల్ సంఖ్యలో 82 తగ్గాయి కొత్తగా వచ్చిన ఊపులో ఇటువంటి అన్యాయాలు చేయబోకండని గట్టిగా గద్దించడం ఫలితంగా 82 తగ్గాయని అనుకుంటాను. తరువాత మళ్లీ మామూలు వాతావరణం వచ్చి ఉంటే వరుసగా అలసత్వం పెరిగింది. అవి పెరిగిపోతున్నాయి. న్యాయ పరిశోధన గురించి మనవి చేస్తాను. 1986లో 79.6 శాతం నేర పరిశోధనలో నేరస్థులు ఎవరో, నేరం ఎక్కడ జరిగిందో కనిపెట్ట గలిగారు. 1987లో 70 6 శాతానికి దిగిపోయింది. పరిశోధన మరీ ఎక్కువైపోయి ఈ నేరాలు బయట పడడం లేదనుకుంటాను. ఈ పరిశోధన గురించి 2, 3 విషయాలు చెబుతాను. దీనిలో సామాన్య ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు చెబుతాను. సత్తెనపల్లిలో టీచరుగా పని చేస్తున్న శ్రీ చంద్రశేఖర్ అనే ఆయన 19–1–1985వ తేదిన మిస్ అయ్యాడని ఒక వారం రోజుల తరువాత ఆయన భార్య రిపోర్టు చేసింది. ఇప్పుడు ఇది 1988వ సంవత్సరం. ఇంతవరకు ఆయన బ్రతికి ఉన్నాడని కాని, చనిపోయాడని కాని తేల్చడం జరుగలేదు. నేను ఈ విషయం ఈ సభలో రెండు సార్లు ప్రశ్నించడం జరిగింది. ఏమీ తేలలేదని చెప్పడం జరిగింది. పేరేచర్లలో పనిచేస్తున్నటువంటి ఒక లస్కర్ 1985 జూన్‌లో మిస్ అయినాడు. ఈ ఇద్దరు బ్రతికి ఉన్నది, చనిపోయినది తేల్చనందువల్ల వారి కుటుంబాల పోషణ చాలా తీవ్రంగా ఉంది. వారికి జీతం రాదు, పెన్షను రాదు, గ్రాట్యుయిటీ రాదు. చనిపోయారని తేలిస్తే వారి కుటుంబాలవారికి అవన్నీ వస్తాయి

అసలు వారు చనిపోయింది, బ్రతికి ఉన్నది తేల్చవలసిన బాధ్యత ఎవరిది? చనిపోయాడా, బ్రతికి ఉన్నాడా అని తేలకపోతే కనీసం బ్రతికి ఉన్నవాళ్లు చావకుండా ఉండడానికి మార్గం అయినా ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం మందపాడు ప్రెసిడెంటు శ్రీ నందం రామకృష్ణారావు గురించి ఒకొక సందర్భంలో ఇక్కడ ప్రస్తావన వచ్చింది. ఆయన చనిపోయింది లేనిది తెలియకుండానే సొసైటీలో ఉన్న సభ్యులు చచ్చేరోజు వచ్చింది. ఆ రైతులందరు రెండు సార్లు రుణ సదుపాయం కోల్పోయారు. ఈ విధంగా వ్యవసాయానికి, ఉపాధికి ఆటంకం కలిగించే చట్టాలు ఏమైనా ఉంటే వాటిని సవరించడానికి ప్రభుత్వం వేయాలని మనవి చేస్తున్నాను. వారు కొన్ని విశ్లేషణలు ఇచ్చారు. రాజకీయ తగాదాలు, రాజకీయ కక్షలు, నేరాలు ఇవన్నీ పెరగడానికి కారణాలు చెప్పారు. ఒకే సంవత్సరంలో ఎన్నికలన్నీ జరగడం, ఆ తరువాత నల్గొండ, ఖమ్మం జిల్లాలలో సి. పి. ఐ., సి. పి. ఎమ్., తగాదాలు, కొన్ని చోట్ల తెలుగు దేశం, కాంగ్రెస్ తగాదాలు—అలాగే ఏవో మరికొన్ని చెప్పారు. నేను 1, 2 విషయాలు కాంట్రడిక్టు చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో సి. పి. ఎమ్., సి. పి. ఐ. సంఘర్షణలు ఒకటి, రెండు ఉండవచ్చు. నల్గొండ జిల్లాలో వాస్తవ పరిస్థితిని కాంగ్రెస్ అఫెన్సుగా తీసుకొని ఈ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావడానికి కావలసిన పరిస్థితులను సృష్టించుకొంటున్నారు. శాంతిభద్రతల సమస్యను రాష్ట్ర వ్యాపితంగా ప్లాన్డుగా సృష్టిస్తున్నప్పుడు నల్గొండ జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగాయి. ప్రధానంగా వారు దాడిచేసి, హత్యలుచేసి మిగిలినవారిని అణచిపారవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు నల్గొండలో ఎవరి ప్రభుత్వం ఉందో తెలియడం లేదు. పొనుగోడు గ్రామంలో ఈ మధ్య కాలంలో ఒక సర్పంచి తమ్ముడిని హత్య చేసారు. పట్టపగలు భార్య, తల్లి చూస్తూ ఉండగా ఈ పోటు ఎందుకు, ఈ పోటు ఇందుకు అని వివరంగా చెప్పి మీరందరూ చూడండనిచెప్పి హత్య చేసారు. చేపలు పట్టే విషయంలో ఒక చెరువు దగ్గర వచ్చిన వివాదాన్ని పరిష్కరించడానికి వచ్చిన పోలీసువారి ఎదురుగా కాంగ్రెసువారు తమ చేతులలో చట్టవిరుద్ధంగా ఉన్నటువంటి ఆయుధాలతో—తుపాకులతో కాల్పులు జరిపితే—మా పార్టీ శాఖ కార్యదర్శికి గాయాలు తగిలాయి. ముఖ్యమైన డి. వై. ఎఫ్. ఐ. కార్యకర్తకు గాయాలు తగిలాయి. అనేక సందర్భాలు చూస్తే పోలీసు ఎఫెక్టివ్‌గా పని చేయడానికి మీరు చాలా చర్యలు తీసుకో వలసి ఉందని మనవి చేస్తున్నాను. చివరకు ఎంతవరకు వచ్చిందో మనవిచేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలో మంచాల మండల అధ్యక్షుడు మొన్న 42వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసే ఘంటమును కాంగ్రెస్‌వారు పెద్ద గుంపుగా బయలుదేరి చెదరగొట్టారు. ఆ సందర్భంలో వారు కొంతమందిని కొట్టడం జరిగింది. ఆ రకంగా వారు దేశభక్తిని ప్రదర్శించారు. ఆ సందర్భంలో పోలీసు ఎక్కడుందో తెలియలేదు. నక్సలైట్ల్సు బిజినెస్ గురించి చాలా చెబుతున్నారు. వారి బాధలు పడు తున్నవారికి మీరు ఇచ్చిన గన్‌మాన్‌ను విత్‌డ్రా చేసారు. భద్రాచలం ప్రాంతంలో సోదర శాసన సభ్యుడు శ్రీ బొజ్జి, శ్యామల వెంకటరెడ్డి, ఎలమంచిలి సీతారామయ్య, ఇంకొకరు—హిట్‌లిస్టులో ఉన్నారు. భీష్మారావును మర్డరు చేసిన సందర్భంలో అదృష్ట వశాత్తు శ్రీ బొజ్జి తప్పించుకో గలిగాడు. ఆ రోజున హత్య అయిపోవలసిందే. ఇంత

ఘాతుకాలు జరుగుతున్నటువంటి ప్రాంతంలో వారిని రాజకీయంగా ఎదిరించి నిలబడు తున్నటువంటి మా పార్టీ కార్యకర్తలను హత్యచేయడానికి బహిరంగంగా పని చేస్తూ ఉంటే వారికి ఇచ్చిన గన్‌మాన్‌ను ఉపసంహరించడంలో అర్థం ఏమిటి ? గత ఆరు మాసాలుగా అడుగుతున్నప్పటికీ వారిని ఏర్పాటు చేయడం జరుగలేదు. వారిని ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను

ఖమ్మం జిల్లాలో మా జిల్లా కమిటి కార్యాలయం మీద పోలీసులు దాడి చేయ డం జరిగింది. మా పార్టీ అనే కాదు ఏ పార్టీ కార్యాలయం అయినా సరే. ఒక రాజకీయ పార్టీ కార్యాలయం మీద అర్ధరాత్రి సెర్చిచేయడానికి ఆర్డరు లేకుండా, ఎటు వంటి ఆర్డరు లేకుండా వాడు ఉన్నాడా, వీడు ఉన్నాడా—ఆ భాషను మనం చెప్పలేము అంటూ రూరల్ సి. ఐ., ఎస్. ఐ. దాడిచేయడం జరిగింది. జైళ్ల పరిస్థితి గురించి ఒక విషయం మనవిచేస్తాను పేజ్డు మానర్‌లో వీటిని జుడిషియల్ క్రింద తీసు కుంటామని అంటున్నారు. దానికి అంచెలు పెట్టుకోవలసిన అవసరం లేదు వెంటనే సబ్ జైళ్లన్నింటినీ జుడిసియల్ కంట్రోలులోకి తీసుకొని రావాలని కోరుతున్నాను. ఈ జైళ్ల అడ్వయిజరీ కమిటీలలో ప్రజాప్రతినిధులకు స్థానం ఉండాలి జైళ్లను విజిట్‌చేసి అక్కడున్నటువంటి పరిస్థితులను గురించి వ్రాయడానికి అయినా అవకాశం ఉండాలి లేకపోతే మీరు ఎవరు ఇక్కడికి రావడానికి అని అంటున్నారు. న్యాయ శాఖ గురించి ఒక మాట మనవిచేస్తాను. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఉంది ఎప్పుడో మార్చి 31వ తేదీన సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి తీర్పునుబట్టి దీనిలో ఉన్నటువంటి వారు పనిచేయడానికి వీలులేకుండా పోయింది. మీరు ఇంకొకరిని నియమించలేదు. ఎంతో అన్యాయం జరిగిపోతున్నది 6 మాసాలు ఇలాగే ఉంటే న్యాయం ఎక్కం జరుగుతుంది అందువల్ల అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు అర్హత కలిగినటువంటి జడ్జిని వెంటనే నియమించండి నియమిస్తే ఆయన వెంటనే వెళ్లిపోవలసిన అవసరం ఉంది. ఆయన వెంటనే వెళ్ళిపోతారు ఆ రకంగా వెంటనే నియమించాలని కోరు తున్నాను.

సా 1-20 న్యాయాన్ని గురించి కొంచెం చెప్పదలచుకున్నాను. బీదవారికి యిండ్ల స్థలాల పంపిణీ విషయంలో భూములు సేకరించితే దాని మీద భూస్వాములు కోర్టులకు పోవడం వలన అక్కడ కేసులు పెండింగులో ఉంటున్నాయి ఈ కోర్టులకు ఈ కేసులు వెళ్లిన విషయంలో బీదలు ఏమనుకుంటున్నారంటే ఈత రానివాడు అరేబియా సముద్రంలోకి దూకడం ఎంతో కోర్టులకు పోయిన కేసుల మీద తీర్పులు రావడం కూడా అంతే ఈ రెండూ ఒక్కటేనని అనుకుంటున్నారు. న్యాయస్థానాలకు వెళ్లిన కేసుల విషయంలో తీర్పులు యివ్వడానికి సంవత్సరాలు పట్టడం ఏమిటి ? యిది ఏమి న్యాయం ? ప్రింటింగు విషయానికి వస్తే—1982 అసెంబ్లీ రిపోర్టులు 1988 సంవత్సరములో వస్తున్నవి. స్త్రీల సంరక్షణ విభాగం అని ఒకటి ఏర్పాటు చేశారు. దాని వలన ఎంత న్యాయం స్త్రీలకు జరుగుతున్నది ? వారికి ఎంతో అన్యాయం జరుగుతున్నది.........

చైర్మన్:— (బెల్)

శ్రీ పి వెంకటపతి:-- మీ చేత ఆపించుకోవాలనే చూస్తున్నాను. ఈ విషయాలన్ని గమనంలోకి తీసుకోండి. మూల విధానాలు, మౌలికమైన విధానాలు కరెక్టు చేయాలని పైపైన శాంతి భద్రతలు చూసి సమస్యలులేవని మీరు చెప్పడం మంచిది కాదని హెచ్చరిస్తూ పదే పదే నన్ను కూర్చోమని అధ్యక్షులు కోరుచున్నారు కాబట్టి నేను కూర్చుంటున్నాను.

శ్రీ గింగినేని వెంకటేశ్వరరావు (వినుకొండ) :- అధ్యక్షా మహాశయా, న్యాయ స్థానాల పద్దుల మీద, పోలీసు అడ్మినిస్ట్రేషను పద్దుల మీద, జస్టిస్ డిమాండ్ల మీద మాట్లాడవలసి ఉంది. ముందుగా ఉన్నటువంటి ప్రభుత్వాలు ఏవిధంగా బిల్సు,డిమాండ్సు ప్రవేశపెట్టవో అదే విధంగా వీరు కూడ ఫాలో అవుతూ వస్తున్నారు. పద్దులలో ఎక్కడా మార్పులు కనపడడం లేదు. ఈ వాళ పోలీసు డిపార్టుమెంటు చూస్తే వారు ఎవరికి రెస్పాన్సిబుల్ కాదనీ తేలిపోతూ ఉంది ఈ రోజున డిసెంట్రలై జేషను పేరుతో డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషను అంతా కూడాను పంచాయతి సమితులలోను, జిల్లా పరిషత్తుల లోను జిల్లా కలెక్టర్సుతో పారెలెల్‌గా ప్రజలకు సంబంధించి పరిపాలన అంతా ఈ 30 సంవత్సరాలు నుంచి నడుస్తూ వస్తుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మండలాలు అనే పేరుతో డిసెంట్రలైజు చేయడం జరిగింది. ప్రజాప్రతినిధులు వహించే సన్దలకు పోలీసు వారు వచ్చి కనపడడంకాని వారు బాధ్యులుగా ఉండడము కాని కనపడుతున్నదా అంటే అటువంటిదేమీ జరగడం లేదు. ఈ వాళ్ళ కాస్తో కూస్తో కనపడేది ఇది ప్రతి జిల్లా మీటింగులోను ప్రతి మండల మీటింగులోను వారు కనపడవలసిన అవసరం కలగడంతో వారు వారి ముందరే వారు చేస్తున్న అవకతవకలు, వారు చేయవలసిన సక్రమంగా విధులు నిర్వహించకుండా ఉంటే వేలెత్తి చూపడానికి గాని, ప్రజలు యిబ్బందులు తెలుసుకోవడానికి గాని ఆఫీసర్సుకు లభిస్తూ ఉంది. అట్లాంటిది పోలీసు వారికి లేదు. పోలీసు వారు అంటే అందరి కన్నా పైన ఉన్నవారము మేము టాప్ సుప్రీమ్ అనే ఫీలింగు వీరిలో ప్రధానంగా కనపడుతున్నది. కాబట్టి నేను మనవి చేసేది ఏమిటంటే పోలీసు వారిని మండల స్థాయిలో ఒక సి. ఐ. ని ప్రతి మండల పరిషత్తు మీటింగుకు హాజరు అయ్యేటట్లు చూడాలి. అదే విధంగా జిల్లాలు తీసుకున్నప్పుడు అక్కడ జిల్లా పరిషత్తు మీటింగులలో అక్కడున్నటువంటి ఎస్. పి. విధిగా మీటింగుకు ఎటెండు అయ్యేటట్లు చూడాలి. అట్లాగే యిక్కడ డి. ఐ. జి. గాని, మరొకరు గాని డిపార్టుమెంటుకు సంబంధించినటువంటి వారు యిక్కడ డిమాండ్ల మీద చర్చ జరిగే టప్పుడు వారు వచ్చి వినేటట్లుగా చూడాలి. నేను ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే ఏ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్నా, అప్రతిష్టపాలు చేయాలన్నా, పతనానికి దారి తీసే పరిస్థితులు కల్పించే మార్గాలు చేసేది ఈ పోలీసు డిపార్టుమెంటు యేనని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఏ ప్రభుత్వమైనా నాలుగురోజులు పాటు నిలబడాలి అంటే చేసేది వీరే. ఇవాల పోలీసు డిపార్టుమెంటు మీద ఎంత తక్కువగా

చెబితే అంత మంచివనే అభిప్రాయంగా ఉంది. యిటువంటి అవినీతి పనులు గాని దౌర్జన్యాలు గాని, హింస గాని నక్సలైట్లు కంటే చాలా తీవ్రంగా టెర్రరిజం లీగల్‌గా చేస్తున్నది పోలీసు వారే నని అనేక సందార్భాలలో కనపడుతున్నది పోలీసు వారి రిప్రషన్ ఎక్కడ నుంచి వచ్చిందంటే—అలనాడు బ్రిటిష్ వారు కేవలం ఇండియాలో ఉండటం కోసం వచ్చి తరువాత ఆయుధంతో వచ్చి చితకబాది భయపెట్టి లొంగదీసుకుని మన దేశాన్ని పరిపాలించారు ముస్లింలు కాలంలో ప్రజలను లొంగదీసుకుని వారు పరిపాలించారు ప్రజలను తరువాత కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత వారు ప్రజల చేత ఎన్నుకోబడినా కూడా వారు రిప్రషన్ మెథడ్స్‌తోను కోఇర్సివ్ స్టెప్స్ తీసుకుని లేనె పూసిన మాటలు ఉపయోగించి ఆ విధముగానే ఆయుధము ఉపయోగించినట్లుగా కనపడకుండా చేస్తున్నారు వీటి తేడా ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఏమీ కనిపించడం లేదు పైగా కొత్త పద్ధతులు కనుక్కున్నారు. ఆ రోజులలో రాజులుండే వారు, బ్రిటిష్ వారు ఉండేవారు ముస్లింలు ఉండేవారు. మరొకరు ఉండవచ్చు, ఎవరు ఉన్నా వారికి అనుకూలంగా రక్షక భటులు ఉండేవారు. జమీందార్ల నుంచి ఈనాటి కాంగ్రెసు ప్రభుత్వము వరకు పోలీసు వారు వారికి అనుకూలంగా ఉండి చేయవలసిన అఘాయిత్యాలు చేస్తూ ఉండేవారు. యిప్పుడు ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అవే కార్యక్రమాలు జరుగుతూ ఉన్నవి. వారి వలన కాంగ్రెస ప్రభుత్వము ఆవిధంగా నష్టపోయింది. నెల్లూరు జిల్లాలో బలమైన మంత్రిగారు ఉండేవారు. రాష్ట్రములో వారు చాలా ప్రాముఖ్యము గలవారు. ఆయన ఒక యస్. ఐ. గారికి చాలా ప్రాధాన్యత యిచ్చారు. ఆయన పేరు చెప్పకుని యస్. ఐ. చాలా దురాగతాలు చేస్తూ ఉండేవారు కేసులు పెట్టి యిష్టము వచ్చినట్లు చితకబాదుతూ ఉండేవాడు ఆఖరికి యస్. ఐ. ఉద్యోగం కూడా మాన్పించి సమితి ప్రసిడెంటు పోటీ చేయిస్తే ఓడిపోయాడు. తిరిగి ఈ మంత్రిగారు తన ప్రభుత్వ పలుకుబడిని ఉపయోగించి యస్ ఐ కి ఉద్యోగం వేయించాడు అతడు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూనే మంత్రిగారు తిరిగి ఆయన జీవితంలో యం యల్ ఏ గా గెలవకుండా ఉండేందుకు చేయవలసినంత కార్యక్రమం అంతా చేశాడు. తరువాత అతను సివలాపురానికి ట్రాన్సఫరు అయ్యాడు. ఆ గ్రామాలన్నీ తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉండేవి. అన్ని రకాల ప్రభుత్వానికి అనుకూలం అని చెబుతూ అక్కడ కావలసినంత డబ్బు వసూలు చేసుకుంటూ, చేయవలసిందంతా చేస్తూ, బూతులు తిడుతూ గ్రామాలలోని వారిని 150, 200, 320 మందిని ఈ
ప. 1-30 విధంగా అరెస్టులు చేసి వారిని కేసులలో పెట్టడం జరుగుతూంది. ఈ విధంగా చేశారు. అక్కడ నుండి ఆయనను తీసుకొని పోయి యింకొక ఊరు నర్సరావుపేటకు బదిలీ చేస్తే, అక్కడ కూడా అఘాయిత్యాలు చేశారు. పోలీసు కంట్రోలు రూముకు వేస్తే, మరల సివలాపురం వచ్చి, అక్కడ అఘాయిత్యాలు చేస్తూనే వున్నాడు. ఇందిరాగాంధీ పతనానికి ఆమె యొక్క చర్యలే కాదు, ఆమె తీసుకొన్న చర్యలపై, వాటిని అమలు చేసే పోలీసువారిని— ఏదయితే బర్త్ కంట్రోల్ అని అన్నారో, సినిమాలు వదలగానే జనాన్ని లారీలతో తీసుకొని వెళ్ళి వరుసపెట్టి కట్

చేస్తున్నారు నాయనో అని పేరు రావడంతో త్వరలో ఆమెను కూడా చంపడం జరిగింది. పోలీసు వారి చేతిలో పడిన తరువాత, మన ప్రభుత్వానికి అనుకూలంగా వుంటూనే, వారికి కావలసిన డబ్బులు వసూలు చేస్తారు. ప్రభుత్వానికి అప్రతిష్ట తెస్తారు. ఈ పోలీసు వారు కోరుతున్నది అవతలి వాళ్ల మీద కేసులు పెట్టాలి, వాళ్లందరిని ప్రెస్ చేయాలని, వాళ్ళు అణిగేలాగా వుంటేనే అప్పుడు లొంగి వుంటారనే పథకం వుంది. దాని వల్ల చాలా నష్టమని చెబుతున్నాను.

Chairman —The House is adjourned to meet again at 4 00 P M today

(The House then adjourned at 1-31 P M till 4-00 P.M.)

సభ సాయంకాలం 4—00 గం. లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## సమాచారం నిమిత్తం కోరిన అంశం

శ్రీ ఎం. వి. కృష్ణారావు, యితరుల అరెస్టు గురించి.

Sri D K Samarasimha Reddy —We have received a message just half an-hour before

Mr Speaker —Official message I wanted.

Sri D K Samarasimha Reddy —So much of machinery is at their disposal and then why did they mislead us in the morning

ఉదయం మండలి వెంకట కృష్ణారావుగారిని అరెస్టు చేసి వదిలి పెట్టాము అని చెప్పారు.

Mr Speaker —Whether it is misleading or not I will get it.

Sri D K Samarasimha Reddy —They are now being shifted to Central Jail

డాక్టర్. కె. శివ ప్రసాద రావు :—మార్నింగు గౌరవ సభ్యులు అడిగినపుడు నేను చెప్పాను. డిటేయిల్డు ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు. ప్రెలిమినరీ ఇన్‌ఫర్మేషను చెబుతాను అని. I did not want to mislead the House. డిటేయిల్డుగా చెప్పమంటే రేపు చెబుతాను అన్నాను. ఉన్నంతవరకు చెప్పమనండి అనడం జరిగింది. దాని మీదట నేను చెప్పడం జరిగింది.

Sri D. K. Samarasimha Reddy —You must come to our rescue.

Mr. Speaker —I am getting the information in another ten minutes. We are getting the information.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— వదిలేశారు అని చెప్పిన మాట వాస్తవమా, కాదా సభలో చెప్పమనండి.

Mr Speaker —I want to confirm whether it is correct or not For that I want to give some time to Government to get the information

శ్రీ డి .కె. సమరసింహారెడ్డి :— ప్రొద్దున మంత్రిగారు దీనికి జవాబు చెప్పి నప్పుడు, సభలో మరి ఇంత ఇంపార్టెంటు ఇష్యూ మేము రైయిజ్ చేశాము. How much we are agitated మీకు అర్థమయింది. మంత్రిగారికి అర్థమయింది. He must call for the file or call for the information from the Police Department

Mr Speaker —For anything you raise, the information will not be available with the Minister You must wait for the information

Sri D K Samarasimha Reddy —Once he makes a statement, he makes it with all the responsibility

Mr Speaker —What do you want me to do now?

Sri D K Samarasimha Reddy —By now, the Minister must have complete information with him It is the duty of the Minister to know about it

Mr Speaker —The Minister knows very well You need not tell him again and again

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— గవర్నమెంటు అంటే హోం మినిష్టరుగారే. కాబట్టి ఈ విషయాన్ని ఆయన ఇప్పటికే తెలుసుకుని ఉంటారు. ఆయన సమర్థులు అని నాకు విశ్వాసం తెలుసుకుని కూడా ఎవాయిడ్ చేయదలచుకుంటే ఆ జెండాను చూపి, పైన చూసి, నాకు తెలియదు అని చెబితే మేము కూర్చుంటాము. ఆయన ఈ పాటికే తెలుసుకుని ఉండాలి ఎఫెక్టివ్ మినిష్టరు అయి ఉంటే, అది చూసి మాట్లాడమనండి.

డాక్టర్ కె శివప్రసాదరావు :—అందరు అది చూసే మాట్లాడుతున్నాము మార్నింగు కూడా నేను డిటెయిల్డు ఇన్‌ఫర్మేషన్ రాలేదు అంటే ఉన్నంతవరకు చెప్పమనండి అని They have insisted me to give the information that was available at that time I have also asked the Hon'ble Speaker at that time He wanted me to give the preliminary information అన్నప్పుడు నేను చెప్పాను. డిటెయిల్డుగా చెప్పమంటే రేపు మార్నింగు చెబుతాను అని చెప్పడం కూడా జరిగింది.

శ్రీ కె. బాపిరాజు :— ఇప్పుడు 4 అయింది. ఆరు గంటల లోపల చెబుతారా? If you are not prepared to get the news, is it not the ineffectiveness of you or not?

ఆరు గంటల లోపల ఏమైంది, వారు బ్రతికి ఉన్నారా? చచ్చారా, లోపల పెట్టారా చెప్పలేక పోతె ఎట్లా?

Mr. Speaker :—I am getting the information I have taken the responsibility myself. I have asked the Secretary to get the information.

Sri D K Samarasimha Reddy —We are thankful to the Hon'ble Speaker for saying before us that we are getting the information That is a different matter altogether

Mr Speaker —This morning also I allowed you and your leader to raise the point

Sri D K Samarasimha Reddy —With your rich experience on the judicial side I would like to say just a word

ఇప్పుడు హోం మంత్రిగారు ఒక స్టేటుమెంటు చేశారు. ఏమని? వారిని అరెస్టు చేసిన మాట వాస్తవమే, రిలీజు చేశారు అని చెప్పినాక Those people were produced before the Huzurabad Munsiff Magistrate Under Section 151 and they were remanded to the Judicial custody till August 21st. Where is scope for invoking the Section? It has to be invoked against goondas, anti-social elements Do you consider M V Krishna Rao to be a goonda or an unsocial element? చెప్పండి సర్. నిన్న తీసుకపోయిన లోపల మొత్తిన నాడే తెలుస్తుంది.

Mr Speaker —It is all right Before that, I will not permit any discussions on that count in the House I must be satisfied

Sri D K Samarasimha Reddy —I am sorry to say that the Members have been insulted in this House by the Chair

## 1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు), గ్రాంట్లకొరకు అభ్యర్థనపై చర్చ

Mr Speaker —Sri G Venkateswara Rao on Demands

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు :—అధ్యక్ష మహాశయా, ఇప్పుడు పోలీసు వారు అధికార పార్టీ ప్రాటనైజ తోటి అనేక అరాచకాలు, అవినీతికరమైనటువంటి కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నారు అందుచేత వారిని ఒక కంట కనిపెట్టవలసిన అవసరం గౌరవ హోం మంత్రిగారికి ఉంది. ఎవరు అధికారంలో ఉన్న పోలీసు వారు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నాము అని చెబుతూ వారికి సంబంధించినటువంటి కొన్ని పనులు చేస్తున్నట్లుగా కనబడుతూ అవినీతి కార్యక్రమాలలో వారు పాల్గొనడం ప్రజలను హింసించడం అనేక రకాల అప్రెషన్‌కి గురి చేస్తూ ఉండడం చేస్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే—ఎప్పుడూ వారి జేబులో రెండు జెండాలు ఉంటాయి—ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ జండా ఎత్తి, వారు కూడా ఆశ్రయాలు వారికి ఇచ్చి అనేక రకాలుగా రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేసే వారు పెంచుకుంటి ఉంటారు. కాబట్టి యీ సా. 4-10
రెండు విభాగాలను చాలా కేర్‌ఫుల్‌గా హోం మినిష్టరుగారు గమనించని పక్షంలో దేశంలో ఉన్న పరిస్థితి యింకా విషమించడం, అరాచక శక్తులు యింకా ఎక్కువ కావడం జరుగుతాయి. ఇపుడు నక్సలైట్స్ ఎక్కువ అవుతున్నారు. ఆ రోజు యీదే ఎసెంబ్లీలో దాదాపు 12 సంవత్సరాల క్రితం బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెంగళరావుగారిని హోం మినిష్టరుగా పెట్టారు. ఎందుకంటే వెంగళరావుగారు చాలా గట్టివారని ఆయన నక్సలైట్సును అణగద్రొక్కుతారని ఆ ఎదపి యివ్వడం జరిగింది. ఆయన టైము లిమిటు నక్సలైట్సురు పెట్టారు. ఇదివరకు హిట్లర్ కూడా

అట్లాగే యూరప్ను తన చేతులలోనికి తీసుకున్నప్పుడు సోవియట్ యూనియన్ను 15 రోజులలో లొంగతీసుకోవడానికి 3000 విమానాలు పంపించాడు. కాని ఆయన చెప్పినట్లు చేయలేకపోయాడు. అదే విధంగా వెంగళరావుగారు కూడా చేయలేకపోయారు. ఇప్పుడు నక్సలైట్సు పెరగడానికి కారణం ఏమిటి? హోం మంత్రిగారు అయితే ఎమినెంటు డాక్టర్. ఆయన వెల్నోన్ సర్జన్. ఎమినెంటు డయాగ్నొస్టిస్ట్ ఆఫ్ ది డిసీజ్. అలానే ఎనాటమీ ఆఫ్ హ్యూమన్ నాలెడ్జిలో కరెక్టు నాలెడ్జి ఉన్నవారు. అటువంటి వారు ఎందుకు యీ నక్సలైట్సును అణచడంలో ఫెయిలు అవుతున్నారు? పోలీసుకు ఎందుకు అప్రతిష్ట వస్తున్నది? ఏదైనా నక్సలైట్సును అణచడానికి కరెక్టుగా చేయాలి గాని బస్సులు తగలపెడితే 50 మందిని అరెస్టు చేసినందువల్ల ప్రయోజనం లేదు. అట్లాగే స్టెన్ గన్స్, మెషిను గన్సు తీసుకురండి. కమాండోస్ను పంపించండి అంటే సమస్యలు పరిష్కారం కావు. ముఖ్యంగా యీ నక్సలైటు సమస్యను అవగాహన చేసుకోవాలి. ప్రభుత్వం, పోలీసులు యీ ఉద్యమాన్ని అవగాహన చేసుకొని ఆచరణలో కార్యక్రమాలు చేయాలి ప్రభుత్వానికి పోలీసు డిపార్టుమెంటుకు మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాలు తెలియాలి. మార్క్సిజము, లెనినిజము సిద్ధాంతాలను అధ్యయనం చేసి నిష్ణాతులైన మహోపాధ్యాయులు యీ నక్సలిజంను ఒప్పుకోలేదు. వారు ఇండివిడ్యువలు టెర్రరిజంను కాని, ఎనిహిలేషన్ ఆఫ్ ఇండివిడ్యువల్సు అనేది ఎవరూ ఒప్పలేదు. మార్క్స్ ఒకచోట ఏమి చెబుతారంటే "The Terrorists and the Extremists are the democrats of the Revolution, Rebellion is not an act, Revolution is an act" అని చెబుతారు. అట్లాగే ఏంగిల్సు కూడా యింకా తేటతెల్లంగా ఒకటి చెబుతూ 'The time of surprise attach of rebillions carried out by small conscious minorities at the head of unconscious masses has passed, whether it is a question of complete transformation of the social organisation, the masses themselves must also be united must themselves already have grasped what they are going in for." అట్లాగే లెనిను కూడా ఏమి చెప్పారంటే "Without working classes, all the bombs are powerless, patently useless" అని చెబుతారు. ఆ విధంగా లెనిను కాని మార్క్స్ గాని వీరు ఎవరూ కూడా యీ నక్సలిజమ్ను ఆమోదించలేదు.

"That does not mean that communists are against revolution or the organised revolution for the land reforms is actually participated by the working classes, communists will be there to lead them" ఈ నక్సలైటు మూవ్మెంటు విషయంలో ఇంటర్ప్రిటేషనలుగా కమ్యూనిస్టులు, మార్క్సిస్టులు, లెనినిస్టులు కూడా బేదాభిప్రాయాలు చెబుతారు. కాని ఏది ఏమయినా యీనక్సలైట్సు కాకపోయినా మరొకరు రౌడీగా వచ్చినా అరెస్టు గాంగ్సుగా నడవడానికి అవకాశం ఉంది. దీనికి అంతా కూడా ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఈ యొక్క వయొలెన్స్ రావడానికి కారణం పోలీసువారి హరాస్మెంటు. ప్రభుత్వం వర్కర్సు ప్రోబ్లమ్సును పరిష్కరించకపోవడం, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో వ్యతిరేకించడం డౌరి సిస్టంను పరిష్కరించడానికి వ్యతిరేకించడం వల్ల యీ నక్సలైట్లు ఉద్యమం పెరిగి నిరుద్యోగులుగా ఉన్నవారు అందులో చేరుతున్నారు. అనేక రకాలుగా యిబ్బందులు పడుతున్న యీ యువకులు ఏదో చేయాలనుకోవడం చేయలేకపోవడం వల్ల, యీ

ట్రెయిన్ హైక్ వల్ల కుటుంబాలను పోషించుకోలేక పని లేక సేవ చేస్తున్నామనే పేరుతో యీ విధంగా చేస్తున్నారు. ఇపుడు యీ ప్రభుత్వం సోషలు రిఫారమ్స్ను పెద్దగా చేయలేకపోయినా అగ్రెసివ్ మెథడ్స్ ఉపయోగించి యీ ఉద్యమాలు అణచ కూడదు. అలా చేయాలనుకుంటే యీ దేశం నుంచి యింగ్లీషు వారు వెళ్ళవలసిన అవసరం లేదు. ఈ దేశం నుంచి ముస్లింలు వెళ్ళవలసిన అవసరం లేదు. ఈ ముస్లింలయితే ఒక చేతిలో ఖురానుతో వొచ్చారు. ఇంగ్లీషువారు ఒక చేతిలో బైబిలు మరొక చేతిలో ఆయుధాలతో వచ్చారు. అయినా ఆ ఆయుధాలతో పని లేక పోయింది దేశంలో 90 శాతం ప్రజలను క్రిస్టియన్స్గా మార్చుస్తూ ఉంటే ఆపలేకపోయారు. అటువంటి పరిస్థితి ఇక్కడ కూడా ఉంది. కాబట్టి యీ నక్సలైట్స్ ప్రోబ్లంను ఏ విధంగా సాల్వు చేయాలో చూడాలి. నక్సలైట్సు సరెండరు అయ్యే పక్షంలో వారి మేలు చూస్తామని ఒకసారి అన్న ప్రభుత్వం వాగ్దానాలకు మరొకరోజు వాగ్దానానికి భిన్నంగా ఉంటుంది. అజ్ఞాతంలో 14, 15 నెలలు ఉన్నవారు ఇది బాగాలేదని ముందుకు వచ్చినా వారికి రక్షణ లేదు. ఒక వైపు నుంచి ప్రభుత్వం నుంచి వారికి రక్షణ లేదు మరొక వైపు ఉద్యమం చేస్తున్నవారు మిగతావారు వారిని ఏమి చేస్తారో అనే భయం. అట్లాగే మార్కిస్టులు, సి. పి. ఐ. వారు కలిసి నక్సలైట్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తే వారిని హరాస్ చేస్తున్నారు. వారి మీద అనేక కేసులు పెడుతున్నారు. ఇపుడు ఉన్న సమస్యను ప్రధానంగా అర్థం చేసుకొని ప్రభుత్వం నడవాలి. అట్లా కాకుండా బెల్లం పల్లిలో వరస పెట్టి కమ్యూనిస్టు పార్టీ మీద పోలీసులు పడుతున్నారు. ఈ పోలీసులకు ముఖ్యంగా ఒక ట్రెయినింగు పెట్టాలి. వారికి ఆయుధాలు ఉపయోగించడానికి థియరాటికల్ ట్రెయినింగు యిస్తున్నారు. బ్రిటీషు వారి టైములో చాలా మంచి ట్రెయినింగు యిచ్చేవారు. యాంటీ కమ్యూనిస్టు థియరీస్ మీద పోలీసులకు తెలియచెప్పడానికి ట్రెయినింగు యిచ్చేటపుడు వారు ఆరితేరిన కమ్యూనిస్టులను అందుకు ఉపయోగించి ట్రెయినింగు యిప్పించేవారు. ఇపుడు అటువంటి విధానం కరువయింది. ఈ నక్సలైట్లు హృదయపూర్వకంగా ఉద్యమాలు చేయడం లేదు. వారు ఉద్యోగం కోసం, జీవనం కోసం వారి బ్రతుకు తెరువు కోసం నక్సలైట్లుగా మారారు. కాబట్టి వారికి ఉన్న ప్రోబ్లమ్స్ ఏమిటనేవి ఆలోచించాలి. ప్రజలను కూడా విద్యావంతులను చేయాలి. నిన్నకాక మొన్న గిరిజనవాడలో గోండుల మీద యీ పోలీసు డిపార్టుమెంటువారు దాడి చేసారు. బ్రిటీషువారు ఏ విధంగా ఉన్నారో అదే విధంగా యిపుడు పోలీసు డిపార్టుమెంటు పని చేస్తున్నది. వారు భూస్వాముల వైపు, జమీందారుల వైపు ఉంటున్నారు. అట్లా కాకుండా పోలీసు వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి. అట్లా లేనందువల్ల వరంగలులో పట్టపగలే ఎస్. ఐ ను చంపితే ఏడ్చేవారు లేరు. పెద్దపల్లిలో ఎస్. ఐ. ను చంపితే పలకరించేవారు లేరు. కాగజ నగర్లో ఎస్. ఐ. ను ఇంటిలోనే చంపి పోతూ ఉంటే పట్టించుకునేవారు లేరు. ఒక రౌడీ చచ్చిపోతే తోడు వెడుతున్నారు గాని పోలీసు వారు చచ్చిపోతే తోడు ఎవరూ వెళ్ళడం లేదు. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే పోలీసువారు చేసే పనులు మంచివి కావు. Police is the embodiment of terror, police actually represent always exploiters. అవేది

ఉంది. అందువల్ల ప్రజలకు ఎక్కువగా పోలీసుల మీద సానుభూతి లేదు. అందు వల్లనే యిపుడు పెద్దాపురం పోలీసు స్టేషను మీద దాడి చేసారు. ఒకతనిని తప్పు చేస్తే దెబ్బలు కొట్టారని పోలీసు స్టేషనును తగుల పెట్టారు. కాబట్టి పోలీసు డిపార్టుమెంటులో సంస్కరణ తీసుకురావాలి. బ్రిటీషు వారి టైములో ఆ రోజులలో కాన్ట్రెస్పీ కేసులు ఎట్లాగు చేసే వారో యిపుడూ అట్లాగే చేస్తున్నారు. అరెస్టు చేసిన నాలుగు రోజులకు కూడా జుడిషియల్ ముందు హాజరు పెట్టడం లేదు అసలు చట్టంలో ఉన్నది ఏమిటంటే 24 గంటలలోగా అరెస్టు చేసిన వారిని కోర్టు ముందు హాజరు పెట్టాలని ఉంది. అసలు కేసు రిజిస్టరు చేయరు కాబట్టి కోర్టులో హాజరు చేసేది ఏముందని అనుకుంటారు. అందువల్ల యిపుడు పోలీసు వారి మీద ఆవగింజయినా గౌరవం లేదు. ప్రజలు బ్రతకవలసిన అవసరం ఉంది కాబట్టి గడుపుకు పోతున్నారు. ఇంకా ప్రజలు చాలా మంచివారు కాబట్టి అనేక రకాలైన అరాచకాలు వచ్చినా అణిగి పోతున్నాయి. కాని అది పోలీసు వారి చాకచక్యం వల్ల మాత్రంకాదు. ఇపుడు అందరూ

సా. 4-20 ఆఫీసర్లు కూడా ఎలక్టు కాబడిన బాడీ లెజిస్లేచర్‌కు రెస్పాన్సిబుల్‌గా ఉంటారు. కాని పోలీసువారు మాత్రం సూపర్ హ్యూమన్ బాడీగా వ్యవహరిస్తూ యాక్టు చేస్తున్నారు ఒక పోలీసు ఆఫీసరు ఎవరైనా రెస్పాన్సిబిలిటీ తీసుకొనడానికి వీలు ఉందా? అందువల్ల లెజిస్లేచర్లకు కూడా వారు రెస్పాన్సిబుల్ అయ్యేట్టు చేయాలని మనవి చేస్తున్నాను. మండలం లెవెల్లో లోకల్ బాడీకు సి. ఐ., జిల్లా పరిషత్‌కు ఎస్. పి, బాధ్యులుగా ఉండేట్టు, అలాగే అసెంబ్లీ సంబంధించినప్పుడు లెజిస్లేచర్‌లో ఐ, జి లాంటివారు వుంటే పోలీసుల పట్ల ప్రజలకు ఎలాంటి హేయభావం ఉందో వారు తెలుసుకొనడానికి అవకాశం ఉంటుంది అన్ని డిపార్టుమెంట్ల కంటే ప్రభుత్వానికి గౌరవం తెచ్చినా, అప్రతిష్ట తెచ్చినా పోలీసు డిపార్టుమెంటు మాత్రమే. ఈనాడు పోలీసు డిపార్ట్‌మెంట్ అంటే ఎవరికీ గౌరవం లేదు అంటే పరోక్షంగా ప్రభుత్వం పై అది రిఫ్లెక్ట్ అవుతుందన్న విషయం గమనించాలని చెపుతున్నాను. మనకు రామచంద్రారెడ్డిగారి కమీషన్ ఉంది. అట్లాగే సెంట్రల్ గవర్నమెంట్ ఒక కమీషన్‌ను వేసింది Your own Commission there staring in your face Are you prepared to approve it? You are not prepared to approve your own Commission కనీసం కమీషన్ చెప్పింది అయినా మీరు చేస్తారా అంటే ఆ పరిస్థితి లేదు. ఈవేళ మైత్రి సదస్సులను నిర్వహిస్తున్నారు, వాటి ఉద్దేశం మంచిదే. కాని దానివల్ల వచ్చే ఫలితాలు ఏమిటి? అక్కడికి ఆఫీసర్లు రావడం, ప్రజలు వచ్చి వారి బాధలు చెప్పుకోవడం జరుగుతోంది. మీరు కంప్లెయింట్ ఇవ్వండి దానికి రిసీట్ ఇస్తామని చెపుతారు. కాని జరుగుతున్నదేమిటి? కంప్లెయింట్ ఇస్తే రిసీట్ ఇస్తున్నారా? ఇవ్వడం లేదు. మీరు ఏదో చేద్దామని ఆతృతతో చేయడం తప్ప ఇంప్లిమెంటేషన్ జరగడం లేదని మనవి చేస్తున్నాను. పోలీసువారంటే రక్షక భటులు, కాని వారిని భక్షక భటులు అనేవారు, ఆ పరిస్థితి మారి ఇప్పటికైనా వారు రక్షక భటులుగా మారవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అది చేయకపోతే లాభం లేదు. ఒక్కసారే 5 కంపెనీలను దించామని, వారికి సెంట్రల్ ఇనిస్టిట్యూట్‌చేత ట్రెయినింగ్

చెప్పించాలనుకుంటున్నామని చెపితే దానివల్ల ప్రయోజనం ఉండదు. ఇప్పుడు 5 జిల్లాలలో తీవ్రమైన పరిస్థితి ఉంది. రేపు హైదరాబాదులో ఎవరు ఏమిచేసినా దిక్కులేని పరిస్థితి. ఈనాడు ఎటిస్ క్రైమ్ బ్రాంచెస్‌ను అనేకం పెట్టారు అయినప్పటికీ జరుగుతున్నది ఏమిటంటే ఏ ఊరిలో క్రైమ్ జరిగినా వెంటనే వెళ్లరు, అంతా అయిపోయిన తరువాత వెడతారు. దీనిని ప్రధానంగా చూడాలి. ఈ పోలీసు ఎకాడమీ అనేది పొలిటికల్ ఎకాడమీగా వుండాలనీ, ప్రజల మధ్యకువచ్చి వారిని అర్థం చేసుకొనడానికి పోలీసు అధికారులకు చక్కని ట్రెయినింగ్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఇక ఈనాడు లీగల్ సెల్స్ పెట్టారు. ఐ. పి సి గురించి తమకు తెలుసు. అది అన్ని వేళల్లోనూ సరిపోతుందని, మెకాలేగారు వ్రాసిన దానితో సరిపోతుందని అనుకొంటున్నాము కాని పరిస్థితులు మారాయి, ప్రజల ఆలోచనల్లో కూడా అనేక విధాలుగా మార్పులు వచ్చాయి ఇంతకు ముందుగానీ, ఈనాడు గానీ ఎవరినైనా విడిపించాలంటే వారి మీద సెక్షన్ 307 క్రింద కేసు పెడుతున్నారా, లేదా? నేరంచేసినవారిపై కేసు పెట్టకూడదనుకుంటే మాకు డైరెక్ట్ ఎవిడెన్స్ లేదంటున్నారా లేదా? ఇలాంటి పనులు జరుగుతున్నాయి. ఈనాడు ఎవరైనా ఉత్తరం వ్రాస్తే దానిని హైకోర్టు రిట్‌గా స్వీకరిస్తోంది, సుప్రీంకోర్టు కూడా రిట్‌గా స్వీకరిస్తోంది కాని పోలీసు స్టేషన్‌లో మాత్రం కంప్లెయింట్ ఇస్తే స్వీకరించే పరిస్థితిలేదు. ఎవరైనా కంప్లెయింట్ ఇవ్వడానికి వెడితే ముందు అతను ఎవరి తాలూకు మనిషో తెలుసుకొన్నాక కేసు రిజిష్టరు చేస్తున్నారు. మాకు సెక్షన్ 162 ఉంది. అది సర్వాంతర్యామి, కేసు చెడగొట్టాలన్న చెడగొట్టవచ్చు, బాగుచేయాలన్న బాగుచేయవచ్చు. ఈరోజున కూడా అలాంటివి జరుగుతున్నాయి ఎవరినైనా అరెస్టుచేస్తే అరెస్టుచేసిన 24 గంటలలోగా కోర్టులో హాజరు పరచాలి. కాని అది అన్ని చోట్లా జరగడం లేదు. ఎవరైనా చిన్న దొంగ దొరికితే నగలు అపహరించానని అతనిచేత చెప్పిస్తారు. గుంటూరునుంచి దోనకొండ దాకా, గిద్దలూరుదాకావున్న అనేక గ్రామాలలోని బంగారు దుకాణాలనుంచి పోలీసులు డబ్బు వసూలుచేస్తున్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కరప్షన్ విపరీతంగా పెరిగింది. నా నియోజకవర్గంలో 5 పోలీసు స్టేషన్లు ఉండి, ఒక సర్కిల్ వుంటే రోజూ కనీసం 15 వేల నుంచి 25 వేల రూపాయలదాకా డబ్బు కలెక్ట్‌చేయకుండా ఉండడంలేదు. ఎవరైనా దీనిని గురించి ప్రశ్నిస్తే మీ పని ఏదైనా వుంటే చెప్పండి చేస్తామంటారు వారిని ఎవరూ ఏమీచేయలేరు, ప్రభుత్వం కూడా తమపై ఆధారపడి వుందనే ధైర్యంతో వారు ఉన్నారు. మాకు మేము వున్నామని వీరు కాంగ్రెస్ వారితో కూడా చెప్పేవారు. ఇప్పుడు మీకు ఏమి చెపుతున్నారో తెలియదుకాని బయట పరిస్థితి అలాగే ఉంది. కాబట్టి దీనిని అదుపులో పెట్టవలసిన అవసరం ఉంది. ఇక లీగల్ సెల్స్ పెడుతున్నామని చెపుతున్నారు. బీదప్రజానీకానికి సహాయపడతామని చెపుతున్నారు. అందుకు 8 లక్షల రూపాయలు గ్రాంట్ చేశారు. ఈ ఆంధ్రరాష్ట్రంలో 8 లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోతుందో ఆలోచించండి. కోర్టులలో పేదవాడి తరపున వాదించడానికి ఏదో నల్లకోటు తొడుక్కొన్న అతనిని ప్లీడర్‌గా నియమిస్తారు. ఆయన పట్టించుకోడు. అందువల్ల జడ్జి గారు ముందుగానే జడ్జిమెంట్ వ్రాసి ప్లీడర్‌ను ఏదో రెండు ముక్కలు అడుగుతాడు.

అందువల్ల పేదవాడికి న్యాయసహాయం ఉచితంగా అందజేయడం అనేది ఏదో కంటి తుడుపుగా మాత్రమే జరుగుతుంది. ఏ కోర్టులో అయినా సరే ఎవరైనా పేదవారికి లీగల్ ఎయిడ్ ఇవ్వాలంటే అక్కడ ప్రాక్టీస్ చేస్తున్న పెద్ద ఎడ్వొకేట్లచేత కేసును నడిపించి అతని ఫీజును భరిస్తేనేగాని ప్రయోజనం వుండదు. ముద్దాయి తరపున ఏ లడ్వొకేటు లేకపోతే కనీసం ఆయనంతట ఆయనే జడ్జిగారిముందు ఏదో రెండు మాటలు చెప్పి తప్పించుకొనడమో లేక తక్కువ శిక్షతోబయటపడడానికైనా అవకాశం కలుగుతుంది. ఇక అట్లాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ విషయం తీసుకుంటే ఇదివరలో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ప్రభుత్వంలో వున్నవారి బావమరుదులుగాని, అల్లుళ్లో, తమ్ముళ్లో సిఫారసు చేసినవారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా, ప్రభుత్వ ప్లీడర్లుగా నియమించేవారు. ఇప్పుడు అందుకు భిన్నంగా జరుగుతోందా, ఎమినెంట్ పర్సన్స్‌ను అపాయింట్‌చేస్తున్నారా అంటే అలా జరగడం లేదు. ఈనాడు ఎవరైనా పేదవారికి కొద్దిపాటి భూమి ప్రభుత్వం ఇవ్వ దలచుకొన్నా అది ప్రభుత్వచేతిలో లేదు. అందుకు భూమిని ఎక్విజిషన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే వెంటనే భూమి యజమాని కోర్టుకు వెడతారు. రెవెన్యూ అధికారులు ఫైలును సరిగా నడపరు. పైన వుండే గవర్నమెంట్ ప్లీడరు ఎన్నడూ పట్టించుకోడు. భూస్వామికి అనుకూలంగా వెంటనే స్టేలు వస్తాయి. వీూ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ ఫెయిల్‌కావడానికి, ప్రభుత్వ దావాలు ఫెయిల్ కావడానికి ముఖ్యకారణం ప్రభుత్వం తగినంత డబ్బు ఖర్చుపెట్టకపోవడం, అడ్వొకేట్లను సరిగా బ్రీఫ్ చేయక పోవడం, ఇది పార్టీకి అనుకూలమా, కాదా అనేది చూసి పక్షపాత ధోరణితో వ్యవహరించడం వల్ల ఇలా జరుగుతోంది. ఇది ప్రభుత్వానికి, ప్రజలకూ నష్టమని మనవిచేస్తున్నాను. అట్లాగే ఈవేళ డవురీ డెత్స్ విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆడవాళ్లను హింసించడం జరుగుతోంది. రేప్‌కేసులు ఎక్కువ అవుతున్నాయి. అందువల్ల మహిళలకు స్పెషల్‌కోర్ట్స్ ఏర్పాటు చేయాలి, అదే విధంగా ప్రత్యేకంగా వుమెన్ పోలీసు ఆఫీసర్స్‌ను నియమించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇకపోతే పోలీసులకు జీతాలు పెంచి వాళ్ళ బాధ్యతా యుతంగా ప్రవర్తించేట్టు చేయవలసిన అవసరం వుంది. వారికి తగిన మేరకు జీతాలు లేక పోవడం వల్ల అవినీతి కార్యక్రమాలకు పాలుపడడం జరుగుతోంది కాబట్టి ఈ విషయం పరిశీలించాలని కోరుతున్నాను. ఇకపోతే ఎవరైనా క్రింది పోలీసు ఆఫీసర్లపై ఏమైనా ఎలిగేషన్స్ వస్తే ' అక్కడే వున్న పై ఆఫీసర్లచే విచారణ జరిపిస్తే వారు క్రింది ఆఫీసర్లను ఆదుకోవడం ఆనవాయితీగా వస్తోంది కాబట్టి అలా జరగకుండా సరైన విచారణ జరగాలంటే దూరంగా వున్న ఆఫీసర్స్‌చే విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను.

ఇట్లాగే ఈనాడు ఎ. పి. లా ఎకాడమీ ఏర్పాటుచేశారు, అందులో వున్నవారికి సామాన్య మానవుడి పట్ల ఏమైనా గౌరవంగానీ, ప్రేమగానీ ఉందా అంటే అలాంటిది కనిపించడంలేదు.

4-30 అందుచేత పీపుల్స్ గవర్నమెంట్ అని చెబుతున్నాము. ప్రజాప్రభుత్వం అని చెబుతున్నాము. ప్రజల చేత ఎలక్టు కాబడిన ప్రభుత్వం అని చెబుతున్నాము. మన 'లా' ఆఫీసర్స్ అని అన్నీ రెట్టింపు చేసే వారు కావాలి. ఏ గవర్నమెంట్ వస్తే ఏమి వుంది? వారు చెప్పిందిచేయడానికివారికి సేవచేయడానికి ఉన్నాము అని అనుకునే 'లా' ఆఫీసర్స్

పనికి రారు. అడ్వకేట్సు గవర్నమెంటు ప్లీడర్సు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా వుండే వారు కామన్ మాన్ పట్ల గౌరవం, ప్రేమ వుండే వారు కావాలి. ఇప్పుడు వున్న వ్యవస్థ ఈనాడు ఆయుధాలు పూనారంటె కారణం మనం. There are exploiters and exploited To keep the exploited under the heels, the exploiters are actually using arms కాబట్టి వాళ్లకు ఒక టెంప్టేషన్ ఇస్తూ వుంది మీరు దాన్ని మార్చడానికి, ఆ గండిని పూడ్చడానికి ఆలోచించాలి. అది విడిగా జరిగే పని కాదని మనవి చేస్తున్నాను.

జైల్స్ విషయాన్ని గురించి చూసినప్పుడు, యింగ్లీషు వారి కాలంలో ఏ జైల్స్ యిచ్చారో, అవే గోడలు, అవే బాధలు, కాకపోతే కాస్త మాంసం, ఎని చేసుకోవడానికి అవకాశం కలిగించామనే మాట తప్ప రెండవది లేదు. మనకు వున్న 'లా' అంతా యింగ్లీషు వాడి కాలం నాటిది Deterrent punishment is to deter one convict or a criminal not to do that act and the other to take lesson from this ఒకడు మనిషిని చంపినప్పుడు, వాడిని వెంటనే ఉరి తీస్తే జరిగేది ఏమిటి? పన్నుకు పన్ను, కన్నుకు కన్ను అనే సిద్ధాంతము తప్ప, 1988 లో కూడా లా మారలేదు. తతిమ్మా దేశాల్లో ఇది మారింది. మన దేశంలోనే మారలేదు. 156 సంవత్సరాల క్రితం పనికి వచ్చే లా నే నేడు కూడా వున్నది. ఈ లా లో డైరెక్టు ఎవిడెన్స్, నలుగురు అబద్దం చెబితే, ఒప్పుకుంటారు, లేకపోతే లేదు. తతిమ్మా దేశాలలో ఈ పరిస్థితి లేదు. 'డిటరెంట్' అనే మాట తీసివేసి, నేరం చేసినప్పటికి మనిషి స్వాభావికంగా మారడానికి అవకాశం ఉంటుంది కనుక, రిఫార్మేషన్‌కు అవకాశం యివ్వాలి. కన్విక్ట్ కాబడిన వ్యక్తికి కూడా వివాహం చేసుకోవడానికి విదేశాల్లో అవకాశం యిస్తున్నారు. మనం ఆదర్శంగా తీసుకుంటున్న ఇంగ్లాండ్‌లో, వెస్ట్ జర్మనీలో, అమెరికాలో కూడా ఈ విధంగా వుంది. కానీ ఈ దేశంలో అటువంటి అవకాశం లేనే లేదు, ఒకసారి కండెం అయితే, పొలిటికల్ వారిని అయినప్పటికి ఒకసారి అరెస్టు చేస్తే కన్విక్ట్స్‌గా ముద్ర పడిపోతున్నారు.

Human being is conditioned by several factors You must eradicate crime but you are trying to kill the criminal or to bring him under the heel. అది తప్పు క్రొత్త సమాజంలో వేరే విధానం గురించి ఆలోచించాలి. అందువల్ల న్యాయ స్థానాలు, న్యాయశాఖా మంత్రి కూడా ఆలోచించాలి. క్రొత్త ప్రభుత్వం వచ్చింది. దీని మీద చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. కానీ పోలీసులలో మార్పు కనబడ లేదు. పోలీసులలోనే కాదు, మీ ప్రవర్తనలో, మీ దగ్గరకు వచ్చే గ్రూపులలో కూడా మార్పు కనబడాలి. ఎవరి మీద అయినా కేసు వచ్చినప్పుడు, అతను రిఫార్మ్ కావడానికి అవకాశం యిచ్చి చూడాలి. (2) ప్రివెంటివ్‌గా ముందుగా కొన్ని స్టెప్స్ తీసుకోవాలి. నేను చూసిన ప్రతిచోటా కూడా, ఫలానా చోట మర్డర్ జరుగుతుందని, ఫలానా చోట పోట్లాటలు జరుగుతాయని ముందుగానే పోలీసులకు తెలుసు ంది, పోలీసు వారికి చెప్పినా, వారికి ముందే తెలిసినా వారు వెళ్లరు. జరిగిపోయిన తరువాత వెడతారు. కారణం ఏమిటి? అప్పుడు వారికి ప్రతిఫలం వుంటుంది. లాభం వుంటుంది. అందువల్ల ఈ విధానాన్ని

మానుకోవాలి. ప్రివెంటివ్ స్టెప్స్ చాలా అవసరం. బాంబులు ఎక్కడ చేస్తారో వారికి తెలుసు, బాంబులకు కావలసిన మెటీరియల్ నిముషాల మీద ఒకే చోట దొరుకదు. అమ్మేవారు ఎవరో, చేసేవారు ఎవరో, అన్ని పోలీసులకు తెలుసు. పోలీసులను గట్టిగా మందలించినట్లయితే, ముందుగానే చర్యలు తీసుకున్నట్లయితే ఇవంతా జరగవు. ఈనాడు ఎక్కడ చూసినా గోతాల నిండ బాంబులు కనబడుతున్నాయి. గుంటూరు జిల్లాలో ఇంతకు ముందు బాంబులు చేసేవారు కాదు. సమర్థులైన ఆఫీసర్స్‌లు పెట్టి ప్రివెంటివ్ స్టెప్స్ తీసుకుంటే ఈ పరిస్థితి అదుపులో వుంటుంది. అదే విధంగా కొన్ని కేసులలో తప్పు చేసిన వారిపట్ల దయాదాక్షిణ్యం చూపించే విధానం వుంటే, ఆ వ్యక్తి మరలా తప్పు చేయడు. ఒకసారి, క్రిమినల్‌గా 3 నెలలు జైలులో వుండి వచ్చిన వ్యక్తి, మరలా 10 సంవత్సరాల శిక్షకు రెడీగా ఉండే స్థితిలో బయటకు వస్తున్నాడు. వారిలో నేర ప్రవృత్తి యింకా పెరిగే పద్ధతిలో మీరు చేస్తున్నారు. ఇంకా రెండు నేరాలను చేద్దామనే పరిస్థితికి వారు వచ్చే విధంగా చేస్తున్నారు.

Mı Speaker —Mr Venkateswara Rao We wanted to hear something more frcm you There are three points on which you might explain in five minutes 1 What is the difference between a criminal and extremist—today's extremist" That you have not distinguished 2 If you allow the rapist to go free agair once sent out from jail, do you except him to get reformed or a murderer or criminal who are habituated to do crimes And then application of police laws is equal to haves and have nots Once this comes the acceptability of punishment is accepted by everybody Now haves are left out and have nots are being caught. If this last problem is solved. I think most of the crimes can be dealt with easily Social justice could be brought about And then the criminal, the dacoit and the extremists—they can also be dealt with accordingly The police has to be reformed first. That is most important throughout India. Any Government which has suffered is on account of the mal-administration of the police No reformation, because the existing police system was brought into existence by the Britishers to keep their monopolistic rule and afterwards number of Commissions were appointed Central and State Commissions and no change is brought absolutely Now a Sub-Inspector of Police is more powerful than the Prime Minister of India Once he exercises those powers, the superior officer does not have supervision properly. The Nation cannot think of anything other than the oppression. These are the points, and if you can suggest some way, some day some sanity prevails and this country may be brought out of all the maladies

Sri Gangineni Venkateswara Rao —Regarding extremist, he has got actually . . ....

Mr Speaker —You are again attaching him to some social type of upliftment That is not happening This extremist is not at all helping the poor man. On the other hand. he is troubling the poor man whenever he is operating That is why, this disease has to be curbed properly and that has to be eliminated For social evils and social maladies there are philosophies which the Government have accepted earlier and the Government should implement the social reforms Do not talk on Police and Government responsibility .. .... The police has to function on certain things and

whether they are functioning properly or not has to be seen first Social reforms are a must and there are no alternatives While looking at those things, what is happeniny is you are giving a certificate to the man who is oppressor.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, చిన్న విషయం మనవి చేస్తాను. మీ భావాలకు నేను స్పందించి, ఒక్క నిముషం మాట్లాడాలనుకుంటున్నాను. మీ భావాలు విన్న తరువాత నాకు ఒక కోరిక కలిగింది. ఎప్పుడయినా, పోలీసు వారి మీద, క్రిమినల్స్ మీద, ఈ అసెంబ్లీలో మీ ఉపన్యాసం వినిపిస్తే చాలా బాగుంటుంది.

Mr Speaker —I will organise a Seminar outside the House and certainly I will express my views

Sri Ganginени Venkateswara Rao —Thank you very much I thank you profoundly for your views The pity is the police are taken for licenced criminals That is the pity We must have police in any State and it is a necessary evil But they must be changed That is number one Regarding the extremists, they are under the garb of some colour i e, they say they are also socialists though they are not socialists and that is how we have to attack them We have to educate the people and the problems which they say, they would solve, we have to see that they are solved and they will be actually secluded and eliminated from the people If they are eliminated from the main-stream of the people, they cannot stand They cannot come and stay in the open street In America, I cannot say about this Communism because every one is happy—most of them. Crime is there but not in this way

Regarding a criminal, a criminal is a criminal out and out to do some wrong act He also has got to be reformed. Because he has no money he has got to depend upon So, we must see that he is employed and see that he gets a fixed job, some fixed income He will then get reformed Most of the people will get reformed No prostitute wants to sleep with several people every day No woman wants But they are forced and we are satisfied by giving some fine or some punishment and our job is over

That is how the State is feeling and that is not the rorrect way చిన మల్లయ్య గారి కారుకు యాక్సిడెంట్ జరిగింది తప్పు లారీ డ్రైవరుదే లారీ డ్రైవరు మీద రిపోర్టు యిచ్చినా, చర్య తీసుకోలేదు. ఎందుకంటే, సంబంధిత పోలీసుల చెయ్యి తడిపి నందువల్ల కరీంనగర్ జిల్లాలో తణికెళ్ల విజయలక్ష్మి అనే అమ్మాయిని భర్త యింటి నుండి వెళ్లగొట్టడం జరిగింది వెళ్లగొట్టాడో, చంపాడో తెలీదు. కానీ ఆ అమ్మాయి రెండు సంవత్సరాలుగా కనపడడం లేదు. అతడు రెండవ వివాహం చేసుకున్నాడు అనేక సార్లు పెద్దలు ఎందరు చెప్పినా చర్య తీసుకోవడం జరుగలేదు. అదే విధంగా మద్ది మండలంలో గూండాలకు అనుకూలంగా ఫైరింగ్ జరిగింది. ఒకడు చనిపోయాడు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిందని కోరినా యింత వరకు వేయలేదు. సా: 4-
అడిగారని అక్కడ ఉండే కమ్యూనిస్టుల మీద మా పార్టీ అయిన సి. పి. ఐ. వారి మీద ఫాల్స్ కేసులు పెట్టి అరెస్టు చేసి లాకప్‌లో పెట్టారు. వారిని వదలి పెట్టమన్నా వదలిపెట్టలేదు. వారం రోజుల నుంచి అలాగే ఉంది. అలాగే బెల్లంపల్లి టౌన్‌లో లాకప్

డెత్స్. ఒక కోల్ మైనర్‌ని లాకప్‌లో పెట్టి కొడితే వాడు చచ్చిపోయాడు ఒక స్టూడెంట్‌ని కొడితే వాడూ చచ్చిపోయాడు, జుడిషియల్ ఎంక్వయిరీ వేయుమని అక్కడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు అడిగితే వారి మీద కేసు పెట్టారు. తాండూరు పోలీస్ స్టేషన్‌లో ఓడిపోయిన, గెలిచిన సర్పంచ్‌లు కొట్లాడుకున్నారని వారి మీద కేసులు పెట్టారు అది అన్యాయమని చెప్పినా దిక్కులేదు. పోలీసు వారికి ఎవరి మీద దయ దాక్షిణ్యాలు ఉండ ఎనడానికి చెపుతున్నాను. తాండూరు పోలీసు స్టేషన్‌లో ఒక స్వీపర్ ఉంటే వాడు ఎదురు మాట్లాడాడని వాడిని లాకప్‌లో పెట్టి వాడు చచ్చిపోయేటట్లు చేశారు.

There is no humanism in the Police They must be filled with milk of kindness. We expect an ounce of milk of kindness in them at least from this Budget session onwards under the leadership of the Home Minister.

మిస్టర్ స్పీకర్ : ఇది మనకు ఒక అవకాశం. అసెంబ్లీలో ఎం ఎల్. ఏస్ ఏమి మాట్లాడుతున్నారు పొలిటికల్ పరిస్థితి ఏమిటి. క్రిమినల్స్ గురించి వారి అభిప్రాయాలు ఏమిటి, మన ఎటువంటి సలహాలు ఇస్తున్నారు వారికి, పోలీసులు తమ భాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తున్నారా లేదా, సోషల్‌గా రిఫార్మేషన్ వస్తేనే మేము ఎఫక్టివ్‌గా ఉంటాము లేకపోతే కాదు అని అంటున్నారు. ఇంపిరియలిస్టిక్ రూల్ నుంచి ఈ పద్దతి ఉంది. దానిని వారు కొత్తగా ఏడ్ చేసుకుంటున్నారు పని చేయలేక సోషల్ రిఫారమ్స్ కావాలి. పోలీసు స్టేషన్‌కి వచ్చి ఒక రిపోర్టు యిచ్చాక తక్షణమే రిసీట్ ఇవ్వవలసి వస్తుంది. తరువాత ప్రాపర్‌గా ఇన్వెస్టిగేట్ చేసి క్రిమినల్స్‌ని పట్టుకొని, ఎవిడెన్స్ ప్రొడ్యూస్ చేసి శిక్ష పడేలా చూడాలి ఇది చాలా తరచు అయిపోయింది.

It is a rarity. It is not of any person or individual, but the system is like that It requires lot of reforms There is a provision in the Rules itself The Speaker may by himself or on a point being raised or on a request made by a member, address the House at any time on a matter under consideration in the House with a view to aid members in their deliberations and such expression of views shall not be taken to be in the nature of a decision, but expression of opinion as an individual and not the directions given by the Speaker At particular times, it is required We are not sitting here mechanically doing chit-chatting. We have to make this House very effective If the House is not effective, democracy fails Unless the complaints are heard here and rectified immediately చూస్తాము, చేస్తాము, పరిశీలిస్తాము, ఆలోచిస్తాము అంటే There is a limit to it Particular time has to be given. We have to act upon it పరిశీలించడం సరిపోకుంటే democracy fails Whatever you say here becomes an authority outside The Police department has to deal with the criminals సోషల్ రిఫారమ్స్ అని మాట్లాడుతున్నాము. అక్కడ క్రయిమ్స్ జరిగింది. He is collecting the mamools and deliberately squeezing the people He is not distinguishing the rich and the poor ఇన్‌ఫార్మర్ మీదే జరుగుతోంది. చేతులు, కాళ్లు కట్టివేయడం జరుగుతోంది. సంఘం చూస్తూ కూర్చుంటే, అసెంబ్లి అనుకుంటే ఇది నిష్ప్రయోజనం

It should be very effective We want the law and ord to be maintained and only then the society can peacefully have its say.

శ్రీ ఎ. నరేంద్ర : ఒకరోజు మీ ఇన్‌వాల్వ్‌మెంటుతో దీని మీద చర్చ అనుమతించాలి

శ్రీ మహమ్మద్ జాని : మీ అభిప్రాయలు ఇప్పుడె చెబితే బాగుంటుంది.

శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు : క్రింద గవర్నమెంటు ... .

Mr Speaker —It is no reflection on the Police Department or anybody. These are the views This House has to be very effective The Police must hear carefully and act upon it చెప్పుకుంటే మంత్రి గారి ... చెప్పుకోండని పోలీసు స్టేషన్‌లో అంటే .. .

Whenever a respectable person, even a poor man, ...es, he must be given all respect At the same time, it must be effective He never opens the books and reads He only shows the danda Nowhere it is said "use danda" From where does it come? ఇది మనం ప్రతి... ... డిస్కస్ చేసికోవడం, లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడడం ని... అవుతుంది. దీనికి ఎఫెక్టివ్‌గా— Government has to act because we are socially oriented and because there is a social approach These who are not implementing the laws correctly, they have to be dealt with properly Ultimately, we get what we deserve After all, they are from us They have not come from the heavens.

Dr K. Sivaprasada Rao —We welcome your views We respect them. But, the job of the police is controversial

Mr Speaker —The only answer to the Hon Home Minister is .. .

Sri A Narendra —At least he is not police

Dr K Siva Prasada Rao —I have to represent their difficulties

Sri Ch Vidyasagar Rao.—Sri Chakravarti Rajagopala Chary wrote a book on culture ఆ పుస్తకములో నాగరిక సమాజానికి రెండు ...లు– ఒకటి సంస్కృతి ఇంకోటి చట్టం. నాగరిక సమాజాన్ని మనం ఇంకా చేరుకోలేదు. ... చట్టం పని చేయాలి. సంస్కృతి సంస్కృతి పని చేయాలి Reform are different and law is different

Mr Speaker —That is exactly what I say If laws are implemented impartially

Sri H B. Narse Gowd —Not Acts, only men in the society have to be changed

Sri Goginem Venkateshwar Rao —Sir, with your indulgence, I will add one more sentence regarding Government Pleader The Government is always supreme. డిస్ట్రిక్ట్ లెవెల్ అన్నప్పుడు పొలిటికల్ పార్టీలతో ఒక ...నల్‌గా పెట్టాలి. గవర్నమెంట్ ఫైనల్‌గా డిసైడ్ చేయవచ్చు. రిగార్డింగ్ గవర్నమెంట్ ప్లీడర్స్, ఎ. పి. పి. గ్రేడ్ 1, 2 అంతవరకు చేయడానికి వీలు ఉంది. అలానే స్టేట్ లెవెల్లో హైకోర్టు

వెల్‌కు ఆల్ పార్టీస్‌తో ఒక కమిటీ లెజిస్లేటర్స్‌తో ఏర్పడి ఆ పేనల్ ఇచ్చిన పక్షంలో ారి అభిప్రాయాలు చెప్పిన తరువాత గవర్నమెంట్‌కు డెసిషన్ వుంటుంది అది కాదనము. గార్డింగ్ రిఫారమ్స్ కేసులు రాగానే అదికూడా ఒక కమిటి ముందు పొలిటికల్ పార్టీస్‌తో ాడిన కమిటి ముందుపెట్టి వాటిని ఇంటర్‌వ్యూ చేసి వాడు బాగుపడే దానికి వీలవు ంందా అనేది చూడాలి. ఈ వేళ కేవలం పోలీసు వారు హార్డ్ క్రిమినల్స్ అవతల వాడు ిక్ష పడితే శిక్ష చాలదు అనడం జరుగుతోంది. శిక్ష పడని వారు చాలా మంది ఉన్నారు. మాయకులకే ఎక్కువ శిక్ష పడడానికి అవకాశం ఉంది. ఈ ప్రజంట్ పొజిషన్‌లో నేను 15 ఏళ్ళ అనుభవంతో చూసినది చెప్తున్నాను. అమాయకులనే ఎక్కువ మందిని జైళ ి పంపిస్తున్నాము. You cannot come across Tata being convicted, Birla being convicted or some big industrialist being convicted We do not come across any feudalist or any industrialist being convicted అందుచేత అది జరిగే ని కాదు.

మిస్టర్ స్పీకర్ . ఈ వ్యవస్థ ఉంది 40 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత ఇది శ్నించుకుంటున్నారు. తాతాన్‌కు గాని, బిర్లాన్‌కు గాని శిక్ష పడడం లేదు అంటున్నారు ాపారిచుస్ డ్రగ్స్ అన్నప్పుడు మర్డర్ కన్నా ఎక్కువ. దాని గురించి శిక్షలు పడడం ేదు. అంటే మరి మనం ఈ డిబేట్స్ చేసుకోవడం — దాని యొక్క సారాంశం ఏమిటి? అల్టిమేట్ రిజల్ట్స్ ఏమిటి?

(ఇంటరప్షన్)

ిరాజ్ కాకపోతే ఏమిటి? దానికోసం హవుస్ మీాద రిఫ్లక్షన్ కాదు. just because I am in a mood to say something . .

ఈ అటెండెన్స్ తక్కువ అవడం కూడా హోమ్ డిపార్ట్‌మెంట్ చర్చలలో ాల్గొంటే ఫలితం రాదేమో అనుకొని బహుశా మెంబర్సు కూడా చాలా తక్కువగా ఉన్నారు. They should have been more serious about the matter ప్రతిరోజు 304 క్రింద మర్డర్ జరిగిందని క్వెశ్చన్ రావడం జరుగుతూ ఉంది. ంఘాన్ని మనము ఇన్‌వాల్వ్ చేయడం లేదు. చట్టాన్ని ఇన్‌వాల్వ్ చేయడం లేదు, ఇండివిడ్యుయల్స్‌ను ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. వ్యక్తులను ఇన్‌వాల్వ్ చేస్తున్నాము అది మార్చే దానికి అసలు సంఘానికి ఉపయోగపడేది ఏమిటి? ఈ ఇన్‌స్టిట్యూషన్‌ను సరిగా ఉపయోగించుకోవడం లేదు—This is very effective ఇనెఫెక్టివ్ కాదు. డిబేట్స్ వరకే

సా. 4–50 పరిమితం అయి లాభం లేదు. కాబట్టి దీనిని బాగా మనం పటిష్టంగా ఉపయోగించు కోవాలి అంటే దీనినిగురించి సలహాలు కావాలి గవర్నమెంటు ఏ పార్టీ గాని దీనిని గురించి మనం సీరియస్‌గా ఆలోచించాలి. వెంకటపతిగారు చెబుతూనే ఉంటారు. ఆవేశంతో ఇది కాలేదు, అది కాలేదని. వారికి కూడా ఆవేశం ఉంది. అదే మరి. కాని దానికి ఫలితాలు లేవు.

(ఇంటరప్షను)

శ్రీ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి :— జుడిషియరీ అదీ ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :— జుడిషియరీ ఒక్కటే కాదు. మనం కూడా చేయవలసి చాలా ఉన్నాయి. ఎవిడెన్సు ప్రొడ్యూసు చేయకుండా జుడిషియరీ ఏమి చేస్తుం వాటికి కళ్లు ఉండవు. చెవులు మాత్రమే ఉంటాయి. ఎవిడెన్సు ఉన్నా గాని పి. 162 స్టేటుమెంటులోనే సక్రమంగా వ్రాయకపోతే టు ది కాటిస్ ఫాక్షన్ ఆఫ్ జడ్జి కాబట్టి ఎసంబ్లీలోనే మోడ్ ఆఫ్ డిస్కషన్ మనం చేంజి చేయాలి. మీది ఒ మాను ఇండివిడ్యువల్ ఎప్రోచ్‌గా ఉంటుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— కొంత మంది ఇండివిడ్యువల్సు కూడా అధికారాన్ని చా పొరబాట్లు చేస్తారు కాబట్టి. దానిని కూడా హైలైటుకి తీసుకు రావలసిన అవసరం ఒక్కొక్క సారి ఏర్పడుతుంది. అధ్యక్షా, తమరు ఈ రోజు చాలా నవ్వు ముఖంతో సంతోషమైన మనస్సుతో ఆ సందర్భంగా ఆ పరిస్థితులలో నన్ను పిలవడం నా ఆనందముగా ఉంది అధ్యక్షా. మరి మీరు వెంటనే గంట కొట్టరని భావిస్తూ——

మిస్టర్ స్పీకర్ :— అసలు 20 నిమిషాలు, సరే మీకు 25 నిమిషా ఇస్తాను. 5 నిమిషాలు ఎక్స్‌ట్రా.

శ్రీ ఎ. నరేంద్ర :— సరే చూస్తాను. పరిస్థితిని బట్టి తమరిని యాచి తమరు కనికరించకపోతారా? తరువాత, అధ్యక్షా, ఈ రోజున తీసుకున్నటువంటి డిమాండ్సులో అతి ప్రధానమైనటువంటిది ముఖ్యమైనటువంటిది రాష్ట్ర గౌరవా సంపాదించి పెట్టే ఒక డిపార్టుమెంటుకి సంబంధించిన వంటి డిమాండు మీద డిస్కస్ చేస్తున్నాము. హోం డిపార్టుమెంటు అనేటటువంటిది అతి కీలకమైన వంటిది ఇది ఎంత పటిష్టముగా, ఎంత హుందాగా ఉంటుందో దాని మీద ఆధార మన రాష్ట్రం యొక్క గౌరవం కూడా ఉంటుందని మనవి చేస్తున్నాను. కాని దు దృష్ట వశాత్తు, నాకు చెప్పక తప్పదు. ఆ డిపార్టుమెంటులో ఉన్నటువంటి వ్యక్తులు అనండి లేకపోతే దాని యొక్క స్వరూపము అనండి ఏ విధంగా తయారయిపోయిందంటే సమాజానికి దూరముగా ఉండేటటువంటి వ్యక్తుల సమూహము అనేటటువంటి ఒక అభిప్రాయం కలుగుతూ ఉంది. మామూలుగా సమాజంలో కూడా వీళ్లు కూడా ఒక అంగము వాళ్లు కూడా ఒక భాగము అనేటటువంటి భావన లుప్తము అయిపోయింది. సమాజంలో వీళ్లు కూడా ఒకరు అనేటటువంటి భావనాన్ని తీసుకురావడానికి మనం మార్పులు అనేకమైనటువంటివి రావలసినటువంటి అవసరం ఉన్నది. అనేక మంది అనేక విధాలుగా సలహాలు ఇచ్చినా దానిని పట్టించుకోకపోవడం అనేటటువంటిది మామూలు పద్ధతినే ఆ వ్యవస్థ కొనసాగిడం అనేటటువంటిది నిజంగా ఈ రోజున విచార పడవలసి వస్తున్నది. అయితే మన రాష్ట్రం వరకు పరిస్థితులు కనుక చూసినట్లయితే రోజు రోజుకి అనేక విధాల దౌర్జన్యాలు, అత్యాచారాలు, ఆగడాలు పెరిగి పోతూ ఉన్నాయి. దహన కాండలు పెరిగి పోతూ ఉన్నాయి. మర్డర్సు పెరిగిపోతూ ఉన్నాయి. మీరు ఇచ్చిన లెక్కల ప్రకారమే అనేకమైనటువంటి 1983 నుంచి ఇప్పటి దాకా చూసుకున్నట్లయితే పెరుగుతూనే ఉన్నటువంటి సంఖ్యనే చెబుతూ ఉన్నారు.

దీనికి కారణం కూడా కనుక్కోవలసినటువంటి అవసరం ఉన్నది. ఈ రోజున ఇది ఈ విధంగా పెరగడానికి కారణం పోలీసులకు కూడా పోలీసులలో ఉన్నటువంటి అధికారులు కూడా దీనికి బాధ్యులే అని అనుకోక మనం ఉండలేము అనుకోవలసి వస్తున్నది. ఈ రోజున ఎక్స్ట్రీమిస్టుల యొక్క సమస్యను చూసినట్లయితే తమరే తెల్పుతున్నారు అనేక విధాలుగా దోపిడీలు జరిగినాయని, హత్యలు జరిగినాయని మామూలు వాళ్ళ ద్వారానే కాకుండా వారు పోలీసులను మనుష్యులను మామూలు, మనుష్యులను హత్య చేసినటువంటి సంఖ్య దాదాపుగా చూసినట్లయితే 110 మందిని ఇప్పటి వరకు వారు పోలీసులతో కూడా కలుపుకొని హత్య చేశారు. అందులో 77 మంది పోలీసులే అని చెబుతూ ఉన్నారు. అధ్యక్షా, ఈ విధంగా ఎక్స్ట్రీమిస్టుల యొక్క సమస్య ఎందుకు పెరిగిపోతూ ఉన్నది అని అడిగితే ప్రభుత్వము మాటికి మాటికి ఒక విషయాన్ని ప్రకటిస్తూ ఉంటుంది. అది నక్సలైట్లు—పరోక్ష—కార్యము కోల్పోయి వాళ్ళు ఇలా వ్యవహరిస్తున్నారు అని మీరే అనేక సార్లు గంభీరముగా ప్రకటనలు చేయడం జరుగుతూ ఉంది. ఇది వాస్తవమా అనేటటువంటిది కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. మీరు ప్రకటిస్తున్న రోజుకి ఒక బస్సు కాలిపోతున్నది. ప్రభుత్వ ఆఫీసులు తగులబడి పోతున్నాయి. రైల్వే స్టేషనులు దగ్ధం అయిపోతున్నాయి. దీనికి కారణం ఏమిటి అనేటటువంటిది ఆలోచించే పరిస్థితి లేదు. చివరికి వస్తే ఈ మధ్యనే ఐ. ఎ. ఎస్. ఆఫీసర్స్‌ను బంధించడం జరిగింది. ఐ. ఎ. ఎస్ ఆఫీసర్లను బంధించి పట్టుకున్నటువంటి నక్సలైట్లను విడిపించుకోవడం జరిగింది. ఏమి చేశాము. కేసులను కొన్ని షరతుల మీద మనం వదిలి వేశాము. కలెక్టరుగారి రిపోర్టు వచ్చిన తరువాత దీనిని గురించి చర్చిస్తాము అన్నారు. ఏది కలెక్టరుగారి రిపోర్టు? ఏదైనా రిపోర్టు దీని మీద వచ్చిందా? అది ఎవరికి తెలియదు. ఏమి చర్య తీసుకున్నాము అనేటటువంటిది తెలియదు. ఈ విధంగా పరిస్థితి దిగజారిపోతున్నటు వంటిది కూడా ఉంటూ ఉన్నది. మనం మన ఆఫీసర్లను కూడా కాపాడుకోలేని పరిస్థితి ఉంది. దీనికి చాలా సీరియస్‌గా ఆలోచించవలసినటువంటి అవసరం ఉంది. మరి ఈ వర్గానికి సంబంధించినటువంటి కొండపల్లి సీతారామయ్యగారు పరారి అయిపోతే ఇంతవరకు ఆచూకి తెలుసుకోలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. ఏమి కారణం? ఆచూకి తెలిస్తే అరెస్టు ఎందుకు చేయలేదు?

మిస్టర్ స్పీకర్ :— డిపార్టుమెంటు అనండి, ప్రభుత్వము కాదు. ఇప్పుడు డిమాండ్సు మీద జరుగుతోంది. డిపార్టుమెంటు అనండి.

శ్రీ ఏ. నరేంద్ర :— డిపార్టుమెంటు కూడా ప్రభుత్వంలో భాగమే కదా. తప్పు లేదు. అయితే ఈ విధంగా పరిస్థితి అనేటటువంటిది ఎక్స్ట్రీమిస్టులలో జరుగుతు ఉన్నది. మనం ప్రొద్దున లేస్తే చూస్తూ ఉన్నాము. ఆ కార్నరులో ఒక బస్సు దగ్ధము అయిపోయింది, సిటీ కార్నరులో అయింది, ఆ ఊరిలో అయింది, ఈ ఊరిలో అయింది, ఇంతవరకు అసలు కాలిపోటువంటి బస్సులు ఎన్ని అనేది సంఖ్య కూడా మన తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ఇదే పరిస్థితి కొనసాగితే మన చైర్మన్‌గారు అది

నటువంటి, మన మధ్యలో ఉండి పోయినటువంటి చైర్మన్‌గారు ఆరేటి కోటయ్యగారు ఉన్నంతకాలము ఎంతైతే ఉంటుందో ఆ కాలములో ఆ టైములో ఉన్న బస్సులు కూడా పోతాయి అధ్యక్షా. మరి ఆయనగారు వెళ్లి అమెరికన్స్‌తో డబ్బు తీసుకుని వచ్చి మళ్లీ బస్సులు ఏర్పాటు చేస్తారో ఏమి చేస్తారో తెలియదు గాని పరిస్థితి ఇట్లా ఉంది. అధ్యక్షా, ఈ విధంగా పరిస్థితి దిగజారిపోతూ ఉంటే మీ డిపార్టుమెంటు ఏమిటి కంట్రోలు చేస్తున్నది దీనికి అవసరమైనటువంటి రిజల్యూషన్ ఏమైనా నక్సలైట్లను అరి కట్టడం కోసం అనేక విధాల చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వాహనాలను పెంచాము అన్నారు. అధికారులను పెంచాము అన్నారు చూస్తే ఇక్కడ విచిత్రంగా ఉంటుంది. ప్రభుత్వ ప్రకటనలు డిపార్టుమెంటు ప్రకటనలు మన హోం మంత్రిగారి ప్రకటనలు కూడా ఏవిధంగా ఉన్నాయి అంటే నక్సలైట్ల కోసం ఒక సెల్‌నుఏంటి నక్సలైటు సెల్ పెట్టారు. ఆ సెల్‌లో పని చేస్తున్నటువంటి ఎవరైతే ఆఫీసర్సు ఉన్నారో వాళ్లకు ఉండడానికి స్థలము లేదు. వండుకోడానికి ఏ విధమైనటువంటి సదుపాయము లేదు. ఆఖరికి ఏదైనా వండుకుని తినాలి అంటే కూడా కట్టెలకు అడవిలోకి వెళ్లి కొట్టుకుని వచ్చి తినాల్సిన పరిస్థితి ఉంది. ఈ విధంగా వాళ్లను మీరు ఏదో ఇచ్చేసినాము, మీరు పొండి అని చెప్పేసి పంపించారు గాని వాళ్ళ ఏమి చేయాలి? అందులో వాళ్లకు కావలసినటువంటి తరిఫీదును ఇచ్చి వాళ్లకి కావలసినటువంటి ఏదైనా ఏర్పాట్లు చేసి అన్ని విధాలుగా వారికి కావలసిన వాహనాలు ఇచ్చి రాకపోకల సౌకర్యాలు చేసి ఏదైనా ధైర్యము చేసి అధునాతన మైనటువంటి ఆయుధాలను ఇచ్చి చేయవలసిన అవసరం ఉంది. కాని అది ఏమీ లేదు. ఒక సెల్ మాత్రము ఏర్పాటు చేశాము అంటున్నారు. అట్లాగే చేస్తున్నాము అధ్యక్షా మన రాష్ట్రంలో స్త్రీల పైన అనేకమైనటువంటి అత్యాచారాలు జరుగుతున్నాయి. దాని పైన చర్చకు రెండు గంటలు అనుమతించారు. అది రేపో ఎల్లుండో రాబోతోంది. దాని వివరాల జోలికి వెళ్లడం లేదు. కాని మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆంధ్ర సా. 5–00
ప్రజానీకానికి ఒక విశ్వాసాన్ని ఇచ్చాము. ఆంధ్ర ప్రజానీకానికి ఒక విశ్వాసాన్ని కలుగ జేసి ఈ రాష్ట్రంలో ఇక మీదట స్త్రీలపైన అత్యాచారాలు జరగకుండా అరికడతామని అన్నారు. కానీ మన దగ్గర అత్యాచారాలను అరికట్టలేని పరిస్థితి వస్తున్నది. రేప్‌లు జరుగుతున్నాయి. అట్లాగే డౌరీ కేసులు గాని ఇంకా ఇతరత్రా జరిగేకేసులు రోజు రోజు కూ పెరిగిపోతున్నాయి. మనం కూడా ఒక కమీషన్ వేశాము. రామచంద్రా రెడ్డి గారితో ఏక వ్యక్తి కమీషన్ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వేసింది. రామచంద్రా రెడ్డి గారు ఇచ్చిన భాగాలను గానీ, ఏ అంశాలను గానీ పరిశీలించి మీరు తీసుకొన్నారో ఎవరికి తెలియదు. వారు ఇచ్చిన రిపోర్టు సభ ముందు పెట్టారు. కాని ఆ రిపోర్టులోని అంశాలను ఇంతవరకూ తీసుకోలేదు. అంత డబ్బు ఖర్చు పెట్టి ఎందుకు వేయ వలసి వచ్చింది? మార్పులు తీసుకు రావడానికి ప్రయత్నం చేసి వ్రాసారో దానిలో ఒక్క అంశాన్ని కూడా చేపట్టలేదంటే శోచనీయం మరొకటి లేదు. పోలీసు వ్యవస్థను సరిచేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలి. పోలీసులలో అనేక మంది ఇన్‌ఫార్మర్స్ ఉన్నారనీ, లేదా పోలీసులకే గజదొంగలతో సంబంధాలున్నాయనీ వింటూ వచ్చాము. ఈ మధ్యనే పోలీసులలో భీమ్నా అనే అతను తన ఆయుధంతో పారిపోవడంతో దాని

మీాద అనేక వివాదాలు జరిగాయి. ఈ పోలీసులలో ఒక విధంగా నైతిక విలువలు లేని వ్యక్తులను అక్కడ పెట్టుకోవడం జరుగుతోంది. వాళ్ల మీాద ఒక కన్ను వేసి ఉంచే యంత్రాంగాన్ని సృష్టించలేక పోతున్నాము. అందరూ నమ్మే విధంగా ఉంది. ఎస్. ఐ. సత్యనారాయణ విషయం అనేక సార్లు మనం ఈ సభలో చర్చించుకొన్నాము. అతని కొడుకుతోబాటు కిడ్నాప్ చేయబడ్డాడు. ఉన్నాడో చచ్చిపోయాడో ఇలతవరకూ తెలుసుకోలేని దుస్థితి. హోం మినిస్టరు గారిని అనేక సార్లు అడిగాము. పరిస్థితి ఏవిధంగా ఉంది అంటే నేను ప్రయత్నం చేస్తాను, అచూకి తెలుసుకొంటాను అని సమాధానం చెప్పారు. కాని ఇంత వరకూ తెలియ లేదు. మెంటల్ కేసని చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చారు. ఎంక్వయిరీ చేసారా? మా అందరి అనుమానం కిడ్నాప్ చేయబడినతను చంపబడ్డాడని, ఎవరి చేత, ఎందు చేత చంపబడ్డాడనే వివరాలను తెలుసుకోవలసిన బాధ్యత ఈ డిపార్టుమెంటుకు ఉంది ప్రభుత్వానికి ఉంది. కానీ అలాంటి ప్రయత్నం ఏది కూడా జరగలేదు. ప్రజలలో ఉన్నటువంటి భావాన్ని మీారు అర్థం చేసుకొని వారికి సహాయంగా ఉండవలసిన బాధ్యత పోలీసులకు ఉంది. ప్రజల భావాలను మెంటాలిటీని అర్థం చేసుకోకపోతే, ప్రజలు క్రైం మెంటాలిటీతో తయారవుతారు. దానికి కారణం మీారు చేసే చర్యలే. పోలీసు డిపార్టుమెంటు రోజు రోజుకూ కరప్షన్‌తో పెరిగిపోతోంది. ఏదయినా అవసరం ఉండి అతని దగ్గరకు వస్తే డబ్బు లేకపోతే ఏ పని చేయని పరిస్థితి. అది ఒక పరిపాటిగా అయిపోయింది. అది మారవలసిన అవసరం వుంది. నిజంగా విచిత్రమయిన విషయం. అనేక సార్లు మనం ఈ సభలో చర్చించాము. ఒక్కొక్క పోలీసు స్టేషన్‌లో చూసినా అదే పరిస్థితి ప్రభుత్వం బడ్జెటులో ఏమాత్రము కేటాయింపులు వీరికి చేయడం లేదు. పోలీసు స్టేషన్స్ ఏ విధంగా రన్ కావాలి? వచ్చే క్రైమ్స్ బుక్ చేయాలన్నా, రిపోర్ట్సు వ్రాయాలన్నా, ఎఫ్. ఐ. ఆర్. లు తయారు చేయాలన్నా, దేనికి కూడా స్టేషనరీ కేటాయించడం లేదు. ఇన్‌స్పెక్టర్, ఏ. సి. పి క్రింద స్థాయిలో ఉన్న వారినే ఈ ఖర్చులను మీాట్ చేయమంటే, వాటి గురించి కరప్షన్ కంపల్సరీ అవుతోంది. సారా కానివ్వండి, ఇంకా అన్‌సోషల్ ఎలిమెంట్స్ ఎవరయితే ఉన్నారో వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. వాళ్లు దొరకకపోతే సామాన్య మాన వుడి మీద పడుతున్నారు. హోటల్స్ మీదా, పాన్ డబ్బాల మీదా, సినిమా హాల్స్ మీదా. రోడ్డున పోయేవాడి మీదా, ఊరికే రోడ్డు మీద పోయేవాడిని కూడా ఆపి వారిని దబాయించి డబ్బులను వసూలు చేసి, ఆ ఖర్చులను మీాట్ చేస్తున్నారు. ఏ వడుపాయాలు చేయలేనందువల్లనే, కరప్షన్ చేయడానికి దోహద పడుతున్నారని అభిప్రాయపడుతున్నాను. ఈ రోజున మన పోలీసు స్టేషన్స్ ఎక్కడెక్కడయితే సెంటర్స్ ఉన్నాయో, సెక్రటేరియట్, పబ్లిక్ సెంటర్స్ లాంటి చోట్ల మే ఐ హెల్ప్‌యు అని పెద్ద పెద్ద బోర్డుల మీాద వ్రాసి చిన్న బూత్‌లు పెడుతున్నారు. దాని వల్ల ఎంతవరకు ప్రయోజనం ఉన్నది ? ఆ ప్రాంతాలలో ఎవరికయినా నష్టం జరిగితే, రోడ్డు మీాద ఉన్న బూత్ దగ్గరకు వెళ్లి చూస్తే అక్కడ ఒక్కరు కూడా ఉండరు. ఎవరూ కనబడరు, ఇలాంటి పరిస్థితి మన హైదరాబాదు నగరంలో అనేక చోట్ల చూస్తున్నాము.

డిపార్టుమెంటులో ఎంతో మందీ ఐ. పి. ఎస్ అఫిషియల్స్ ఉన్నారు. వారిని సరయిన విధంగా ఉపయోగించు కోవడం లేదు. చాలా మంది ఐ. పి. ఎస్. అఫిషియల్స్‌ను తీసుకొని, ఐ. ఏ. ఎస్ అఫిషియల్స్ పని చేసే చోట్ల అడ్మినిస్ట్రేషన్ సైడ్ పంపడం జరుగుతోంది. ఐ. పి. ఎస్ చేసిన వారిని పోలీసు డిపార్టుమెంటులోనే తీసుకొంటే ఉపయోగం ఉంటుంది. ఐ ఏ ఎస్ ఆఫీసర్ చేసే పనులను ఐ. పి ఎస్ వారితో చేయించుకోవడం సరయిన విధానం కాదు ఐ. పి ఎస్ వారిని మన పోలీసు డిపార్టుమెంటులోనే ఆఫీసర్లుగా వేసుకొని, వారినే ఉపయోగించుకోవలసిన అవసరం ఈ డిపార్టుమెంటుకు ఉంది. ఒక విషయం మనవి చేస్తాను. ఇది వరకూ కూడా ఎన్నోసార్లు చర్చించి ఉన్నాము. మన వద్ద యంత్రాంగం తక్కువ ఉంది, పోలీస్ అఫీషయల్స్ తక్కువ ఉన్నారు, పోలీసుల సంఖ్య సరయిన స్థాయిలో లేదు. అనేక సార్లు అనుకొన్నాను. కాని పోలీసు సంఖ్య పెంచడం కోసం ప్రయత్నం ఏమీ జరగడం లేదు. ఎక్స్‌ట్రీమిస్ట్‌ల కోసం సెల్ పెట్టి ఇంత మందిని కేటాయించా మంటున్నారు. కానీ ఈ రోజున ఎంతో మంది ఎస్ ఐ లు, డి ఎస్ పి లు పోలీసు స్టేషన్స్‌లో కానిస్టేబుల్స్ గానీ తక్కువ ఉన్నారు. ఆ ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదు. ఎన్నో ఖాళీలున్నాయి. 500మంది పోలీసు కానిస్టేబుల్స్, దాదాపు 100 డి ఎస్.పి. 100 ఎస్ ఐ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నేరాలు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడం కోసం యంత్రాంగం లేదు. అది చేస్తున్నాము, ఇది చేస్తున్నామని చెపితే సరిపోదు, ఖాళీలను వెంటనే భర్తీ చేయండి. ఎందుకు జాప్యం చేస్తున్నారు ? ఖాళీలను వెంటనే ఫిలప్ చేయవలసిన అవసరం ఉంది. ఒక విషయం ఆశ్చర్యంగా అనిపిస్తు ఉంటుంది. ప్రైవేటు వారిని కానీ, ఎవరినీ గాని, ఎక్కడయినా గానీ ఆస్తులు పోగొట్టుకొంటే అవి తిరిగిరావు. దురదృష్ట కరమయిన విషయం ఏమంటే సెక్యూరిటికి సంబంధించి ఎక్కడయితే అవసరమో అక్కడ కాకుండా కేవలం వ్యక్తిగతమయిన ఆస్తులను పరిరక్షించే విధానం కనపడుతోంది. ఇది సరయినది కాదు. మరొకసారి ఆలోచన చేయండి. ఎందుచేత ఇలా జరుగుతోందో గ్రహించండి. జరుగుతున్న వాస్తవ విషయాలనే మనవి చేస్తున్నాను. ఎక్కడెక్కడ పోలీసులు అవసరం లేదో అక్కడక్కడ ప్రభుత్వ పరంగా కాపలా పెడుతున్నారు. కాపలా పెట్టడం ద్వారా అనేక మందికి డ్యూటీలు వేయడం ద్వారా, వేరే పనులకు ఆటంకం ఏర్పడుతోంది. దానినీ సరిచేసుకోవలసిన అవసరంఉంది రాష్ట్రంలో అనేక చోట్ల, దొంగతనాలు, దోపిడిలు జరుగుతున్నాయి. ప్రైవేట్ వ్యక్తుల ప్రాపర్టీస్ పైన దోపిడీలు జరుగుతున్నాయి. వాటిలో ఒక్కటయినా రికవరీ చేసారా ? దొంగిలించబడ్డ సొమ్మును తిరిగి ఇచ్చిన సంఘటనలు ఎన్ని ఉన్నాయి ?

ఈ రోజున పేద వాడి సొమ్ము పోయినట్లయితే అది దొరికినా కూడా పేద వాడికి సా. 5–10
మొండి చెయ్యి చూపించే పరిస్థితి వున్నది. వాడికి వాపస్ యివ్వరు. పేద వాడికేమో ఆ పరిస్థితి. పెద్దవాడి సొమ్ము పోయినట్లయితే సగము తిని సగమయినా వాపస్ చేయడానికి ఆలోచన చేస్తున్నారు. ఈ పరిస్థితి పోలీసు డిపార్ట్‌మెంట్‌లో వున్నంత కాలం మనం సరైన మార్గాన్ని ఎంచుకోలేమని మనవిచేస్తున్నాను. ఈ రోజు బడ్జెట్ చర్చలో

హోమ్ మంత్రిగారు పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ గురించి చర్చించారు. పోలీ...

హౌసింగ్ కార్పొరేషన్‌లో 1986–87, 1987–88 ఈ రెండు సంవత్సరాలలో కలిసి 10 వేల ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని బ్రహ్మాండంగా ప్రకటించుకోవడం జరిగింది, కానీ వాస్తవంగా జరిగిందేమిటి ? రెండు సంవత్సరాలలో కేవలం 709 గృహాలు మాత్రమే నిర్మాణం చేసుకొన్నారు. 8 వేల 477 ఇండ్లు ప్రాసెస్‌లో వున్నాయని, ఇంకా 844 ఇండ్లు అసలు లే ఔట్ కాలేదని టెండర్ స్టేజ్‌లో పెట్టివున్నామని అంటున్నారు ఈ రెండు సంవత్సరాలలో డబ్బు కేటాయింపులు చూసి నట్లయితే కొన్ని కోట్ల రూపాయలలో వున్నాయి. అ పోలీస్ హవుసింగ్ కార్పొరేషన్‌కు ఒక సీనియర్ ఐ. పి. ఎస్ ఆఫీసర్‌ను వేయడం జరిగింది. ఈ హవుసింగ్ కార్పొరేషన్‌కు ఒక సీనియర్ ఐ పి. ఎస్ ఆఫీసర్‌కు సంబంధం ఏమిటి ? సీనియర్ ఐ పి. ఎస్ ఆఫీసర్ అధికారిగా వుండి హవుసింగ్ కన్‌స్ట్రక్షన్ చేయించే పరిస్థితి ఎందుకు వస్తున్నది. దీనికి అనేకమైన డిపార్ట్‌మెంట్స్ వున్నాయి హవుసింగ్ బోర్డు వున్నది. ఇది సపరేట్‌గా పెట్టి దీని క్రింద కొన్ని కోట్ల రూపాయలు పెట్టి పని ఏమీ జరకుండా రెండు సంవత్సరాలలో 700 గృహాలనే నిర్మించు కొంటున్నారు 10 వేల గృహాలని కలలు కంటున్నారు, ఇవి ఎప్పుడు పూర్తి చేస్తారు ? ఇది కానటువంటి పని. ఒక సీనియర్ ఐ. పి. ఎస్ ఆఫీసర్ టైమ్, వారి సర్వీసు వృధా అయ్యే పరిస్థితి కనపడు తున్నది అందుకే మౌలికంగా మన ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఈ రాష్ట్రంలో ఐ. జి లు, డి. జి. పి. లు తరువాత ఎస్. పి లు సంఖ్య రోజు, రోజుకు అవసరం లేనటువంటి విధంగా పెరిగిపోతున్నది. కాని ఎక్కడయితే ఫీల్డ్‌లో ముందుకు పోయి పని చేయవలసిన అవసరం వుంటుందో అలాంటి వ్యక్తులు కానిస్టేబుల్స్ యొక్క రిక్రూట్‌మెంటే లేదు. మనది ఒకటే రాష్ట్రం గనుక ఇంత మందికు డి. జి. లు, ఐ జి లు, ఎస్. పి. లు ఎందుకు? 23 జిల్లాలు మాత్రమే మన వున్నాయి. ఈ 23 జిల్లాలకు 20 మంది ఐ. జి. లు వున్నారు. 40 మంది డి. ఐ. జి. లు వున్నారు. 50 మంది ఎస్ పి. లు వున్నారు ఇంత మంది ఆఫీసర్లు వున్నా కూడా పరిస్థితి ప్రమాదకరంగానే అవుతున్నది. పరిస్థితులలో మార్పులు కనపడడం లేదు. నేరాలు పెరుగుతూనే వున్నాయి. ఈ నేరాలు ఎలా పెరుగుతూ వున్నాయో అలా పున్నతాధికారుల సంఖ్య పెరగడం వల్ల ఈ డిపార్టు మెంట్ ఒక టాప్ హెవీ లాగా అయిపోయింది, కనీసం 10 పోలీస్ స్టేషన్‌లలో ఒక ఎస్. ఐ. 10 మంది కానిస్టేబుల్స్‌కు తగ్గకుండా వుండవలసిన అవసరం వున్నది. ప్రతి మండలానికి ఒక పోలీస్ స్టేషన్ అన్నారు ఈ రోజు మండలాలతో పోలీస్ స్టేషన్ చూసినట్లయితే సింగిల్ టీచర్స్ స్కూల్స్ ఎలా ఉన్నాయో అలా సింగిల్ మెన్ పోలీస్ స్టేషన్స్ మండలాలలో మిగిలిపోయినాయి. అక్కడ ఒక కానిస్టేబుల్ ఒక జమేదార్ లెవెల్‌లో వున్న వాళ్ళు వున్నారు. అసలు మండలాలు నిర్మించి నప్పుడు వారి కల్పన ప్రకారం ఆ మండలాల్లో పోలీసు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం అనేది జరగడం లేదు. ఎందుకు చేయలేకపోతున్నారు? అసలు మండలాలలో పోలీసు స్టేషన్స్ నిర్మాణమే లేదు. కానీ వారు ఇచ్చిన ఆ విశ్వాసాన్ని నిలుపు చేయలేకపోయినవారు అసలు ఈ రోజున మండలాల్లో పోలీస్ వాళ్ళే లేరు.

ఈ పరిస్థితి మంచిది కాదు. మండలాల్లో పోలీసు యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు వారు ఆలోచించవలసి అవసరం వున్నది. అన్నిపనులు బాగానే వున్నాయి. కానీ అధికార దుర్వినియోగం — పోలీసు యంత్రాంగాన్ని ఈ రోజు మంత్రులు వుపయోగించుకొంటున్నారు ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ఈ రోజున అధికార దుర్వినియోగం ఏ విధంగా చేస్తున్నారంటే — చెప్పక తప్పదు — వాస్తవమైన విషయం పత్రికల్లో వచ్చింది. నా దగ్గర రికార్డులు కూడా ఉన్నాయి. ఇది ఎందుకు చెబుతున్నానంటే అది సమంజసం కాదు. వారికి చెడ్డపేరు వస్తుంది అది మానుకోండని చెప్పడం కోసం చెబుతున్నాను మన సివిల్ సప్లయిస్ మంత్రి గారు శ్రీ ముత్తా గోపాలకృష్ణగారు జిల్లా ప్లానింగ్ బోర్డ్ సమావేశంలో కూర్చొని నాకు వున్న ఎక్సెస్ భూమిని 25 ఎకరాల భూమిని వెంటనే పంచేందుకు ప్రభుత్వానికి ధారాదత్తం చేస్తున్నానని ఒక ప్రకటన చేశారు అసలు ఏవిధంగా ప్రకటించారో అర్థం కాలేదు. ఆర్యావటమనే గ్రామ మాజీ సర్పంచ్ అయిన అప్పారావుగారు ఈ భూమిని 20 సంవత్సరాల నుంచి టెనెంట్ యాక్ట్ క్రింద సాగు చేస్తున్నారు. దాని మీద సుప్రీం కోర్టు హైకోర్టు సివిల్ కోర్టులో, మేజిస్ట్రేట్ ల్యాండ్ ట్రిబ్యునల్‌లో కేసు వుంది. ఇలా అన్నిటిలో కేసు వున్నా కూడా మంత్రిగారు ప్రకటన చేయడంలో అర్థం ఏమిటి? ఆయనకు ఇంకా కౌలుదారు తనం వున్నదయ్యా, ఏ విధంగా నువ్వు టెనెంట్ యాక్ట్ వున్నా కూడా భూమి ఇస్తానంటే ఆయన మీద దౌర్జన్యం చేయడానికి కొంత మంది వ్యక్తులను తెచ్చారు. స్టే తీసుకువచ్చారు. ఆ వ్యక్తిని బలవంతంగా ఖాళీ చేయించాలని గూండాలను, రవుడీలను పంపడం జరిగింది. ఆ వ్యక్తి లొంగలేదు. లొంగకపోతే అక్కడున్న పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఇన్‌స్పెక్టర్‌ను పంపి ఇల్లీగల్‌గా ఆ అప్పారావును ఆగస్ట్ 4వ తారీఖున తీసుకొనిపోయి 7వ తారీఖున ఇల్లీగల్‌గా కష్టడీలో పెట్టడం జరిగింది. కేసు లేదు. ఎఫ్. ఐ. ఆర్ లేదు. మూడు రోజులు అతనిని అక్కడనే పెట్టి నువ్వు ముత్తా గోపాలకృష్ణయ్య గారికి దాసోహం అయి వారికి ఆ భూమిని ఇచ్చి ఆయనకు సరెండర్ అయిపో అని చెప్పడం జరిగింది. ఇదెక్కడి అన్యాయం? మరి వారు ప్రజలకు న్యాయం ఎలా చేకూరుస్తారు? న్యాయం చేకూరుస్తారని నమ్మమంటారా? వారి చేతులలో అధికారం వున్నదని పోలీసులను వత్తాసులుగా చేసుకొని రైతుల మీద దౌర్జన్యం చేసే పరిస్థితి వుంది. ఈ విధంగా ప్రెస్ వాళ్లు పబ్లిష్ చేసారు పూర్తి రికార్డు వుంది. ఆంధ్ర జ్యోతి, 'కోస్తావాణి, అనే ఈ రెండు పేపర్లు పబ్లిష్ చేస్తే నాకు సంబంధించిన విషయాలు పబ్లిష్ చేస్తారా అని వారిని ఆ కరెస్పాండెంట్స్‌ను ఇష్టం వచ్చినట్లు కొట్టడం జరిగింది. ఇదిగో చూడండి అధ్యక్షా ఈ విధంగా 'కోస్తావాణి, అనే ఈ పత్రికలో పెద్ద, పెద్ద అక్షరాలలో వచ్చింది.

(ఆ పేపర్‌ను స్పీకర్‌గారికి చూపడం జరిగింది.)

ఈ విధంగా ఫైల్ అయినవి ఆయన అధికార దుర్వినియోగంతో చేయడం అన్నది ఎంతవరకు సమంజసం, ఈ విధంగా అయితే వారు ప్రజలకు ఆదర్శంగా ఎలా వుండగలుగుతారు? ఈ పరిస్థితి మార్చవలసిన అవసరం ఎంతైనా వున్నది.

ఈ విధంగా వున్నట్లయితే వారికి ఏమయినా శిక్ష విధిస్తారా? అప్పారావు గారి భార్య తమ్ముడు అందరు వెళ్లి రిప్రజెంటేషన్ యిస్తే ఎస్. పి. గారు కూడా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఇంత దుర్వినియోగం ఈ ప్రభుత్వంలో వుంది. మరి ఆ అధికారిని కనుగొన్నారా? అధికారి ఎవరు? ప్రభుత్వం అండ వుందిగదా అవి ప్రజల మీద పడడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యుడు :— ముత్తా గోపాలకృష్ణయ్య గారి గురించి అలిగేషన్ చేయడానికి తమరి పర్మిషన్ తీసుకోవాలి. ఆయన విషయం విత్ డ్రా చేసుకోవాలి. లేకపోతే ఎక్స్‌పంజ్ చేయాలి. మంత్రి గారు ఇప్పుడు సభలో కూడా లేరు.

శ్రీ ఎ. నరేంద్ర :— నేను అలిగేషన్ ఏమీ చేయలేదు. వున్న వాస్తవాన్ని చెబుతున్నాను. పత్రికలలో వచ్చింది. ఎక్స్‌పంజ్ చేయవలసిన పని లేదు. నేను విత్ డ్రా చేసుకోవలసిన అవసరం లేదు. కోర్టులలో కేసు నడుస్తూ వుండగా 25 ఎకరాల భూమిని ధారాదత్తం చేసే అధికారం ముత్తాగోపాలకృష్ణయ్యగారికి లేదనే విషయం స్పష్టమయింది. ఆయనక తెలుసు. 20 సంవత్సరాల నుంచి టెనెన్సీలో వున్నని ఈ విషయాన్ని నిరూపించడానికి నేను సిద్ధంగా వున్నాను. నేను చెప్పి దానిని అప్రిషియేట్ చేయాలి. ఈ హోదాలో వుండి ఈ విధంగా చర్యలు తీసుకోవడం అనేది సమంజసం కాదు దాని మార్చుకోవాలని మనవి చేస్తున్నాను. ఆరోపణ కోసం చెబుతున్నాను అని అనుకొంటే పొరపాటుపడడమే. మంత్రిగారు సభలో లేకపోయినంత మాత్రాన విషయాన్ని ప్రస్తావించకూడదా?

గౌరవ సభ్యుడు :— మంత్రిగారు ఆన్సర్ యివ్వడానికి ప్రిపేర్ అయి వున్నారు. ఆన్సర్ యివ్వకపోయినట్లయితే అది నిజావుకాకపోవడమే

శ్రీ ఎ. నరేంద్ర :— ఒక మంత్రి కాని, ఎం. పి. కానీ, ఎం. ఎల్. ఎ. కానీ, ముఖ్యమంత్రికాని ఈ విధంగా పోలీసు యంత్రాంగాన్ని వుపయోగించుకొనే అవకాశం ప్రజాస్వామ్యంలో వుంటుందా అనేది ఆలోచించాలి. చిన్న

పా. 5-20 మొన్న ఈ రోజు కూడా ఈ శాసనసభలో 304 క్రింద వచ్చిన విషయాలు పోలీసుల గురించే వారి దౌర్జన్యం రోజురోజుకు పెరుగుతున్నది. రాజకీయనాయకులు వారి ఉపయోగించుకోవడం వల్ల కోతికి కొబ్బరికాయ దొరికినట్లుగా వారికి ఇష్టమైనట్లు వారు ప్రవర్తిస్తున్నారు. మహిళలపైన అత్యాచారాలు జరుగుతున్నాయి పేదలపై, అమాయకులపై అత్యాచారాలు జరుగుతున్నాయి. అన్ని పక్షాల వారితో ఒక కమిటీవేసి నెలకు ఒకసారి రెవ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తే పరిస్థితులు సమీక్షించుకోవడానికి అవకాశం వుంటుంది. కనుక అటువంటి కమిటీ జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయటానికి మంత్రిగారు పూనుకోవాలని కోరుతున్నాను పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎవరైన ఫిర్యాదు చేస్తే వారికి రసీదు ఇవ్వాలి కాని అలా ఎక్కడా ఇవ్వడం లేదు రాజకీయ ప్రాబల్యం వున్నచోట, డబ్బు ఇచ్చిన చోట మాత్రమే కేసులు నమోదు అవుతున్నాయి. ఎవరు ఫిర్యాదు చేసినా ఖచి

తంగా రసీదు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలి, అలాంటి ఆదేశాలు మంత్రిగారు ఇవ్వాలని మనవి చేస్తున్నాను ఇదే సందర్భంలో ట్రాఫిక్ పోలీసులను గురించి కొద్దిగా చెప్పవలసివుంది పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవలసివుంది ఎక్కడో లైన్ క్రాస్ చేశాడనో, హెల్మెట్ లేదనో, హెడ్‌లైట్‌కు రంగు లేదనో ఏవో చిన్న కారణాలు చూపి బాధ పెడుతున్నారు. అలా అర్ధరాత్రులు కూడా పట్టుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :— రూల్స్ వయొలేషన్ టెండెన్సీని కండెం చేయాలి కదా.

శ్రీ ఎ. నరేంద్ర :— చాలా చిన్న నేరాలను, లైన్ క్రాస్ చేశాడని, హెల్మెట్ లేదని 140 రూపాయల వరకూ చలానా వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేస్తే పోలీసుల జీతాలకు సరిపోతుందని ఆలోచించి చేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. ట్రాఫిక్ పోలీసుల సంఖ్య తక్కువగా వుంది. ఇక్కడ కనీసం 1500 మంది కావలసి వుండగా 500 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ 900 మంది వున్నా అందులో 400 మందిని ఇతరత్రా పనులకు వినియోగించుకుంటున్నారు. కేవలం 500 మందిని మాత్రమే ట్రాఫిక్‌కు ఉపయోగించడం జరుగుతున్నది. జనాభా పెరుగుతున్నా, యాక్సిడెంట్స్ పెరుగుతున్నా, నేరాలు పెరుగుతున్నా వారి సంఖ్యను మాత్రం పెంచడం లేదు. ట్రాఫిక్‌ను కంట్రోలు చేయటానికి వారి సంఖ్యను కనీసం 1500 లకు పెంచాలి. నగరంలో ట్రాఫిక్ విషయాలు చర్చించడానికి స్థానిక ఎమ్. ఎల్. ఏ. లతో పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారానికి ఒకసారి సమావేశమై పరిస్థితులు సమీక్షించే ఏర్పాటు చేయాలి. ఈనాడు నేరాలు పెరుగుతున్నాయి. వాటిని అరికట్టటానికి వాహనాలు అవసరం. కాని వున్న 250 వాహనాలలో 70, 80 వాహనాలు ఎప్పుడూ వర్క్‌షాపులో పడి వుంటాయి- డబ్బు లేక రిపేరు కాకుండా అట్లాగే పడివుంటున్నాయి. ప్రతి పోలీసు స్టేషన్ ఏరియాకు సంబంధించి ఎడ్వైజరి కమిటి అనండి, కన్సల్టేటివ్ కమిటీ అనండి, అబ్జర్వేషన్ కమిటీ అనండి, అన్నిపార్టీల రిప్రజెంటేటివ్స్‌తో ఒక కమిటీ ఏర్పాటు చేసి తరచు సమావేశాలు జరుపుతూ నేరాలు తగ్గటానికి సూచనలు స్వీకరించాలి. అలాగే జిల్లా స్థాయిలో కూడా ఏర్పాటు చేయాలి. ఇక హోమ్‌గార్డ్స్ విషయానికి వస్తే వారి పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. ప్రతి పనికి వారిని ఉపయోగించు కుంటున్నాము. 24 గంటలూ వారిని నిలబెడుతున్నాము. వారికి 15 రూపాయలు ఇచ్చేవారు. కేంద్రం వారికి 22 రూపాయలు ఇవ్వాలని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం దానిని ఎన్‌హాన్స్ చేయలేదు. వారి దినభత్యాన్ని పెంచవలసిన అవసరం వుంది. ఇక, జైళ్ల గురించి చెప్పాలంటే ఈనాడు జైళ్ళు చాలా అధ్వాన్న పరిస్థితుల్లో వున్నాయి అక్కడ రేషన్ సరిగా ఇవ్వడం లేదు. ఖైదీలను హింసిస్తున్నారు. వాటికి సంబంధించి మేము ముఖ్యమంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చి వున్నాము. ఖైదీలకు లెర్న్ అండ్ ఎర్న్ అనే పద్ధతిలో ట్రయినింగ్ ఇప్పించవలసిన అవసరం వుంది. నేర్చుకుంటూ, నేర్చుకున్నదాని మీద సంపాదన వచ్చే మార్గం చూపెట్టండి. అక్కడ వుండే వారికి 8

గంటలపని తప్పనిసరిగా ఏ జైలులో అయినా చేయించండి. వారికి ఏదో ఒకపనరు కల్పించ వలసిన అవసరం వుంది. వారికున్న స్కైలులో, యింకొక విధంగా ఆలోచన పోకుండా యీ విధమైన కార్యక్రమాలను ఎంకరేజు చేయాలి. అతను సంపాదించిన డబ్బును కావాలంటే మళ్లీ ప్రొడక్షనులోకి మళ్లించండి. ఆ డబ్బును అతని మీద ఖర్చు పెట్టడానికి వుపయోగించండి. లవసరమైతే అతని కుటుంబానికి సహాయపడేట్లు చేయాలి. పోతే ప్రతి మండలానికి ఒక కోర్టు అని లా మినిస్టరు గారు చెప్పారు. ఎక్కడ వుంది? ఇప్పుడు నియోజకవర్గానికి కూడ ఒక కోర్టు లేదు, మండలానికి పోతున్నారు. మండలానికి ఒక కోర్టు పరిస్థితి ఎప్పుడు వస్తుందా అని మేమందరము ఎదురు చూస్తున్నాము. ప్రస్తుతానికి నియోజకవర్గానికి ఒక కోర్టు అయినా ఏర్పాటు చేయండి. ఈ కోర్టు లలో కేసులు అనేక సంవత్సరాల నుండి పెండింగ్‌లో వుంటున్నాయి. తమకు మాకంటే ఎక్కువ అనుభవం వుంది. ఎన్నోకేసులు పెండింగ్‌లో వున్నాయి 1980 నుండి నా మీద కేసు పెండింగ్‌లో వున్నది. ఏమిటి కారణం? ఎలాంటి తప్పుడు కేసులు పెట్టినా కూడ, ప్రజలను వేదిస్తూ కోర్టుల చుట్టూ త్రిప్పే పరిస్థితి పోవాలి. ఏదైనా నేరం వుండి కేసు పెట్టినా, లేక పోలీసులు తప్పుడు కేసులు పెట్టినా, రెండు సంవత్సరాలలో ఆ కేసులు పూర్తి అయ్యేట్లు చూడవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే ప్రభుత్వం తరపున అనేక డిపార్టుమెంట్సుకు సంబంధించి వకీళ్లను ఎపాయింటు చేస్తున్నారు—గవర్నమెంటు ప్లీడర్సు అని—వారు ఎన్ని కేసులను విజయవంతం చేశారో ఆ లెక్కలను సభ ముందు పెట్టమనండి. వారు ప్రైవేటు ప్రాక్టీస్‌తో కుమ్మక్కయి ఆ ప్రైవేటు వారికే తోడ్పడుతున్నారు గాని ప్రభుత్వ కేసులు నడిపించడానికి పని చేయడం లేదని చాలా కేసులు అనుభవములోకి వచ్చాయి. ఈ విధమైనటువంటి పరిస్థితిని మార్చవలసిన అవసరం వుంది. ఇది సరైనది కాదని మనవి చేస్తున్నాను. ఇక స్టేషనరీ గురించి ఒక మాట. న్యాయ శాఖ మంత్రి గారు అసెంబ్లీ ప్రొసీడింగ్సు ప్రింటింగ్‌కు సంబంధించి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అసెంబ్లీ ప్రొసీడింగ్సు ప్రింటు కావాలి. మనకు ప్రెస్ వుంది కాని ఆ ప్రెస్‌లో అన్ని ప్రింటు కావడం లేదు. ప్రైవేటు ప్రెస్‌లు మనకు అందిస్తున్నాయి. ఈ అసెంబ్లీ ప్రెస్‌లో రెండు షిఫ్ట్సు నడుస్తున్నాయి, కాని యిక్కడ యిచ్చిన బడ్జెటులో తప్పుగా వ్రాయడం జరిగింది ఒక షిఫ్ట్ నడుస్తున్నదని—అట్లా ఎందుకు వ్రాశారు? ఇక్కడ 120 మంది పనిచేస్తున్నారు. సెక్రటేరియట్ ప్రెస్‌లో 300 మంది పని చేస్తున్నారు. అక్కడ పని ఎక్కువ వుండవచ్చు. కాని యిక్కడ కార్మికుల సంఖ్య పెరగాలి. ఇక్కడ రెండు షిఫ్ట్సు నడుపుతూ ఒక షిఫ్ట్ అని చెప్పడం సరైనది కాదు. దానిని సరిచేసుకోవలసిన అవసరం వుంది. మనకు కేంద్రము నుండి వచ్చే చట్టాలు వున్నవి. తెలుగులోకి అనువాదం చేయుమన్నారు. బయట వున్నవాళ్లు అనువాదం చేస్తే కేంద్ర ప్రభుత్వము పేజీకి 80 పైసలు చెల్లిస్తున్నది న్యాయ శాఖ మంత్రిగారు, యిది తక్కువ వుంది దానిని రెట్టింపు చేయాలి అన్నారు అంటే 160 పైసలు యివ్వాలని చెప్పారు. కాని మన న్యాయ శాఖకు గాని డిపార్టు మెంట్సుకు గాని సంబంధించినవి బయట అనువాదం చేయిస్తే కేసులన్నీ ప్రింటు

పైసలు యిస్తున్నారు పేజికి—కేంద్రము యిచ్చే దానిని రెట్టింపు చేయుమని ప్రకటన చేసిన మంత్రిగారు మనకు అవసరమైన న్యాయ చట్టాలను అనువాదం చేయడానికి పేజీకి ఏడు పైసలు చెల్లిస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయము? ఆలోచించుమని చెబుతున్నాను. సరైన న్యాయం చేయకపోతే మీకు అప్రతిష్ఠ వస్తుంది. అందు కని సరిగా నడుచుకోవాలని చెబుతూ యీ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరి అనుమతితో పాయింటు ఆఫ్ యిన్ఫర్మేషను రేజా చేస్తున్నాను. సమరసింహారెడ్డి గారు యింతవరకు అడిగినాంది నాకు తెలుసు. ఉదయం హోం శాఖ మంత్రి గారు మాట్లాడుతూ, మండవ కృష్ణారావుగారిని తదితరులను అరెస్టు చేయడం జరిగింది. రిలీజు చేయడం జరిగిందని చెప్పారు. వారు చెప్పినది శాసన సభ వరకే పరిమితం కాలేదు. ప్రాంతీయ వార్తలలో రేడియోలో కూడా ఎనవున్సు చేయడం జరిగింది. అది విన్న తరువాత, మహబూబు నగర్, నల్లగొండ, మిర్యాలగూడల నుండి—మూడుగంటల నుండి—నాకు టెలిఫోన్సు వచ్చాయి మీ శాసన సభలో ఎట్లా రాంగ్ యిన్ఫర్మేషను యిచ్చారని—వారిని రిలీజు చేయలేదు, చెంచలగూడ జైలుకు పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నారని టెలిఫోన్సు వచ్చాయి. పి సి సి. నుండి కూడ యిన్ఫర్మేషను వచ్చింది, మంత్రిగారు చెప్పింది కరక్టు కాదు అని. అంటే మంత్రిగారు యీ హవుస్‌ను మిస్లీడ్ చేశారు. బహుశ: ఆయన మిస్లీడ్ అయి వుండవచ్చు. ఆయన ఏమి అయినాడనేది మాకు తెలియదు గాని యీ హౌస్‌ను మిస్లీడ్ చేశారు గాబట్టి బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి క్రింద వస్తుంది. ఒక మాజీ మంత్రి గారిని అరెస్టు చేసినప్పుడు జాగ్రత్తగా చెప్పవలసిన బాధ్యత మంత్రిగారి మీద వుండెను. ఈ రాష్ట్రములో యిప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎన్నో దొంగతనాలు, డెకాయిటీస్ పట్టణములోనే జరుగుతుంటే, హరిజనుల మీద గిరిజనుల మీద, స్త్రీల మీద అత్యాచారాలు జరుగుతుంటే—సీరియస్ కేసులు జరిగినప్పుడు—సాధారణముగా ఒక మాజీ మంత్రి అయినటువంటి వ్యక్తి అక్కడికిపోతే ఆయనను అరెస్టు చేసి 30 వ తేదీవరకు రిమాండులో పెట్టుమన డము, చంచలగూడ జైలుకు పంపించే ఏర్పాట్లు చేస్తూ యిక్కడ హవున్‌లో రాంగ్ యిన్ఫర్మేషన్ యిచ్చి హవున్‌ను మిస్లీడ్ చేశారు హోం మినిష్టరు గారు. ఇది క్లియర్ బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి అవుతుందని మనవి చేస్తున్నాను. వారు దానికి ఏమైనా సమాధానం చెబుతారా?

Mr. Speaker —Nobody prevents you from giving a notice.

శ్రీ యం. బాగారెడ్డి :— ఇప్పుడే నోటీసు పంపుతున్నాము.

Papers were sent to the Hon'ble Speaker)

Mr. Speaker —I will consider this and pass necessary orders.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— అధ్యక్షా, న్యాయశాఖామాత్యులు, 5
ఆర్థికశాఖామాత్యులు, స్టేషనరీ అండ్ ప్రింటింగు శాఖామాత్యులు, పోలీసు శాఖా

మాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండ్సును సమర్థిస్తూ వీరి ద్వారా వారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను ముందు న్యాయశాఖకు సంబంధించిన విషయాలు మనవిచేస్తాను ప్రతి మండల స్థాయిలో కోర్టును నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. చాలా సంతోషం. కాని ఇంకా కొన్ని ఎరెస్టువైల్ తాలూకా హెడ్ కోర్టులు లేవు. ఉదాహరణకు మహబూబ్‌నగర్ పట్టణానికి, జడ్చెర్ల నియోజక వర్గానికి సంబంధించి మున్సిఫ్ కోర్టు ఒక్కటే పని చేస్తున్నది. అక్కడ దాదాపుగా 4 వేల క్రిమినల్, సివిల్ కేసులు పెండింగు ఉన్నాయి అక్కడ నేను బార్ ఎసోసియేషన్ సభ్యుడిని. నేను ఎన్నోసార్లు చెప్పాను జడ్చెర్లకు ఒక సెపరేట్ కోర్టు, మహబూబ్‌నగర్‌కు ఒక సెపరేటు కోర్టు ఏర్పాటు చేయాలని అంటే ఏ కారణా లవల్లనో జరగలేదు అందువల్ల మహబూబ్‌నగర్‌లో ఒకఅడిషనల్ మున్సిఫ్ కోర్టుఅయినా ఏర్పాటు చేయండి.అక్కడ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు సెపరేట్‌గా చేయడానికి ప్రయత్నంచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. సుప్రీం కోర్టు న్యాయాధీశులు శ్రీ సత్యనారాయణగారు ఒకసారి అన్నారు.—జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డినైడ్ అని. 10 సంవత్సరాలుగా ఆ కేసులు పెండింగులో ఉంటే కోర్టుకు వచ్చినవారి బాధ ఎలాగుంటుంది? ఎక్కడైతే 2, 3 తాలూకాలకు ఒక కోర్టు ఉందో, ఎక్కడైతే ఎక్కువ కేసులు వున్నాయో అక్కడ సత్వరంగా ఒక కోర్టు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను తెలుగును రాష్ట్ర స్థాయిలో అన్ని ఆఫీసులలో వాడాలని అన్నారు. కోర్టులలో కూడా వాడాలని అన్నారు. ఉత్సాహం ఉన్న కొంతమంది జడ్జీలు జడ్జిమెంటులు తెలుగులో వ్రాయడం జరిగింది. సంపూర్ణంగా ఎక్కడా రాలేదని మనవి చేస్తున్నాను కోర్టుద్వారా జారిచేసే సమన్లు కాని మిగిలిన విషయాలు కాని ఇంకా ఇంగ్లీషులో వస్తున్నాయి. కొన్నిసార్లు సమన్లు చేరినా ఆయన అర్థంకాక కోర్టుకు రాకపోతే సివిల్‌లో అయితే ఎక్సపార్టీ ఇష్యూ చేస్తున్నారు. క్రిమినల్‌లో అయితే నాన్ బెయిలబుల్ వారంటు ఇష్యూ చేస్తున్నారు. దానివల్ల ఆయన కొన్ని బాధలకు గురై ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మనవిచేస్తున్నాను. ఇంగ్లీషులో చేసిన లోకల్‌గా ఉన్నటువంటి భాషలో ఈ సమన్లు మొదలైనవి ప్రింటుచేసి వాడుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

కోర్టులలో పనిచేసే అడ్వకేట్సు వెల్ఫేరు కోసం కొంత ఫండు చేయాలనే విషయం గురించి ఇదివరకు ఒకసారి ఈ శాసనసభలో చర్చకు వచ్చింది. అన్ని డిపార్టుమెంట్సులోను పనిచేసే ఉద్యోగులకు ఇటువంటి సదుపాయం ఉంది. ఎవరైనా అనుకోకుండా అకస్మాత్తుగా మరణిస్తే వారి భార్యాపిల్లలకు ప్రభుత్వపరంగా కొంత సహాయం లభిస్తున్నది కాని ఈ సమాజంలో జరుగుతున్న అవినీతిని దూరం చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉన్న న్యాయవాదుల వెల్ఫేరుకు ఎటువంటి స్కీము లేకుండా పోయింది. 70 సంవత్సరాల పైబడి ఏమి పని చేసుకోలేని పరిస్థితులలో ఉన్నటువంటి అడ్వకేట్సుకు కొంత పెన్షను ఇవ్వడం కాని కొంత సహాయం చేయడం కాని జరగాలి. అలాగే వారి కుటుంబానికి సహాయం చేయడం కాని చేయాలి. దీనికి ఫండు ఎలాగ ఏర్పాటు చేస్తారు? ఇదివరకు వకాలత్‌పైన ఒకటి, రెండు రూపాయల

ఎక్కువ తీసుకోవాలని అనుకున్నారు. లేకపోతే వేరే విధంగా అయినా కరెక్టు చేయాలని అనుకున్నారు. దానికి ప్రభుత్వం కూడ కొంత సహాయం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అడ్వకేట్సు వెల్ఫేరు ఫండు యాక్టు పాస్ అయింది. రూల్సు ఫ్రేం అయినాయా? అప్పుడే సంవత్సరం పైన అయిపోయింది. ఎప్పుడు అవుతాయి? Why delay? Why should the Government take so much time?

Sri H B Narse Gowd —Can I reply now or later?

Mr Speaker —I think if you give the reply now it will be better

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— దీనిలో అన్ని పూర్తి అయినాయి. అయితే అడ్వకేట్సు వెల్ఫేరు ఫండు యాక్టు క్రింద మూడు రూపాయల స్టాంప్ ప్రింటు చేయాలి. స్టేషనరీ వారిని అడిగితే We are not in a position to print అంటున్నారు. బార్ కౌన్సిలు వారిని అడిగాము. మీకు ఎలాగ ఉండాలి అంటే Very lately they communicated the model of the stamp ఒకటి, రెండు మాసాల లోపల దానిని ప్రింటుచేయించి దానిని అమలులో పెడతాము.

మిస్టరు స్పీకర్ :— రూల్సు ఏమి అయినాయి?

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— రూల్సు అన్నీ ఫ్రేం అయి సిద్ధంగా ఉన్నాయి స్టాంప్ ప్రింటు కావాలి, నోటిఫికేషను కావాలి. స్టాంప్ ప్రింటు అయితే నోటిఫికేషను ఒక గంటలో ఇష్యూ చేస్తాము.

Mr Speaker —Did you frame the rules?

Sri H B Narse Gowd —Without notification I cannot do

Mr Speaker —First you frame the rules and then you can think of getting stamp ready Under what provision are you going to print the stamps? First you frames the rules

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :—రూల్సు రెడీ అయినాయి.

శ్రీ పి. చంద్రశేఖర్:—కోర్టులలో జడ్జిమెంటు తయారైన తరువాత కాని లేకపోతే ఒక సాక్షి సాక్ష్యం చెప్పిన తరువాత సర్టిఫైడ్ కాపీలు కావాలని అంటే చాలా ఆలస్యం అవుతున్నది. అక్కడ అవినీతికి ఆస్కారం ఏర్పడుతున్నది. అవితొందరగా కావలసిన వారు సెక్షనులో డబ్బు ఇస్తే సాయంత్రానికల్లా వస్తాయి. లేకపోతే వారం రోజులు అయినా కాని రావడం లేదు. దీనికి నేను ఒక సూచన చేస్తున్నాను. మీ దగ్గర టైపు చేసిన మాటర్ ఉంటుంది. దాని ఫోటోస్టాట్ కాపీలు ఇవ్వడానికి అభ్యంతరం లేకపోతే అవి ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. జడ్జిమెంటు ఆర్డరు చేసేప్పుడు జడ్జిమెంటు సర్టిఫైడ్ కాపీ తీసుకోమని చెప్పండి. అలాగే ముఖ్యంగా సెషన్ కోర్టులలో పనిచేసే అడ్వకేట్సుకు అక్కడి ఇబ్బందులు తెలుసు సాక్ష్యం చెప్పిన తరువాత

తరువాత రోజు కొంతమంది సాక్ష్యులు వస్తారు. వీరిని విచారణ చేయాలను కుంటే అంతకుముందు రోజు సాక్ష్యం ఏమి చెప్పారో దానిమీద ఆధారపడవలసి వస్తుంది. అటువంటప్పుడు సర్టిఫైడ్ కాపీ కావాలని అంటే మొత్తం సాక్ష్యాలు అయిన తరు వాత అవి దొరుకుతాయి. కర్నాటకలోని రాయచూరు కోర్టులో నేను ప్రాక్టీసు చేసినప్పుడు చూసాను. జడ్జీగారి దగ్గర ఉన్నటువంటి క్లర్కు సాక్ష్యం టైపు చేస్తూ ఉంటాడు. 3 కార్బన్ కాపీలు పెడతారు ఒరిజినల్ కాపీ జడ్జీగారు తీసుకుంటారు ఒక కాపీపి.పి. కి యిస్తారు ఒక కాపీ డిఫెన్సు లాయరుకు ఇస్తారు. ఈ విధంగా మనంకూడా రూల్సు ఫ్రేం చేసుకొని ఒక కాపీ డిఫెన్సు లాయరుకు, ఒక కాపీ పి.పికి ఇస్తే ఆ ఇద్దరు కష్టపడి ఆ కేసును ఎవరికి తోచిన విధంగావారు సరిగా వాదించ డానికి ఆస్కారం ఉంటుంది తద్వారా మనం న్యాయాన్ని తీసుకొని రావడానికి అవకాశం ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. మనం చాలా చోట్ల కొత్త కోర్టులు కట్టిస్తున్నారు. రకరకాల ఫంక్షన్సు చేసుకొంటున్నాము. ఆ ఫంక్షను చేసుకొనన్నప్పుడు అక్కడికి న్యాయాదీశులు హైకోర్టు నుంచి కాని సుప్రీం కోర్టునుంచి కాని వస్తున్నారు. కాని అక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించడం లేదు వారికి ఇన్విటేషన్సు పంపిస్తున్నారు కాని ఆ మీటింగులో మీ అభిప్రాయాలు చెప్పండి అని ఆయనకు ఎటువంటి స్థానం కల్పించడం లేదు. ఆ విధంగా కల్పించకపోతే ఒక ఎమ్. పి కాని ఎమ్. ఎల్. ఎ కాని మండల ప్రెసిడెంటు కాని అక్కడకు రావడానికి ఆస్కారం ఏర్పడడం లేదు. అందుచేత అటువంటి సమయంలో ప్రజాప్రతినిధులకు కూడా స్థానం కల్పించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

స్టేషనరీ విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. నేను ఒకసారి ప్రింటింగు ప్రెస్‌కు వెళ్లాను. 1974 వ సంవత్సరంలో నేను రెవిన్యూ డిపార్టు మెంటులో క్లర్కుగా పని చేసేప్పుడు స్టేషనరీ రిసీవ్ చేసుకొనడానికి వెళ్లాను. అప్పటి పరిస్థితి చూసాను. అక్కడ ఇచ్చేస్టేషనరీకి డిపార్టుమెంటు బైటకు వచ్చే స్టేషనరీకి చాలా వ్యత్యాసం ఉంటుంది. అక్కడ 12 పెన్సిల్సు ఇస్తే ఆ గేటు దాటి వచ్చేప్పటికి 6, 8, పెన్సిల్సు అవుతాయి. అక్కడ ప్రతివారికి ఇచ్చుకొంటూ రావాలి. అందరూ కమ్మక్కయి ఉంటారు. దానిని నిరోధించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఇష్యూ చేసింది ఎంత, మిగిలిన స్టాకు ఎంత అని వెరిఫై చేస్తే తెలుస్తుంది.

ఫైర్ సర్వీసెస్ గురించి రెండు విషయాలు మనవిచేస్తాను. మనం ఫైర్ స్టేషన్సు చాలా చోట్ల ఏర్పాటు చేసుకొంటున్నాము. సంతోషం. ఈనాడు పెద్ద పెద్ద పట్టణాలలో పలు అంతస్తుల భవనాలు కడుతున్నారు. అక్కడ ఏమైనా అగ్ని ప్రమాదం ఏర్పడితే ఫైర్ ఇంజన్సు రావడం ఏదో నీరు చల్లి ఆర్పడంవరకే జరుగు తున్నది. పై అంతస్తులలో ఏమైనా ప్రమాదం జరిగితే ఆపదలలో ఉన్నవారిని రక్షించుకొవడానికి మన దగ్గర ఏవీూ లేదు. పై అంతస్తులలో ఉన్నవారిని ఆ సమ యంలో క్రిందికి తీసుకొని రావడానికి మన దగ్గర ఆస్కారం లేదు. డిల్లీ, బొంబాయిలలో

అటువంటి ఏర్పాట్లు చేసుకున్నారు. హైదరాబాద్ చాలా పెద్ద పట్టణం అయింది. హైదరాబాద్‌లో చాలా పెద్ద భవనాలు వస్తున్నాయి. కనుక ఇక్కడ కూడా మనం అటువంటి సదుపాయంను కలుగజేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. అంబులెన్సులు కొనవలసిన అవసరం వుంది. జిల్లా స్థాయిలో ప్రతి ఫైర్ స్టేషనుకు ఒక అంబులెన్సు కొనవలసిన అవసరం ఉంది. బిల్డింగులు కూడా ఫైర్ డిపార్టుమెంటు వారి నిబంధనలకు లోబడి ఇచ్చితంగా ఉండే విధంగా కడితేనే మునిసిపల్ డిపార్టుమెంటు పర్మిషను యివ్వాలి. ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంట ఒ.కె. చేస్తేనే మునిసిపాలిటీలు పర్మిషను యివ్వాలి. అటువంటప్పుడు ప్రమాదాల చాలవరకు ఆపుచేయడానికి వీలు అవుతుంది. పోలీసు డిపార్టుమెంటు గురించి చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తరువాత లా అండ్ ఆర్డరు పరిస్థితి బాగుంది. 83 కన్నా ముందర ఉన్నటువంటి పరిస్థితులు కాకుండా—ఈ ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తరువాత రాష్ట్రములో ఉన్నటువంటి అల్లకల్లోలాన్ని మాక్జిమమ్ లెవల్‌కు అణచివేసి ప్రతి వారికి భద్రత కల్పించే స్థాయికి వచ్చింది. ఈ రోజున మనిషి భద్రతతో జీవిస్తున్నాడు. కాని క్రింది స్థాయిలో పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన వారు పోలీసు స్టేషనులో పని చేసే యస్.ఐ కి ఎవరైన ఒక యం. యల్. ఏ. ఫోన్ చేస్తే యస్. ఐ గారు ఉన్నారా అని అడిగితే చెప్ప యస్ ఐ ని మాట్లాడుతున్నానని అని అంటాడు. కనీసం వారు చెప్పండి అని అంటే బాగుంటుంది. వారు భాషను వాడే దాంట్లో మార్పు రావాలి. వారి బిహేవియరులో మార్పు రావాలి. వీరిలో రిక్రూట్‌మెంటుకు ముందు ఉన్నటువంటి ఎఫిషియన్సీ ఉద్యోగంలోకి వచ్చాక తగ్గిపోతున్నది. ఎఫిషియన్సీ పెంచాలి. వీరికి ట్రైనింగు యిచ్చి పోస్టింగు యిచ్చిన తరువాత ముందు ఉన్నటువంటి ఎఫిసియన్సీ ఉండడం లేదు. ఆ ఎఫిసియన్సీ ఉద్యోగంలోనికి వచ్చాక చూపించలేక పోతున్నారు. వీరికి పరీక్ష పెడితే ఫెయిల్ అవుతారు. రోజూ యిదివరలో డ్రిల్లు చేసేవారు. యిప్పుడు డ్రిల్లు చేసే అలవాటు మానుకున్నారు. ఏ స్వాతంత్ర్య దినోత్సవం గురించి ఆగస్టు 15 నాటి కోసమో, లేకపోతే రిపబ్లిక్ డే జనవరి 26 వ రోజున పేరేడ్ గ్రౌండులో విన్యాసాల కోసం ఏ పది పదిహేను రోజులు అందు మాత్రమే వీరు డ్రిల్లు చేస్తారు. తతిమా రోజుల్లో వీరు డ్రిల్లు చేయడం లేదు. ప్రతి రోజూ వీరు డ్రిల్లు చేసినట్లయితే వీరు బాడీని కంట్రోలులో పెట్టుకుని ఎఫిషియన్సీ పెంచుకుని శక్తిసామర్ధ్యాలను కూడా పెంచుకోగలుగుతారు. వీరి ఎఫిషియన్సీ పెంచడానికి రోజూ డ్రిల్లు చేయించాలి. ఎక్సర్‌సైజులు చేయించాలి. బాడీలు బాగా పెరిగి అంద వికారం కాకుండా ఉంటారు అప్పుడే రోజూ ట్రైనింగు యిస్తే ఎఫిషియన్సీ కూడా పెరుగుతుంది. టార్చరు విషయానికి వస్తే యిప్పటికి అప్పటి బ్రిటిష్ వారు టైములో చేసిన పద్ధతులే అవలంభిస్తున్నారు. టార్చరు విషయంలో సామాన్య మానవుని ఆ పద్ధతులు అవలంభించి చాల బాధలు పెడుతున్నారు. ప్రపంచంలో బ్రిటిష్ పోలీస్ వారిని చాలా గౌరవించేవారు. బ్రిటిష్ పోలీసులు ఎవరికైనా అక్కడ దారి తెలియక పోతే దారి చూపించుతారు. రోడ్డు దాటలేకపోతే రోడ్డును దాటిస్తారు. ప్రజల

సా. 5–50

పట్ల చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు యిక్కడ ఎవరికైన దారి తెలియక అడిగితే వీరు సమాధానం చెప్పరు. వేరే బాషలో మాట్లాడుతారు. ఉర్దూ బాషలో మాట్లాడుతారు. పోలీసు స్టేషనులలో టార్చరు పద్ధతి మారలేదు. సామాన్య మానవుడు ఆ పద్ధతికి తట్టుకోలేకపోతున్నాడు. లాక్ అప్ డెత్స్ విషయంలో ఆలోచిస్తే నేటి సమాజంలో సామాన్య మానవుడు తీసుకునే ఆహారము వలన శక్తి లేకుండా పోతున్నది తినే వాటిలో మందులు వేసినటువంటి పదార్థాలు వాడడం వలన బలము లేక శక్తిహీనుడై వీరు పెట్టే టార్చరు విధానానికి తట్టుకోలేక పోతున్నాడు.

Mr Speaker —Be reasonable in your argument Today your stand is much above that what it used to be previously You say police has become more powerful so that people are not able to withstand Our health has gone up. Our minimum age is 60 years

శ్రీ పి. చంద్రశేఖర్ :—ప్లేగు, కలరా వంటి వ్యాధులు తగ్గడం వలన జీవన ప్రమాణం పెరిగింది. శరీర బలం పెరగలేదు. ఆఖరికి బిచ్చగాడుకూడా అయిదు కిలోమీటర్లు తిరిగి బిచ్చమెత్తుకోలేకపోతున్నాడు. వాడు కూడా బస్సులో తిరుగుతున్నాడు మీ టార్చరు విధానాన్ని మార్చుకోండి. ఇంటరాగేషను విధానాన్ని మార్చుకోండి. జడచర్ల ఈ మధ్యన పోలీసు స్టేషనులో ఒక కుర్రవాడు చచ్చిపోయాడు. చనిపోయిన తరువాత ఏదో మెజిస్ట్రీరియల్ ఎంక్వైరీ అని వేడతారు. యిట్లాంటివి జరుగకుండా చూడాలి. ఇట్లాంటివి జరగడం వలన ఈ వ్యవస్థకు సిగ్గు చేటు అని ఈ ప్రభుత్వానికి చెప్పవలసి వస్తున్నది. యిట్లాంటివి జరుగకుండా ముందు ముందు నిరోధించండి. దేశంతో—డిల్లీలోను, యితర రాష్ట్రాలలోను సెక్యూరిటీ గార్డ్సును ఇంప్రూవ్ చేసుకుంటున్నారు. సెక్యూరిటీ గార్డ్సుకు పవరేట్ ట్రైనింగు యిస్తున్నారు. వారి ఎఫిషియన్సీని మాత్రము 90 శాతము కూడా కాపాడుకోలేకపోతున్నారు. వారికి శరీర దారుఢ్యము ఉండడము లేదు. ముఖ్యమంత్రిగారి దగ్గర ఉన్న సెక్యూరిటీ గార్డ్సును మనం చూస్తున్నాము. స్టెన్‌గన్ పట్టుకుని వారు ఒక గంటసేపు నిలబడి పని చేయలేకపోతున్నాడు. వీరు ముఖ్యమంత్రిగారిని, వి ఐ పి ని ఏ విధంగా కాపాడుతారు. వారి ప్రాణాలు ఏ విధంగా కాపాడుగలుగుతారు? వీరికి కూడా పోలీసు డిపార్టుమెంటు వారితో సమానంగా చేయాలి. వీరికి ఫ్యామిలి ప్రాబ్లెము వుండకూడదు ఫ్యామిలీ ప్రాబ్లము ప్రభుత్వము తీసుకున్నప్పుడే వీరు వారి డ్యూటీ పట్ల శ్రద్ధ వహించగలుగుతారు. కాబట్టి వీరి విషయం పట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసకోవాలి. ట్రాఫిక్ విషయానికి వస్తే రోడ్డు డివైడర్సు వేసుకున్నారు. కాని రిఫ్లెక్టర్సు లేవు కాని ఎదురుగా వెహికల్ వస్తున్నప్పుడు చాలా వెహికల్స్ వీటిని దాటిపోతున్నవి. రోడ్డు మీద లైన్సు వేశారు. రోడ్డు అంతా గుంతలు ఉన్నాయి. మేన్‌హోల్స్ ఉన్నాయి. వాటిని తప్పించుకుంటూ పోవాలంటే ఒక్కొక్కసారి వాటిని తప్పించుకుని పోవాలంటే లైను దాటి పోవాలి. అటువంటప్పుడు పోలీసు వారు రోడ్డు కావి లైనుదాటారు అని చెప్పి పైను వసూలు చేస్తూ ఉన్నారు. ఈ విధంగా

వారి దగ్గిర వసూలు చేయడం మంచి పద్ధతికాదని మనవి చేస్తున్నాను. అట్లాగ వసూలు చేయకూడదని నేను మనవి చేస్తున్నాను. చాలా పోలీసు స్టేషన్లకు టెలిఫోన్స్ లేవు. యిదే విషయాన్ని నేను 1983 సంవత్సరం నుంచి చెబుతూ వస్తున్నాను. మీరు పోలీసు వారికి వైర్‌లెస్ సెట్స్ యివ్వడం వలన వారికి ఉపయోగం ఉంటుంది కాని ప్రజలకు దాని వలన ఉపయోగం లేదు. ఎవరైనా ఫోన్ చేయాలంటే అక్కడ ఫోన్ లేని కారణంగా ఎమర్జన్సీగా ఏదైనా పోలీసుకు ఇన్‌ఫార్మ్ చేయాలంటే పోలీసు స్టేషనుకు వెళ్లవలసిందే. ఒక డెకాయిట్ జరిగినా, ఒక దొంగతనం జరిగినా అక్కడకు నడిచి వెళ్లి చెప్పవలసిందే. కాబట్టి ప్రతి పోలీసు స్టేషనుకు టెలిఫోను సౌకర్యం కల్పించాలి.

మిస్టర్ స్పీకర్ :- పోలీసు స్టేషన్స్‌లో టెలిఫోను సౌకర్యం లేదని ఎవరు చెప్పారు మీకు. ఫోను నెంబరు 33 కు ఫోను చేయవచ్చును. ఏదైనా ఎమర్జన్సీ వస్తే ఏదైనా క్రొత్తగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్సులో ఏర్పాటు చేయలేదేమో కాని పోలీసు స్టేషన్సులో టెలిఫోను సౌకర్యము ఉంది

శ్రీ పి. చంద్రశేఖర్ :- ...చాలా పోలీసు స్టేషన్సులో టెలిఫోను సౌకర్యము లేదు అధ్యక్షా. పోలీసు ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటులో చాలా అవినీతి పెరిగింది. పై ఉన్న అధికారులు అవినీతి కార్యక్రమాలు చేస్తే క్రింద ఉన్న అధికారులు కూడా చేసే ఆస్కారం ఉంటుంది. పై స్థాయిలో అవినీతి కార్యక్రమాలు సాగించకుండా ఉంటే క్రింది స్థాయిలో కూడా బాగా ఉంటుంది. రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు గురించి హరిజనుల పట్ల జరిగిన సంఘటనల పట్ల గురించి చెప్పారు. బీహారులో జరిగి నప్పుడు ఏమి చేస్తున్నారని నేను అడుగుతున్నాను. దీనిని గమనించవలసి ఉంది. అన్యాయం జరిగితే అన్యాయం అని చెప్పవలసి ఉంటుంది. ప్రభుత్వం పైన నింద మోపే పద్ధతిని మానుకోవాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— చంద్రశేఖర్ గారు చాలా పాయింట్స్ చెప్పారు. పోలీసుకు డిసిప్లిన్, ఫిజికల్ ట్రెయినింగ్ కావాలి అది లోపించిందని అన్నారు అది తప్పకుండా నేతుచా పాటిస్తే, దాని ఇమేజ్ పెరిగి రాష్ట్రానికి చాలా మేలు చేసినట్లవుతుంది సా. 6-00

శ్రీ ఎం. రాజయ్య(ఆందోల్)—అధ్యక్షా, ఇపుడు జరుగుచున్న చర్చల్లో ముఖ్యంగా పోలీసు అండ్ అడ్మినిస్ట్రేషన్ జస్టిస్‌పైన కొన్ని విషయాలు మాట్లాడదలచుకొన్నాను. ఇపుడు గౌరవ సభ్యులు కొందరు మాట్లాడుతూ, సంస్కృతి, చట్టాలు అనే విధానాన్ని గురించి మాట్లాడారు. చాలా సంతోషం. ఎప్పుడయితే సంస్కృతి దెబ్బతింటుందో చట్టాలు అవసరపడతాయనేది అందరికి తెలుసు. ఈ రాష్ట్రములో పోలీసు వ్యవస్థను బాగు చేయడానికి గాని, దీని ద్వారా కోర్టులలో న్యాయం జరగడానికి గాని, ఆ అవకాశం ద్వారా, ప్రజలకు మేలు జరగాలి, న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ రెండు సంస్థలు పనిచేస్తున్నాయి దానికి నేను సంతృప్తి పడుతున్నాను. లా అండ్ ఆర్డర్ పరిస్థితిజక వాడు చూస్తే, ఇది ఏరకంగా వాడు ఏరకంగా ఈ వుండేది వుంటున్నది గౌరవ సభ్యులకు అందరికీ

అయినా ఈ వ్యవస్థను పటిష్టము చేయడానికి పోలీసు డిపార్టుమెంటు వారికి అన్ని బాగా తెలుసు సౌకర్యాలు కలిపిస్తూ, ప్రజలకు అండగా వుండడానికి ఈ ప్రభుత్వము తీసుకొన్న చర్యలపైనా సంతోషాన్ని వెలిబుచ్చుతున్నాను ముఖ్యంగా న్యాయ పోలీసు వ్యవస్థ అని అన్నపుడు, ఎప్పుడయితే కంప్లయింట్ పోలీసు స్టేషన్‌లో చేస్తారో, ఎఫ్. ఐ. ఆర్ ఇష్యూ చేస్తారు అప్పటినుండి జడ్జిమెంట్ వచ్చేవరకు, ఏవ్యవస్థ జరుగుచున్నదో దానిని గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది ముఖ్యంగా ఈ మధ్య నేను కొన్ని కేసులు చూచినపుడు కంప్లెయింట్‌లో వ్రాసిన పేర్లు అవి సరిగ్గా లేవు. కంప్లెయినెంట్ సంతకం చేయలేదని కొన్ని నాదృష్టికి రావడం జరిగింది దీనిని పటిష్టము చేయడానికి—మరి ముఖ్యంగా—ఏదో కానిస్టేబుల్స్ ద్వారా, ఇతర పోలీసు ఆఫీసర్ల ద్వారా కాకుండా, చాలా ఘోరమైన ఇన్సిడెంట్స్ జరిగినప్పుడు, ముఖ్యమైన అధికారులు, సిబ్బంది దగ్గరలో వుండి కంప్లెయింట్ వ్రాయించుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. ఎంతో పటిష్టంగా పనిచేస్తున్నప్పటికి, కొందరు సభ్యులు అధికారంలో వున్న పార్టీకి పోలీసు సహకరిస్తున్నదని అనడంలో అర్థం లేదు ఉదాహరణకు— పోలీసు స్టేషన్‌లో కంప్లెయింట్ ఫైల్ చేసినప్పుడు, ఏ చిన్న కేస ఫైల్ చేసినా, వాళ్లు ఏ రకంగానైనా తిప్పాలనుకొన్నప్పుడు, దాని పైన వాళ్ళు కావలసిన సెక్షన్స్ వేస్తారు. ముఖ్యంగా నేను ఈ మధ్య, జరిగిన ఒక ఇన్సిడెంటును చెబుతున్నాను. ఉదాహరణకు—చిన్న కొట్లాట జరిగినప్పుడు, దానిలో గొడవ జరిగినప్పుడు, సెక్షన్ 307 ఎట్రాక్ట్ కానటువంటి పదాలు కంప్లయింటులో లేనప్పటికీ 307 వారిపై రుద్ది, వారిని వెంటనే ఆ సెక్షన్‌పై అరెస్టు చేశారు. అందులో ముఖ్యంగా మా తెలుగు దేశం కార్యకర్తలను చాలా మందిని అరెస్టు చేశారు. అంతే కాకుండా, 302 ఇదేరకంగా జరిగింది. ఎప్పుడయితే కంప్లయింట్ వ్రాశారో, దానిలో ఎవరి పేర్లు వున్నాగాని, వారు ఆ అక్ట్ చేస్తున్నారా లేదా అనేది చూడకుండా ఎఫ్. ఐ. ఆర్.ను ఇష్యూచేసి, వారిని ఎరెస్టు చేశారు. ఇటువంటి విషయాలలో ముఖ్యంగా పై అధికారులకు, మీ ద్వారా హోం మినిస్టరు గారికి మనవి చేస్తున్నాను అటువంటి ఇన్సిడెంట్స్ మీ దృష్టికి వస్తే, దానికి దానికి బాధ్యులైన వారిని శిక్షించండి. ఎఫ్. ఐ. ఆర్ ఇష్యూ అయిపోయి, అరెస్టు అయిపోయి, బెయిల్ దొరికేంత వరకు ఎంత హెరాస్‌మెంట్ జరుగుచున్నదో మీకు చెప్పవలసిన అవసరం లేదు.

క్రిమినల్ కేసులల్లో చూస్తే, సిటీలో చాలా క్రిమినల్ కేసులు తగ్గిపోయాయి అడ్వకేట్స్ నాదగ్గరకు వచ్చి చెబుతుంటారు. 307, 302, 325 సెక్షన్స్ తప్ప వేరే ఏ కేసులు న్యాయంగా అక్కడ ఫైల్ కావడం లేదు. దీన్నిబట్టి గమనించవచ్చు కేసులు జరుగుచున్నాయాలేదా? అక్కడ హెరాస్‌మెంట్ జరుగుచున్నదా లేదా ఆలోచించాలి. కోర్టులలో క్రిమినల్ కేసులు ఫైల్ అయినపుడు, నాకు తెలిసినంతవరకు వారికి ఒక బాటా ఇస్తారు. దిన దివానికి ఇంత ఖర్చు క్రిందచెప్పి, డబ్బులు ఇస్తారు ఒక వాడు రు. 1.50 వుండేది. అది ఇంత వరకు మార్చలేదు. ఈ మధ్య దానిని మార్పుచేస్తు, రు. 8–10 లు చేశారని విన్నామేగాని, అది ఇంప్లిమెంట్ అయినట్టు నా దృష్టికి రాలేదు. అటువంటిది వుంటే, మంత్రి వర్యులు పరిశీలన చేయించి ఇంప్లిమెంట్ చేయించాలనికోరుతున్నాను.

సివిల్ కేసులు కుప్పలు తెప్పలుగా ఎన్నో పెండింగులో వున్నాయి తగ్గించడానికి డేటాఫ్ ఫైలింగ్ తప్ప, డేటాఫ్ ఇష్యూస్ చూడడం లేదు. మెత్రీసంస్థలు వున్నప్పటికీ, ఏండ్ల తరబడి పెండింగులో వున్నాయి. హై కోర్టులో గాని, క్రింద కోర్టులలో గాని, కొన్ని కేసులు ఫెయిల్ అవుతున్నాయి. అవి ఏండ్లతరబడి కౌంటర్ లేకుండా, నడుస్తున్నాయి. ఏదయినా పేద హరిజనుల కొరకు గాని, బి. సి. కొరకు గాని, హౌస్‌సైట్స్ యివ్వాలని సర్వే జరపగానే, ఆ ఆసామి వెళ్ళి, హైకోర్టుకు వెళ్ళి స్టే తెస్తే, 4–5 సంవత్సరాల వరకు కేసు పూర్తికాదు.

( శ్రీ డి చిన్నమల్లయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు. )

ఈ నాడు లీగల్ అడ్వైజర్స్‌గా లా ఆఫీసర్లున్నారు. వీరు స్పీడప్‌చేసి, ప్రతి కేసుపై కౌంటర్ ఫైల్‌చేసి, వెంటనే అటువంటికేసులను పూర్తిచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈనాడు ఎన్నో కోడ్స్, క్రిమినల్ కోడ్సేకాకుండా స్పెషల్ మొబయిల్ కోర్టులను స్థాపించారు. దీనివల్ల, గ్రామాల్లో వున్న పేద ప్రజానీకానికి, దూర ప్రాంతాలకు వెళ్ళి కోర్టుల్లో ఎటెండ్‌కాకుండా, దీనిలో అందరి సహకారం ప్రభుత్వముద్వారా తీసుకొంటున్నందుకు నేను సంతోషపడుతున్నాను ఈ మధ్య పేద ప్రజలు ఏ లిటిగేషన్‌లో ఇరుక్కున్న, వారు ఎడ్వకేట్ ఆఫీసుకు వచ్చే పరిస్థితిలో లేరు. వారికి సహాయం చేయడానికి ప్రతి కోర్టులో లీగల్ సెల్ పెడితే అంటే లీగల్ ఎయిడ్ కమిటీలు ఇదివరకే వున్నాయి. కాని వాటికి తోడుగా ఒక లీగల్ సెల్‌ను వేస్తూ, అడ్వకేట్స్ పేదప్రజానీకానికి సహాయం చేయడానికి ముందుకు ఎవరయితే వస్తారో, వారిద్వారా, చిన్న చిన్న కేసులను పరిష్కారము చేయడానికి, వారి కేసులలో వాదించడానికి అవకాశం ఇవ్వాలని సా. 6–10
కోరుతున్నాను .ఇపుడు 17 మొబైలు కోర్ట్సు ఉన్నాయి. ఇపుడే గౌరవ సభ్యులు చాలమంది చెప్పారు, హరిజనులపైన, గిరిజనులపైన మహిళల పైన జరుగుతున్నటువంటి అత్యాచారాలు వీటన్నిటిని చూస్తూ ఉంటే ఈనాడు మనకు విదితం అవుతున్నది ఏమిటంటే, మన ప్రాంతం లోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా మనిషికి మనిషికి మధ్య ఉండవలసినటువంటి అనురాగము ప్రేమ అనేది దూరము అయిపోయి దయాదాక్షిణ్యాలు లేకుండా ఉన్నటువంటి, చంపుకున్నటువంటి ఇన్సిడెంట్స్ మనం చూస్తూనే ఉన్నాము. ఈనాడు బీహారులో చూస్తే నిన్న గాక మొన్న జరిగినటువంటి సంఘటన కాకుండా అంతకుముందు కూడా జరిగినటువంటి హత్యలు చూసినా దీనివి బట్టి ఒక మనిషికి ఇంకొక మనిషికి ఏ రకంగా అనురాగం పెరిగిపోతూ ఉందో లేక తగ్గిపోతూ ఉందో దీనిని మనం గమనించాలి ఈనాడు ప్రవేశ పెట్టినటువంటి ఈ డిమాండ్స్‌ని నేను సంపూర్ణంగా బలపరుస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్:– అధ్యక్షా, హోంశాఖ, న్యాయశాఖ పద్దులు మీద ప్రవేశ పెట్టినటువంటి డిమాండ్స్‌ను వాటిని నిధుల రీత్యా సమర్థించడం అనేటటువంటి సమస్య కాదు గాని కొన్ని విషయాల మీద అయినా అవగాహన అనేటటువంటిది చేసుకోవలసిన

అవసరం ఉంది. అసలు ఈ పోలీసు వ్యవస్థకు సంబంధించిన విషయం వస్తే అనే మంది గౌరవ సభ్యులు అటు అవతల పక్షము వారు ఇటు ఇవతలి పక్షము వారు చెప్పేటటు వంటి సమస్యలను అన్నిటిని పరిశీలన చేసినా జరిగేటటువంటి ఇన్సిడెన్సులను దృష్టిలో పెట్టుకున్న లేకుంటే ఇచ్చినటువంటి నివేదికలను పరిశీలించినా అర్థము అయ్యేది ఏమిటంటే అసలు పోలీసువ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయి ఉన్నది. అసలు సమస్యలను పరిష్కారం చేయకుండా ఆందోళనకు పట్టిస్తారు, అటువంటి పరిస్థితులలో ఉంది ఉద్యోగులైనా కార్మికులు ఎక్కడైనా సమ్మెలు చేసినటువంటి సందర్భంలో గాని మరి ఇంకా ఏమైనా ఉద్రిక్త పరిస్థితిలో ఉండేటటువంటి సందర్భంలో గాని ఒక సామాన్యమైనటువంట మనిషి పోలీసు స్టేషనుకి వెళ్లి తమ సమస్యలు చెప్పినటువంటి సందర్భంలో గా: అవలంబించే పద్ధతి ప్రజా వ్యతిరేక మైనటువంటి పద్ధతి నియంతృత మైనటువంట పద్ధతి ఏదైతే డిపార్టుమెంటులో పేరుకుపోయి ఉన్నది. ఇది చాలా క్రూరమైనటువంట నైజాము నవాబు పాలనను పోలినటువంటి సంఘటనలు అనేటటువంటివి జరుగుతు ఉన్నాయి. నిన్న మొన్ననే కొత్త గూడెం దగ్గర లాలు అనేటటువంటి ఒక సింగరే కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడిని హత్య చేసినటువంటి ఘటన గాని దా మీద చర్యలకు సంబంధించిన విషయంలో గాని చాలా తాత్సారము అయినటువం పద్ధతిలో మరి ఆయన ఇది చేయడం అనేది జరుగుతూ ఉంది మామూలు వాళ్ల నక్సలైట్లుగా పోలీసులే తయారు చేస్తున్నారు అని అనేక మందిలో ఉన్నది ఈ వే నక్సలైట్ల పేరుతో అమాయకులను పోలీసు స్టేషనులకు తీసుకు వెళ్లి డబ్బులు ఇ వారిని వదిలి వేయడం డబ్బులు ఇవ్వనటువంటి వాళ్లను పోలీసు స్టేషనులో ఉంచడ అసలు 24 గంటలకంటే ఎక్కువ ఉండడానికి వీలు లేదు అనే నిబంధనలు ఉన్నప్పటి నిబంధనలను ఉల్లంఘించి ఇష్టారాజ్యం అనేటటువంటిది సాగించడం అనేది జరు తున్నది. అన్ని పార్టీలకు సంబంధించినటువంటి ప్రజానాయకులు పోయి, ప్రజా ప్ర నిధులు పోయి అడిగినప్పటికి అయినా వాళ్లు ఎవరిని పట్టించుకోవడంలేదు. డబ్బు ఇచ్చినటువంటి వారిని మాత్రము విడుదల చేయడం అనేది జరుగుతున్నది. కోర్టు తీసుకు పోయి చేసే సంఘటనలు అనేకమైనటువంటివి. మరి ప్రజాస్వామ్య హక లకు, పౌర హక్కులకు, రక్షణ కలిగించవలసినటువంటి బాధ్యత న్యాయ వ్యవస్థ కాపాడవలసినటువంటి, ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాలను కాపాడవలసినటువం ప్రభుత్వం మీద ఉన్నది చట్టాలను ఉల్లంఘిస్తే అసలు న్యాయం అనేటటువం పేదవాడికి ఎక్కడ ఉంటుంది? ఈ రాష్ట్రం ఒక పోలీసు రాజ్యంగా మారిపోయి ఉన అనేది ఏ కోణము నుంచి చూసినప్పటికి అయినా అర్థము అవుతూ ఉంది. అదిలాబ జిల్లాలో నిజంగానే పోలీసులు పది మందిని చంపడం చాలా దురదృష్టకరమైన ఘట ఆలంపల్లి అనేటటువంటి దగ్గర చంపడం జరిగింది. దీనిని ఎవరు సమర్థించ ఇది క్రూరమైనటువంటి చర్యే దీనిని ఖండించవలసిందే. మేము ఖండించడం అ జరుగుతూ ఉంది. అయితే దీని ఫలితంగా ఆదర్శ జిల్లాగా, ఏదో పేరుకు ఆ జిల్లా పెట్టడం అనేది జరిగింది ఆ ఆదర్శ జిల్లాలో పోలీసులు ఎదుర్కొనే సమస్య కూడా పరిష్కారం చేయడం అనేటటువంటిది లేదు. పోలీసు స్టేషనులలో క్రి

ఎస్. ఐ లు కూర్చుందాము అన్నా ప్రక్కనుంచి స్కూలు నుంచి కుర్చీలు తెచ్చుకుని కూర్చునేటటువంటి పోలీసు స్టేషనులు ఉన్నాయి మారుమూల గ్రామాలలో తిరగడానికి వెహికిల్సుకి సంబంధించిన సమస్య పరిష్కారం కావడంలేదు పోతే డి ఐ జి లు, డి ఎస్. పి. ఎస్. పిలు పెద్ద ఉన్నత అధికారుల సంఖ్య విపరీతంగా పెరుగుతూ ఉన్నది గాని ఆ బేసిస్‌లో సామాన్యమైన పోలీసుల సంఖ్య పెంచడం అనేది లేదు. ఈ రకంగా పోలీసులకు సంబంధించిన ఇబ్బందులు కూడా సరి అయిన పద్ధతులలో ప్రభుత్వం పరిష్కారం చేయడంలేదు. పోతే ప్రజలకు సంబంధించినటువంటి సమస్యల మీద పోలీసులకు ఎవరి మీద అయితే వ్యతిరేకత ఉంటుందో వాళ్ల మీద ఉద్దేశ పూర్వకంగా తప్పుడు కేసులు బనాయించి నానా ఇ ఇబ్బందులు పెట్టేటటువంటి సంఘటనలు అనేకము జరుగుతున్నాయి. ఉదాహరణకు నేను కొన్ని విషయాలు మనవి చేస్తాను ఇటీవల మొత్తం పబ్లిక్ సెక్టారులో ఇండస్ట్రీస్‌లో పని చేసే కార్మికులు దేశం అంతటా ఐదు రోజులు సమ్మె చేయడం జరిగింది ఆ సమ్మె సందర్భంగా బెల్లంపల్లి అనేటటువంటి పట్టణంలో ట్రేడు యూనియన్ నాయకులను అకారణమైనటువంటి కేసులను బనాయించి ఇది చేయడం జరిగింది మరి ఇపుడు కేంద్ర ప్రభుత్వం పెట్టినటువంటి ఎస్మా చట్టాలను నాసాచట్టాలను ఈ రాష్ట్రంలో వినియోగించడం అనేదే జరుగుతూఉన్నది ఎస్మా చట్టం క్రింద సింగరేణి కాలరీస్‌లో పని చేసేటటువంటి ట్రేడు మెన్ మీద ఎస్మా చట్టం పెట్టి ఈనాడు వందల సంఖ్యలో ఇటు ఆసిఫాబాదు కోర్టులలో లక్సెట్టిపేట కోర్టులో అటు సుల్తానాబాదు కోర్టులో గోదావరి ఖనికి సంబంధించినటువంటి కార్మికులను కేసులు బనాయించి జరపడం అనేటటువంటిది జరుగుతూ ఉన్నది మరి మంత్రులు హామీలు ఇచ్చినప్పటికైనా ఆ హామీలు అమలు జరగడం అనేది లేదు వందల సంఖ్యలో కోర్టుల చుట్టూ ట్రేడుమెన్ కార్మికులు తిరగడం జరుగుతూ ఉంది అధ్యక్షా, నేను స్వయంగా నా అనుభవం చెబుతాను మా నియోజక వర్గంలో మూడు లాకప్ మరణాలు జరిగినాయి ఒక ఫైరింగు జరిగింది నా పరిసరమైనటువంటి ప్రాంతంలో బెల్లంపల్లి పట్టణంలో ఒక సింగరేణి కార్మికుడిని లాకప్ హత్య చేశారు అదే రకంగా ఒక సింగరేణి కార్మికుడు కొడుకు అయినటువంటి శ్రీనివాస్ అనేటటువంటి విద్యార్థిని హత్య చేశారు పోలీసు స్టేషనులో తాండూరులో పనిచేసే ఒక స్వీపరుకు లాకప్ మరణం చేయడం జరిగింది దాని మీద ఎంక్వయిరీ జరపాలని ముఖ్యమంత్రి గారికి హోం శాఖ మంత్రికి వచ్చి రిప్రజెంటు చేసిన దానికి పోలీసులకు ఎంతో కోపం. మేము ఏదో పెద్ద నేరం చేసినట్లు ఈ సమస్యలు వీరు అక్కడ దాకా తీసుకుపోతారా? అనేటటువంటి విధంగా పోలీసులు ప్రవర్తించవలసింది కాదు. ఒక ఎం ఎల్. ఏ. అనేటటువంటిది కూడా లేకుండా మేము రిప్రజెంటు చేస్తే మాకు వ్యతిరేకమైన పద్ధతులు అనేకమైనవి చేసి మమ్మలను బలపరచినటువంటి వ్యక్తులమీద తప్పుడు కేసులు బనాయించి చేయడం జరుగుతూ ఉంది నిన్న మొన్న ఒక వారము రోజుల నాడు తాండూరుకి సంబంధించినటువంటి పోలీసు స్టేషనులో మా కార్యకర్తలను చితకబాదారు. అక్కడ మాజీ సర్పంచిని ఎవరో కొడితే అది అనవసరంగా సి. పి. ఖ

కార్యకర్తలమీద వేసి వారము రోజుల నుంచి పోలీసు స్టేషనులో చితకబాదడం జరుగుతూ ఉంది పేద ప్రజా ప్రతినిధులు అంటే లెక్క లేదు మేము చెప్పిందే ఏదైనా ఉంటుంది అనేక పద్ధతులలో ఇది సరి అయినటువంటిది కాదు. ఏదైనా తప్పు చేసే వారికి శిక్ష ఉండాలి కాదని కాదు కాని పోలీసులకు వ్యతిరేకంగా పల్లెత్తు మాటాడితే వారు చేసినటువంటి తప్పులను వేలెత్తి చూపితే పోలీసు వ్యతిరేకమైన టువంటి ముద్రవేసి అనవసరమైనటువంటి కేసులలో ఇబ్బందులు పాలు చేసి అధికార పార్టీకి కొమ్ము కాసేటటువంటి విధంగా కొంతమంది అధికారులు ప్రవర్తిస్తున్నారు. అధికారులలో ఎందరో నిజాయితీ పరులు అధికారులు ఉన్నమాట వాస్తవం కాని కొంత మంది కేవలం ఆ కాకి బట్టలు తీసి వేసి పచ్చ బట్టలు తొడుగుకుంటే బాగుంటుందేమో పార్టీ కార్యకర్తలతోబాటు ఆ రకమైనటువంటిది కూడా జరుగుతూ ఉంది ఆ ప్రక్కన ఉన్న గౌరవ సభ్యులు కూడా చెప్పారు, వాళ్ళకు కూడా రక్షణ లేనటువంటి పరిస్థితి వుంది. పోలీసులను వారు చేసేటటువంటి తప్పుడు పద్ధతులను మీరు తలఎక్కించుకుని చేసినట్లయితే ఆ కాంగ్రెస్‌కి పట్టిన గతే మీాకు కూడా పడుతుంది. ఈ సందర్భంలో ఒకటి గుర్తు చేస్తాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో రమీజాబీకి సంబంధించిన సమస్య ఇన్ని సంఘటనలు జరిగినా కూడా రాష్ట్రంలో ప్రజలు ఎందుకు ముందుకురావడంలేదు అంటే ఈ ప్రభుత్వం క్రొత్త ప్రభుత్వం ఏదో మంచి పనులు చేస్తుంది అనే ఉద్దేశం ఉండి అణగి మనిగి ఉండడం జరుగుతోంది కాని ప్రజలలో పోలీసుల వ్యతిరేకత అనే భావన పెద్ద ఎత్తున ఉంది దానిని మీరు

సా. 6-20 గమనించండి. కేవలం ప్రజా సదస్సులు పేరుతోను మైత్రి సదస్సుల పేరుతోను ఈ సమస్య పరిష్కారం చేసేటటువంటి సమస్య కాదు. ఏదో హోంమంత్రిగారు పోయి వారి అర్జీలమీద, వీరి అర్జీలమీద సంప్రదింపులు చేస్తే సకల సమస్యలు పరిష్కారం అవుతాయి అని కాదు. అసలు సమస్యలు పరిష్కారం కావాలంటే సామాన్యంగా ఉండే మానవుడు కూడా స్వేచ్ఛగా పోలీసు స్టేషన్‌కు వెళ్ళి చెప్పుకునే నైతిక బలం రావాలి. అట్లా కాకుండా ఎవరైనా పోలీసు స్టేషనుకు వెడితే పోలీసులు వారి భాషలో మాట్లాడతారు. ముందుగా పోలీసులు వారి భాష మార్చు కునేందుకు వారికి ట్రైనింగు యివ్వాలి ఇపుడు హోంమంత్రిగారు యువకుడు అటువంటి మంత్రిగారు పోలీసు చేసే పనులను సమర్థించకూడదు అసలు యిపుడు యీ న్యాయవ్యవస్థ విషయంలో అది నాలుగు పాదాలా నడుస్తున్నదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. న్యాయవ్యవస్థమీద మనకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది అయితే దానిలో ఉన్న చిక్కులు యిబ్బందులు వాటి విషయంలో సరైన పరిశీలన చేయవలసి ఉంది. ఈ రోజు కోర్టులలో ఎన్నో కేసులు పెండింగులో ఉంటున్నాయి ప్రభుత్వం ఎన్ని ట్రిబ్యునల్స్‌ను వేసినా ఆ కేసులు పరిష్కారం కావడంలేదు జిల్లా లలో చూస్తే అనేకమైన కోర్టులలో యింకా ఇన్‌చార్జి జడ్జీలు మునిసిబులు ఉన్నారు కాబట్టి అక్కడ ఉండే కోర్టులలో జడ్జిపోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాల కోరుతున్నాను. ఆదిలాబాదులో ఒక సబ్ జైలు ఉంది. దానిని రిపేరు చేయడాని పదులు యిచ్చాము అని చెప్పినారు కాని అది రిపేరు చేయక , చాలా యిబ్బందు

పడుతున్నారు. ఇలాంటి సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలి కేవలం మంత్రిగారు మాటలు చెబితే సమస్యలు తీరవు. వెంటనే ఆచరణలో పనులు చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, యీ రోజు చాలా మంది శాసనసభ్యులు యీ పోలీసు డిమాండు మీద మాట్లాడినారు. శాసనసభ్యులతో సహా స్పీకరుగారు కూడా యీ పోలీసు వ్యవస్థ గురించి చెబుతూ ఇందులో చాలా మార్పులు, చేర్పులు తీసుకు రావాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ముఖ్యంగా స్పీకరుగారు యీ చర్చలో జోక్యము చేసుకొని యీ పోలీసు వ్యవస్థలో మార్పులు చేర్పులు చేస్తూ ఆ శాఖ ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలని సలహా యిచ్చారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. నేను శాసనసభ్యుడైన తరువాత నాలుగుసార్లు యిదే డిమాండు మీద మాట్లాడినాను. ప్రతిసారి కూడా యీ పోలీసు వ్యవస్థలో సృజనాత్మకమైన మార్పులు రావాలని చెప్పాను ఇప్పుడు కూడా అదే చెబుతున్నాను. అదృష్టవశాత్తు యీ శాసనసభలో యీ పోలీసు శాఖమీద మంచి వాతావరణంలో చర్చ సమాజానికి ఉపయోగపడేట్లు జరిగిందని నేను ఆశిస్తున్నాను. మనము ఏమి చర్చించినా ఏమి చర్యలు తీసుకున్నా పోలీసు వ్యవస్థలో మార్పులు తీసుకు వస్తే ఆ విధంగా ప్రజలకు లాభం చేకూరేట్లు చేస్తే మనము చెప్పిన మాటలకు లాభం ఉంటుంది. ప్రజలు మనలనుఎన్నుకొని పంపినదానికి ఉపయోగం ఉంటుంది. నేటి పరిస్థితులు చూస్తే పోలీసు వ్యవస్థ అవినీతికి నిలయం,బంధుప్రీతికి ఆలయం, అధికార పార్టీకి దాసోహం, రాజ బంధువులకు సలాం చేసే వ్యవస్థగా యీ పోలీసు శాఖ తయారయింది.

(ఇంటరప్షన్)

నేను చెప్పేది ఏమయినా తప్పు అయితే యిక్కడ గోల చేసేకంటే బయటకు వెళ్లి ప్రజలకు చెప్పే నైతిక బాధ్యత యిక్కడ సభ్యులమీద ఉంది. ఇక్కడ గోలు పెడితే సరిపోదు. ఇపుడు పోలీసు శాఖలో సలహా మండలులు శాసనసభ్యులతో పెట్టారు. ఆ మీటింగులో నేను ఒక్కసారి మాత్రమే కూర్చున్నాను. తరువాత అవి ఏమి అయినవో తెలియడం లేదు. శాసనసభ్యులతో కూడిన సలహా మండలులే ఆట్లాగ ఉంటే ఇక ప్రజలతో కూడిన కమిటీలు ఎట్లాగు పనిచేస్తాయి. ఈ ప్రజా సదస్సులు నిర్వహించి ఎంతవరకూ ప్రజలకు న్యాయం చేయగలుగుతారు? ప్రజలు కష్టాలు విని పరిష్కరించే విధంగా అవి ఉపయోగపడతాయా? ప్రజా సదస్సులకంటే జిల్లా, మండలాల వారీగా కమిటీలు ఏర్పాటుచేసి సంస్కరణలు తేవాలి. ఇకపోతే రాష్ట్రంలో క్రైమ్స్ ఏ విధంగా జరుగుతున్నవి హోమ్ మంత్రిగారు యిచ్చిన లెక్కలు యీ పుస్తకాలలో ఉన్న వాటి బట్టి తెలుస్తున్నది. రాష్ట్రంలో జరిగిన హత్యలు 1983 సంవత్సరంలో 1385 అయితే 1984 సంవత్సరంలో 1591 అయింది 1985వ సంవత్సరంలో 1598 అయితే 1986 వచ్చేసరికి అవి 1620 అట్లాగే 1987 సంవత్సరంలో 1771 కు పెరిగాయి గత జూన్ నుంచి మూడు మాసాలలో 1073 హత్యలు జరిగాయి. కాబట్టి క్రైమ్ యీ విధంగా పెరిగిందని మనవి చేస్తున్నాను. ఇక దోపిడీల విషయంలో 1984 సంవత్సరంలో 557, 1985 సంవత్సరంలో 567, 1986 సంవత్సరంలో 591 అయితే అవి 1987 వచ్చేసరికి 720 కు చేరాయి. గత

మూడు మాసాలుగా యీాదోపిడీలు 330 జరిగాయి. ఇక గజదొంగ దాడులు 1984 సంవత్సరంలో 278 అయితే 1985 లో 283, అట్లాగే 1986 సంవత్సరంలో 295 అయితే 1987 వచ్చేసరికి 408కి చేరాయి 1988 సంవత్సరంనుంచి గత మూడు మాసాలుగా జూన్‌వరకూ 183 జరిగాయని నమోదు అయింది ఇక అల్లరులు 1983 సంవత్సరంలో 3113 అయితే 1984 సంవత్సరంలో 4137 గా ఉంది ఇక 1985 సంవత్సరంలో 3,234 అయితే 1986 సంవత్సరంలో 4,650 కు పెరిగింది. 1987 సంవత్సరంలో 5650 కి చేరాయి. ఇక కిడ్‌నాపింగ్ 1983 లో 305 అయితే 1984 సంవత్సరంలో 319 అయి 1985 సంవత్సరంలో 366 గా ఉండి 1987 సంవత్సరం వచ్చేసరికి 480 కి చేరింది మానభంగాలు 1983 లో 326 అయితే 1984 లో 372 అయి 1985 లో 368 అయి 1986 లో 396 కు చేరింది. 1987 సంవత్సరం వచ్చేసరికి 448 కి చేరింది. ఇక మోసాలు 1983 సంవత్సరంలో 909 అయితే 1984 లో 836 కు తగ్గి 1985 వచ్చేసరికి 1050 కి పెరిగింది. 1986 సంవత్సరంలో
సా. 6–30 1 139 అయి 1987 వచ్చేసరికి 1230 కి చేరిందని మనవిచేస్తున్నాను దొంగనోట్ల చెలామణి 1983లో 21, 1984లో 34, 1985లో 58, 1986లో 71, 1987లో 74 అని మనవి చేస్తున్నాను. గాయపడిన కేసులు 1983లో 80, 821, 1984లో 9 ,7, 1985లో...,

(ఇంటర్రప్షన్)

న్యాయశాఖ మంత్రిగారు దయచేసి చెప్పింది వినండి. ఎందుకు మధ్యలో జోక్యము చేసుకుంటారు? క్రైంను ఏ విధంగా పెంచారో, వివా లెక్కలనే చెబుతున్నాను, అభివృద్ధి అపారమైన అభివృద్ధిని ఏ విధగా క్రైంలలో సాధించారో చెప్పడం కోసం నా ఆవేదనను గమనించి, దాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకుంటారనే ఆశిస్తున్నాను. న్యాయశాఖ మంత్రిగారు అన్యాయశాఖ మంత్రిగా కాకూడదని మా భావన గాయపడిన కేసులు 1987లో 15,950 కి చేరింది. 1983లో 8,821 వుంటే, 1987లో 15 వేలు దాదాపు రెట్టింపు ఆ విధంగా నేరాలు అభివృద్ధి అయ్యాయి. నేరాలు మొత్తం 1983కు 1987కు పోల్చితే దాదాపు 12 వేలకు పైగా పెరిగాయి.

దొంగిలించబడిన సొమ్ములు తిరిగి రికవరీచేసి, అంటే వీరు చెప్పిన లెక్కల ప్రకారమే, గత సంవత్సరంలోని పుస్తకాలు ఈ సంవత్సరంలోని పుస్తకాలు చూస్తే 49కి మించలేదు. మిగతా సొమ్ము పోలీసు వ్యవస్థ రికవరీ చేయలేదని తెలుస్తున్నది. ఇంత చేసి, ఈ నేరాలను ఈ విధంగా పెంచుతూ, హోం మినిష్టరు గారు మాత్రం తమ యొక్క పుస్తకంలో అన్నీ సక్రమంగా ఉన్నట్లుగా చెప్పకోవడం గ్రహించతగిన విషయమని మనవి చేస్తున్నాను. పాపం వారేమి చేస్తారు? పచ్చరంగు పులిమి, రాష్ట్రములో శాంతి భద్రతలు అన్నీ బాగున్నాయని చూపించడానికి బహు ప్రయత్నం చేశారు; హోం మినిష్టరుగారు, Systematic and sustained efforts are made by the Home Department to forge better police and public relations through Mythri Sadassulu అని చెప్పకొన్నారు. ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నంలో మైత్రి సదస్సులు సాధించామని ఒప్పకున్నారు.

ప్రజలకు దగ్గరయ్యే సమస్య ఏమోగాని, తెలుగుదేశం కార్యకర్తలు ఈ మైత్రి సదస్సుల వల్ల, పోలీసులకు దగ్గరయ్యారని చెప్పడానికి సందేహించడం లేదు.

(ఇంటరప్షన్)

ఈ ప్రయత్నంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు దగ్గర అవడానికి, లేకపోతే తెలుగుదేశం కార్యకర్తలకు దగ్గరయ్యే దానిలో పోలీసు వ్యవస్థ నేరస్థుల నుండి చాలా సుదీర్ఘంగా దూరమైపోయినట్లు ఈ పట్టిక చెబుతున్నదని ఇంతకు ముందే చెప్పాను. యింకొకటి చెప్పాలి. Everything is under control, అని హోం మినిష్టరుగారు చెప్పారు. 1987 ఎలాటి సీరియస్ ఇన్సిడెంట్స్ లేకుండా, పాసయిందని వారి యొక్క వ్యాఖ్యలో చెప్పుకున్నారు. ఆ వ్యాఖ్యను చదువుకొన్న తరువాత, కొన్ని అనుమానాలు వస్తాయి కాబట్టి చెప్పక తప్పదు. కమ్యునల్ హార్మోని చాలా బాగుందని, విద్యా రంగం, పారిశ్రామిక కార్మిక రంగం శాంతియుతంగా అన్నీ సక్రమంగా జరిగిపోయాయని ఘనంగా చెప్పుకోవడం జరిగింది. అయితే వాస్తవంలో మాత్రం దానికి పూర్తిగా విరుద్ధంగా వున్నాయని చెప్పడానికి వెనకాడను. ఇంకా కమ్యూనల్ సంఘటనల్లో, గత ఏడాది సంవత్సరాలలో బాగా పెరిగాయని మీ లెక్కలే చెబుతున్నాయి. తీవ్రవాదుల చర్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ప్రభుత్వమే ఒప్పుకుంది. రాజకీయ తగాదాలు పెరిగాయి. మానభంగాలు, హత్యలు, దోపిడీలు దొంగతనాలు, పారిశ్రామిక అశాంతి ఈ రాష్ట్రంలో నిలయంగా ఏర్పడ్డాయి.

ఉద్యోగస్తుల సమ్మెలు పెరిగాయి. హరిజన గిరిజనులపై అత్యాచారాలు, దాడులు పెరిగాయి. స్త్రీలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగాయి. ఇవి వారి లెక్కలే చెబుతున్నాయి. తీవ్రవాదుల కార్యకలాపాలను గత 5 సంవత్సరాలలో చూస్తే, దీనికి ముందు గౌరవ సభ్యులు రసవత్తరంగా చెప్పారు. దీనికి మార్గం ఏమి? నా వ్యక్తిగత అభిప్రాయం, సమాజపరమైన మార్పు—పేద వర్గాన్ని దూరం చేయడానికి మరి ముఖ్యంగా హరిజన గిరిజన వర్గాల వారికి మన కార్యక్రమాలను తీసుకోకపోతే, మీరు ఎన్నో పోలీసు బెటాలియన్స్ పెట్టి, ఎన్ని అరెస్టులు చేసినా, సమస్య సమస్యగానే వుంటుంది. దాని కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. 1978–82 వరకు చూస్తే, 5 సంవత్సరాలలో 9,779 నక్సలైట్ల సంఘటనలు జరిగాయి. 1983–87 5 1/2 సంవత్సరాలలో చూస్తే ఈ మూడు మాసాలు కలిపితే, 2010 సంఘటనలు ఈ రాష్ట్రములో జరిగాయి. 238 హత్యలు, 60 దోపిడీలు, నక్సలైట్ల పేర్లతో జరిగే కార్యక్రమాలు ఈ 5 సంవత్సరాలలో జరిగాయి. దాదాపు 6 వేల మందిని అరెస్టు చేసి కేసులు పెట్టామని ప్రభుత్వము చెబుతున్నది. అయితే వాస్తవంగా ఈనాడు నక్సలైట్స్ స్వైర విహారం చేస్తున్నారు. ఇది సభలో కూర్చున్న ప్రతి ఒక్కరూ దీనిని గురించి చెప్పారు. దీన్ని ఆపు చేయడానికి నిర్మాణాత్మకమైన కార్యక్రమం తీసుకోవాలి. సీరియస్‌గా ప్రభుత్వము దీన్ని గురించి ఆలోచించాలి. కావాలంటే అన్ని రాజకీయ పక్షాలకు సంబంధించిన ఒక నిర్ణయం కావాలి. తీవ్రవాదుల ఉద్యమాలలో సామాన్యులు బలి అవుతున్నారు. దీన్ని అరికట్టే బాధ్యతను ప్రభుత్వము స్వీకరించాలి. ప్రభుత్వము దానికి జవాబు చెప్పవలసిన అవసరం కూడా ఉంది. రాష్ట్రములోని ప్రజలు మీవైపు

చూస్తున్నారు, మీరు ఏమి చేస్తున్నారు, ఏ విధంగా తీవ్రవాదుల దాడులను అరికట్టడంలో ప్రభుత్వం యొక్క షో ఏమిటో ప్రజలుచూస్తున్నారు. దానికి బాధ్యత వహించండి. అందువల్ల మీరు తీసుకున్న చర్యలు తొందరగా ప్రజలకు తెలపండి. నిర్మాణాత్మకంగా అరికట్టడానికి చేపట్టవలసిన బాధ్యత మీ మీదుంది. మన రాష్ట్రము ఏ పంజాబులా కావలెనని నేను కోరడం లేదు మన రాష్ట్రం ఆదర్శంగా వుండాలని మనం కోరుతున్నాము. భారతదేశంలో, సంస్కృతి కలిగిన రాష్ట్రము మనది. మనం ఆదర్శంగా వున్నాము. తీవ్ర వాదం, మతవాదం ఈ రాష్ట్రములో సాగకూడదని కోరేవాళ్లలో నేనొకడిని. ఏ పంజాబు తోనో లేదా ఎక్కడో జరుగుచున్నదానితో పోల్చుకోకుండా, దానికి మిన్నగా వుండాలని, శాంతియుత పరిస్థితులు ఈ రాష్ట్రంలో నెలకొనాలని కోరుతున్నాను.

పోలీసు కానిస్టేబుల్స్‌పై దాడులు, ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ల కిడ్‌నాపింగ్, తీవ్ర వాదుల సమస్య గురించి తీవ్రంగా ఆలోచించాలి. అవసరం అయితే, అందరూ కలిసి, ఆలోచన చేస్తే, ఏక పక్షంగా అందరు కూడా సపోర్టు చేయడానికి సిద్ధంగా వున్నాము. ప్రభుత్వము మంచి చర్యలు తీసుకుంటే అన్ని రాజకీయ పక్షాలు సపోర్ట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. మీ చర్యలు తొందరగా తీసుకోవలెను. ముఖ్యమంత్రిగారు అనేక సార్లు కమ్యూనల్ హార్మనీ ఈ రాష్ట్రంలో వుందని అన్నారు వాస్తవంగా మీ యొక్క ఫిగర్స్ చూస్తే 1970-80 వరకు 84 మంది చనిపోయారు, మరో సంఘటనలో ప్రభుత్వము ప్రచురించిన సంఘటనలు చూపిస్తున్నాను-1974 మంది కమ్యూనల్ సంఘటనలో గాయపడినారు, కమ్యూనల్ రైట్స్, గత 5 1/2 సంవత్సరాలకాలములో

సా. 6-40 180 మంది ప్రాణాలు కోల్పోయారు. కమ్యూనల్ ఇన్సిడెంట్స్‌లో 1581 మంది గాయపడ్డారు 461 సంఘటనలు జరిగాయి. హైదరాబాదులో కమ్యూనల్ రైట్స్‌ను అరికట్టమని చెబుతూ, వారు చెప్పిన లెక్కలను ఒకసారి చూడండి అధ్యక్షా. హోం మినిస్టరు గారు చెప్పిన లెక్కలు చూస్తే, 1983లో 50 సంఘటనలు, 1984లో 53 సంఘటనలు, హైదరాబాదు, సికిందరాబాదులో 1985లో 58 సంఘటనలు, 1986లో 15 సంఘటనలు, 1987లో 27 సంఘటనలు జరిగాయి. ఇవి నా స్వంత లెక్కలు కావు ఇవి స్ప్రెడ్‌అయి, ఈ రాష్ట్రములో మారణహోమము జరుగలేదు. దానికి హైదరాబాదు, సికిందరాబాదు ప్రజలకు సెల్యూట్ చేయాలి. ఇది మీ క్రెడిట్ అని ప్రభుత్వము చెప్పుకుంటే అది దురదృష్టకరం. ఎందుకంటే అది వారి లెక్కలే చెబుతున్నాయి. సంఘటనల మీద సంఘటనలు జరుగుచున్నాయి. హైదరాబాదులో ఈ శాడిజము, ఈ క్యాన్సర్ వ్యాధి మిగతా జిల్లాలకు వ్యాపించిన సంఘటన మీ లెక్కల్లోనే చూపినారు. నల్గొండ జిల్లాలో, అనంతపురం యింకొకచోట చెప్పినట్లుగా మీ పుస్తకం లోనే వ్రాసుకొన్నారు. లాకప్ డెత్స్ గురించి యింతకు ముందే చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. న్యాయము కోసము కాక న్యాయం చేసే పోలీసు, నేరం చేసి పోలీసు స్టేషనుకు వెళ్ళినవాడు, చట్టములో అది తీవ్రమైన విషయం. లాకప్ డెత్స్ సంఖ్య రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నట్లు మీరు చెప్పిన లెక్కలు చూపుతున్నాయి. కావలసిన మిషనరీని, అధికార యంత్రాంగాన్ని మీ చేతిలో పెట్టుకొని దాన్ని అరికట్టడానికి ప్రభుత్వము ఎందుకు ఫెయిల్ అయింది? కంట్రోల్ చేయడానికి ప్రయత్నించండి. సంబంధిత

అధికార్లపై చర్య తీసుకోడానికి ఎందుకు వెనుకాడుతున్నది ప్రభుత్వము? పోలీసు వ్యవస్థలో ఎఫిషియన్సీని పెంచడానికి బదులుగా, అవినీతిని బాహాటంగా దోహదము చేసేటట్లుగా మీ ప్రభుత్వ చర్యలవల్ల కనబడుతున్నది. పోలీసు పరిపాలనా వ్యవస్థలో పార్టీపరంగా జోక్యము చేసుకుంటూ వాళ్లను డిక్టేట్ చేస్తున్నట్లు అధికార పార్టీనే చేస్తున్నప్పుడు, మీకు కావలసిన పనిని మీకు చేసిపెడుతూ, వారికి కావలసిన చర్యలు వారు చేస్తూ వుంటారు. ఇది ఆచరణలో తెలుస్తున్నది. మీ జోక్యము వల్ల, మీ అధికార దుర్వినియోగం వల్ల, ఈ రాష్ట్రములో పోలీసు వ్యవస్థ పూర్తిగా సంపూర్ణంగా ధ్వంసమయిపోయింది. అది టాప్‌మోస్ట్ నేరస్తులను తయారుచేసే, నేరాలను ఉత్పత్తి చేసే యంత్రాంగములాగా పోలీసులు మారడానికి కారణం ఈ ప్రభుత్వమేనని చెప్పడానికి వెనుకాడడం లేదు. గత 5 1/2 సంవత్సరాలలో 3,47,000 ఐ. పి.సి. కేసులు ఈ రాష్ట్రములో జరిగాయి. వెనుకటి లెక్కలు చూస్తే ఇంత ఫాస్టుగా, తీవ్రంగా, 152 శాతం ఐ. పి. సి. కేసులు పెరగడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో జరగలేదు. దీనికి సమాధానము చెప్పుకోవలసిన బాధ్యత మీ మీదుంది.

తెలుగు ఆడపడచులు, ఆత్మాభిమానం కాపాడుకోవలెనని పదే పదే ఉపన్యాసాలలో చెబుతున్నారు. ఒకసారి యిచ్చిన రివిజల్ లెక్కలు చూడండి. గత 5 1/2 సంవత్సరాలలో 2,194 మానభంగాలు—తెలుగు ఆడపడచులు ఆత్మగౌరవాన్ని దాటిన సంఘటనలు ఈ రాష్ట్రములో జరిగితే, పోలీసు వ్యవస్థ, ప్రభుత్వము ఏమి చేస్తున్నది? ప్రత్యేకంగా మీరు స్త్రీల సంక్షేమం కోసం తెరిచిన విభాగం ఏమి చేస్తున్నది? కాస్త మీ యంత్రాంగాన్ని పదును పెట్టండి. అరికట్టడానికి ప్రయత్నించండి. లేకపోతే మీరు చెప్పేది కేవలం డైలాగులని ప్రజలు నిర్ధారణ చేసుకొంటారని మనవి చేస్తున్నాను.

వరకట్నాల చావులు గత 1 1/2 సంవత్సరంలో 991 కేసులు అని తమరే చెప్పారు. తెలుగు స్త్రీలపై అత్యాచారాలు తీవ్రంగా, ఈ రాష్ట్రములో పెరుగుతున్నాయి. మీరు మిన్నకున్నారు, మీరు చేతకానివారుగా ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఈ రాష్ట్రములో పోలీసు వ్యవస్థ నేరాలను ఉత్పత్తిచేసే యంత్రాంగములాగా తయారైంది. దీన్ని అరికట్టాలి.

హరిజనులపై అత్యాచారాలు చెప్పక్కరలేదు. 5 1/2 సంవత్సరాలలో ఎన్నో జరిగాయి. 1985లో ఒక సంవత్సరములో 434 కేసులు, 1986లో 493, 1987 లో 516 కేసులు. ఇంత చేస్తే, 7 కేసులు మాత్రమే పరిష్కరించారు. మిగతా కేసులు ఏమయ్యాయి? ఏ కోర్టులో వున్నాయి? ఇది తెలియదు. కారంచేడు, నీరుకొండ గాని తక్కెళ్లపాడు గాని బండారుపాలెంగాని అక్కడి సంఘటనలో ఎంత మందిని పనిష్ చేశాము? ఎందరిని ప్రాసిక్యూట్ చేశాము. హరిజనులపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. నిజంగా చెప్పాలంటే హరిజనులను మృగాల్లాగా వెంటబడి చంపుతూ వుంటే, కారంచేడులో, నీరుకొండలో మీ ప్రభుత్వము ఏమి చేస్తున్నది? నేను మొదటనే చెప్పాను. బీహారుతో నేను కంపేర్ చెయదలచుకోలేదు. ఆరుకోట్ల ఆంధ్రులను మోసం చేసిన వారవుతారు.

బందిపోట్ల దాడులు గాని, దొంగతనాలు గాని, గత 5 1/2 సంవత్సరముల కాలంలో 1815 దోపిడీలు, 3165 దొంగతనాలు ఈ విధంగా నేరాల మీద నేరాలు పెరిగిపోయాయి.

బడ్జెటు మాత్రం 1982-83లో రు 79 7 కోట్లు వుంటే ఈ సంవత్సరానికి 1988-89 రు. 182.2 కోట్లకు పెంచుకున్నారు. పోలీసు ఆఫీసర్లను పెంచు కొన్నారు మిత్రులు నరేంద్రగారు చెప్పినట్లుగా, పెద్ద పెద్ద డి. ఐ. జి. లెవెల్, ఐ. జి లెవెల్‌లో పోస్టులను పెంచారు కానిస్టేబుల్స్‌ను పెంచలేదు.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

కానిస్టేబుల్స్‌ను, ఎస్. ఐ. లను పెంచవలసిన అవసరం వుంది. కంట్రోల్ రూమ్స్‌ను పెంచాలి. మొబైల్ వెహికల్స్‌ను పెంచాలి. పోలీసు స్టేషన్లలో కమ్యూనికేషన్ ఫెసిలిటీస్‌ను పెంచాలి, ఎఫిసియెన్సీని పెంచడానికి కటినమైన చర్యలు తీసుకొనవలెను. పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకొని రావలెను గుంటూరు జిల్లాలో ఒక సంఘటన జరిగింది మీ చెప్పుచేతుల్లో లేకుండా, మీరు చెప్పినట్లుగా పనిచేయలేదని, నలుగురు ఎస్. ఐ లను జిల్లా జోన్‌నుండి మార్చి ప్రకాశం, నెల్లూరు, గుంటూరుజిల్లాలు జోన్‌లో వుంటాయి. ఆ జోన్ కాకుండా, విజయనగరానికి ఎందుకు మార్చారు? మీ మాట వినలేదనే కదా? తెలుగుదేశం పార్టీ వారి అభిప్రాయాల మేరకు నడుచుకోలేదని, ఒక సారాయి కంట్రాక్టరు చెంచయ్య చౌదరి మాటలు వినలేదని వాళ్లను సుదూరమైన ప్రాంతాలకు మార్చడం ఈ రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ పరిపాలిస్తున్నదా లేక సారాయి కంట్రాక్టర్లు పరిపాలిస్తున్నారా? తేల్చవలసిన అవసరముంది. దీనికి జవాబు చెప్పాలి ఈ విధంగా కక్ష సాధింపు చర్యలు తీసుకోకుండా, ఎఫిసియన్సీని పెంచి వారికి కావలసిన సదుపాయాలను పెంచాలి.

రామచంద్రారెడ్డి గారి ఏకసభ్య కమిషన్ మంచి రెకమెండేషన్స్ ఈ ప్రభుత్వానికి చేసింది. అనేక సూచనలు చేశారు. అవినీతిని పూర్తిగా తుడిచి పెట్టడానికి పోలీసు వ్యవస్థలో ఎలాటి మార్పులు తేవాలో సూచనలు చేశారు. వారి జీతభత్యాలు మెరుగు పరచడానికి ఇందులో సూచనలు చేశారు. వాటిని దృష్టిలో పెట్టుకొని బెటర్ అడ్మి
సా॥ 6-50 స్ట్రేషన్ వుండేటట్లుగా కార్యక్రమాలు తీసుకొనవలెనని పోలీసు అధికారులు వారి జీతాల మీదనే ఆధారపడేటట్లుగా బెటర్ వే లో పాలసీని తీసుకొని రావలసిన అవసరం వుంది కమీషన్ అభిప్రాయమే మా అభిప్రాయమని మనవి చేస్తున్నాను. అలాగే ప్రమోషన్ రావలసిన వారికి సీనియారిటీ ఓవర్‌లుక్‌చేసి మాత్రం చేయకండి కాని దురదృష్టవశాత్తు ఇక్కడ సంఘటనలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. 1966 లో ఎస్. ఐ కేడర్‌లోఉన్న వారందరిని ఓవర్‌లుక్‌చేసి ఆ తరువాత రిక్రూట్ అయిన వారికి డి. ఎస్. ప్రమోషన్స్ ఈ రాష్ట్రములో ఇవ్వబడ్డాయని తెలుస్తోంది. కాబట్టి హోమ్ మినిస్టర్ గారు దీనిలో కాస్త అటెన్షన్ పే చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. పోలీసు వ్యవస్థలో ఉన్న పరిస్థితి ఇది. మరి వారు కోర్టు ద్వారా, ట్రిబ్యునల్ ద్వారా డైరక్షన్స్ తీసు

వచ్చినా, కోర్టు వారు డైరెక్షన్ ఇచ్చినా సరే ప్రభుత్వం ఎందుకు చేయడం లేదో, ఎందుకు జాప్యం చేస్తోం మాత్రం తెలియడం లేదు.

అలాగే కోర్టుల విషయంలో ఎన్నో కేసులు పెండింగులో ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఈకేసుల పరిష్కారం కోసం అదనపు కోర్టులు, లోయర్ లెవెల్లో ప్రారంభించవలసిన అవసరం ఉంది. అలాగే ఎప్పటినుంచో హైకోర్టుకు సంబంధించి బెంచి ఒకటి గుంటూరులో ఏర్పాటు కావాలని ప్రజలు, న్యాయవాదులు అడుగుతున్నారు. దీనిలో చాలా ఇంటరెస్ట్ తీసుకొని ఆ కార్యక్రమం తీసుకోవలసి ఉంది. మహారాష్ట్రలో నాలుగు బెంచీలు హైకోర్టుకు ఉన్నాయని చెప్పి తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకటి అదనంగా ఉండాలనడం విశేషం కాదు. పోతే ఆంధ్రప్రదేశ్ ఏర్పడేటప్పుడు చేసిన జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ కూడా ఉంది. దాని ప్రకారం ఇప్పుడయినా నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. సుప్రీం కోర్టు బెంచి హైదరాబాదులో కావాలని, దీనికి కృషి చేయవలసిందిగా దానికి మేము పూర్తిగా సపోర్టు ఇస్తున్నట్లుగా ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

జైళ్లలో పరిస్థితులు మెరుగు పరచాలి. మరి రామచంద్రారెడ్డి గారి ఏకసభ్య కమిషన్ యొక్క సూచనలు జైళ్ల పాలనలో ఉండాలని, ఈ మేరకు వివరాలలోకి పోకుండా జైళ్ల మినిస్టర్ గారు కాస్త ఆ రిపోర్టులో సూచించిన మంచి సూచనలు అమలు చేస్తే పరిస్థితులు బాగుంటాయని మనవి చేస్తున్నాను. మరి జైళ్లలో ఉండే ఖైదీలకు గత సంవత్సరంలో నెలకు రు. 100 ఇచ్చినది ఈ సంవత్సరం దానికి కావలసిన నిధులు మంజూరు చేసినట్లుగా బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు. దానిని ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. జైళ్లకు సంబంధించినవి కేంద్ర ప్రతిపాదిత పథకాలు 1987-90 వి ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కావలసిన నిధులు రు. 192 లక్షలు మరి 50:50 షేర్ క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరించేలా తీసుకురావడం జరిగింది. ఇంకొక కేంద్ర ప్రతిపాదిత కార్యక్రమం కూడా ఉంది. ఆ కార్యక్రమానికి సంబంధించిన నిధులు ఈ సంవత్సరం ఎక్కడా కేటాయించినట్లు లేదు. దానిని కూడా కేటాయించి మరి జైళ్లలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి పిల్లల యొక్క ఎడ్యుకేషన్ కాని మెడికల్ ఎయిడ్ కాని, వాటిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మనం 58 నుంచి 55 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ ఏజ్ తగ్గించి నందువల్ల కొంత మంది సి. ఐలను 55 సంవత్సరాలకే, 58 సంవత్సరాలు రాకుండా వారిని రిటైర్ చేయడం జరిగింది. వారి విషయంలో హైకోర్టు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. మనము వారిని తిరిగి సర్వీసు చేయనివ్వ లేదు. హైకోర్టుకి సంబంధించిన ఆర్డర్ నా దగ్గర ఉంది. హైకోర్టు ఒక డైరక్షన్ ఇవ్వడం జరిగింది. వారు సర్వీసులో ఉండి ప్రమోషన్ వచ్చి ఉండేటట్లయితే వారు సర్వీసులో లేకపోయినా సర్వీసులో ఉన్నట్లు ట్రీట్ చేసి వారికి ప్రమోషన్, ఆవేజె ఎరియర్స్ పే చేయుము. హైకోర్టు ఆర్డర్ ఉంది. దానిని హోమ్‌శాఖ మంత్రి గారు పరిశీలించాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఇంకొకసారి నా వ్యక్తిగతంగా సంపూర్ణమైన సృజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన మార్పులు పోలీసు వ్యవస్థలో తీసుకురావడ

కోసం మీరు చర్యలు తీసుకుంటే మేము అంతా సపోర్ట్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము కాబట్టి పోలీసు వ్యవస్థను ప్రజాపరం చేయడం కోసం చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా, ఈ రోజు పోలీసు డిమాండ్ మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముఖ్యంగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మరి పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కేన్సర్ రోగం పుట్టిందని జానీగారు చెప్పారు. మరి నందమూరి తారకరామారావు గారు ఆరోగాన్ని తొలగించడానికి కోడెల శివప్రసాద్ డాక్టర్ గారిని పంపినట్లు అనుకుంటున్నాను. ఎందుకంటే వారు వృత్తి రీత్యా డాక్టర్. అయితే ఈ వేళ పోలీసులు, ప్రజలను రక్షించవలసిన పోలీసు డిపార్ట్‌మెంటే భక్షకులుగా తయారు అవుతున్నటువంటి విషయంగా ఉంది. మరి మీరు ప్రముఖ న్యాయవాదులు. ఇంతకు ముందు ఎన్నో విషయాల పైన సభలో మీ యొక్క అభిప్రాయాలు సెలవిచ్చారు. ఈనాడు భారతదేశములో ఎక్కడా జరగనటువంటి సంఘటనలు ఇక్కడ జరుగుతున్నాయని చెప్పక తప్పదు. "1987 డిసెంబరులో తూర్పు గోదావరి ఏజన్సి ప్రాంతములో అతివాదులకు బందీలుగా చిక్కిన ఏడు మంది రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులను విడుదల చేసేడానికి గాను అరెస్టయిన ఆరుగురు ముఖ్య అతివాదులను విడుదల చేయాల్సి వచ్చింది" అని చెప్పకోవడం నిజంగా విచారించదగిన విషయం. ఇది మన ఘనత కాదనే విషయాన్ని మీద్వారా కూడా తెలియ జేసుకుంటున్నాను. ఈ వేళ పంజాబులో ఎంతో మంది హత్య కావించబడుతున్నా చివరకు పోలీసు ఆఫీసర్స్ డి. ఎస్. పి. లను, డి. జి. పి. లను కాల్చి చంపివేసినా ఇలాంటి దారుణమైన సంఘటనలు జరగలేదు. సీనియర్ ఐ. ఎ. ఎస్ ఆఫీసర్స్ ఏడుగురిని నక్సలైట్స్ ఎత్తుకుపోతే వారి పట్ల చూపించినటువంటి మీ యొక్క తీరు, చర్య ఇంతవరకు తేలకపోతోంది. ఇదిఎంతవరకు దిగజారి పోయింది అంటే ఒక హాస్పిటల్‌లో ఉన్నటువంటి కొండపల్లి సీతారామయ్య తప్పించుకొని పోయినా ఇంతవరకు పోలీసులు పట్టుకోలేదు. దీనిని బట్టి మరి పోలీసు డిపార్ట్‌మెంట్ ఇంతవరకు పటిష్టంగా పని చేస్తోందని నేను అనుకోవాలి. మేము పటిష్టంగా చేస్తున్నాము. శాంతి భద్రతలను కాపాడుతున్నాము అంటున్నారు. మీరు శాంతి భద్రతలను ఎక్కడ కాపాడుతున్నారు. ఈ వేళ మన రాష్ట్రములో రోజుకు అయిదు హత్యలు జరుగుతున్నాయి. ఆడపడచుల మానప్రాణాలు రక్షిస్తామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ ఆడపడచులు మాన భంగాలకు రోజుకి ఒక రిద్దరు గురవుతున్నా మరి వారికి రక్షణ కల్పించలేక పోతున్నారు. ఒక దిక్కు పేద ప్రజానీకాన్ని హత్య చేస్తూ ఉంటే వారికి రక్షణ లేదు. ఆడపడుచుల ఓట్లు సంపాదించుకొని అధికారంలోకి వస్తే వారి మానప్రాణాలను రక్షించలేని స్థితికి పోలీసు డిపార్టుమెంటు దిగజారిపోతూ ఉంటే అలాంటి వారిమీద ఏమిచర్యలు తీసుకుంటున్నారు? ఈనాడు పోలీసు డిపార్ట్‌మెంటు ఏ రకంగా తయారయ్యింది అంటే ఈ వేళ తెలుగుదేశం పార్టీ పచ్చ చొక్కాలు ఎవరైతే వేసుకుంటారో వారికి దాసోహముగా, వారి తొత్తులుగా పని చేస్తున్నారు. చివరకు వస్తే పోలీసు స్టేషన్స్‌లో కానిస్టేబుల్ నుంచి సి. ఐ

వరకు ఈ వేళ తెలుగుదేశం అధికార్లులుగా పనిచేస్తున్నారనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఇది ఎంతకాలం కొనసాగుతుంది? ఈనాడు పోలీసు రాజ్యంగా మార్చడానికి తెలుగుదేశం ప్రభుత్వం పాటు పడుతోంది. కేవలం అధికారాన్ని హస్తగతం చేసుకోవాలి, పోలీసులతోనే అధికారాన్ని చెలాయిస్తాము అంటే ఆ ధీమా మీకు ఎంత ఉందో అది మరి మంచిది కాదనే విషయం కూడా మరొకసారి హెచ్చరికగా భారతీయ జనతా పార్టీ తరపున చెప్పడం జరుగుతూ ఉంది. 1975 లో ఎమర్జెన్సీ తీసుకువచ్చి శ్రీమతి ఇందిరా గాంధీ దేశాన్ని గడగడ లాడించాలని శపథం పూనిందో మరి 1977 లో జైప్రకాశ్ నారాయణ నాయకత్వాన జనతా పార్టీ ఉద్భవించిన సంఘటన మీరు గుర్తుంచుకోవాలి. ఆనాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజానీకం ఎదురు తిరిగిందో మరి ఈనాడు కూడా తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్నటువంటి అధికార దుర్వినియోగానికి గట్టిగా బుద్ధి చెప్పే రోజులు కూడా వస్తాయి. కాబట్టి ఈనాటికి కూడా చెపుతున్నాము. మీరు పోలీసుల పైనే విశ్వాసం ఉంచుకోకండి. సామాన్య ప్రజలు, హరిజనులు, గిరిజనుల ప్రాణమానాలకు రక్షణ లేకుండా ఉంది. హరిజనుల పైన అత్యాచారాలు జరుగుతున్నాయి. మీరు నిజంగా శ్వేతపత్రాన్ని విడుదల చేస్తారా? చీటికి మాటికి బీహారులో ఏమి జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో ఏమి జరిగింది అనేది కాదు. మన దగ్గర ఏమి జరిగిందో కూడా అర్థం చేసుకోవాలి. పదిరికుప్పంలో ఏమి జరిగింది, కారంచేడులో ఏమి జరిగింది, మరి ఈ దారుణమైన హత్యలకు ఎవరు బాధ్యులనేది మనం ఈనాడు మరచిపోయి తలెత్తి చూపించడం మంచిది కాదు. మనము చేస్తున్నటువంటి దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని నేను భారతీయ జనతా పార్టీ తరపున మీ ద్వారా కోరుతున్నాను. అందులో ముఖ్యమైన విషయాలు, మరి ఈ అయిదు సంవత్సరాలలో, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హరిజనుల పైన ఎన్ని అత్యాచారాలు జరిగాయో అన్నది తెలుపాలి. రెండవది, మహిళలపై జరిగిన అత్యాచారాలు పోలీసు స్టేషన్స్‌లో మరణాలు, పోలీసు స్టేషన్స్‌లో మానభంగాలు మొదలైన విషయాల గురించి కూడా వివరాలు తెలపాలి. అదే విధంగా అన్ని వివరాలతో పాటు ఇవ్వాలి. మీరు ఇచ్చిన దానిలో దొంగతనాలు, కన్నపు దొంగతనాలు, మానభంగాలు మొదలైన వివరాలు ఇచ్చారు కాని పోలీసు స్టేషన్స్‌లో లాకప్ మరణాల గురించి ఎందుకు ఇవ్వలేదని నేను అడుగుతున్నాను అంటే పోలీసు వారిని వెనుకేసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారా? పోలీసు వారు చేస్తున్న దారుణాలను మీరు అరికట్ట లేక వారు మీకు వత్తాసులుగా ఉన్నందున ప్రభుత్వం ఇలా దిగజారి పోయిందా అని అడుగుతున్నాను ఈ పోలీసు వారి విషయంలో ఎందుకు ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోందో అని అడగవలసిన అవసరం మాకు ఉంది. పోలీసులలో మంచి వారు కూడా ఉండవచ్చు, అందరూ దొంగలే, అవినీతిపరులే అని అనడం లేదు. కాని ఈ వేళ సామాన్యుడికి రక్షణ లేదు అని మాత్రం మనకు అర్థమవుతోంది. ఎవరైనా పేదవాడు పోలీసు స్టేషన్‌కి అప్లికేషన్ ఇవ్వడానికి వెడితే వాడిని నానా దుర్భాషలాడి, వాడిని నానా తిట్లు తిట్టి, అప్లికేషన్ కూడా చింపి పారేస్తే, సా. 7–00
వాడు ఎదురు తిరిగి మాట్లాడితే లాకప్‌లో వేసే పరిస్థితి ఉంది. ఒక సంఘటన

చెబుతున్నాను. జియాగూడలో వుండే ఒక సామాన్య రిక్షా కార్మికుడి రిక్షాను దొంగలు ఎత్తుకు పోతే పోలీసులు పట్టుకున్నారు. ఆ రిక్షాను తీసుకు వెళ్లారు, దొంగను కూడా లాకప్‌లో పెట్టారు. ఇప్పటికి రెండునెలలు అయింది, ఆ సంబంధిత రిక్షా కార్మికుడు వెళ్లి అడిగితే తన రిక్షాను యివ్వడం లేదు. రెండు నెలలుగా ఆ దొంగతనం చేసినతనిని యిల్లీగల్ కస్టడిలో పెట్టారు కోర్టుకు పంపలేదు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ రిక్షా కార్మికుడు రిక్షా కిరాయ ఎట్లా కట్టుకుంటాడు, పొట్ట ఎట్లా పోసుకుంటాడు? పోలీసులు ఈనాడు ఎంతోమంది ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు స్వంతం చేసుకుంటున్నారు. పట్టుబడ్డ దొంగ సొమ్మును యివ్వలేని పరిస్థితులలో వుంటున్నారు. ఆ సొమ్మును వారే వుంచుకోడానికి హక్కు ఎక్కడ వుంది? కోట్ల రూపాయలు దొంగతనం చేసే నక్సలైట్లును పట్టుకున్నామని చెబుతున్నారు. ఒక్కరికైనా తిరిగి వారి డబ్బును ఇచ్చారా? ఒక్క రూపాయి యివ్వ లేదు. కనబడే సామాన్యుడి రిక్షానే యివ్వలేదు బంగారం కనబడదు, డబ్బు కనబడదు, అవి యిస్తారని నమ్మకం ఎట్లా వుంటుంది? చెప్పడానికి చాలా చెబుతారు గాని ఆచరణలో మాత్రం చేసేది శూన్యం. ఇక్కడ డిమాండులో చెప్పారు వామపక్ష అతివాదులు రాష్ట్రంలోని ఉత్తరాది జిల్లాలలో అంటే ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్లు, నిజామాబాదు, ఖమ్మంలోను, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలోను విస్తృతంగా తమ కార్యకాలాపాలను కొనసాగిస్తున్నారు అని. నేను అడుగుతున్నాను యీ హైదరాబాదులో శాంతిభద్రతలు వున్నాయా అని ఇక్కడ విష్ణువర్ధన్‌రెడ్డిని చంపింది ఎవరు? తీవ్రవాదులు కాదా, జయరాజును చంపింది ఎవరు, తీవ్రవాదులు కాదా? ఉస్మానియా ఆసుపత్రి నుండి పారిపోయిన వారు ఎవరు, కొండపల్లి సీతారామయ్య కాదా? వారి అనుచరులు యీనాడు హత్యాకాండలు చేస్తుంటే, ర్యాడికల్స్ ధ్వజం ఎత్తుతుంటే చిత్రహింసలు చేస్తుంటే హైదరాబాదును మాత్రం నిర్లక్ష్యం చేస్తే సబబా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— బాల్‌రెడ్డి గారు, ఆ సంఘటన ఎప్పుడు జరిగింది, తేదీ చెప్పండి.

శ్రీ ఎం. బాల్‌రెడ్డి :—తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత, అందుకని శ్వేత పత్రమును పెట్టుమని డిమాండు చేస్తున్నాను. ఈ 5 సంవత్సరాలలో జరిగిన హత్యల గురించి చెప్పమంటున్నాను. ఇకపోతే యీనాడు మైత్రి సదస్సులు పెడుతున్నారు, నాకు ఎలాంటి దురుద్దేశం లేదు. కాని ఆ మైత్రి సదస్సులలోకి ఎవరు వస్తున్నారు. సంఘవిద్రోహులు వస్తున్నారు మంత్రిగారు పోతే సంఘ సేవకులుగా కన్పిస్తున్నారు కాని దాని తరువాత అక్కడ వున్నటువంటి స్థానిక పోలీసులతో యీ సంఘ విద్రోహులు కలసి సామాన్య ప్రజలను కొల్లగొడుతుంటే మంత్రిగారి దృష్టికి తెస్తే కూడ ఏమి చర్య తీసుకోవడం లేదు. దొంగతనాలు, దారి దోపిడీలు, హత్యలు, యీలాంటి చర్యల్లో పాల్గొంటున్న సంఘ విద్రోహశక్తులను మైత్రి సదస్సులలో సభ్యులుగా పెట్టుకుంటే యీ రాష్ట్రము బాగుపడుతుందా? పోతే హైదరాబాదు నగరము

లోని ట్రాఫిక్ సమస్యలకు సంబంధించి తమరు కూడా ఒక సీరాటేంఏ పెట్టారు దానికి ధన్యవాదాలు ఎలయ ట్రాఫిక్ పోలీసులు మధ్య రాత్రి రెండు గంటలకు రోడ్ల పైన వుండవలసిన అవసరం ఏమిటి? రద్దీ వుంటుందా? గస్తీ పోలీసులు లేరా? ఆ సమయంలో కూడ యీ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్స్ లేవని స్కూటర్లను పట్టు కుంటున్నారు. వచ్చే పోయే కార్లను పట్టుకుంటున్నారు. 150 నుండి 200 రూపాయల వరకు చలాన్ చేస్తున్నారు చలానా రసీదు యిస్తున్నారు. అవి బోగస్ రశీదులా నిజమైనవా అనేది అర్థం కావడం లేదు ఇకపోతే కంట్రోల్ రూం నుండి కృష్ణారెడ్డి అనే కానిస్టేబులు లక్ష రూపాయలు తీసుకొని పారిపోతే, దాని వెనుకాల పెద్ద కుట్ర వుంది, ముఠా వుందని పత్రికలు రోజూ వెల్లడి చేస్తున్నాయి. దాని పైన జ్యుడిషియల్ ఎంక్వయిరీని వేయాలని కోరుతున్నాను. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్స్ లేవని, లైన్ క్రాస్ అయ్యారని, చలానా చేసి సామాన్య ప్రజలను కొల్ల గొడుతున్నారు ఈ పోలీసులు క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు అవినీతికి పాల్పడుతున్నారు. ఇవాలో రేపో వారి బండారం బయట పడుతుంది. ఆ కృష్ణారెడ్డికి సంబంధించిన సంఘటనపైన, ఆ కుంభకోణం పైన, ఆ అవినీతి పైన విచారణ జరుపాలని కోరుతున్నాను అది ఎంతవరకు జరుపుతారో ప్రశ్నార్థకంగానే వుండి పోతుందేమో? పోతే పోలీసుల స్థితిగతులు బాగుండాలి నక్సలైట్లు వున్నటువంటి జోన్స్‌లో తిరిగే పోలీసులకు—ఆ ప్లాటూన్స్‌కు—సరైన సదుపాయాలు కల్పించడం లేదు. ఒక విషయము మీ దృష్టికి తెస్తున్నాను. వారికి కనీసం వాహనాల్లో పోసుకోడానికి డీజిల్ కూడ సప్లయి చేయడం లేదు. దారిన పోయే లారీల నుండి 20, 25 లీటర్ల డీజిల్‌ను దొంగతనం చేసి యీ పోలీసు వాహనాలలో పోసుకుంటున్నారంటే అంతకంటే సిగ్గుచేటు యింకేమైనా వుందా? ఒకవైపు అక్రమాలు, అన్యాయాలు చేస్తున్న నక్స లైట్లును పట్టుకోమని చెబుతూ రెండవ వైపు యీ పోలీసులు అవినీతికి పాల్పడడానికి ఎందుకు ఆస్కారం యిస్తున్నారు? కనీసం డీజిల్ సప్లయి చేయలేని వాహనాలను ఎందుకు పెడుతున్నారు? ఈనాడు మనిషి ప్రాణానికి విలువ లేకుండా పోతున్నది. ఆ నక్సలైట్లు మనుష్యులను పిట్టలను కాల్చినట్లు కాలుస్తూ వుంటే వారిని పట్టుకో అని చెప్పి వీరికి డీజిల్ కూడా సప్లయి చేయకపోతే ఎట్లాతిరుగుతారు? అంటే దొంగతనం చేయాలి. ఈనాడు సామాన్య పోలీసు స్టేషన్ను గతికూడ అలాగే వుంది. పోలీసు స్టేషనులో స్టేషనరీ వుండదు, కుర్చీ వుండదు, బల్లవుండదు, టైపురైటరు వుండదు. అన్నీ అద్దెకు తెచ్చుకోవాలి. నెల వచ్చే సరికి రెండు మూడు వేల అద్దె అవుతుంది. ఈ రెండు మూడు వేలు కట్టడానికి ఒక్కొక్క పోలీసు స్టేషను 20, 30 వేల రూపాయల అవినీతిక పాల్పడుతున్నారు అవినీతికి పాల్పడని ఏ ఒక్క పోలీసు స్టేషను యీ రాష్ట్రములో లేదని నిర్ధారణగా చెబుతున్నాను. మీరు హౌస్ కమిటీని వేయండి, తప్పకుండా నిరూపిస్తాను. కేవలం వంద రెండు వందల స్టేషనరీ గురించి 25 నుండి 50 వేల వరకు సిటీలో ఒక్కొక్క పోలీసుస్టేషను అవినీతికి పాల్పడుతుంటే, పోలీసుల్లో నిజాయితీ, దేశభక్తి ఏ విధంగా వుంటుందని అడుగుతున్నాను. సబ్ ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంట్ జరుగుతున్నది. అధికార్లు మంచివారు వుండవచ్చు.

కాని ప్రపంచలో ఏరకంగా పాకిపోయింది అంటే 50వేల నుండి లక్ష రూపాయలు యిస్తే గాని ఆ వుద్యోగం దొరకడం లేదట. ఎస్. ఐ. రిక్రూట్‌మెంటులో 50వేలనుండి లక్ష రూపాయల వరకు అవినీతికి పాల్పడుతున్న అధికారులు ఎవరు, అనధికారులు ఎవరు? డబ్బు తీసుకొని తెలుగుదేశములో వుద్యోగాలు యిచ్చేవారు ఎవరు? అది రూపుమాపడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా అని అడుగుతున్నాను. పోలీసులు ఎంత నీతిగా వుంటే అంత నిజాయితీ పరిపాలన అందించడానికి వీలుంటుంది. పోలీసు వ్యవస్థలో వున్న అవినీతిని క్లీన్ చేయడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను. దీనికి పట్టిన రోగాన్ని రూపుమాపడానికి అవసరమైతే కోడెల శివప్రసాదు గారు శివమెత్తి ఖాకీ పోలీసు డిపార్టుమెంటును చక్కదిద్దుతారా అని అడుగుతున్నాను. సామాన్య హరిజనులకు, గిరిజనులకు, మిగతా బడుగువర్గాలవారికి ప్రాణ రక్షణ లేదు. పోలీసుస్టేషన్సుకు వెళ్లి కంప్లేంట్సు యిస్తే కూడ లాభం లేకుండా పోతున్నది. పైగా వీరికే రక్షణ లేకుండా పోతున్నది. హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో హరిజనులు పోలీసు స్టేషనుకు వెళ్లి కంప్లేంటు యిస్తే వారికే రక్షణ లేదు. వారి స్థలాలను బలమైనటువంటి సంఘవిద్రోహులు ఆక్రమించుకుంటే, యీవిధంగా మా స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికి పోలీసు వారు పట్టించుకోవడం లేదు. పైగా హరిజనులనే అక్కడి నుండి తీసివేయడానికి యిల్లీగల్ యాక్టివిటీస్‌లో పాల్గొంటున్నారు. ఈ సంఘ విద్రోహ శక్తులను అరికట్టలేక పోతున్నారు.

సా. 7–10

హైదరాబాదు సిటీలో ల్యాండ్ గ్రాబర్స్ ప్రభుత్వ భూములను, ఆస్తులను అన్నిటినీ కూడా వందల మంది ఆక్రమించుకుంటూ ఉంటే స్థానికంగా ఉన్న పోలీసు వాళ్లే వాళ్లకు సహాయం అందించడం జరుగుతోంది. దాని గురించి ఎన్నో సార్లు అసెంబ్లీలో చెప్పడం కూడా జరిగింది. అలాంటి పోలీసు అధికారులపైన గానీ, స్థానిక పోలీసులపైన గానీ ఏ చర్యలూ తీసుకోలేదు. శాంతి భద్రతలు ఎట్లా కాపాడగలుగుతారు? పోలీసులు రక్షక భటులుగా గాదు. భక్షక భటులుగా ఉన్నారు. కట్టుదిట్టంగా డిపార్టుమెంటును సక్రమంగా చేయాలని మీద్వారా వారిని కోరుకుంటున్నాను. నాకి అవకాశం ఇచ్చి నందుకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

## ప్రకటన:

శ్రీ జి. నరసయ్య, ఎం. ఎల్. ఎ. గారి అరెస్టు మరియు బెయిలుపై విడుదల గురించి.

Mr Speaker:—I am to announce that Sri G. Narasaiah, M.L.A. was arrested and released on bail on 16th August, 1988 in Khammam.

The House, now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House, then adjourned at 7-11 p.m. till 8-30 a.m on Thursday, the 18th August, 1988.)